సంపుటి-V
15వ శాసన సభ – సమావేశము-III -
సంచిక 1

వెల : రూ.25-00
16 డిసెంబరు, 2019
సోమవారం (ఆరవ రోజు)
(శక సంవత్సరము-1941
మార్గశిర – 20)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00 లకు)	....	01-01
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	01-38
3.	గౌరవ సభాపతిచే ప్రకటన(దిశ బిల్లు కాపీలను దిల్లీ ప్రభుత్వం కోరుటం గురించి)	....	38-38
4.	సభ సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	38-39
5.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు కొనసాగింపు	....	39-47
6.	వాయిదా తీర్మానం – తిరస్కరణ (అమరావతి, పోలవరం పనులకు సంబంధించి రివర్స్ టెండరింగ్ గురించి)	....	48-48
7.	ప్రభుత్వ బిల్లులు చర్చ మరియు ఆమోదం 1. The Andhra Pradesh State Commission for Scheduled Castes Bill, 2019 2. The Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2019	....	48-92
8.	ప్రభుత్వ బిల్లులు ప్రవేశం, చర్చ మరియు ఆమోదం 3. The Andhra Pradesh Tax on professions, Trades, Callings and Employments (Amendment) Bill. 2019. 4. The Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2019 5.The Andhra Pradesh Prohibition (Amendment) Bill, 2019. 6. The Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill,2019. 7. The Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2019. 8. The Andhra Pradesh Millets Board Bill, 2019. 9. The Andhra Pradesh Pulses Board Bill, 2019. 10.The Andhara Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2019. 11.Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2019. 12.The Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2019. 13.The Andhra Pradesh Universities Acts (Second Amendment) Bill, 2019. 14.The Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Bill, 2019 15.The Cluster University (Kurnool) Bill, 2019. 16.The Andhra Pradesh Education Act, 1982 (Amendment) Bill, 2019	....	92-195
9.	సభ వాయిదా (రాత్రి గం. 7.42 ని. లకు)	..	195-195

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

గౌరవ నభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప నభాపతి	:	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శి	:	శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీమతి ఆర్.ఎస్. శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

సోమవారం, డిసెంబర్ 16, 2019

* * *

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)(కొండేపి)ః (మైక్ లేకుండా) 169 రూల్ ప్రకారం మేము నోటీసులు ఇచ్చాం అధ్యక్షా. ఏ నోటీసులు ఇవ్వని వాళ్లకు మాట్లాడడానికి అవకాశం ఇస్తున్నారు.

MR.SPEAKER: I am not allowing it.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)ః (మైక్ లేకుండా) మొన్న ఎటువంటి నోటీసులు ఇవ్వని వంశీ గారిని, మంత్రి పేర్ని నానీ గారిని మాట్లాడనిచ్చారు. ఈరోజు మేము నోటీస్ ఇచ్చాం, మమ్మల్ని మాట్లాడనివ్వండి సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః నోటీస్ ఇచ్చారు, I will examine it, మీరు 169 రూల్ ప్రకారం నోటీస్ ఇచ్చారు, as per 168 rule దానికి నా కన్సెంట్ ఇవ్వలేదు. That's all.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)ః (మైక్ లేకుండా) మాకు ఎందుకు అవకాశం ఇవ్వరు, మా అభిప్రాయాలను, భావాలను చెప్పనివ్వరా?

MR.SPEAKER: No discussion. 168 రూల్ ప్రకారం నేను సమ్మతి తెలపలేదు, దీనిని నేను పరిశీలిస్తాను. I will take appropriate action at an appropriate time please sit down.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)ః (మైక్ లేకుండా) మేము నోటీసు ఇచ్చినా మాకు మాట్లాడడానికి అవకాశం ఎందుకు ఇవ్వరు?

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI)ః (మైక్ లేకుండా) అధ్యక్షా మొన్న ముందుగా వాళ్లకు (ప్రతిపక్షం) కూడా మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) ः నోటీస్ ఇచ్చారు, ఓకే, I have gone through it. I will take action. ఇప్పుడు నేనైతే అనుమతి ఇవ్వడం లేదు.

(మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోవడం చాలా అన్యాయం అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)ః (మైక్ లేకుండా) సార్, రూలింగ్ ఎప్పుడు ఇస్తారు?

MR.SPEAKER: Question No.389.

పాలకొల్లు పట్టణంలో అందరికీ గృహాలు

ప్రశ్న నెం. 389(51)

డా. నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) పాలకొల్లు పట్టణంలో ఆందరికీ ఇళ్లు పథకం క్రింద మంజూరైన 7,159 ఇళ్ల పనుల నిర్మాణం నత్తనడకన సాగుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) ప్రాథమిక సదుపాయాలను కల్పించే పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి;

ఇ) మిగిలిన పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడం జరుగుతుంది?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ)

అ) భూమి లభ్యతను బట్టి పాలకొల్లులో 7,159 యూనిట్లను మంజూరు చేయడం జరిగింది వాటిలో ప్రారంభించబడిన యూనిట్ల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

1. పెనుకులపాడు	–	6,144 యూనిట్లు
2. పెదగరువు	–	640 యూనిట్లు
మొత్తం	–	6,784 యూనిట్లు

- పెనుకులపాడు వద్ద 6144 యూనిట్లకు గాను, 3720 యూనిట్ల ఫినిషింగ్ పనులు పూర్తయ్యాయి. మిగిలిన 2424 యూనిట్లు పురోగతిలో ఉన్నాయి.
- పెదగరువు వద్ద 480 యూనిట్ల కొరకు అమరిక పనులు పూర్తయ్యాయి.

ఆ) బాహ్య మౌలిక సదుపాయాలు, అంటే ప్రాథమిక సౌకర్యాల కల్పన పని జరుగుతున్నది. 75 శాతం పనులు పూర్తయ్యాయి.

ఇ) 1. పెనుకుల పాడు వద్ద పనులు వీలైనంత త్వరగా పూర్తవుతాయని ఆశించడమయింది.

2. పెదగరువు వద్ద అప్రోచ్ రోడ్డు సమస్య ఇంకా పరిష్కరించవలసి ఉన్నది. అప్రోచ్ రోడ్ల కొరకు భూసేకరణకై పైకాన్ని చెల్లించవలసి ఉన్నది. భూసేకరణ ప్రక్రియ పూర్తయిన తరవాత పనిని పూర్తి చేయడం జరుగుతుంది.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పాలకొల్లు)ః ధన్యవాదాలు అధ్యక్షా, పట్టణాల్లో, నగరాల్లో, పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో ఆనాడు చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో 3.25 లక్షల ఇళ్లు నిర్మించాలని సంకల్పించారు. అందులో భాగంగా పాలకొల్లులో 7,159 ఇళ్లను మంజూరు చేశారు. అందులో భాగంగా పెనుకులపాడులో 6,144 ఇళ్లు, పెదగరువులో 640 ఇళ్లను ప్రారంభించారు. పెనుకులపాడులో ఉన్న 6,144 ఇళ్లను మంచి టెక్నాలజీతో అధునాతనమైన సౌకర్యాలతో ఎనభై శాతం పూర్తి చేశారు. కేవలం ఇళ్ల నిర్మాణం చేయడమే కాదు రోడ్లు, డ్రైయిన్స్, నీళ్లు, విద్యుచ్ఛక్తి, సీవరేజెస్‌లు కూడా ఉండాలనే ఉద్దేశంతో రూ.35 కోట్లు పాలకొల్లు నియోజకవర్గానికి కేటాయించారు. మౌలిక వసతులు 75 శాతం పూర్తి అయ్యాయని మంత్రి గారు కూడా చెప్పారు.

ఆనాడు నిర్మాణం జరిగిన ఇళ్లన్నీ కూడా ఎనభై శాతం పూర్తి అయ్యాయి. మౌలిక వసతులు 75 శాతం పూర్తి అయ్యాయని స్వయంగా మంత్రి గారే చెప్పారు. అన్ని పనులు పూర్తి అయినప్పటికి కూడా జూన్ నెల నుంచి ఈనెల వరకు దగ్గర దగ్గర ఆరేడు నెలల్లో ఒక్క శాతం కూడా పనుల పురోభివృద్ధి లేదు. లబ్ధిదారులందరూ ఆందోళనకు గురవుతున్నారు. వాళ్లలో ఇళ్లకు లక్ష రూపాయలు కట్టిన వారు ఉన్నారు, యాభై వేల రూపాయలు, ఐదు వందలు కట్టిన వారు ఉన్నారు. ఆలస్యమయిన కొలదీ వారు కట్టిన డబ్బులకు వడ్డీ నష్టపోతున్నారు. లబ్ధిదారులు సొంతింటికి వెళ్లి ఉంటే ఇప్పుడు ఉన్న ఇళ్లకు అద్దె భారం తగ్గి ఉండేది.

80 శాతం పూర్తి అయిన ఇళ్లను నిలిపివేయడం వల్ల ఈనాడు రూ.3,000 ల నుంచి రూ.5,000 పేదవాడికి ఇంటి అద్దె భారమవుతోందని మంత్రి గారికి తెలియజేస్తున్నాను. మిగిలిన 15, 20 శాతం పనులు వెనువెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఒకవేళ హ్యాండోవర్ చేయలేని పక్షంలో నెలకు మూడు వేల రూపాయల చొప్పున ఆ పేదవారికి ప్రభుత్వమే ఇంటి అద్దె చెల్లించాలని మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

రెండవది ఏమంటే పాలకొల్లు నియోజకవర్గానికి సంబంధించి 6,784 ఇళ్లు కట్టడానికి ఎల్ అండ్ టీ సంస్థకు కాంట్రాక్ట్ వచ్చింది. ఇందులో ఎనభై శాతం ఇళ్లు పూర్తి చేశామని మంత్రి గారే చెబుతున్నారు. ఎనభై శాతం ఇళ్లు పూర్తి చేసినపుడు రెండవ సైట్ 640 ఇళ్లను విడిగా చేసి రివర్స్ టెండరింగ్‌కు పిలవాల్సిన అవసరం ఏముందని మంత్రి గారిని అడుగుతున్నాను. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం గ్రౌండ్‌లో 25 శాతం కంటే మించి పనిచేయకపోతే రద్దు చేస్తామని చెప్పారు. 80 శాతం పూర్తి అయింది. కానీ పాలకొల్లుకు సంబంధించి అంతా ఒకే ప్రాజెక్ట్, సైట్‌లో తేడాలు తప్ప ప్రాజెక్ట్ ఒకటే, ఒకటే కాంట్రాక్ట్, ఒకటే అగ్రిమెంట్, అయినప్పటికీ దానిని సెపరేట్ చేశారు. సెపరేట్ చేయడం వల్ల మాకు వచ్చిన నష్టం ఏమీ లేదు కానీ ప్రజలు నష్టపోతున్నారు.

పాలకొల్లు నియోజకవర్గానికి పాలకొల్లుకు సంబంధించి గతంలో టెండర్స్ పిలిచినపుడు multinational companies like L & T company, Shapoorji Pallonji, NCC, Tata లాంటి సంస్థలు నిర్మించాయి. కానీ ఈ ప్రభుత్వం తీసుకున్న రివర్స్ టెండరింగ్‌లో Shradha Saboori, DEC Infra, NJR Constructions లాంటి హైదరాబాదులో అపార్ట్‌మెంట్స్ నిర్మాణం చేసే కంపెనీలు టెండర్లు దక్కించుకున్నాయి. మా ప్రభుత్వం పాలకొల్లులో ముందు నిర్మాణం చేసిన 6,144 ఇళ్లు ఎల్ అండ్ టీ ద్వారా అత్యంత ఆధునికమైన టెక్నాలజీతో, అన్ని సౌకర్యాలతో నిర్మాణం చేశాం. అపార్ట్‌మెంట్ బేస్డ్ సంస్థలు కంపెనీల ద్వారా జరిగే నిర్మాణాల వలన ప్రజలకు అసౌకర్యాలు కలుగుతున్నాయి.

గతంలో మా ప్రభుత్వం ఇంటి లోపల పెయింటింగ్ అంతా పుట్టి వేసి కలర్ వేశాం, కానీ ఇప్పుడు రివర్స్ టెండరింగ్‌లో పుట్టీ లేదు, కలర్ లేదు, వైట్ సిమెంట్ వేసి వదలివేస్తారని అంటున్నారు. అదేవిధంగా if we see in external painting, snowcem wall putty బయట వేశాం. కానీ ఇపుడు రివర్స్ టెండరింగ్‌లో emulsion ని మాత్రమే వేసే పరిస్థితి ఉంది. (బెల్)

ఇది చాలా ముఖ్యమైంది అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నలో ఇన్ని ఇబ్బందులు ఉన్నాయని చెబుతున్నాను. కొత్తగా రివర్స్ టెండరింగ్‌లో ఇళ్లల్లో టీవీ పెట్టుకోడానికి సెల్ఫ్, టీవీ పాయింట్, ఏసీ పాయింట్ లేవు. కిచెన్‌కు బ్లాక్ గ్రానెట్ ఫ్లాట్‌ఫారం మేము వేశాం, కానీ ఈ రివర్స్ టెండరింగ్‌లో ఆ గ్రానెట్ ఫ్లాట్‌ఫారం తీసి సిమెంట్ ప్లేట్‌ను మాత్రమే వేస్తున్నారు. అదేవిధంగా మహిళల సౌకర్యం కోసం SS Steel Sink పెట్టాం, కానీ ఈ ప్రభుత్వం దానిని తీసేసి సిమెంట్‌తో నిర్మిస్తామని అంటోంది. ఆనాడు మహిళలు అందరూ అడిగితే అటక పెట్టాం, కానీ ఈ రివర్స్ టెండరింగ్‌లో ఆ లాఫ్ట్ కూడా తీసేసే పరిస్థితి ఉంది. (బెల్)

టాయిలెట్లల్లో మేము Western commode పెడితే దాన్ని కూడా తీసేసి Indian commode పెట్టే పరిస్థితి ఉంది. నేను ఎందుకు అగుడుతున్నానంటే పాలకొల్లులో ఒకే చోట ఇళ్లు ఉంటున్నాయి. ఒక సైట్‌లో మా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో జరిగిన నిర్మాణాల్లో ఇటువంటి సౌకర్యాలన్నీ ఉన్నాయి, ఈనాడు రివర్స్ టెండరింగ్ ద్వారా ఇంకో సైట్‌లో హైదరాబాదు బేస్డ్ చిన్న చిన్న కంపెనీలకు కాంట్రాక్ట్ ఇచ్చి ఇటువంటి సౌకర్యాలు లేకుండా చేస్తే ఒక్క టౌన్‌లోనే రెండింటికీ తేడాలు ఉంటాయి.

గతంలో రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో కూడా ఇళ్లను రాజీవ్ స్వగృహ అని కట్టారు. కానీ అవన్నీ పిచ్చుకగూళ్లుగా ఉండి వాటిల్లో ఎవరూ నివసించడానికి ఉపయోగపడలేదు.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ప్రజలకు ఉపయోగపడేవిధంగా అధునాతన సౌకర్యాలతో ఇంటి నిర్మాణాలు జరపాలని, లబ్ధిదారులకు నెలకు మూడు వేల రూపాయలను ఇవ్వాలని మంత్రి గారిని, ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

(మైక్ కట్ చేయబడింది)

ఉ.9.10

శ్రీ ముదునూరి ప్రసాదరాజు (SRI MUDUNURI PRASADA AJU)(నరసాపురం):అధ్యక్షా, గత ప్రభుత్వంలో అందరికీ ఇళ్లు పథకంలో పాలకొల్లు, నర్సాపురం నియోజకవర్గాలలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించినవి. పాలకొల్లులో 7159 ఇళ్లు మంజూరు చేశారు. అవి ఎన్నికల నాటికి 50శాతం పనులు పూర్తి అయ్యాయి. కానీ ఎన్నికలముందు ఓట్ల కోసం 50శాతం పనులు పూర్తి అయిన ఇళ్లను, అప్పట్లో లబ్ధిదారులతో గృహాప్రవేశాలు చేయించి, ఘనంగా మేము దీనిని పూర్తి చేశామని చెప్పారు. కానీ వాస్తవంగా చూస్తే, సుమారు 7159 లబ్ధిదారుల్లో సుమారు 1600మంది లబ్ధిదారులు అర్హులు కాదు. అప్పుడున్న ప్రభుత్వంలో తెలుగుదేశం నాయకులను, అప్పుడున్న జన్మభూమి కమిటీ మెంబర్స్‌ను దీంట్లో లబ్ధిదారులుగా చేర్చారు. ఎవరైతే మిగిలిన లబ్ధిదారుల దగ్గర నుంచి ప్రభుత్వ పరంగా కాకుండా ప్రైవేటుపరంగా కూడా డబ్బులు వసూలు చేసి అప్పటికప్పుడు అట్టహాసంగా మేమే పూర్తి చేశామని ఆరోజున వాళ్లందరికి గృహప్రవేశాలు చేయించిన విషయం గమనించమని కోరుతున్నాను. ఈరోజు సరైన లబ్ధిదారులను ఎంపిక చేయవలసిన అవసరముంది. గతంలో అర్హులను గుర్తించకుండా పక్షపాతం చూపించడం వల్ల కూడా చాలా మంది లబ్ధిదారులు నష్టపోయిన విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈరోజు మంత్రిగారు మిగిలి ఉన్న ఇళ్లకు సంబంధించి మౌలికసదుపాయాలు పూర్తి చేసి, దీనిపైన దర్యాప్తు చేసి, సరైన లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పాలకొల్లు పట్టణంలో నర్సాపురం నియోజకవర్గంలో ఇంకా ల్యాండ్ ఎక్విజిషన్ దశకు వెళ్ల లేదని మంత్రిగారిని దృష్టికి తీసుకువస్తున్నాను. పాలకొల్లు పట్టణంలో లబ్ధిదారుల ఎంపికలో చాలా అవతకవలు జరిగాయి కనుక దీని మీద దర్యాప్తు చేసి సరైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి న్యాయం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(పాలకొల్లు నియోజకవర్గమని మెన్షన్ చేశారు. నాకు మాట్లాడే అవకాశమివ్వండి, సభ్యులకు సంబంధం లేని నియోజకవర్గం గురించి చెప్పారని డా. నిమ్మల రామానాయుడు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : రామానాయుడుగారూ దయచేసి కూర్చోండి. సంబంధం లేని శాసనసభ్యులు అడుగుతున్నారన్నప్పుడు పాలకొల్లుకు సంబంధించి అచ్చెన్నాయుడు గారికి ఏం సంబంధముంది?

(సభ్యులు ఏదైతే చెప్పారో దాని గురించి మాట్లాడానికి అవకాశమివ్వండని గౌరవ సభాపతితో డా. నిమ్మల రామానాయుడు అన్నారు)

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (తాడేపల్లిగూడెం): అధ్యక్షా, టిడ్కో హౌసింగ్‌కి సంబంధించి గౌరవ శాసనసభ్యులు ప్రస్తావన చేశారు. తాడేపల్లిగూడెంలో కూడా ఎల్‌అండ్‌టీ సంస్థతో టిడ్కో హౌసింగ్ కట్టించారు. పేదవారి కోసం, మధ్యతరగతి, బిపిఎల్‌లో ఉన్న వారి కోసం హౌసింగ్‌లో ఇంటర్నేషనల్ టెక్నాలజీ అవసరం వచ్చింది. ఇంటర్నేషనల్ టెక్నాలజీ ఎందుకు అవసరం వచ్చిందంటే, మూడు వందల చదరపు గజాల ఇల్లు కట్టడానికి సుమారుగా ఆరున్నర లక్షలకుపైగా వారి దగ్గర నుంచి అమౌంట్ కలెక్టు చేశారు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం లక్షా యాభై వేలు సబ్సిడీ రూపంలో ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వం కూడా రూ.150,000 సబ్సిడీ ఇస్తుంది. ఈ మూడు లక్షలు ఎర చూపించి పేదవాడిపైన ఇంకా మూడున్నర లక్షల రూపాయలు బ్యాంకులో అప్పు అతనిపైన పెట్టి 20సంవత్సరాల వరకు కడుతూ వెళ్లమని చెప్పారు. పేదవాళ్లకు ఇళ్లు వస్తాయి అని చెప్పి దాదాపు మూడు లక్షల రూపాయలు సబ్సీడీ వస్తుందనే ఆశతో వెళుతుంటే, ఆ సబ్సిడీ హౌసింగ్ నిర్మాణాలు ఎక్కడ చూసినా చదరపు అడుగులకు వెయ్యి రూపాయలు ఇంచుమించుగా 1100, 1200లలోపు బిల్డర్లందరూ కూడా కొన్ని స్థలాలు అయితే వెయ్యిరూపాయల నుంచి 1200లోపల కట్టి అప్పచెబుతున్నారు. తాడేపల్లిగూడెంలో నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు ఆనాటి గౌ.ముఖ్యమంత్రి కీ.శే వైఎస్ రాజశేఖర్‌రెడ్డిగారిని ఒప్పించి 59ఎకరాలు తాడేపల్లిలో ఏర్పాటు చేసి సైట్ లెవలింగ్ కూడా చేయడం జరిగింది. ఆ తరవాత శాసనసభ్యులుగా ఎన్నికైన వారు శ్రద్ధ పెట్టకపోవడం వలన ఇక్కడ టిడ్కో హౌసింగ్ నిర్మాణం చేశారు. టిడ్కో హౌసింగ్‌కు సంబంధించి వారికిష్టమైన లబ్ధిదారుల లిస్టును తయారు చేశారు. గౌరవ శాసనసభ్యులు ఇంటర్నేషనల్ టెక్నాలజీ గురించి చెబుతున్నారు. లబ్ధిదారులు 6వేలమంది అయితే 5376మందికి మాత్రమే ఇళ్లు కట్టారు. ఐదువేల పైచిలుకు కుటుంబాలు వారు వాడిన సివరేజ్ వాటర్ కోసం ఎస్టీపి ప్రొవిజన్ పెట్టారు. ఎస్టీపి అసలు మొదలే పెట్టలేదు. ఇంటర్నేషనల్ టెక్నాలజీలో ఎస్టీపి నుంచి వచ్చిన వాటర్ బయటికి పోవడానికి ప్రొవిజన్ చూపించాలి కానీ చూపించలేదు. నేను అక్కడికి వెళ్లి చూసినప్పుడు జరిగిన అవకతవకలు చూస్తే ప్రతీ శ్లాబ్ నుంచి లీకేజ్ అవుతున్నది. నేను థర్డ్ ఫ్లోర్‌కి వెళ్లి చూశాను. టిడ్కో అధికారులందర్ని కూడా పిలిచి వారికి చూపించడం జరిగింది. వారు రెక్టిఫై చేస్తామని చెప్పడం జరిగింది. ఇంటర్నేషనల్ టెక్నాలజీలో చదరపు అడుగుకు రెండు వేల పైచిలుకు డబ్బులు ఇచ్చి, కట్టించి లబ్ధిదారులకు ఇచ్చినవి లికేజీ అవడం సెప్పాలిటీనా? దీనిని అన్ని ఛానల్స్‌లో ప్రసారం చేయడం జరిగింది. కొన్ని ఛానల్స్‌లో అక్కడ జరిగినవి చూపించలేదు. ఎంత దారుణమంటే ఇవాళ ఎస్టీపి వాటర్ బయటికి పోయేందుకు ఆరుకోట్ల రూపాయలతో డ్రైనేజీ కట్టించవలసిన అవసరం ఉంది. ఈవిషయాన్ని గౌ.ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాను. ఇందాక సభ్యులు రామానాయుడుగారు రాజీవ్ గృహకల్ప పేరుతో పిచ్చుక గూళ్లు కట్టారని అన్నారు. ఆ శాసనసభ్యుడిని మా నియోజకవర్గానికి వచ్చి చూడమని కోరుతున్నాను. రాజీవ్ గృహకల్ప పక్కనే టిడ్కో హౌసింగ్ కాంపౌండ్‌వాల్ ఒక్కటే అడ్డంగా ఉంటుంది. ఆరోజు 280 అడుగులతో లక్షల రూపాయలతో రాజీవ్ గృహకల్ప ఇళ్లు కట్టించ్చారు. 300చ.అడుగులతో కట్టిచ్చిన ఇళ్లు పైనుంచి లీక్ అవుతున్న పరిస్థితుల్లో అక్కడున్న లబ్ధిదారుల నెత్తి మీద మూడున్నర లక్షల రూపాయల అప్పు వారు

ఏరకంగా దోచేశారో, ఏరకంగా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందో నేను నిరూపిస్తాను. రాజీవ్ గృహకల్ప ఇళ్లను పిచ్చుక గూళ్లని అంటారా? మున్సిపల్ శాఖామంత్రిగారు దీనిపైన ఎంక్వైరీ జరిపించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(గుంటూరుకి రండి చూపిస్తాం, రెండూ పక్కపక్కనే ఉన్నాయని మద్దాలి గిరిధర్ రావు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : దయచేసి క్రాస్‌టాక్ చేయద్దు. దీనివల్ల హౌస్ డిస్టర్బ్ అవుతోంది.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి) : అధ్యక్షా, గత ఐదు సంవత్సరాల్లో అత్యంత ప్రాధాన్యత కార్యక్రమం ఏదైనా ఉందంటే అది పేదవాడి గృహనిర్మాణం. పేదవాడు పగలంతా కష్టపడి సాయంత్రం వచ్చేసరికి అష్టకష్టాలు పడుతున్నటువంటి విషయం గ్రహించి, వారికి మంచి గృహం ఉండాలనే ఉద్దేశంతో ఆ కార్యక్రమం తీసుకున్నాం. రాష్ట్రంలో లక్షలాది ఇళ్లు నిర్మాణాలు పూర్తి అయ్యాయి. ఈ ప్రభుత్వం జస్ట్ రంగులు వేస్తే పేదవాడికి ఇళ్లు కేటాయించే అవకాశం ఉంది. వాటిమీద దృష్టి పెట్టక ఆరు మాసాలు అయ్యింది. గౌరవ సభ్యులు రాజీవ్ గృహాలు కట్టామని చెప్పారు. నాలాంటి పాడుగుగా ఉన్నవారికి ఆ ఇంట్లో అటూ ఇటూ తిరగడానికి అవకాశం లేదు. ఒక సీరియస్ ఇష్యూని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పుడు డ్రైనేజీ లేదని అంటున్నారు. ఇది కంటిన్యూ ప్రోగ్రాం. మేము ఇళ్లు కట్టాం. అన్ని వసతులు ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచారు, ఈలోపు ఎలక్షన్లు వచ్చాయి. కావాలంటే ఫైల్స్ అన్నీ అధికారుల దగ్గరే ఉన్నాయి. అక్కడ మౌలికసదుపాయాలు ఏమేమి కల్పించామో వారికి తెలుసు. అందుకే దాని జోలికి నేను పోవడం లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే హౌస్ కమిటీ వేయండి. గతంలో రాజీవ్ గృహకల్పలో కట్టిన ఇళ్లు కానీ గత ఐదు సంవత్సరాల్లో చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో కట్టిన ఇళ్లను మీరు హౌస్ కమిటీ వేస్తే సభ్యులందరం వెళ్లి చూసొద్దాం. ఎక్కడైనా ఒక ఇల్లు కారిపోయినా, నాణ్యత లోపించినా, ఎక్కడైనా సరే అదనంగా డబ్బులు ఇచ్చినా సరే, మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మేము కట్టుబడి ఉంటాం. వాళ్లు కట్టుకున్న ఇళ్లకు బంగారు కమోడ్‌లు, బంగారు రేకులు ఉండాలి. పేద వాడికి కట్టించే ఇళ్లు అత్యంత నాణ్యమైన టైల్స్ వేసి, వంటగదిలో ఒక గ్రానైట్ పలక వేసి, ఒక సింక్ ఇచ్చి లబ్ధిదారులకు తృప్తి కలిగించడానికి కడితే దానికి విమర్శిస్తున్నారు. హౌస్ కమిటీ వేయండి. అందరం వెళ్లి చూద్దాం. గత ప్రభుత్వంలో కట్టిన ఇళ్లు, ఈ ప్రభుత్వంలో కట్టిన ఇళ్లు అన్నీ మొత్తం చూసి వచ్చి రిపోర్టు ఇద్దాం. అప్పుడు మీరేమి చర్యలు తీసుకున్నా సరే మేముకట్టుబడి ఉంటాం.

ఉ 9.20

అధ్యక్షా, పేదవాడికి లోన్ అంటున్నారు. పేదవాడికి లోన్ కూడా ఎత్తేసాం. ఒక్క పైసా పేదవాడు కట్టవలసిన అవసరం లేకుండా ఉచితంగా చేశాం. ఆ విషయం వారు తెలుసుకుని మాట్లాడాలని కోరుతున్నాను.

(పురపాలక శాఖామంత్రి బొత్ససత్యనారాయణ మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని, తాను మాట్లాడిన తరవాత మిగతా సభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

MR.SPEAKER: Ok. I could understand your problem. రామానాయుడు గారూ మంత్రిగారు మాట్లాడిన తరవాత మాట్లాడుదురు గానీ. ఇప్పటికే ఆయనకు చాలా క్వశ్చన్స్ అయ్యాయి.

(One appeal sir అని ప్రతిపక్షసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు)

బుచ్చయ్యచౌదరిగారూ, ఆయన మాట్లాడిన తరవాత మీరు మాట్లాడండి. ఆయనే అంటున్నారు కదా. మినిష్టరు గారు రిప్లై ఇచ్చిన తరవాత దానిమీద మీరు అడగండి.

(One appeal sir ప్లీజ్ సార్ అని ప్రతిపక్షసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు)

మీరు సీనియర్ సభ్యులు ఇలా పట్టుబట్టడం కరెక్టు కాదు. Minister gives reply. ఆయనే అవకాశం ఇస్తున్నారు కదా!

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, పాలకొల్లు శాసనసభ్యులు పాలకొల్లు గురించి అడిగారు. విషయమంతా కూడా చెప్పాను. అవన్నీ వాస్తవమే అని వారు చెప్పారు. అంతవరకూ చాలా సంతోషం. తరవాత మళ్లీ ఇంకొక రెండు ప్రశ్నలు వేశారు. అవేమిటంటే వాళ్లు రివర్స్ టెండరింగ్ అంటున్నారు. అంతకు ముందు వచ్చి ఎల్ అండ్ టి సంస్థ కట్టారు. ఇప్పుడు వచ్చి చిన్న కాంట్రాక్టరు కడుతున్నారు. గతంలో వారు గ్రానైట్ పెట్టాము. వెస్టరన్ కమోడ్ పెట్టాము. స్టీల్ సింక్‌లు పెట్టాము. పాలరాయి వేశామని ఏవేవో ఆయన చెప్పారు. అచ్చెన్నాయుడు గారు చెప్పిన మాట ప్రకారం గత ప్రభుత్వం ఆదరబాదరాగా అందరికీ ఇళ్లు ఉండాలని రాష్ట్రంలో ఇళ్లు కట్టాలని ఒక కార్యక్రమం చేసుకున్నారు. అది ప్రధానమంత్రి అవాస్ యోజనా స్కీమ్ కింద కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రెండూ కలిపి కంబైన్డ్‌గా కట్టాలని ఆ స్కీమ్ ముఖ్య ఉద్దేశం. ఆ స్కీమ్‌లో కేంద్రప్రభుత్వం రూ.1,50,000 ఇస్తుంది. ఇంకొక రూ.1,50,000 రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. దానితోపాటు రూ.90,000 మౌలికసదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. ఇది కాకుండా 300 చ.అ,365చ.అ,430 చ.అ అని మూడు కేటగిరీలు ఉన్నాయి. 300 చ.అ కేటగిరీ కింద ఏ లబ్ధిదారుడుకి అయితే ఇల్లు కేటాయిస్తామో ఆ లబ్ధిదారుడు రూ.2,64,500లు బ్యాంకు నుంచి లోన్ తీసుకువచ్చి కానీ లేదా అతని దగ్గర డబ్బుంటే ఆ డబ్బుని కట్టుకునే సౌకర్యాన్ని కల్పించారు. రూ.1,50,000 రాష్ట్ర ప్రభుత్వం ఇస్తే, కేంద్రప్రభుత్వం రూ.1,50,000 ఇస్తే, రూ.2,65,000 ఆ లబ్ధిదారుడు లోన్ కింద ఒక యూనిట్ అంటే ఒక ఇంటికి ఇవ్వాలి. ఇది ఆ స్కీమ్ స్వరూపం. అలాగే 365చ.అ కేటగిరీకి అయితే రాష్ట్ర ప్రభుత్వం రూ.1,50,000, కేంద్ర ప్రభుత్వం రూ.1,50,000 దానితోపాటు లబ్ధిదారుడు రూ.3,15,000 ఇవ్వాలి. అదే కేటగిరీ 435 చ.అ అయితే

కేంద్రప్రభుత్వం రూ.1,50,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.1,50,000 కాకుండా రూ.3,65,000 లబ్ధిదారుడు పెట్టుకోవాలి. అచ్చెన్నాయుడు గారు కట్టే మొత్తం తొలగించామని చెబుతున్నారు. అది వాస్తవం కాదు. దాంట్లో 7,00,000 ఇళ్లకు కేంద్రప్రభుత్వం నుంచి శాంక్షన్ తీసుకువచ్చారు. అందులో వీళ్లు 5,00,000 ఇళ్లకు అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చారు. 5,00,000 ఇళ్లకు 3,09,432 ఇళ్లకు మాత్రమే చేశారు. అందులో పాలకొల్లు శాసనసభ్యులు చెప్పిన దాంట్లో 77,371 ఇళ్లు మాత్రమే 90శాతం పూర్తయ్యాయి. అంటే వీళ్లు ఐదు సంవత్సరాల కాలపరిమితిలో ఏదైతే అత్యంత ప్రాధాన్యత చెప్పి అంశాన్ని తీసుకుని ఒక కార్యక్రమం చేశారో అందులో ఇంకా 10శాతం పూర్తవలేదు. దానితో కలిపి వాళ్లకి సంబంధించి మౌలికసదుపాయాలు కూడా పూర్తవలేదు. అవి 77,371 ఇళ్లు. వీటికి లబ్ధిదారులు డబ్బు కట్టుకోవాలి.

(ఎత్తేశాం అండీ అవి అని ప్రతిపక్షసభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

(ఎప్పుడు ఎత్తారు అని అధికారపక్షసభ్యులు అన్నారు)

అధ్యక్షా, ప్రతిపక్షసభ్యులు అచ్చెన్నాయుడు ఎత్తేశారు అన్నారు. ఆయన ముందు వారి నాయకులు ఉన్నారు. ఒకవేళ అదే మాట నిజమైతే ఏదైనా కాగితం రూపంలో ఉంటే, మీరు ఏ శిక్ష వేసినా దానిని శిరసావహిస్తాను. ఇలాంటి సత్యదూరమైన మాటలు మాట్లాడడం ఎందుకు? సభలో జరుగుతున్న కార్యక్రమాన్ని ఐదు కోట్లమంది ప్రజలు చూస్తున్నారు.

(ప్రతిపక్షసభ్యులు శ్రీ రామకృష్ణబాబు అభ్యంతరం వ్యక్తం చేశారు.)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः రామకృష్ణబాబుగారూ ప్లీజ్ కూర్చోండి. మీరు చెప్పండి మంత్రిగారు.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA):అధ్యక్షా, ప్రతిపక్షసభ్యులకు ఎందుకు అంత ఆవేశం వస్తుందో నాకు అర్థం కావడంలేదు. ఈ టెక్నాలజీని ఇటుకలతో కట్టడం కాకుండా పీర్‌వీల్ టెక్నాలజీ తీసుకువచ్చారు. దాని ఆబ్జెక్టివ్ ఏమిటంటే త్వరితగతిన ఇళ్లు కట్టి వెంటనే లబ్ధిదారుడికి అందే ఏర్పాటు చెయ్యాలి, ఆలస్యం జరగకూడదు అనే ఉద్దేశం. ఉద్దేశం బాగుంది కానీ అది సఫలీకృతం కాలేదు. ఈ రాష్ట్రంలో ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు అంటే ఒక్క ఇల్లు కూడా ఏ లబ్ధిదారుడికి ఇవ్వలేదు. ఒక్క ఇల్లు కూడా పూర్తవ్వలేదు. గత శాసనసభలో చెప్పాను. మళ్లీ ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఇది వాస్తవం. ఇప్పుడు రివర్స్ టెండరింగ్ అని మేము వెళ్లడానికి కారణం ఏమిటి? దానిపై ఒక్క విషయం మీకు చెబుతాను. ఎవరైతే పగలంతా కూలీ–నాలీ చేసుకుని, తినడానికి తిండిలేక, ఎండకు ఎండి, వానకు తడిసి ఇంటికి వచ్చినపుడు సొంత ఇల్లు ఉండాలని కలలు

కంటున్న పేదవాడికి షీర్‌వాల్ టెక్నాలజీ ప్రకారం కడుతున్న ఇళ్లు చ.అ రూ.1600 నుంచి రూ.1851.

(ఫర్నీచర్‌తో సహా అని ప్రతిపక్షసభ్యులు అచ్చెన్నాయుడు అన్నారు)

(ప్రతిపక్షసభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

MR.SPEAKER: No, while minister is giving reply I am not allowing any person to cross his speech.

(ప్రతిపక్షసభ్యులచే అతరాయం)

ప్లీజ్ నాయుడు గారు. మంత్రి గారు సమాధానం చెబుతున్నప్పుడు ఇవ్వను. తరవాత మీరు మాట్లాడండి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, ఫర్నీచర్ అంటే నాకు తెలిసిన అర్థం ఏమిటంటే ఇంటిలో ఫర్నీచర్ అంటే ఇంట్లో ఉన్న మంచం లేకపోతే ఒక కుర్చీ, ఒక సోఫా, వంటసామాన్లు ఇవి అన్నీ ఫర్నీచర్ అనుకుంటాం. ఇంటికి ఇవన్నీ ఇస్తున్నారా? చెప్పమనండి. నేను ఇప్పుడే తెల్లకాగితం తీసుకుని రాజీనామా చేసి వెళ్లిపోతాను. తెలుగులో ఫర్నీచర్ అంటే అర్థం ఏమిటి? ఆయనని చెప్పమనండి.

(నాకు అవకాశం ఇవ్వండి, నేను చబుతాను అని ప్రతిపక్షసభ్యులు డా. నిమ్మలరామానాయుడు అన్నారు)

నాది అయిపోయిన తరవాత మాట్లాడండి. ఫర్నీచర్ అంటే ఏమిటో తెలియకపోతే చంద్రబాబునాయుడుగారిని అడిగితే చెబుతారు.

(వాస్తవాలు చెప్పండి అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

వాస్తవమే చెబుతున్నాను. ఆయనకి ఉండాలి కదా. ఫర్నీచర్ అని మాట్లాడతారు. ఫర్నీచర్ అంటే అర్థం ఏమిటి? ఏమి మాట్లాడతారో అర్థం అవ్వదు. అదే 365 చ.అలు రూ.1539 నుంచి రూ.1773చ.అకి. అదే 435 చ.అలకి అయితే రూ.1441 నుంచి 1724 చ.అలకి . ఈ డబ్బు అంతా ఏమిటి?

ఉ.9.30

1615 మంది లబ్ధిదారుల ఇళ్లకు ఒక్కోదానిని రూ.2.65లక్షలు వసూలుచేశారు. 25సంవత్సరాల జీవితకాలంలో వారి కష్టార్జితం అంతా ప్రతి నెలా తీసుకుంటారు. మా నాయకుడు పాదయాత్ర నిర్వహించినపుడు, ఎన్నికల ప్రచారంలో పాలొన్నప్పుడు ప్రజలందరికీ కూడా చెప్పారు. ఇళ్ల నిర్మాణంలో

దోపిడీ జరిగింది, అవినీతి జరిగింది కాబట్టి మేం అధికారంలోకి వచ్చిన తరవాత వాటిమీద విచారణ జరిపి, సమగ్రంగా పరిశీలించి రివర్స్ టెండరింగ్ తీసుకొస్తామని చెప్పారు. ఈరోజు ఆవిధంగా రివర్స్ టెండరింగ్ తీసుకొచ్చాం. ముందు టెండర్‌లో పొందుపరిచిన విధంగా పాలరాయి, సింక్‌లు, కిచెన్ ప్లాట్‌ఫామ్ గ్రానైట్‌లాంటివన్నీ రివర్స్ టెండరింగ్‌లో తీసివేశారని చెప్పారు. ఈ సభకు, ఈ సభద్వారా రాష్ట్రంలోని ప్రజానీకానికందరికీ తెలుపుతున్నాను. గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంలో ఏవైతే స్పెసిఫికేషన్స్ ఇచ్చారో వాటిలో ఏ ఒక్కటీ తప్పకుండా, టెండర్‌లో కామా, ఫుల్‌స్టాప్ కూడా మార్చకుండా, టెక్నాలజీ కూడా మార్చకుండా రివర్స్ టెండరింగ్‌కు వెళ్లాం.

విశాఖపట్నం, చిత్తూరు, కృష్ణా, విజయనగరం జిల్లాలలోని 14,368 ఇళ్ల నిర్మాణానికి రివర్స్ టెండరింగ్‌కు వెళ్లాం. వాటి నిర్మాణానికి గత ప్రభుత్వంలో నిర్మాణ వ్యయం రూ.707కోట్లు కాగా రివర్స్ టెండరింగ్‌లో రూ.601 కోట్లకు తగ్గింది. స్పెసిఫికేషన్స్ మార్చకుండా, ఏ ఒక్కటీ మార్చకుండా అంతకు ముందు టెండరు డాక్యుమెంట్‌లో పాలరాయి, గ్రానైట్, సింక్, ఫర్నిచర్ నిజంగా ఉన్నట్లయితే వాటితో చేయడానికి టెండర్ పిలిచాం. మోడల్ హౌస్‌గా ఆ కాలనీలోనే ఒక ఇల్లు కడతారు, వాటినే నమూనాగా అందరికీ చూపుతారు. ఆ మోడల్ ఇంటిలాగానే మిగతా ఇళ్లు కూడా తయారుకావాలి. అగ్రిమెంట్‌లో అది ఒక భాగం. రూ.706కోట్ల విలువైన పనులకు రివర్స్ టెండరింగ్‌కు వెళితే రూ.601కోట్లకు కోట్ చేశారు. అంటే ప్రభుత్వానికి రూ.106కోట్లు ఆదా అయినది. ప్రభుత్వానికి ఆదా అయిందని ఎందుకు అన్నానంటే లబ్ధిదారులకు ఆదా అయిందని ఎందుకు అనలేదంటే జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత ఒక మాట చెప్పారు. పేదవారికి 300చ.అ.తో నిర్మిస్తున్న ఇళ్లకు గత ప్రభుత్వం రేట్లు పెంచి అవినీతితో దోపిడీ చేశారు కాబట్టి వాటిమీద మనం రివర్స్ టెండరింగ్‌కు వెళ్లిన తరవాత ఆ ఇళ్లను పేదలకు ఉచితంగా ఇద్దామని, ఒక్క పైసా కూడా లబ్ధిదారులనుంచి వసూలు చేయరాదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ విధంగా ఈ ప్రభుత్వం నిర్ణయించింది, గత ప్రభుత్వం అలా నిర్ణయించలేదు. అచ్చెన్నాయుడుగారు చెప్పినది అంతా వాస్తవం కాదు. 300చ.అ ఇళ్లను లబ్ధిదారులకు ఉచితంగా ఇవ్వాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. రూ.106కోట్లు ప్రభుత్వానికి ఒక టెండర్‌లో ఆదా అయినది. 6496 ఇళ్లకు గత ప్రభుత్వం రూ.317 కోట్లకు కేటాయించగా దానిలో రీటెండరు పిలవగా రూ.271కోట్లకు కోట్ చేశారు. దానిలో రూ.46కోట్లు ఆదా అయినది. గత ప్రభుత్వం రూ.1000కోట్లకు పిలవగా, ఈ ప్రభుత్వం ఆ పనులకే రివర్స్ టెండరింగ్‌కు వెళ్లగా రూ.150కోట్లు ఆదా అయినది. గత ప్రభుత్వంలో వారు చెప్పిన లెక్కల ప్రకారం చూస్తే 15శాతం ఆదా అయినది.

గత ప్రభుత్వంలో టెండర్లలో పాల్గొన్నది చాలా పెద్ద కంపెనీలు. సింప్లెక్స్, కెఎంపి, కెపిసి, టాటా, ఎల్ అండ్ టి, షాపూర్జీ పల్లోంజీ, ఎన్‌సిసి అన్నీ చాలా పెద్ద కంపెనీలు. వాటిలో ఐదుశాతం ఎక్సెస్ పోగా 15శాతం తక్కువకు కోట్ చేశారు. ఇపుడు ప్రభుత్వానికి మిగిలినదంతా దోపిడీయే కదా! మొత్తం అవినీతి చేసి దోపిడీ చేయడానికి ప్రయత్నం చేశారు. మా అధికారులు వచ్చి లెక్కలు చూపించగా నేను ఆశ్చర్యపోయాను. రాష్ట్రంలో నిర్మించనున్న మూడు లక్షల ఇళ్ల నిర్మాణం జాగ్రత్తగా చేసుకుంటే ఒక్కో

ఇంటికి రూ.75వేలు ఆదా కావడం లెక్కవేస్తే రూ.2,626కోట్లు ఆదా అవుతుంది. ఆవిధంగా రూ.2,626కోట్లు దోపిడీ చేశారు. ఇదేనా పేదల దగ్గర ప్రతిష్టాకరమైన అంశం. పేదవారితోబాటు పంచభూతాలను కూడా దోచుకోవడానికి ప్రయత్నం చేశారు. మళ్లీ తగుదునమ్మా అంటూ ఇక్కడికి వచ్చి చెబుతున్నారు. మేం చెబుతుంటే వినడానికి కుడా ఓపికలేని పరిస్థితుల్లో ఉన్నారు.

ఐదు లక్షల ఇళ్ల నిర్మాణానికి టెండరు పిలిచి ఉంటే సుమారు రూ.4,250కోట్లు దోపిడీకి గురయ్యేది. ఇది వాస్తవమో, కాదో ఎవరు చెబుతారో చెప్పమనండి. ఇందాక తాడేపల్లిగూడెం శాసనసభ్యులు ఇళ్లు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయని, టెక్నాలజీ కూడా బ్రహ్మాండంగా ఉందని చెప్పారు. కానీ వాటి పనితీరు చూస్తే మొత్తం దోపిడీయే. ఆ కారణాలవలన 30 ప్రాజెక్టులలో నోటీసులు ఇవ్వడానికి తయారుచేశాం. లీకేజీలు అవుతున్నందున వాటిని అరికట్టాలని చెప్పాం, అది వాస్తవం. శాసనసభ్యులు ఎవరు వచ్చినా నేను వారిని అక్కడకు తీసుకెళతాను.

(హౌస్ కమిటీ విచారణ చేపించండి, హౌస్ కమిటీ వేయండి అని ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

హౌస్ కమిటీ ఎందుకు? తీసుకెళ్తాను రండి. వారి దోపిడీ చూడడానికా, ఈ లెక్కలు చూడడానికా హౌస్ కమిటీ? హౌస్ కమిటీ ఎందుకు? కాంట్రాక్టింగ్ ఏజెన్సీకి ఇచ్చాం, కాంట్రాక్టు ఏజెన్సీల పనితీరును చూడాలి. కానీ కాంట్రాక్టర్లను, ఏజెన్సీలను వెనుకేసుకొస్తున్నారు. వారిని వెనుకేసుకురావాల్సిన అవసరం, ఆవశ్యకత ఏమి వచ్చింది? వారితో గత ప్రభుత్వానికున్న లాలూచీ, అవినీతి, దోపిడీ కాదా? స్వర్గీయ రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజీవ్ గృహకల్ప నిర్మాణాల సమయంలో నేను గృహనిర్మాణశాఖను చూశాను. అపుడు యూనిట్ నిర్మాణ వ్యయం లక్ష రూపాయలు. కానీ ఇపుడు గృహనిర్మాణ వ్యయం రూ.5.75లక్షలు, రూ.6.75లక్షలు, రూ.7.75లక్షలు. గతంలో లక్ష రూపాయలు నిర్మాణ వ్యయం అయిన విషయం గౌరవసభ్యులకు తెలుసు. అప్పుడు మధురవాడలో సుమారు 25వేల ఇళ్లు కట్టాం. మీరు శ్రీకాకుళం జిల్లాకు వెళ్లేటప్పుడు మధురవాడ దగ్గర కుడివైపు చూస్తే కనపడతాయి. అచ్చెన్నాయుడుగారు కూడా ఇంటికి వెళ్లేటప్పుడు చూస్తే ఆయనకు కూడా కనపడతాయి. ఆ ఇళ్లు ఎంత బాగున్నాయో, పేదలకు ఎలా ఉపయోగపడుతున్నాయో అందరికీ తెలుసు. వాటికి అప్పటి నిర్మాణ వ్యయం కేవలం లక్ష రూపాయలు. ఆ మొత్తాన్ని ప్రభుత్వమే అపుడు భరించింది. ఇపుడు నిర్మిస్తున్న ఇళ్లను వాటితో పోల్చి మాట్లాడుతున్నారు. రూ.5.75లక్షల ప్రజాధనాన్ని, పేదవారి రక్తాన్ని ఇంటికోసం పెడుతున్నప్పుడు ఏరకంగా ఇల్లు కట్టాలి, పేదవారికి అప్పగించాలన్న ఆలోచన ఏమైనా వారికి ఉందా? తిరిగి తగుదునమ్మా అంటూ ఇక్కడికి వచ్చి మాట్లాడుతున్నారు. వారు ఏ మొహం పెట్టుకొని మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదు. అవినీతిని మా ప్రభుత్వం సహించేది లేదు, అందులోఉన్న అవినీతిని వెలికితీసి ప్రజల ముందు పెడతాం. రివర్స్ టెండరింగ్‌లో మిగులుకు వారేమి సమాధానం చెబుతారు? దానితోబాటు వారు కాంట్రాక్టింగ్ కంపెనీల గురించి మాట్లాడుతున్నారు.

ఉ. 9.40

ఫలానా కంపెనీలు పెద్దవి, ఫలానా కంపెనీలు చిన్నవనే రీతిలో ప్రతిపక్షపార్టీ సభ్యులు మాట్లాడుతున్నారు. కానీ, ఇవాళ రివర్స్ బిడ్డింగ్ నందు పాల్గొనేందుకు వచ్చిన వాళ్లెవరంటే, Santa Show Brick Projects India Pvt. Limited, New Delhi. ఆ కంపెనీ ఇప్పటికే దేశం మొత్తం మీద ఉన్న సి.డబ్ల్యు.సి. (సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్) కి సబంధించిన పెద్ద పెద్ద కాంట్రాక్ట్ పనులు చేస్తోన్న కంపెనీగా పేరొందింది. ఆ కంపెనీ యాజమాన్యమే రివర్స్ బిడ్డింగ్‌లో పాల్గొనింది. దానికి వీళ్లు ఏమి చెబుతున్నారు? అంటే, వారి లాలూచీ పడిన కంపెనీలైతే పెద్దవి, వారి దోపిడికి అవకాశం ఇచ్చే కంపెనీలైతే మంచివి, లేదా వారికి తెలిసిన వాళ్లైతే చాలా ప్రాధాన్యత కల్గినవాళ్లు, మిగతావాళ్లెవరూ కాదు అనే భావనలో వాళ్లున్నారు. ఇది ఏమిటి? సభలో అసందర్భం కాబట్టి నేను మాట్లాడటం లేదు. కానీ, ఎన్నైనా చెప్పవచ్చు. నేను వాళ్లను ఒక్కటి సూటిగా అడుగుతున్నాను. పేదవాడి కోసం ప్రభుత్వం నిర్మిస్తోన్న ఇల్లు అన్ని సౌకర్యాలతో మంచి నాణ్యతతో నిర్మించాలని భావిస్తోంది. పేద వాళ్ల కోసం ఇళ్లు ప్రభుత్వం నిర్మిస్తుందా లేకపోతే పెద్దల దోపిడీకి ఆస్కారం ఉండేట్టుగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలా? వాళ్ల ఆలోచన అదే విధంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో కట్టిన ఇళ్లలో అవినీతి జరగడం వాస్తవం కాదా? అంతేగానీ గతంలో వారు నిర్మించిన ఇళ్ల నాణ్యత కేవలం పెద్దల జేబులు నింపుకోవడానికి చేసిన కార్యక్రమం తప్ప మరొకటి కాదు. వాళ్లనే చెప్పమనండి. ఇవన్నీ వాస్తవాలు కాదా! మరో రెండు రోజుల్లో రివర్స్ టెండర్లు ఉన్నాయి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): రివర్స్ టెండర్లు అంటున్నారు.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): రివర్స్ టెండరింగ్ వల్ల గవర్నమెంట్‌కు డబ్బు వస్తోంది కదా! వారు చేసిన దోపిడిని అరికడుతున్నాం కదా! వారు చేసిన అవినీతిని, దోపిడీని మేం అరికడుతున్నాం. అలాంటి కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు సర్వశ్రీ డా. నిమ్మల రామానాయుడు, కె.అచ్చెన్నాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వి. జోగేశ్వరరావు, శ్రీమతి ఆదిరెడ్డి భవాని తదితరులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः Please..... రామానాయుడు గారూ, ఒక క్వశ్చన్‌కే 45 నిమిషాల టైమ్ అయింది. ఒక ప్రశ్నకే ఇంత సమయం పోతే ఎలా?

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): ఆయన చెప్పినదెవరికైనా అర్థం అయిందా సార్?

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): సార్, అర్థం అవ్వాలంటే, మనిషికి కావల్సింది బుర్ర సార్. మెదడు ఉంటే సబ్జక్ట్ అర్థం అవుతుంది. కేవలం మనిషిగా ఉంటే ఏమి అర్థమవుతుంది?

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): సార్, I am happy..... మంత్రి గారు ఎందుకు అలా మాట్లాడుతున్నారు. పోనీ మీకేమైనా అర్థమవుతుందా, చెప్పండి సార్.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): చివరిగా వారికి అర్థమైనా, కాకపోయినా రాష్ట్ర ప్రజానీకానికంతా అర్థమవుతుంది. వారు సభలో ప్రవర్తిస్తున్న తీరు అంతా రాష్ట్ర ప్రజానీకానికి అర్థమవుతుంది. వాళ్లు గత ప్రభుత్వ హయాంలో చేసిన దోపిడి, అవినీతి రాష్ట్ర ప్రజలకు అర్థమవుతుంది. ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం. రాష్ట్రంలో సొంత ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వాలనేదే గౌరవ ముఖ్యమంత్రి గారి ఉద్దేశ్యం. ఆ ప్రకారమే ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లుతున్నాం.

MR. SPEAKER: Question No. 756

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, డా. నిమ్మల రామానాయుడు, కె.అచ్చెన్నాయుడు తదితరులు వారి వారి స్థానాల్లో నిల్చొని మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరుతూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు.)

చాలా టైమ్ అయింది. ఇవాళ సభ ముందు 14 బిల్లులు ఉన్నాయి. దయచేసి సహకరించండి. ఒక ప్రశ్నకు 45 నిమిషాల టైమ్ ఇచ్చాను. Please cooperate..... Yes, Minister garu.....

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

మీరు అడగాల్సినవి అడిగారు, మంత్రి గారు రిప్లై ఇచ్చారు. దయచేసి కూర్చోండి. మీరు చెప్పండి మంత్రి గారూ.....

తాడేపల్లిగూడెంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

ప్రశ్న నం. 756 (52)
శ్రీ కొట్టు సత్యనారాయణ, ఎమ్మెల్యే

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమం) గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తాడేపల్లిగూడెంలోని ఏరియా ఆసుపత్రిని ఐసియు, సూపర్ స్పెషాల్టీ సదుపాయాలతో జిల్లా ఆసుపత్రిగా స్థాయిని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) సదరు ఆసుపత్రులలో అందిస్తూన్న చికిత్సల వివరాలేమిటి; సదరు ఆసుపత్రికి పాముకాటు, ప్రమాదకేసులు మున్నగు వాటికి చికిత్స అందించే సదుపాయం ఉందా, ఉన్నట్లయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ప్రభుత్వం ఎప్పటిలోగా ఎంఎన్ఓ/ ఎఫ్ఎన్ఓ మరియు జెఎస్ఎం, ఇతర ఖాళీ పోస్టులను భర్తీ చేస్తుంది. ఆ వివరాలు ఏమిటి?

గౌ. ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ఉప ముఖ్యమంత్రి (శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని):

అ) లేదండి.

ఆ) గైనకాలజిస్ట్స్, పీడియాట్రిక్స్, అనస్తీసియా, జనరల్ సర్జరీ, ఆర్థమాలాజి, డెంటల్, మెడికో లీగల్ సర్వీసులు, ప్రసూతి, శిశు ఆరోగ్య సేవలు, 24X7 కాజువాలిటీ వంటి స్పెషాలిటీ సర్వీసులను అందించడమవుతున్నది. పాముకాటు, ప్రమాదాలు, నీట మునిగిపోవడం, తేలు కాటు, విషం కేసులకు తగినన్ని ఔషధాలు, పరికరాలతో చికిత్స చేయడమవుతున్నది. ఎంఐ (గుండెపోటు) వంటి అన్ని తీవ్ర కేసులకు ప్రాథమికంగా చికిత్స అందించడమవుతున్నది. హెమటాలజి, బయోకెమిస్ట్రీ, సెరోలజి, క్లినికల్ పాథాలజీ, ఇసిజి, యుఎస్జి, ఎక్స్-రే మున్నగు వాటితో కలుపుకొని 62 రకాల రోగనిర్ధారణ పరీక్షలు (40 ఇన్- హౌస్, 22 ఔట్ సోర్సింగు) లభ్యమవుతాయి.

ఇ) ఈ ప్రతిపాదన ప్రభుత్వ క్రియాశీల పరిశీలనలో ఉంది.

(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కె.అచ్చెన్నాయుడు, డా. నిమ్మల రామానాయుడు తదితరులు వారి స్థానాల్లో నిల్చొని మాట్లాడుతూ మంత్రి గారి సమాధానం తర్వాత మాకు అవకాశం ఇస్తామని అన్నారు, అన్యాయం సార్ ఇది అంటూ వారి స్థానాలను వదిలి పోడియం వద్దకు చేరి సభకు అంతరాయం కొనసాగించారు)

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ మాకు అవకాశం ఇవ్వండి, ప్రొటెస్ట్ చేస్తాము అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః రామకృష్ణ బాబు గారూ, ప్రశ్నోత్తరాల్లో ప్రొటెస్ట్ ఉండదండీ. This is not correct. దయచేసి సహకరించండి. ప్రశ్నకు సంబంధించి ప్రభుత్వం elaborate గా సమాధానం చెప్పింది. క్వశ్చన్ అవర్‌లో ప్రొటెస్ట్ ఏమిటండీ? This is not correct. Yes, Kottu Satyanarayana garu.....

(అధ్యక్షా, ఇది మంచి పద్ధతి కాదు సార్, నిరసనగా సభ నుంచి మేం వాకౌట్ చేస్తున్నాం అంటూ పోడియం వదిలి గౌరవ సభాపతి స్థానానికి నమస్కరించి ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మిగతా సభ్యులందరూ బయటకు వెళ్లారు)

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA): అధ్యక్షా, తాడేపల్లిగూడెంలో ఏరియా హాస్పిటల్ 2001 లో ఏర్పాటుచేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అరకొర వసతులతో ప్రభుత్వం 2001లో హాస్పిటల్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఏరియా ఆసుపత్రి ఏర్పాటుకు సంబంధించి ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించినప్పటికీ కూడా ఆ స్థలంలో ఏరియా ఆసుపత్రి ఏర్పాటు కుదరదని భావించి ఆపైన మూడు సంవత్సరాల వరకు కూడా ఆనాటి ప్రభుత్వం ఎప్పుడూ జోక్యం చేసుకోకపోవడం వల్ల ఆసుపత్రి నిర్మాణం చేపట్టలేకపోయారు. ఆనాడు మునిసిపాలిటీలో చైర్‌పర్సన్‌గా ఉన్న వారు ఆనాటి ప్రతిపక్షపార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కాగా ఐదెకరాల భూమి మునిసిపల్ garbage dumping కు ఉద్దేశించిన భూమి ఉండగా ఆ భూమిని ఏరియా ఆసుపత్రి కోసం బదలాయింపుచేసి అక్కడ ఉన్న existing hospital premises ను హాస్పిటల్‌కు దత్తత చేయడం జరిగింది. ఆనాడు వంద పడకల హాస్పిటల్‌గా ప్రభుత్వం ఏర్పాటుచేయడం జరిగింది. దానికి తోడు నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తరువాత అక్కడ అదనంగా మరో 30 పడకలు జోడించడం జరిగింది. మరో పది పడకలు ఎం.బి.ఎస్.సి. ఫండ్స్ క్రింద శాంక్షన్ చేయించడం జరిగింది. ఇవాళ 140 పడకల ఆసుపత్రి తాడేపల్లిగూడెంనందు ఏర్పాటైనప్పటికి కూడా తాడేపల్లిగూడెం నేపథ్యం కూడా ఒకసారి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. తాడేపల్లిగూడెం వ్యాపారపరంగా అభివృద్ధి చెందిన పట్టణం. జిల్లా కేంద్రానికి నడిబొడ్డున తాడేపల్లిగూడెం ఉంది. తాడేపల్లిగూడెం పట్టణానికి జిల్లాలో ఏ మూల నుంచి చూసినా కూడా సమాన దూరం ఉంటుంది. అటు నేషనల్ హైవే గానీ, రైల్వే లైన్ గానీ అన్ని రకాలుగా కూడా సౌకర్యాలున్న పట్టణం తాడేపల్లిగూడెం. ఇటువంటి పరిస్థితుల్లో లక్ష పాతిక వేల జనాభా ఉన్న తాడేపల్లిగూడెం పట్టణంలో ప్రతి నిత్యం నలభై నుంచి యాభై వేల జనాభా వ్యాపారరీత్యా, ఇతర పనుల నిమిత్తం పట్టణానికి వచ్చి వెళ్తుంటారు. అలాగే తాడేపల్లిగూడేనికి దగ్గరదగ్గర పదహేను పదహారు మండలాల నుంచి ప్రజలు ఏరియా ఆసుపత్రికి వైద్యం నిమిత్తం వస్తుంటారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः కొట్టు సత్యనారాయణ గారూ, త్వరగా కంక్లూడ్ చేయండి. ఇవాళ 14 బిల్లులు సభ ముందు ఉన్నాయి.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA): అధ్యక్షా, ఇవాళ నేను గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి చెందిన అప్పటి శాసనసభ్యులు కూడా మెడికల్ కాలేజీ ఏర్పాటు వెస్ట్ గోదావరి జిల్లాకు మంజూరు అవుతుందని చెప్పడమే కాకుండా తాడేపల్లిగూడెం నందు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసినట్లైతే తగిన స్థలం ఇచ్చేందుకు అభ్యంతరం లేదని,

తాడేపల్లిగూడెం జిల్లాకు నడిబొడ్డున ఉంటుందని, ఇప్పటికే ఏలూరు పట్టణం నందు ప్రైవేట్ మెడికల్ కాలేజీ ఉంది కాబట్టి తాడేపల్లిగూడెం నందు మెడికల్ కాలేజీ ఏర్పాటుచేసినట్లైతే జిల్లాకు సౌకర్యం ఉంటుందనే ఉద్దేశంతో పెద్దయెత్తున ఆందోళన చేసి సంతకాల సేకరణ కూడా చేపట్టారు. కానీ ఆనాటి ప్రభుత్వం జిల్లా కేంద్రమైన ఏలూరు పట్టణం నందు మెడికల్ కాలేజీ ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. మేం కూడా అది న్యాయమేనని భావించి అంతటితో ఆ అంశాన్ని వదిలి వేయడం జరిగింది.

అధ్యక్షా, ప్రభుత్వం జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటుచేసినప్పుడు అక్కడ ఉన్న జిల్లా ఆసుపత్రిని షిఫ్ట్ చేయవల్సిన అవసరం ఉంటుంది. దాన్ని ఎక్కడకు షిఫ్ట్ చేస్తే బాగుంటుందనే ఆలోచన చేసినప్పుడు వివిధ నియోజకవర్గాల నుంచి శాసనసభ్యులు ముందుకు వచ్చి వారివారి నియోజక కేంద్రాల్లో జిల్లా ఆసుపత్రిని షిఫ్ట్ చేయాలని కోరిన మాట వాస్తవం. జిల్లా ఆసుపత్రిని మరోచోట ఏర్పాటు చేయాలంటే అందుకు తగ్గట్టుగా స్థలం ఉండాలి కదా! ఇవాళ తాడేపల్లిగూడెంలో ఐదెకరాల స్థలంలో ఉన్న ఏరియా ఆసుపత్రి నందు కేవలం రెండెకరాల స్థలంలో మాత్రమే బిల్డింగ్స్ నిర్మాణం జరిగింది. మిగితా మూడెకరాల భూమి అందుబాటులో ఉంది. ఆ స్థలమే కాకుండా మరో నాలుగెకరాల ప్రభుత్వ భూమిని ఆసుపత్రికి ఇవ్వడానికి నిర్ణయం జరిగింది. మొత్తం ఏరియా ఆసుపత్రి పరిధిలో తొమ్మిదెకరాల భూమి ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ఏదైనా నేషనల్ హైవే రోడ్డు పైన రోడ్డు ప్రమాదాలు జరిగినా, ఎవరైనా పాముకాటుకు గురైనా, ఎవరైనా రైతు పురుగు మందు తాగిన కారణంగా సత్వర వైద్యం అవసరమైనా ఏరియా ఆసుపత్రికే రావడం జరుగుతోంది. పురుగు మందు తాగిన కేసులు చాలా ఎక్కువగా ఉంటున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వైద్యం నిమిత్తం తాడేపల్లిగూడెంలోని ఏరియా ఆసుపత్రికే వస్తుంటారు. కానీ ఆసుపత్రి నందు సివిల్ అసిస్టెంట్ సర్జన్ గానీ, స్పెషలిస్ట్ డాక్టర్స్ గానీ లేరు. సివిల్ సర్జన్, జనరల్ సర్జన్ డాక్టర్లు కూడా ఏరియా ఆసుపత్రిలో లేరు. అలాగే ఆర్థోపెడిషియన్, పీడీయాట్రీషియన్లు కూడా లేరు. ఆర్.ఎం.ఓ.కూడా లేడు. కనీసం యాక్సిడెంట్ కేసులు హాస్పిటల్‌కు సత్వర వైద్యం నిమిత్తం వచ్చినా కూడా చూసేందుకు సంబంధిత డాక్టర్లు అందుబాటులో లేరు. అటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో యాక్సిడెంట్ కేసులు రావడం, అక్కడ ట్రామా సెంటర్ లేకపోవడం వల్ల మళ్లీ ఏలూరు, కాకినాడ, గుంటూరు లేదా విజయవాడకు వైద్యం నిమిత్తం పోవాల్సి వస్తోంది. అటువంటి పరిస్థితుల్లో మధ్యలోనే ప్రాణాలు పోయే పరిస్థితులను కూడా చూస్తున్నాం. ఇవాళ నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, తాడేపల్లిగూడెంలోని ఏరియా ఆసుపత్రి నందు ఉన్న **availability** ని చూడండి, తాడేపల్లిగూడెంకు ఉన్న నైసర్గిక స్వరూపాన్ని కూడా చూడండి. జిల్లాలో కేంద్ర స్థానంలో తాడేపల్లిగూడెం పట్టణం ఉండి పదిహేను మండలాలకు సర్వీసులు అందిస్తోన్న తాడేపల్లిగూడెం పట్టణంలో ప్రభుత్వం జిల్లా ఆసుపత్రిని ఏర్పాటుచేయడం సముచితంగా ఉంటుంది. అదేదో నాకు వచ్చే క్రెడిట్ కోసం కాదు. జిల్లాలోని వివిధ మండలాల్లోని ప్రజానీకం అవసరమైనప్పుడు సత్వర వైద్యం పొందడానికి అవకాశం ఉంటుంది. ఇవాళ ప్రభుత్వం ధ్యేయం కూడా అదే. వెయ్యి రూపాయలకు మించిన వైద్యం అంతా కూడా ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఉచితంగా

చేయిస్తామని, ప్రైవేట్ ఆసుపత్రులకు వైద్యం నిమిత్తం పంపించకుండా ప్రభుత్వ నిర్వహణలో ఒక జిల్లా ఆసుపత్రిని ఏర్పాటుచేయడం జరుగుతుందని కూడా మన ప్రియతమ గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేయాలని నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.9.50

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి(SRI CHINTHALA RAMACHANDRA REDDY)(పీలేరు): అధ్యక్షా మొదట గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఎందుకంటే గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన కిరణ్‌కుమార్‌రెడ్డిగారు పీలేరుకు ప్రాతినిధ్యం వహించారు. పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుంచి 100 పడకలుగా, వాయల్పాడు ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల నుంచి 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగారు దయతో ఉత్తర్వులు ఇచ్చారు. అంతేకాకుండా పీలేరు ఆసుపత్రికి రూ.24 కోట్లు వాయల్పాడు ఆసుపత్రికి రూ.7 కోట్లను మంజూరు చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారు ఉత్తర్వులను ఇచ్చారు. కాబట్టి తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రక్త పరీక్షలు, ఇతర పరీక్షలను చేయడానికి మెడాల్ అనే సంస్థకు అనుమతినిచ్చారు. మెడాల్ సంస్థ అవసరం లేకపోయినా ఎడాపెడా పరీక్షలను చేస్తూ, ఆ మెడాల్ సంస్థకు అక్కడి వైద్యులకు ఏమి అవినాభావ సంబంధం ఉందో తెలియదు గానీ అవసరం లేకపోయినా పరీక్షలను రాయడం జరిగింది. ఈ రోజు ప్రభుత్వం ద్వారా కొన్ని కోట్ల రూపాయలను మెడాల్ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోంది. మరొక ముఖ్యమైన విషయమేమంటే, మెడాల్ సంస్థ చేసిన పరీక్షలకు బయట క్లినికల్ లేబోరేటరీలు చేసిన పరీక్షలకు చాలా తేడా ఉంది. మరి ఏ ప్రాతిపదికన గత తెలుగుదేశం ప్రభుత్వం మెడాల్ సంస్థకు అధికారికంగా ఏజెన్సీని కట్టబెట్టారో తెలియదు. దయచేసి మెడాల్ సంస్థ మీద విచారణ చేయాలి, దీని పైన కమిటీని వేయాలి, ఎన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగమవుతోందో దీని మీద ఒక కమిటీని వేసినట్లయితే విచారణలో చాలా విషయాలు బయటకు వస్తాయి. ఇప్పటికి కూడా మెడాల్ సంస్థ నిర్వహిస్తున్న పరీక్షలలో షుగర్ లేకపోయినా షుగర్ ఉన్నట్లు నిర్ధారిస్తున్నారు. వారు చేస్తున్న పరీక్షలు తప్పులతడకలుగా ఉంటున్నాయి కాబట్టి దయచేసి దీని మీద సమగ్రమైన విచారణను నిర్వహించాలి. గత అయిదు సంవత్సరాల్లో మెడాల్ సంస్థకు తెలుగుదేశం ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలను కట్టబెట్టిందో దీని మీద సమగ్రమైన విచారణ చేయాల్సిన అవసరం ఉంది.

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(SRI ALLA KALI KRISHNA SRINIVAS)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి గత ప్రభుత్వ హయాంలో కొంత నిర్లక్ష్యానికి గురైన విషయం వాస్తవమే. ఆ విషయాన్ని గుర్తించి స్థానిక సభ్యులు గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లినప్పుడు తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిని దశల వారీగా అభివృద్ధి

చేయాలనే ఆలోచన చేయడం జరిగింది. ఆ కార్యక్రమంలో భాగంగానే ఈ సంవత్సరం నాబార్డ్ నిధులను సుమారు రూ.11 కోట్ల 22 లక్షలను ఆసుపత్రి అభివృద్ధి నిమిత్తం గౌరవ ముఖ్యమంత్రి గారు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం కేటాయించిన ఆ మొత్తంతో ఎంసిహెచ్ బ్లాక్ ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసిన తర్వాత దశల వారీగా పూర్తిగా తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. అదేవిధంగా డాక్టర్లు, నర్సులు, మిగిలిన టెక్నీషియన్స్ విషయంలో ఆ ఆసుపత్రిలో కొంత కొరత ఉందని గౌరవ సభ్యులు చెబుతున్నారు. 2020 సంవత్సరం మే నెలాఖరు నాటికి రాష్ట్రంలో ఉన్న అన్ని ఆసుపత్రుల్లో ఉన్న డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, టెక్నీషియన్స్, ఇలా మొత్తం ఖాళీలను భర్తీ చేయమని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఆదేశించడం జరిగింది. వారి ఆదేశాల మేరకు 2020 మే నెలాఖరు నాటికి తప్పకుండా తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రితోబాటు మిగిలిన అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా మరొక సభ్యుడు అడిగిన ప్రశ్నకు పూర్తిగా దానిని పరిశీలన చేసి తగిన సమాధానం ఆ సభ్యుడికి పంపిస్తాము.

శ్రీ కొట్టు సత్యనారాయణ(SRI KOTTU SATYANARAYANA)ః అధ్యక్షా మంత్రిగారు సమాధానమిస్తూ దశల వారీగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు సంతోషం. కానీ నేను కోరేదేమంటే తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో ఇన్-పేషెంట్స్‌గా వచ్చే కేసుల గురించి ఒక్కసారి పరిశీలన చేయమని కోరుతున్నాను. ఇవాళ తాడేపల్లిగూడెంలో 23 డయాలసిస్ మెషిన్స్ ఉంటే జిల్లా ఆసుపత్రిలో కూడా అన్ని డయాలసిస్‌లు జరగడం లేదు. ప్రతి నెల 1516 డయాలసిస్‌లు జరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ డాక్టర్లు లేరు. డాక్టర్లు లేకపోవడం వలన తాడేపల్లిగూడెం ఏఆర్‌టి సెంటర్‌కి హెచ్ఐవీ పేషెంట్లు చాలా మంది వస్తున్నారు. ప్రతి నెలా ఆ సెంటర్ నుండి 5466 మంది మందులను తీసుకెళుతున్నారు. అక్కడ 12,120 మంది హెచ్ఐవి పేషెంట్లు రిజిష్టరై ఉన్నారు. అటువంటి సెంటర్‌ను అవకాశం వచ్చినప్పుడు జిల్లా ఆసుపత్రిగా తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేయకపోతే యాక్సిడెంట్లు జరిగినప్పుడు ట్రామాకేర్ సెంటర్ లేకపోయినా ఇబ్బందవుతుంది. జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేయడం వలన మాకు లాభమేమంటే అడిషనల్ పోస్టులు శాంక్షన్ అవుతాయి. ఎక్కువ మంది డాక్టర్లు ఉంటారు. ఏ పేషెంటుకు ఎటువంటి వైద్య సేవలు కావాలన్నా దానిని ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుంది. నేను తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే ఏలూరులో ఉన్న జిల్లా కేంద్రాన్ని తాడేపల్లి గూడెంలో ఏర్పాటు చేయమని తమరి ద్వారా నేను గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. దయచేసి దానిని సభాపూర్వకంగా ప్రకటించి తాడేపల్లిగూడెంలో జిల్లా కేంద్రంను ఏర్పాటు చేస్తామని చెప్పాల్సిందిగా గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(SRI ALLA KALI KRISHNA SRINIVAS)ః అధ్యక్షా గౌరవ సభ్యులు కొట్టు సత్యనారాయణగారు అడిగిన ప్రశ్నకు తప్పకుండా ఆయన ప్రతిపాధించిన తాడేపల్లి గూడెం

ప్రభుత్వ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయాలన్న ప్రతిపాదన ఏదైతే ఉందో తప్పకుండా జిల్లా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసే ఆలోచన తప్పకుండా ఆ అవకాశలను పరిశీలన చేసి త్వరలోనే దాని సాధ్యాసాధ్యాలను సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది. అదేవిధంగా మరొక గౌరవ సభ్యులు మాట్లాడుతూ పిపిపి మోడ్‌లో రక్త పరీక్షలకు సంబంధించి ఆ మెడాల్ అనే సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. దానికి వచ్చే సంవత్సరం నవంబర్ వరకు అవకాశం ఉంది. ఈ లోపు దానికి సంబంధించి పూర్తిగా అసలు ప్రభుత్వం ఏ విధమైన ఆలోచనను దీనికి సంబంధించిన డయాగ్నోసిస్ విషయంలో కానివ్వండీ, బ్లడ్ టెస్ట్‌లకు సంబంధించి కానివ్వండి, ప్రభుత్వం పూర్తిగా ఒక ప్రణాళికబద్ధంగా ఒక ఆలోచన చేయబోతుంది. త్వరలో అవన్నీ కూడా కార్యరూపం దాలుస్తాయి. ముఖ్యమంత్రిగారు ఆ దిశగా ఆలోచన చేస్తున్నారు. దానికి సంబంధించిన పూర్తి వివరాలను కొద్ది రోజుల్లో వస్తాయి. గౌరవ సభ్యులు అడిగిన వివరాలను సవివరంగా సమర్పించడం జరుగుతుంది.

శ్రీ కొట్టు సత్యనారాయణ(SRI KOTTU SATYANARAYANA) : (మైక్ పర్మిషన్ లేకుండా) జిల్లా ఆసుపత్రిగా ప్రకటించినందుకు గౌరవ మంత్రి గారికి తమరి ద్వారా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో ప్రభుత్వ మద్యం దుకాణాల అద్దెలు

ప్రశ్న నెం. 540(53)

సర్వశ్రీ/శ్రీమతి ఆదిరెడ్డి భవాని, అశోక్ బెందాళం, అనగాని సత్యప్రసాద్, డా.నిమ్మల రామానాయుడు, మద్దాలి గిరిధరరావు, డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ఉప-ముఖ్య మంత్రి (ఆబ్కారి) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రభుత్వ మద్యం దుకాణాలను ప్రారంభించినట్టి భవనాల యజమానులకు అధిక రేట్లతో అద్దెను చెల్లించడమవుతుందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమైందా?

ఆ) రాష్ట్రంలో అద్దె చెల్లిస్తున్న అట్టి 3500 దుకాణాల జిల్లా వారీగా దుకాణం వారీగా వివరాలేమిటి?

ఇ) రాష్ట్రంలో బెల్టు షాపుల స్థానంలో సంచార మద్యం దుకాణాలు వచ్చిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా?

ఈ)నివాస ప్రాంతాల మధ్య ప్రభుత్వం మద్యం దుకాణాలు ప్రారంభించుటపై మహిళలు నిరసన తెలుపుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమైందా?

ఉ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలేమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్య మంత్రి (ఆబ్కారీ)(శ్రీ కలత్తూర్ నారాయణస్వామి)

అ) లేదండీ.

ఆ) వివరాలను జతపరచడమైంది.

ఇ) లేదండీ.

ఈ) అవునండీ.

ఉ) అట్టి దుకాణాలపై వచ్చిన అన్ని వాస్తవ నిరసనలను పరిశీలించి వాటిని ఏర్పాటు చేయకపోవడం లేదా ఎటువంటి అభ్యంతరాలు లేని ప్రదేశాలకు తరలించడం జరిగింది.

ఒక్కొక్క దుకాణం యొక్క సగటు నెలవారీ అద్దె			
వరుస సంఖ్య	జిల్లా	చిల్లర మద్యం దుకాణాల సంఖ్య	ఒక్కొక్క దుకాణం యొక్క సగటు నెలవారీ అద్దె
1	2	3	4
1	శ్రీకాకుళం	190	18445
2	విజయనగరం	168	20549
3	విశాఖపట్టణం	308	28491
4	తూర్పు గోదావరి	425	23437
5	పశ్చిమ గోదావరి	375	15991
6	కృష్ణా	264	32090
7	గుంటూరు	281	26024
8	ప్రకాశం	260	18212
9	ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు	278	23989
10	చిత్తూరు	340	13079
11	వైఎస్‌ఆర్ కడప	204	17218
12	అనంతపురము	198	17516
13	కర్నూలు	165	12622
	వెరశి మొత్తం	3456	20946

శ్రీమతి ఆదిరెడ్డి భవాని (SMT. ADIREDDY BHAVANI) (రాజమండ్రి నగరం): అధ్యక్షా ముఖ్యమంత్రి గారు ఎన్నికలకు ముందు సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పడం జరిగింది.

(ట్రెజరీ బెంచీల సభ్యులు "దశల వారీగా అమలు చేస్తామని చెప్పాము " అన్నారు)

ఇప్పుడు ఎన్నికైన తర్వాత దశల వారీగా చేస్తున్నారు. అది మరి మాట తప్పడం కాదా అధ్యక్షా? మద్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరు చూస్తుంటే మద్యం నియంత్రిస్తున్నట్లు ప్రజలకు భ్రమ కల్పిస్తూ ఆదాయం ఏమీ తగ్గకుండా ముందుకెళుతున్నట్లు కనిపిస్తోంది. షాపులు తగ్గాయని

చెబుతున్నారు గానీ మద్యం మీద ఆదాయం మాత్రం ప్రభుత్వానికి బాగానే వస్తోంది. అన్ని బ్రాండ్ల మీద కూడా ధరలను విపరీతంగా పెరిగిపోవడం కూడా జరిగింది. అలాగే షాపుల అద్దెలు కూడా విపరీతంగా పెంచేశారు. అవి కూడా చాలా పెద్దయెత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ కార్యకర్తలే ఆ అద్దెలు తీసుకున్నట్లు ఉన్నాయి. అందువల్ల అద్దెలను కూడా ఎక్కువ పెంచేశారు. గతంలో రూ.20 వేలు ఉన్న అద్దెను ఇప్పుడు రూ.40 వేలు రూ.50 వేలు కూడా వసూలు చేస్తున్నారు. మరొక ప్రధానమైన ఆరోపణ ఏమంటే ఈ షాపులు గృహాల మధ్యలో, పాఠశాలల దగ్గర, దేవాలయాల దగ్గర ఉండటాన్ని మనం చాలా చోట్ల చూస్తున్నాము.

ఉ.10.00

అధ్యక్షా, మా రాజమండ్రి నియోజకవర్గంలో పెద్దఎత్తున మహిళలు నా దగ్గరకు వచ్చి వాళ్ల ఇళ్ల పక్కన మద్యం షాపులు పెడుతున్నారని చెప్పారు. అధికారులతో మాట్లాడినా కొన్నిచోట్ల లాభం లేకపోవడంతో మహిళలందరూ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. ఎందుకంటే వాళ్ల భర్తలు రాత్రి ఎప్పుడో పని అయ్యాక వస్తారు. ఈలోపు ఆ మహిళలంతా చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్కు వెళ్లే చిన్న చిన్న పిల్లలు చూస్తుండగా పక్కన మద్యం షాపులు పెట్టడమేమిటని ప్రశ్నిస్తున్నారు. చాలాచోట్ల ఎక్సైజ్ అధికారుల కొరత కూడా ఉన్నట్లుంది. చాలాచోట్ల తూతూ మంత్రంగానే చెకింగ్స్ జరుగుతున్నాయి. దానిపైన కూడా ప్రభుత్వం దృష్టి పెట్టవలసిందిగా కోరుతున్నాను. రాత్రి 8.00 గంటల వరకు విక్రయాలు జరిగినా తరవాత అందులో పనిచేసే సిబ్బంది బయట అమ్మకాలు చేయడం కూడా మా దృష్టికి వచ్చింది. ఈ షాపుల్లో ఉద్యోగం చేసే కుర్రవాళ్లు చాలామంది డిగ్రీలు చదువుకున్న వాళ్లున్నారు. వాళ్లందరితో ఈ మద్యం కోసం వచ్చేవాళ్లు అన్పార్లమెంటరీ లాంగ్వేజ్ వాడుతున్నారని ఇబ్బందులు పడటం కూడా మా దృష్టికి వచ్చింది. ఏవైనా మంచి మంచి కంపెనీలు తీసుకుని వచ్చి డిగ్రీ చదువుకున్న కుర్రవాళ్లకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇప్పించాలి. ఇలాంటి షాపుల్లో పనిచేస్తున్న వాళ్లు అన్పార్లమెంటరీ లాంగ్వేజ్ వినాల్సి వస్తుందని ఇబ్బందులు పడుతున్నారు. అధ్యక్షా, ఇదివరకు చాలా బ్రాండ్స్ ఉండేవి.(సభలో నవ్వులు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः నీకెందుకురా తల్లీ ఆ బ్రాండ్ల విషయం. మిగతా సభ్యులు మాట్లాడతారు వదిలేయండి (నవ్వుతూ).

శ్రీమతి ఆదిరెడ్డి భవాని(SMT. ADIREDDY BHAVANI) ः అధ్యక్షా, ప్రభుత్వానికి కమీషన్ వచ్చే బ్రాండ్స్ ఇప్పుడు వాడుతున్నారనే విషయం వాస్తవం.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः ప్లీజ్ ప్లీజ్. సభ్యురాలు మాట్లాడుతున్నారు. మాట్లాడనీయండి. ఆమె అభిప్రాయం చెప్పనీయండి.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని(SMT. ADIREDDY BHAVANI) ः అధ్యక్షా, నాటుసారా చాలా విపరీతంగా పెరిగిపోయింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అది చాలా వరకు నిర్మూలించారు. గంజాయి గానీ ఇతర illicit పదార్థాలు కూడా గతంలో చాలా వరకూ నిర్మూలించారు. అవన్నీ కూడా ఇప్పుడు పెద్దఎత్తున పెరుగుతున్నాయి. మా నియోజకవర్గంలోనే చాలా రిపోర్టులు మాకు వచ్చాయి. నాటుసారా వలన ప్రజల ప్రాణాల మీదకు వస్తే ఆ బాధ్యత ప్రభుత్వానిది కాబట్టి ప్రభుత్వం దృష్టికి వస్తే దానికి తగ్గట్టు చర్యలు తీసుకుని పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంటుంది. ఏదైతే వారు మద్యపాన నిషేధం చేస్తామనే మాటకు కట్టుబడి ఉంటామని చెప్పారు. తొందరలో వారి మాట నిలబెట్టుకోవాల్సిందిగా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU)ः ధన్యవాదాలు అధ్యక్షా. మద్యపాన నిషేధం చేస్తామని ఆరోజు ప్రచారం చాలా ఘనంగా చేశారు. కానీ ఈరోజు వాస్తవ పరిస్థితులు చూసినట్లైతే గ్రౌండ్ లెవల్లో దానికి భిన్నమైన పరిస్థితులున్నాయి. నూతన ఎక్సైజు పాలసీ వైసీపీ నాయకులకు కాసుల వర్షం కురిపిస్తున్నది. నెలకు రూ.8000 రెంట్ కూడా రాని భవనాలకు ఇవాళ రూ.80,000 చెల్లిస్తున్నారు. ఎంత అన్యాయం అంటే దారిలేని దుకాణాలకు రూ.60,000 చెల్లిస్తున్నారు. వాళ్ల షాపు కోసం గోడ బద్దలు కొట్టి ప్రభుత్వం తరపునే దారులు వేస్తున్నారు. ఈరకంగా వైసీపీ నాయకులు రెంట్ బేస్‌ని ఉపయోగించుకుని ప్రభుత్వాదాయానికి గండికొడుతున్న విషయాన్ని మీదృష్టికి తీసుకువస్తున్నాను. రెండవది, బెల్టుషాపులను నిరోధించామని ప్రభుత్వం చెబుతున్నది, రెండోవైపున మొబైల్‌షాపులు వచ్చాయి. ఎక్కడికక్కడ మొబైల్ షాపుల్లో పెట్టుకుని లిక్కర్ అమ్మే పరిస్థితి ఉంది. మొన్న నేను కూడా చూశాను. శనివారం సంతలో ఉల్లిపాయలు, కూరగాయలు అమ్ముతారు. కానీ ఒక వ్యక్తి ఒక సంచిలో 15 కాయలు, మరో సంచిలో 20 కాయలు పెట్టుకుని ఎవరికి కావాలో అక్కడ అమ్ముతున్న మొబైల్ షాపులు చూశాము.

లిక్కర్‌కు బ్రాందీషాపులో ఒక రేటుంది. బార్‌లో ఒక రేటుంది. దానితో బ్రాందీషాపు నుంచి అక్రమంగా లిక్కర్ బార్లకు వెళుతోంది. (బెల్) ఎందుకంటే బ్రాందీషాపు కంటే బార్‌లో ఎక్కువ రేటుండటం వలన లిక్కర్ షాపునుంచే బార్లకు తీసుకువెళ్లి అమ్ముతున్న పరిస్థితి. దీనివలన ప్రభుత్వ ఆదాయం దెబ్బతింటుంది. రెండవది లిక్కర్ రేట్లు 25 శాతం నుంచి 50 శాతానికి పెంచేయడం వలన ఇవాళ నాటుసారా వస్తోంది. మా ఇంట్లో పనిచేసే ఆమె చెప్పింది. గతంలో రూ.100 నిప్ ఉంటే అతను రూ.200 సంపాదిస్తే సగం సంపాదన రూ.100 నిప్‌కు ఖర్చుపెట్టేవాడు. కానీ ఈరోజు రూ.200 చేయడంతో మొత్తం సంపాదనంతా లిక్కర్‌కే సరిపోతుందని ఒక పేద మహిళ ఈరోజు ఆవేదన చెందింది

అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోంది. ధరలు ఎందుకు పెంచారని అడిగితే ధరలు పెరిగితే వినియోగం తగ్గుతుందని చెప్పారు. ఆర్టీసీ ధరలు పెంచారు. అంటే ఆర్టీసీలో ప్రయాణీకులను తగ్గించాలని అర్థమా? అందుచేత వారు వాస్తవాలు దృష్టి పెట్టుకుని J.Tax కు పరిమితమైన బ్రాండ్‌లు మాత్రమే షాపుల్లో ఇస్తున్నారు. జె.ట్యాక్సు వలనే ఈరోజు ధరలు పెరుగుతున్నాయి. అందుచేత కచ్చితంగా ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేస్తున్నాను. మొబైల్ షాపులు ఉన్నాయో,లేవో చెప్పమనండి.

శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు(SRI VELAGAPALLI VARAPRASAD RAO)(గూడూరు): అధ్యక్షుల వారికి ధన్యవాదాలు. నేను 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్నప్పుడు నా అనుభవం రామానాయుడు గారికి, తెలుగుదేశం వాళ్లకు చెబుతున్నాను. సూళ్లూరుపేట దగ్గర ఇలుపూరు గ్రామంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉన్న చోట వంద ఇళ్లకు 5 బెల్టుషాపులున్నాయి. అంటే 20 ఇళ్లకు ఒక బెల్టుషాపు ఉండటం వలన అక్కడుండే కూలీలు ఆరోజు తాము కూలీచేసుకుని వచ్చిన సాయంకాలానికే వాళ్ల డబ్బులు తెలుగుదేశం వాళ్ల పాకెట్‌లోకి వెళ్లేలా పరిస్థితి ఉందని నేను అప్పటి ముఖ్యమంత్రి గారికి లేఖ రాశాను. పేదవాళ్ల వేతనాలన్నీ వెళ్లిపోతున్నాయి, వంద ఇళ్లున్న ఇళ్లకు ఐదు బెల్టుషాపులు చాలా దురదృష్టకరం, దయచేసి అవి తీసేలా ఏర్పాటు చేయమని అంటే ముఖ్యమంత్రి గారి నుంచి కనీసం ఆ లెటర్‌కు రిప్లై రాలేదు. ఆరోజుకు మంత్రిగారికి ఒక కాపీ ఇస్తే దానికి కూడా రిప్లై రాలేదు. ఆ 5 బెల్టుషాపులు వై.ఎస్.ఆర్.పార్టీ అధికారంలోకి వచ్చే వరకు ఉన్నాయి. చాలా దురదృష్టకరమని ఒకసారి గుర్తు చేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి(SRI KALATTUR NARAYANASWAMY)ః అధ్యక్షా, మద్యపానంపై మాట్లాడే నైతిక హక్కు కూడా వారికి లేదు. ఎందుకంటే ఆ పార్టీ అబద్ధాలతో పుట్టి అబద్ధాలతోనే పెరుగుతూ వస్తున్నది. కారణం ఏమంటే ఎన్‌టి రామారావు గారు మద్యపాన నిషేధాన్ని పూర్తిగా అమలుచేసేటప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఓట్లకోసం రామారావు గారు ఏమి చెబుతున్నారో అది నేను మేనిఫెస్టోలో పెడుతున్నాను, కచ్చితంగా పూర్తిగా అమలు చేస్తానని, మహిళలకు ఒక కానుక అని చెప్పారు. ఆరోజు మేనిఫెస్టోలో చంద్రబాబు నాయుడు గారు చెప్పిన మాటను మీకు గుర్తు చేస్తున్నాను. మహిళలంతా ఆశపడ్డారు. మహిళా వ్యవస్థకూడా ముందుకు వస్తుందనే ఆశతో చంద్రబాబు మాటలు నమ్మి ఓటేశారు. మహానుభావుడు చంద్రబాబు నాయుడు గారు రావడం.. సార్, నేను చాలాసేపు మాట్లాడతాను. మీరు నాకు అవకాశం ఇవ్వాలి. కచ్చితంగా ఈరోజు మీరు నాకు అవకాశం ఇవ్వాలి. ఎన్ని ప్రశ్నలు ఉన్నప్పటికీ నేను ప్రతిపక్ష సభ్యులకు జవాబు చెప్పాలి. చంద్రబాబు గారు పాలిటిక్స్ తెలియకుండానే వచ్చారు.

(సబ్జెక్టు పైన మాట్లాడండి అని టిడిపి సభ్యులు డా.నిమ్మల రామానాయుడు అన్నారు)

నేను సబ్జెక్టుపైన మాట్లాడతాను. వారు అడిగిన వాటికి జవాబు చెబుతాను. వారికి మాట్లాడే అర్హత లేదు. వెన్నుపోటు పొడిచిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు.

ఉ. 10.10

వారికి మాట్లాడే అర్హత లేదు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో మద్యం పాలసీ మందు తాగు, తాపించు అనే విధంగా ఉంటే, మా జననేత దేవుని, ప్రజల, మహిళల ఆశీస్సులతో వచ్చిన జననేత మద్యము మాను, మాన్పించు అన్న నినాదంతో వచ్చారు, మహిళలకు ఇచ్చిన కానుక.

(ప్రతిపక్ష సభ్యులు మద్యం ధరలు పెంచారు అన్నారు)

అధ్యక్షా, ధరల పెరుగుదలపై కూడా మాట్లాడుతాను. గౌరవ సభ్యురాలు చాలా చక్కగా మాట్లాడే కార్యక్రమం చేశారు, కానీ గతప్రభుత్వం మద్యపాన నిషేధం మరచి, మద్యం విక్రయించి ప్రభుత్వాన్ని నడిపే కార్యక్రమం చేశారు. ప్రజలను ఏమార్చి 80 శాతం మద్యం విక్రయించి గతంలో పరిపాలనకు వచ్చారు. సోదరి సభ్యులు బాటిల్స్ సరిగా సరఫరా చేయడం లేదని మాట్లాడారు. దశల వారీగా మద్యపాననిషేధం అమలు జరుగుతుంటే అసలు వారికెందుకు బాధో నాకు అర్థం కాలేదు. మద్యం బాటిల్స్ పుష్కలంగా సరఫరా చేయండి అంటున్నారు. మేము గతంలో బాగా తాగేలా ఏర్పాట్లు చేశాము, మీరు నిర్మూలించవద్దు, బాటిల్స్ సరఫరా చేయండని చెబుతున్నారు. అధ్యక్షా, వారి ప్రభుత్వంలో మద్యం ఏరులై పారింది. మద్యం ప్రైవేట్ వ్యాపారుల చేతికి అప్పగించారు.

(ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వం మద్యం ధరలు పెంచింది అన్నారు)

అధ్యక్షా, కొంత ఓపికగా వినాలి, గత మూడు నెలలుగా మద్యం వినియోగం తగ్గింది. తాగేవారు తగ్గారు. ఏప్రిల్ నెలలో 48.33 శాతం, మే నెలలో 4.15 శాతం జూన్ నెలలో 9.12 శాతం జులై నెలలో 20.40 శాతం తగ్గింది. ఆగస్ట్ నెలలో –2.05 శాతంతో మద్యం తగ్గుదల ఉంది. ఈ విధంగా తగ్గుతుంటే ప్రతిపక్ష పార్టీ సభ్యులకు ఎందుకు కడుపు మండుతుందో అర్థం కాలేదు.

(ప్రతిపక్ష సభ్యులు తగ్గలేదు పెరిగాయి అన్నారు)

ప్రతిపక్ష సభ్యులను తమద్వారా నేరుగా ప్రశ్నిస్తున్నాను. అధ్యక్షా, రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని అమలు జరపాలా ? వద్దా? వారి ఉద్దేశం ఏమిటో చెప్పగలరా అని ప్రశ్నిస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు సంపూర్ణ మద్య నిషేధంపై సభలో తీర్మానిద్దాము అన్నారు)

దశలు వారీగా మద్యపాన నిషేధం తీసుకువస్తామని మహిళలకు ఇచ్చిన కానుకను జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే దశల వారీగా మద్యనిషేధంలో భాగంగానే 20 శాతానికి తగ్గించారు. గత ప్రభుత్వంలో 4380 మద్యం షాపులు ఉండగా ఇరవై శాతానికి తగ్గిస్తూ 3500 షాపులకు

కుదించడం జరిగింది. వారు రెంటు అంటున్నారు వాటిని గురించి క్షుణంగా తమకు తెలియజేస్తాను. రెంటు షాపుల ఏర్పాటనేది ఏదో నామినేటెడ్ గానో, లేదా మరేదో ఆలోచన మా ముఖ్యమంత్రి గారికి రాలేదు. ఐఏఎస్ హోదా కలిగిన జాయింట్ కలెక్టరు గారి ఆధ్వర్యంలో మరో ఆరుగురు ప్రభుత్వ ఉద్యోగులతో కలసి చేయడం జరిగింది. రూమ్స్ రెంట్‌కు తీసుకుని షాపులు ఏర్పాటు చేయడం జరిగింది. ఏపీఎస్‌బీసీఎల్ ద్వారా అమ్మకాలు చేసే కార్యక్రమం తీసుకువచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి గారు సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని దశలవారీగా అమలుజరపాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. షాపుల టెండర్లులో వైఎస్ఆర్‌సీపీకి చెందిన ఎవరూ ముందుకు రాకపోయినా దాదాపు ఎనభైశాతం తెలుగుదేశం పార్టీకి చెందినవారే టెండర్లు వేసేందుకు వచ్చారు.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.బుచ్చయ్య చౌదరి తమ స్థానంలో కూర్చొని టెండరు దారులు పార్టీ సింబల్ ఏమన్నా కలిగి ఉన్నారా అన్నారు)

తెలుగుదేశం పార్టీ సపోర్టర్స్ నుండి మద్యం షాపులు, బార్ల నిర్వహణకు అద్దెకు తీసుకున్న వివరాలు చెబుతాను. విశాఖపట్నం జిల్లాలో జనప్రియ గ్రూప్ కేవీఆర్ ప్రసాద్ టీడీపీ స్ట్రాంగ్ సపోర్టర్ ముందుకు వచ్చారు. అక్కడ ఎటువంటి నూతన షాపు అద్దెకు దొరకనందున ప్రభుత్వం టీడీపీ వారి నుండి పాత షాపునే అద్దెకు తీసుకు రావలసి వచ్చింది. వారు కూడా ముందుకు రానట్లైతే అక్కడ మద్యనిషేధం డైబ్బై శాతానికి పైగా అమలు చేసినట్లయ్యేది. ఎందుకు చెబుతున్నాను అంటే గౌరవ సోదరి సభ్యులు వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలకు చెందిన షాపులు అద్దెకు తీసుకున్నామన్నారు. ఆ దుస్థితి మాకు లేదు. వారు ముందుకు రానట్లైతే గౌరవ సభ్యులు రామానాయుడు చెప్పినట్లుగా మద్యపాన నిషేధం అమలుకు సహకరించినట్లే. దశల వారీగా మద్యనిషేధం అమలు చేయబోతున్నాం ఇప్పటికే 20శాతం తగ్గించాము. ఏకకాలంలోనే మద్యపాన నిషేధం అమలు చేసినట్లైతే ప్రజలు అనారోగ్య సమస్యలకు గురి అయ్యే అవకాశం ఉందని మేధావులు, డాక్టర్లు ఇచ్చిన సలహాను అనుసరించాం కాబట్టే దశల వారీగా మద్యనిషేధం అమలు చేస్తున్నాం. అందులో భాగంగానే ఈ 20శాతం తగ్గుదల. గత ప్రభుత్వంలో మద్యం షాపులు, బార్లు అధిక భాగం తెలుగుదేశం పార్టీకి చెందిన వారికే దక్కాయి. అధ్యక్షా వీరు నేను ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై కోర్టును ఆశ్రయించారు. నేనేమన్నానంటే చంద్రబాబు గారు కానీ, వారి కుమారుడు కానీ మద్యం షాపుకు దరఖాస్తు చేసుకుంటే లాటరీ విధానం ద్వారా షాపు వస్తే పొందవచ్చు అన్నాను. నేనేదో అధిక షాపులు వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలకు ఇస్తున్నట్లు అఫిడవిట్ దాఖలు చేశారు. జగన్మోహన్‌రెడ్డి గారి ఆదేశాలను అనుసరించి వైఎస్ఆర్‌సీపీకి చెందిన నాయకులెవరూ మద్యం వ్యాపారం చేసేందుకు ముందుకు రావడం లేదు. వైఎస్ఆర్‌సీపీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. అధికంగా తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రజలే మద్యం వ్యాపారాలు చేశారు. గౌరవ సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు గారికి చెందిన సొంత మనిషి డి.కె.కిషోర్‌కు సంబంధించి నాలుగు మద్యం షాపులు ఉన్నాయి. అదే విధంగా మరో టీడీపీ సపోర్టర్ ఎస్. కాంతారావు కూడా ప్రతిపక్ష సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబుగారికి సంబంధించిన వ్యక్తులే.

(ప్రతిపక్ష సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తమ స్థానం నుండి లేచారు)

నిజంగా ఎన్.టి. రామారావు గారి ఆలోచనా విధానాలు వారికి ఉండి ఉంటే చిత్తశుద్ధితో జగన్మోహన్‌రెడ్డి గారు ప్రవేశపెట్టిన దశలవారీగా మద్యనిషేధం అమలో భాగంగా తీసుకువస్తున్న స్వల్ప సంఖ్యలో ఆ మద్యం షాపులకు కూడా ఆన్‌లైన్ అప్లికేషన్ వేసేందుకు ముందుకు వచ్చేవారు కాదు కాబట్టి వారికి కానీ, వారి కార్యకర్తలకు కానీ ఎన్‌టీఆర్ గారికి ఉన్న ఆలోచనా విధానాలు లేవు.

ఉ .10.20

మీకు నిజంగా ఎన్‌టి రామారావుగారి ఆలోచనలు గానీ ఉండుంటే, ఎవరూ కూడా ఆన్‌లైన్లో అప్లై చేయకూడదనే ఒక జ్ఞానం వారికి గాని, వారి పార్టీకి గాని, వారి కార్యకర్తలకు గాని ఉండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. జగన్మోహన్‌రెడ్డిగారు ఈరోజు మద్యపాన నిషేధాన్ని దశలవారీగా అమలుచేసే కార్యక్రమాన్ని తీసుకొచ్చి చిత్తశుద్ధితో చేస్తున్నారు. రెంట్లు ఎక్కువయ్యాయని జగన్మోహన్‌రెడ్డిగారు ఆలోచిస్తున్నారు. ఎందుకంటే పాత షాపులకు ఇవ్వాల్సి వచ్చింది. వాళ్లదగ్గర సీసీ కెమెరాలు ఉన్నాయి. వాటికి రెంట్లు కూడా వాళ్లకిష్టమొట్టినట్లు విపరీతంగా పెంచారు. అయినా గత ప్రభుత్వంలో ప్రైవేటు వ్యాపారస్తుల చేతుల్లో పడి అప్పుడు వారికి భయపడి మా డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అధికారులు ఒక 10శాతమో, 15శాతమో లాలూచీ అయి ఇటువంటి రెంట్లు పెంచేందుకు కూడా కారణం అయింది. అందుకే జగన్మోహన్‌రెడ్డిగారు కచ్చితంగా దీనిని మళ్లీ మేము రివర్స్ టెండరింగ్ కూడా వేసే కార్యక్రమం తీసుకుని వస్తామని ఒక ఆలోచనతో ఎంక్వైరీ కూడా పెట్టడం జరిగింది. ఎందుకంటే వారందరూ ప్రజలను ఏమారుస్తున్నారు, తప్పదోవ పట్టిస్తున్నారు. ఎక్కడో మహిళలు ధర్నా చేశారంట.

అధ్యక్షా, ఈరోజు మన సోదరీమణికి చెబుతున్నాను. మేము టైమింగ్స్‌ను కూడా తగ్గించాము. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటలవరకూ షాపులను నడిపించే దౌర్భాగ్య పరిస్థితిలో వారున్నారు. మన ముఖ్యమంత్రిగారు ఉదయం 11గంటల నుంచి రాత్రి 8 గంటలవరకూ నడిపించేందుకు సీరియస్‌గా నిర్ణయం తీసుకున్నారు. మా ముఖ్యమంత్రిగారు రెండు అడుగులు ముందుకేశారు. ఆయన ఒక యుగ పురుషుడి కడుపున పుట్టిన వ్యక్తి. మానవత్వం ఉన్న వ్యక్తి. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవుడు ఏవిధంగా అందరికీ సమానమో, పార్టీ, కులం, మతం అని లేకుండా దేవుని స్వరూపంలో వచ్చిన మహానుభావుడు జగన్మోహన్‌రెడ్డిగారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ముఖ్యమంత్రిగారు ఆరు గంటలకే షాపులను మూసేద్దామన్నారు. ఆరు గంటలకే మూసేస్తే బాగోదు, ఏడు గంటల వరకూ పెట్టండి అని అన్నాం. కొంచెం సేపు ఆలోచించారు. ఏడు గంటలవరకూ కూడా వద్దు, ఎనిమిది గంటలవరకూ ఇస్తున్నాము. సమయాన్ని తగ్గించేస్తాము అని చెప్పారు. మానవతా దృక్పథంతో, సమాజం బాగుపడాలనే ఆలోచనతో వారు చెప్పడం జరిగింది. టెండర్లు కూడా మా చీఫ్

సెక్రటరీగారు, మేమందరం కూడా మాట్లాడుకుని మన ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగింది. నిజంగా వాళ్లు ఎక్కువ లబ్ధిపొందుతున్నారనే ఉద్దేశంతో కాదు, రెంటు ఎక్కువ అయిందని వారు చెబుతున్నారు. కాబట్టి నేను మా ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను, దీనిని కూడా రివర్స్ టెండరింగ్ చేయాల్సిందిగా వారిని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అది చేస్తే వారు తెచ్చుకున్న షాపు యజమానులందరూ వారిని చితకబాదుతారు. 100శాతం మీ ఇండ్ల పైన వచ్చి పడతారు. మా కడుపు అప్పుడు కాల్చారు, మళ్లీ ఇప్పుడు కాల్చేదానికి వచ్చావా, మా రూమ్స్ ఏవో ఇచ్చి మేము పది రూపాయలు సంపాదించుకునే వ్యాపారస్తులం కదా అని అడిగే పరిస్థితి కూడా వస్తుంది.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ నా పేరు ప్రస్తావించారు కాబట్టి నాకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు. సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి షార్ట్ డిస్కషన్‌లో అలా చేయండి సర్ అని అన్నారు.)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः బుచ్చయ్య చౌదరిగారూ, మనకు చాలా ముఖ్యమైన బిల్లులు ఉన్నాయి. 13 బిల్లులు ఉన్నాయి. షార్ట్ డిస్కషన్‌లో కూడా మనం డిస్కస్ చేద్దాం. మినిస్టరుగారూ పూర్తిచేయండి.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి (SRI KALATTUR NARAYANASWAMY)ः అధ్యక్షా, ఒకే మాట. ఇది దేవాలయం. ఈ దేవాలయానికి మీరు స్పీకర్‌గా వచ్చారు. ఈ దేవాలయానికి మీరు ధర్మకర్త. మా ముఖ్యమంత్రిగారు మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని చెబుతారు. అవినీతి లేని పరిపాలన తీసుకురావాలని తపనపడుతోన్న ప్రపంచంలో ఉన్న ఏకైక వ్యక్తి జగన్మోహన్‌రెడ్డిగారే.

(ప్రతిపక్ష సభ్యులు ఆహా అన్నారు)

ఈరోజు మీరు ఆహా, ఓహో అనొచ్చు. ప్రజాకోర్టులో మీకు ఉరిశిక్ష కూడా వేశారు. నేను అది చెప్పదలుచుకోలేదు. అయినా వారు దానిని సహించకుండా ఉరిశిక్ష ఇవ్వలేదు, ఇంకా శిక్ష కావాలంటే దానికి మించి ఇంకొక శిక్షే లేదు. మళ్లీ మీకు ఒక్క సీటు కూడా రాకుండా చేసే కార్యక్రమం మహిళలు తీసుకొస్తారని ఈ సభాముఖంగా తెలుపుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

MR SPEAKER: Question no.542, here after single supplementary.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ నా పేరు ప్రస్తావించారు కాబట్టి నాకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని అన్నారు.)

ప్రభుత్వ ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ పరికరాలు

ప్రశ్న నెం. 542(55)

సర్వశ్రీ / శ్రీమతి మద్ధాలి గిరిధరరావు, అశోక్ బెందాళం, అనగాని సత్యప్రసాద్, ఆదిరెడ్డి భవాని, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ఉప ముఖ్య మంత్రి (వైద్య ,ఆరోగ్య, కుటుంబ సంక్షేమం) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఉన్నటువంటి రోగ నిర్ధారణ పరికరాలను నిర్వహించకపోవడం వల్ల రోగులను వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రుల నుండి ప్రైవేటు రోగనిర్ధారణ కేంద్రాలకు పంపిస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) అయితే, రోగనిర్ధారణ పరికరాల నిర్వాహణకు ప్రభుత్వం తీసుకున్న చర్యఏమిటి?

**గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (వైద్య ,ఆరోగ్య, కుటుంబ సంక్షేమం) (శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్) (ఆళ్ల నాని)ఃఃః

ఆసుపత్రులు 40, ప్రాథమిక హాస్పిటల్స్‌లో ఏడింటిలో కూడా మెడాల్ సంస్థ ప్రభుత్వ తోడ్పాటుతో ఉచితంగా సేవలు అందించింది. కానీ ఎన్నికలు అయిపోయిన తర్వాత ఈ ఏడు నెలల్లో ఒక్క బిల్లు కూడా చెల్లించని కారణంగా ఇప్పుడు ఆ సేవలన్నీ నిలిచే పరిస్థితి ఏర్పడింది. అలాగే ఆల్‌రెడీ ఇప్పుడున్న ఎక్విప్‌మెంట్స్ ఏవైతే ఉన్నాయో వాటిద్వారానే హాస్పిటల్స్‌లో మళ్లీ పరీక్షలు చేస్తున్నారు. మొన్ననే మనం చూశాం. విషజ్వరాల ద్వారా, డెంగీ, మలేరియా, చికున్‌గున్యా ఇలాంటి అత్యవసర వ్యాధుల నిమిత్తం హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు టెస్టింగ్ ఎక్విప్‌మెంట్స్ లేక ప్రజలు చాలా అవస్థలు పడి ప్రైవేటు టెస్టింగ్ కేంద్రాలకు వెళ్లటం, అక్కడ వందల, వేల రూపాయలు చెల్లించుకునే పరిస్థితి ఏర్పడి పేద ప్రజలు భరించలేని భారం ఇవాళ పడిందనడం వాస్తవం. ఇది మనం గమనించాల్సిన అవసరం ఉంది.

అలాగే ఏరియా హాస్పిటల్స్, కమ్యూనిటీ హాస్పిటల్స్‌లో కూడా తాకిడి పెరిగింది. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు ఆరోగ్య కేంద్రాల ద్వారా అపోలో హస్పిటల్స్ వారి సౌజన్యంతో బ్రహ్మాండమైన సేవలు చేసే పరిస్థితి. సుమారు 32 ఫ్రీ టెస్టింగ్ ల్యాబ్స్ కూడా ఏర్పాటుచేయడం జరిగింది. కానీ ఇవాళ కొన్నిచోట్ల బాగున్నాయి, కొన్నిచోట్ల డబ్బులు ఇవ్వక క్లోజ్ చేసే పరిస్థితి వచ్చింది. దీనిమీద ప్రభుత్వం కూడా గట్టిగా ఆలోచించి దీనిని క్రమబద్ధీకరిస్తే బాగుంటుందని నేను కోరుకుంటున్నాను. అర్జెంటుగా దీనిమీద ప్రభుత్వం దృష్టి సారించాలి. ఎందుకంటే మొన్ననే మనం చూశాం. చికున్‌గున్యా, మలేరియా, డెంగీ వల్ల ప్లేట్‌లెట్స్ పడిపోవడం, ఇవన్నీ ఫాస్ట్‌ఫాస్ట్‌గా జరిగిపోతూ ఉంటాయి. దీనిమూలంగా 24గంటల్లో ప్రాణాలు పోయే పరిస్థితి కూడా ఏర్పడుతుంది. ఎందుకంటే ఇమ్మీడియట్‌గా ఈ టెస్టుల కోసం బయటికెళ్లి తీసుకురావడం వల్ల, అలాగే ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఇవన్నీ కూడా గట్టిగా మనం సమకూర్చగలిగి పేదవాడికి మనం వైద్యం అందించడంలో ముందుండాలని కోరుతూ మంత్రిగారు ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని, తాను కూడా సిగ్నేటరీను అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః నేను చూశాను, మీరు ఈ క్వశ్చన్‌లో సిగ్నటరీనే. కాకపోతే మనకు ఇవాళ చాలా ముఖ్యమైన బిల్లులు ఉన్నాయి. చూద్దాం.

(అధికార పార్టీ సభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

ఉ.10.30

డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి (DR. GOPIREDDY SRINIVASA REDDY)(నరసరావుపేట): గత ప్రభుత్వం సంవత్సరానికి రూ.120 కోట్ల కాంట్రాక్ట్‌ను మెడాల్ సంస్థకు ఇచ్చారు. ఐదు సంవత్సరాలకు కలిపి రూ.600 కోట్లు అవినీతి జరిగింది, నిధులన్నీ దోచుకున్నారు.

(షేం.. షేం.. అని అధికారపార్టీ సభ్యులు అన్నారు)

మెడాల్ సంస్థ మరలా సబ్‌లీజ్‌కు ఇచ్చింది. మెడాల్ సంస్థ ప్రభుత్వం దగ్గర రూ.120 కోట్లకు లీజ్‌కు తీసుకొని రూ.70 కోట్లకు వేరే సంస్థకు సబ్‌లీజ్‌కు ఇచ్చారు. అంటే సంవత్సరానికి రూ.50 కోట్ల అవినీతి జరిగిందని స్పష్టంగా కనిపిస్తోంది. మెడాల్ సంస్థ నిర్వహించిన తీరు చూస్తే ఏ టెస్ట్ చేసినా రూ.235 చార్జీ చేస్తారు. ఒక simple CBC(Complete Blood Count) Blood Test, Blood Sugar Test చేసినా రూ.235 తీసుకుంటున్నారు, అదే అపోలో ల్యాబ్‌లో రూ.50 లకు చేస్తున్నారు. HIV Test, HPV Test చిన్న సిప్స్‌లో వస్తాయి, వాటిని రూ.75 లకు కొంటారు, దానిని రూ.235 లకు చేస్తుంటే ఎంత అవినీతి జరిగిందో మనం అర్థం చేసుకోవాలి.

తిరుపతిలోని రుయా హాస్పిటల్‌లో మెడాల్ సంస్థ చేస్తున్న ల్యాబ్ టెస్టుల్లో రూ.45 కోట్ల స్కాం జరిగింది. దీనిపై కచ్చితంగా విచారణ జరిపించాలని గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

(House Committee వేయండి అని కొంతమంది అధికారపక్ష సభ్యులు అన్నారు)

విజిలెన్స్ విచారణ జరగాలి, మెడాల్ సంస్థ గత ప్రభుత్వంలో ఎన్ని కోట్లు దోచుకున్నారో లెక్క తేలాల్సిన అవసరం ఉందని హెల్త్ మినిస్టర్ గారిని అడుగుతున్నాను.

ఈరోజు Government Hospitals, PHCs, Area Hospitals, Sub Centres ల్లో ప్రభుత్వమే automatic analyser తో పరికరాలు కొంటే total equipment cost Rs.120crores అవుతుంది. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ.120 కోట్లు ఇచ్చింది. మొత్తం ఎక్విప్‌మెంట్ ప్రభుత్వమే కొంటే రూ.120 కోట్లకు అన్ని హాస్పిటల్స్‌లో ఫ్రీగా టెస్టులు చేయించడానికి, ఎక్విప్‌మెంట్ కొనడానికి డబ్బులు సరిపోతాయి. Lab Technicians, Analyser Liquid equipment లకు మాత్రమే ఖర్చు అవుతుంది, దానికి పది శాతం కంటే తక్కువ ఖర్చు ఉంటుంది. ఆ సంస్థకు ప్రభుత్వ డబ్బు రూ.600 కోట్లను దోచిపెట్టారు. మెడాల్ సంస్థలో నారా లోకేశ్ పాత్ర ఉంది. లోకేశ్ గారే సబ్‌లీజ్‌కు ఇచ్చారు. సంవత్సరానికి రూ.50 కోట్ల చొప్పున ఇతనే దోచుకున్నాడు.

(షేం.. షేం.. అని అధికారపార్టీ సభ్యులు అన్నారు)

ఐదు సంవత్సరాలకు కలిపి రూ.250 కోట్లు చినబాబు నారా లోకేశ్ దోచుకున్నాడు. దీనిపై కచ్చితంగా విచారణ జరగాలి, నిజానిజాలు తేల్చాలని మంత్రి గారిని, గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ (SRI MOHAMMAD MUSTAFA SHAIK)(గుంటూరు తూర్పు)ః అధ్యక్షా, గత ప్రభుత్వంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో అవినీతి ఏవిధంగా జరిగిందో కొన్ని

పాయింట్స్ చెబుతాను. Urban Health Centres(UHC) Project belongs to Central Government గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి పాలనలో 2016 సంవత్సరంలో యూహెచ్‌సీలను ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలుగా మార్చి రాష్ట్రంలో 13 జిల్లాల్లో థర్డ్ పార్టీ అయిన అపోలో సంస్థకు తొమ్మిది జిల్లాలను, ధనూష్ సంస్థకు నాలుగు జిల్లాలను కేటాయించారు. రాష్ట్రంలో 240 Urban Health Centres (UHC) ఉన్నాయి. ఒక్కొక్క కేంద్రానికి కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.1,20,000 ఆన్‌లైన్ విధానం లేకుండా కేటాయించగా, చంద్రబాబు నాయుడు గారు ఆన్‌లైన్ విధానం పెట్టి థర్డ్ పార్టీ అయిన అపోలో, ధనూష్ సంస్థలకు ఒక్కొక్క కేంద్రానికి రూ.6,20,000 రాష్ట్రంలోనున్న 240 కేంద్రాలకు రూ.15 కోట్లు ఆదాయం చేకూర్చారు. అంటే అంతా అవినీతిమయం అయింది.

ఒక్కొక్క కేంద్రానికి ఆరుగురు స్టాఫ్, ఒక డాక్టర్, ఇద్దరు నర్సులు, ఒక ల్యాబ్ టెక్నిషియన్, ఒక కంప్యూటర్ ఆపరేటర్, ఒక స్వీపర్ ఉన్నారు. వారికి అప్పటి నుంచి ఇప్పటివరకు అవే జీతాలు ఉన్నాయి. ఒక కేంద్రంలో 70 మందికి చికిత్స చేయాలి, అది టార్గెట్ కూడా పెట్టారు. దబాయించి ఫేక్ పేర్లు ఆన్‌లైన్లో నమోదు చేయించారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ హాస్పిటల్స్‌కు సంబంధించి అంతా అవినీతిమయం తప్ప పేదవాడికి వైద్యం అందిందామనేది ఎక్కడా లేదు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ట్రాలీలు కూడా లేవు, రోగులే రావాలి, రోగుల బంధువులే వచ్చి రోగిని తీసుకొని వెళ్లాలి. దీనిపై విచారణ జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD)(రేపల్లె): థ్యాంక్యూ అధ్యక్షా, ప్రపంచ దేశాలు విద్యా, వైద్య రంగాల్లో ఫోకస్‌పెట్టి గత రెండు దశాబ్దాలుగా పెద్దయెత్తున వినూత్నమైన ఆలోచనలతో, ఈ ప్రపంచంలో ప్రతి మానవుడు బాగుండాలని, వాళ్ల జీవితకాలం పెంచాలని ఆర్ అర్ డీ చేసుకుంటూ ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ వచ్చారు. 1999లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆరోగ్యంపై కొన్ని నూతన పథకాలు తీసుకొచ్చారు. ఆ తరవాత వచ్చిన ప్రభుత్వాలు కూడా కొన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాయి.

2014-19లో చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేకంగా వైద్యంపై కొంత శ్రద్ధపెట్టి, గ్రామీణ ప్రాంతాల్లో కూడా తప్పకుండా సరైన వైద్యం సకాలంలో అందాలన్న లక్ష్యంతో చేశారు. గతంలో ఆరోగ్య శాఖామంత్రిగా కామినేని శ్రీనివాస్ గారు ఉన్నప్పుడు వారి మోకాలి చిప్పల ట్రాన్స్‌ప్లాంట్‌ను కూడా ఒక ప్రభుత్వం హాస్పిటల్‌లో చేసుకున్నారు. అప్పుడు ఎక్విప్‌మెంట్ తీరు, డాక్టర్స్ పనితీరు బాగుండేది. పేదవాడు ప్రభుత్వ హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స చేయించుకోకపోవడం ఒక క్రైం.

(అవన్నీ బయటి నుంచి వచ్చాయి, బయటి ఎక్విప్‌మెంట్, డాక్టర్స్ బయటి నుంచి వచ్చారు, BMR Hospital నుంచి వచ్చారు అని కొంతమంది అధికారసభ్యులు చెప్పారు)

(తాను మాట్లాడానికి అవకాశం కల్పించాలని సభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి గారు గౌరవ సభాపతి గారిని కోరారు)

MR.SPEAKER: Gopireddy garu, let him complete. Afterwards, I will give you opportunity.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): అధ్యక్షా, పేదవాడు ప్రభుత్వ హాస్పిటల్‌లో టెస్టులు చేయించుకోకపోవడం ఒక నేరం. పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పటిష్టంగా చేయాల్సిన అవసరం ఉంది. రేపల్లె, అవనిగడ్డ నియోజకవర్గాలకు సముద్రం 40 కిలోమీటర్లు ఉంటుంది. ఆ పట్టణాల మధ్యనున్న పీహెచ్‌సీల్లో antidotes for snake bites కావలసినంతగా లేవు. అవనిగడ్డలో ప్రతి సంవత్సరం వందల మంది పాము కాటుకు గురవుతుంటారు. నిన్న కూడా జరిగింది, వాళ్లు మా రేపల్లెకు, విజయవాడకు వచ్చారు. పీహెచ్‌సీలను గతంలో బ్రహ్మాండంగా బలోపేతం చేశాం.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

(అబ్బా... ప్రజలను ముంచారు అని సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు)

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

(ఎంత బ్రహ్మాండంగా చేశారో, అలా చేసినందుకే ప్రజలు ఇక్కడ ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు అని కొంతమంది అధికారసభ్యులు అన్నారు)

(పెళ్లికాని ప్రసాదూ, కూర్చో అని సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు)

ప్రయివేట్ సంస్థకు ఇచ్చారు, తప్పు చేశారనుకుంటే దమ్ముంటే విచారణ చేయమనండి, అప్పుడు ఉన్న మంత్రి గారిపై గానీ, అప్పుడున్న వ్యవస్థపై చర్య తీసుకోమని చెప్పండి.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మేము ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని, సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తున్నామని ఇప్పటి ముఖ్యమంత్రి గారు కూడా చెబుతున్నారు.

(బెల్)

ఇటువంటివి వస్తూ ఉంటాయి, అందులో ఏముందని చెబుతాం. ఒక అర నిమిషంలో ముగిస్తాను, చిన్న కథ చెబుతాను.

(ఈ స్టోరీలు వద్దు సార్, సభ్యుల్ని కూర్చోమనండి అధ్యక్షా అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) అన్నారు)

ఒక రాజు ఉంటాడు, కవి వచ్చి రాజుకు చెబుతాడు, రాజు గారూ.. మీరు బ్రహ్మాండంగా, అందంగా ఉన్నారు అంటే బాగా చెప్పారు కవి గారూ మీకు డైమండ్స్ ఇస్తానన్నారు. మరలా రాజు గారు మీరు ఇంకా బాగున్నారని అంటే మీకు బంగారం, వెండి, ఇత్తడి అని అన్నాడు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः పూర్తి చేయండి.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): పూర్తి చేస్తాను అధ్యక్షా, కవి సంతోషంగా ఇంటికి వెళ్లి ఆయన భార్యతో చెబుతాడు. నాకు ఈరోజు రాజు గారు ఇన్ని అమూల్యమైనవి ఇచ్చారు, మన దరిద్రం పోతుంది అని అన్నాడు.

(బెల్)

రెండో, మూడు, నాలుగు రోజులు అయింది, రాలేదు, కవి రాజు దగ్గరికి వచ్చి, రాజు గారు వస్తువులు ఇవ్వలేదు మీరేమైనా చెప్పారా అంటే అప్పుడు రాజు అంటారు కవి గారు మీరు నాకు వినసొంపుగా చెప్పారు...(మైక్ కట్ చేయబడింది)

డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి (DR. GOPIREDDY SRINIVASA REDDY): అధ్యక్షా, గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆనాటి ఆరోగ్య శాఖామంత్రి గారు ఆపరేషన్ చేయించుకున్నారని సభ్యులు చెప్పారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకున్నది)

మోకాలు రీప్లేస్‌మెంట్‌కు ఎక్విప్‌మెంట్ బయటికి తీసుకొని అది రూ.70,000 అవుతుంది. ఆనాడు సాయి భాస్కర్ హాస్పిటల్, గుంటూరు నుంచి వంద ఇంప్లాంట్స్ ఉచితంగా దానం చేశారు. దాదాపు రూ.70 లక్షలు మంత్రి గారు మంజూరు చేయించి ఇస్తే ఉచితంగా ఆపరేషన్ చేయించుకున్నారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం కొనసాగింపు)

సభ్యులు పీహెచ్‌సీల గురించి మాట్లాడుతున్నారు. మెడాల్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా 105 కేంద్రాలు మాత్రమే ఓపెన్ చేశారు. ఒక బ్లడ్ టెస్ట్ పీహెచ్‌సీ నుంచి మెడాల్ సంస్థకు రావాలంటే ఒకరోజు సమయం పడుతుంది. దాని రిపోర్ట్ ఇవ్వాలంటే కనీసం వారం రోజుల సమయం పడుతుంది. డెంగీ జ్వరానికి ట్రీట్‌మెంట్ చేయాలంటే వెంటనే రిజల్ట్స్ రావాలి. నమూనాలను పీహెచ్‌సీల నుంచి తీసుకొని మెడాల్

సంస్థకు వెళ్లి రిపోర్ట్ రావడానికి వారం రోజుల సమయం పడుతుంది. వాళ్లు ఏవిధంగా న్యాయం చేస్తారు?

ప్రభుత్వం ఈ ఎక్విప్‌మెంట్ కొంటే సంవత్సరానికి రూ.120 కోట్లు అవుతుంది, వాళ్లు మొత్తం కలిపి రూ.600 కోట్లు దోచిపెట్టారు. దీనిపై కచ్చితంగా విచారణ చేపట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఈవాళ నాడు-నేడు కార్యక్రమంలో Health centres, PHCలకు ఎక్విప్‌మెంట్‌తో సహా రూ.15,000 కేటాయించింది. హాస్పిటల్స్‌ను అభివృద్ధి చేస్తున్నాం, కచ్చితంగా ఒక నూతన అధ్యాయానికి తెరతీస్తామని తెలియజేస్తున్నాను.

ఉ10.40

(మా క్వశ్చన్‌కేమో సింగిల్ సప్లమెంటరీ, వాళ్ల క్వశ్చన్‌కి, వారు మాట్లాడేందుకు మైకు ఇస్తున్నారని శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు)

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH)(పెడన): అధ్యక్షా, ప్రభుత్వ ఆసుపత్రులు, పరికరాలు నిర్వహణ. గత ఐదు సంవత్సరాల చంద్రబాబునాయుడు గారి పరిపాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలో చాలా పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగింది అంటున్నారు. చంద్రబాబునాయుడుగారి హయాంలో గుంటూరులో ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక పసికందుని ఎలుకలు కొరికి మరణిస్తే చాలా పెద్ద ఎత్తున ఆసుపత్రులను అభివృద్ధి చేశామని వారు చెబుతున్నారు.

(మందులు లేక అల్లాడిపోతున్నారని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

విజయవాడ నగరంలో చీమలు కుడితే పసికందు మరణాలు.. ఒకపక్క ఎలుకలు, ఒకపక్క చీమలు ఈ పరిస్థితుల్లో అయిదు సంవత్సరాల చంద్రబాబునాయుడుగారి పరిపాలనలో ప్రభుత్వ ఆసుపత్రులన్నీ కూడా ఈవిధంగా పెద్ద ఎత్తున డెవలప్ అయ్యాయి. ఇటువంటి పరిస్థితుల్లో వారు మాట్లాడుతున్నారు. ఈరోజున నాడు-నేడు కార్యక్రమం కింద ప్రభుత్వ ఆసుపత్రులు అన్నీ కూడా పూర్తి స్థాయిలో. ఇప్పటి నుంచి ప్రభుత్వాసుపత్రులన్ని కార్పొరేట్ ఆసుపత్రులుగా చేసే నిమిత్తం ప్రభుత్వం సన్నద్ధం కావాలని జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలో ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు.

(ఇలా చూడండి సర్, సలహా ఇస్తామండీ అని గౌరవ సభ్యులు అచ్చెన్నాయుడుగారు అన్నారు)

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని)(SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI): వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించి తెలుగుదేశంపార్టీ సభ్యులు అడిగిన ఈ ప్రశ్నలన్నీ కూడా గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన వారి నాయకుడు చంద్రబాబునాయుడు గారిని అడిగితే, దీనికి సంబంధించి వారు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకంటే, ఇప్పుడు అచ్చెన్నాయుడు గారు లేచి సలహా ఇస్తాను, సూచన చేస్తానని అన్నారు.

అసలు ఆయననూ, తెలుగుదేశం నాయకులను నేను అడుగుతున్నాను. అసలు ఆ సూచనలు, సలహాలు ఇచ్చే అర్హత వారికి ఉందా అని వారు ఆలోచించాలి. ఎందుకంటే, ప్రత్యేకించి వైద్య, ఆరోగ్యానికి సంబంధించి నేను మాట్లాడటం లేదు. అసలు ఈరోజు వైద్య, ఆరోగ్యశాఖ ఇంతగా దిగజారి పోవడానికి గల కారణం అప్పుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడుగారు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మంత్రులు కాదా అని నేను అడుగుతున్నాను. నేను రుజువులతో సహా వారందరికీ చెబుతాను. అంతకుముందు ఆరోగ్యశాఖా మంత్రి ఉన్నా చివరి ఆరునెలలు సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారే వైద్య, ఆరోగ్యశాఖకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. ఆయనే స్వయంగా ఆ శాఖకు సంబంధించిన బాధ్యతలు కూడా చూసిన మాట వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను. ఆ ఆరునెలల కాలంలో కనీస పర్యవేక్షణ లేకుండా వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించి, ఆరోగ్య రంగానికి సంబంధించి, ఎంత దారుణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశాఖ దిగజారిపోవడం వల్ల, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఎన్ని వేల మరణాలు సంభవించాయో మనందరికీ కూడా తెలుసు. ఆరోగ్యశ్రీకి సంబంధించిన నిధులను ఎంతోమంది పేదప్రజల ప్రాణాలు కాపాడవలసిన ఆరోగ్యశ్రీ నిధులను కూడా పక్కదోవ పట్టించడం ఎంత దారుణం. దాని విలువ కొన్ని వేల ప్రాణాలన్న ఆలోచన, మానవత్వం లేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీకి సంబంధించిన 650కోట్లరూపాయల బకాయిలను మా ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత చెల్లించడం జరిగింది. పేద ప్రజలకు ఆరోగ్యశ్రీకి కూడా అర్హత లేకపోతే చాలామంది పేద ప్రజలు సిఎం రిలీఫ్ ఫండ్‌కి పెట్టుకుంటారు. వైద్యానికి సంబంధించి సాక్షాత్తు ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టి చివరి దశలో ఇచ్చిన చెక్కులు ఎన్నో బౌన్స్ అయ్యి, ఎంతోమంది నిర్దాక్షిణ్యంగా ఆసుపత్రిలో చనిపోయిన సంఘటనలను వారికి గుర్తుచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు షేం, షేం అని అన్నారు)

ఈరోజు అటువంటి పరిస్థితుల్లో తెలుగుదేశం ప్రజాప్రతినిధులు మాట్లాడుతున్నారు. వారికి ఏదైనా స్పెసిఫిక్‌గా ఒక అంశముంటే చెప్పమనండి, దానికి సమాధానం చెప్పడానికి మేం సిద్ధంగా ఉన్నాం.

ఈరోజు మా గౌరవ ముఖ్యమంత్రివర్యుల ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర వైద్య, ఆరోగ్య రంగంలోనే ఒక సువర్ణ అధ్యాయం ప్రారంభం కాబోతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎన్నో లక్షలమంది పేదప్రజల కుటుంబాలకు అండగా, బాసటగా నిలబడడానికి మా ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు వెళుతోంది. వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి వద్ద ఉన్న సమయంలో ఆరు నెలల కాలంలో ఈ రాష్ట్రంలో ఉన్న వైద్య, ఆరోగ్య రంగం భ్రష్టుపట్టిపోయింది. ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత వారి ఆధ్వర్యంలో ఈ ఆరు నెలల కాలంలో వైద్య, ఆర్యోగ్య రంగంలో ఎన్నో చారిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. (సభ్యులు బల్లలు చరిచారు) ఇది కాదని ఏ సభ్యుడినైనా చెప్పమని అడుగుతున్నాను. ఇది క్వశ్చన్ అవర్ కాబట్టి చెప్పే

అవకాశం తక్కువగా ఉంది. నాడు-నేడు కార్యక్రమం కానీ, ఈ ల్యాబ్స్ టెక్నీషియన్స్ విషయంలో, డాక్టర్ పోస్టుల భర్తీ చేసే అంశంలో కానీ, ఆరోగ్యశ్రీ పథకంలో ఎన్నో పెను మార్పులు చేయటం మనందరికీ తెలిసిన విషయమే. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో గత ఐదు సంవత్సరాల కాలంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేవలం 1059వ్యాధులకు మాత్రమే పెంచితే, ఈరోజు ఈ ఆరు నెలల కాలంలోనే మా ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత సుమారుగా 1059ఉన్న వ్యాధులను 2వేలకు పైగా పెంచిన మాట వాస్తవం కాదా అని వారిని ఒకసారి ఆలోచన చేయమని నేను కోరుతున్నాను. గత ప్రభుత్వాలన్ని ఆపరేషన్ చేయించుకోవడానికి డబ్బులు ఇచ్చాం, మా బాధ్యత తీరిపోయింది, ఇంకా వారి గురించి మేము పట్టించుకోనక్కరలేదని అనుకునేవారు. అతను పనికి వెళ్లకుండా ఇంట్లో ఉండే పరిస్థితి ఉన్నా కూడా విశ్రాంతి సమయంలో వారి కుటుంబాలు పస్తులు ఉన్నా మాకు సంబంధం లేదనే ఆలోచన చేస్తే, ఈరోజు మా గౌరవ ముఖ్యమంత్రి గారు వారి ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి చర్యలు తీసుకోవడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఇంటికి పంపించడమే కాకుండా, తరవాత ఆ పోస్ట్‌ఆపరేటివ్ పెన్షన్ అలవెన్స్ ఇస్తున్నారనే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మేజర్ ఆపరేషన్ జరిగిన తరవాత ఆ పేదవాడు రెండు మూడు నెలలు ఇంట్లోనే ఉండాల్సి వస్తుంది అతను బయటకి వెళ్లి పనిచేసుకునే పరిస్థితి ఉండదు. అతని కుటుంబంలోని పిల్లలు గానీ, మహిళలు గానీ అప్పోసొప్పో చేసుకొని తీసుకురావాలి, అప్పు ఇచ్చేవాడు లేకపోతే పస్తులు పడుకొనే పరిస్థితి ఉంటుంది. ఎంతో మానవత్వం ఉంటే తప్ప అటువంటి ఆలోచన రాదు. ఈ ప్రభుత్వం అటువంటి ఆలోచన చేసి రోజుకు రూ.225ల చొప్పున డాక్టర్ల సిఫార్సు మేరకు ఎన్ని నెలలుంటే అన్ని నెలలు, నెలకు ఐదు వేల రూపాయలు మించకుండా భృతి ఇస్తున్న విషయాన్ని విజ్ఞతతో ఆలోచించండి. ఇది పేదవాడికి ఎంతో ఉపయోగపడే కార్యక్రమాలు కావా అని అడుగుతున్నాను. ఏ విధంగా ఆరోగ్యశ్రీలో మార్పులు కానీ, నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న సబ్‌సెంటర్ల నుంచి టీచింగ్ ఆసుపత్రుల వరకు కూడా అన్నింటిని కూడా ఆధునీకరించి, అన్నింటికి పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి, పూర్తి స్థాయి ఎక్విప్‌మెంట్ విషయంలో గానీ, డాక్టర్లు పారామెడికల్ స్టాఫ్ నియమించడం కానీ, ఇవన్నీ కూడా ఒక నియమిత కాలం పెట్టి, ఒక సమయాన్ని కేటాయించారు, ఆ సమయానికల్లా ఈ కార్యక్రమాలన్ని పూర్తి చేయాలని మమ్మలందర్ని ఆదేశించారు.

ఉ.10.50

ఇప్పటికే నాబార్డు ద్వారా వివిధ ఆసుపత్రులకు దాదాపుగా రూ.900కోట్ల రూపాయలకు పైగా నిధులు కేటాయించడం జరిగింది. ఈవిధంగా మేము దశల వారీగా అన్ని కార్యక్రమాలు చేపట్టుకుంటూ వెళితే వారు కనీసం విజ్ఞత కూడా లేకుండా ఏవిధంగా మాట్లాడుతున్నారో మిమ్మల్ని గమనించమని కోరుతున్నాను. ఇదేవిధంగా కిడ్నీ పేషెంట్లకి సంబంధించి పేదప్రజల కిడ్నీలకు ఏదైనా సమస్య వస్తే, ఎంతగా ఇబ్బంది పడతారో మీకు తెలియంది కాదు. డయాలసిస్ స్టేజ్‌లో ఉన్న పేషెంట్లకు కూడా

రూ.10,000లు, అదేవిధంగా మిగిలిన కొన్ని కేటగిరీల వ్యాధులకు సంబంధించి దాదాపు రూ.10,000, మరికొన్ని కేటగిరీలకు రూ.5000 ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మానవత్వంతో ఏవిధంగా కార్యక్రమాలన్నీ చేస్తున్నారో మనం చూస్తున్నాం. ప్రజల ఆరోగ్యానికి ఇంత ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రప్రభుత్వం గౌరవముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ఇన్ని కార్యక్రమాలు చేపడుతుంటే వారు దానికి ఎలాగూ సహకరించరు. ఎందుకంటే ఈ కార్యక్రమాలన్ని ముందుకు వెళితే ప్రజల ఆశీర్వాదాలు మరింతగా జగన్మోహన్‌రెడ్డిగారికి పెరుగుతాయని, ప్రజల ఆశీర్వాదాలతోపాటు, ఆ భగవంతుని ఆశీర్వాదాలు కూడా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి పెరుగుతాయనే ఆలోచతో వారందరూ చేసే ఈ కుట్రకు ప్రజల ప్రాణాలు కూడా బలైపోతాయి. వారు సహకరించకపోయినా దీనికి అడ్డుపడే కార్యక్రమం చేయవద్దని గౌరవ తెలుగుదేశం సభ్యులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

చాలామంది మెడాల్ సంస్థ మీద చాలా ఆరోపణలు చేశారు. ఒక సభ్యుడు అయితే మీ ప్రభుత్వానికి దమ్ము ఉంటే చర్యలు తీసుకోండి అని అడిగారు. మా ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉన్నాయి. మెడాల్ సంస్థ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నియమించబడింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నియమించబడ్డ ఆ సంస్థ. కమీషన్లకు కక్కుర్తి పడి వారందరూ మెడాల్ సంస్థ మీద సరైన పర్యవేక్షణ చెయ్యని కారణంగా ఈరోజు మెడాల్ సంస్థ అనే సంస్థ ఈవిధంగా దిగజారిపోయింది. ఈరోజు మా ముఖ్యమంత్రిగారి అనుమతి మేరకు దీనిమీద విజిలెన్స్ కమిటీ వెయ్యడానికి మేము సిద్ధంగా ఉన్నాం. త్వరలోనే మా ముఖ్యమంత్రిగారితో చర్చించి ఆ విషయం మీద విజిలెన్స్ కమిటీ వెయ్యడానికి మేము నిర్ణయం తీసుకుంటాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

MR.SPEAKER: I have an announcement to make.

ANNOUNCEMENT

"I am happy to announce to the House that there is a great applause to the Disha Bills passed by Andhra Pradesh Legislative Assembly on 13th December, 2019. The Delhi Government has requested us to send the Bill copies.

I congratulate the Government of Andhra Pradesh under the Leadership of Sri Y.S. Jagan Mohan Reddy, for introducing such a historic Bill. I am also congratulating each and every Member of the House for passing such Bills unanimously."

Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID

1. "A copy of the Notification issued in G.O.Ms.No.21, Labour, Employment, Training & Factories (Lab -II) Department, dated 14th October, 2019, as

required under Section 14(2) of the Andhra Pradesh Employment of Local Candidates in the Industries/Factories Act, 2019."

2. "A copy in each of the following Annual Reports:
   i) The Andhra Pradesh Solar Power Corporation Private Limited for the year 2017-18, as required under Section 394 (2) of the Companies Act 2013.
   ii) The 4th Annual Report of the Andhra Pradesh Electricity Regulatory Commission for the year 2017-18, as required under Sections 104 & 105 of the Electricity Act 2003."

3. "A copy of the Notification issued in G.O.Ms.No.487, Revenue (LA) Department, dated 29th November, 2019, as required under Section 111 of the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013."

4. "A copy in each of the following Notifications:
   i) G.O.Ms.No.372, Rev.(Ex –II) Department, dated 22th August, 2019, as required under Sections 12(2) of the Andhra Pradesh (Regulation of Trade in IMFL, FL) Act, 1993 and 72(4) of Andhra Pradesh Excise Act, 1968.
   ii) G.O.Ms. No.396, Rev.(Ex-II) Department, dated 13th September, 2019, as required under Sections 12(2) of the Andhra Pradesh (Regulation of Trade in IMFL, FL) Act, 1993 and 72(4) of Andhra Pradesh Excise Act, 1968.
   iii) G.O.Ms. No.420, Rev.(Ex-II) Department, dated 30th September, 2019, as required under Sections 12(2) of the Andhra Pradesh (Regulation of Trade in IMFL, FL) Act, 1993 and 72(4) of Andhra Pradesh Excise Act, 1968.
   iv) G.O.Ms. No.478, Rev.(Ex-II) Department, dated 25th November, 2019, as required under Section 72(4) of the Andhra Pradesh Excise Act, 1968.
   v) G.O.Ms. No.482, Rev.(Ex-II) Department, dated 28th November, 2019, as required under Section 72(4) of Andhra Pradesh Excise Act, 1968."

Remaining questions are deemed to have been answered.

KALIPATNAM JAMINDARI LANDS

LAQ No.426(56)

SRI MUDUNURI NAGA RAJA VARA PRASADA RAJU, MLA

Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

a) Whether it is a fact that orders issued by Government in 2007-08 to entrust Kalipatnam Jamindari Lands to ryoths in Narasapuram Constituency have not been implemented till now;

b) If so, the reasons therefor; and

c) The time by which the said lands will be entrusted to the ryoths?

HON'BLE DEPUTY CHIEF MINISTER(REVENUE, STAMPS & REGISTRATION)(SRI PILLI SUBHASH CHANDRA BOSE):

a) Yes, Sir.

b) Government of Andhra Pradesh have issued orders vide G.O.Ms.No. 1585 (JA) Dept., Dt: 30.10.2006. Aggrieved with the above orders, the President, Sri Prakasam Landless poor and Agriculture Labour Association and (6) others have filed a writ petition No. 24279/2006, Dt:22.11.2006 before the Hon'ble High Court of Andhra Pradesh and the Hon'ble High Court dismissed the said W.P. on Dt:27.04.2017. Against the said orders, a Writ Appeal No.689/2017 is filed before the Hon'ble High Court granted stay orders in W.A.M.P.No. 1361/2017 in W.A.No.689/2017.

c) After delivering of final Judgement of the Hon'ble High Court, issue will be settled as per direction of Hon'ble High Court.

SUICIDES OF FARMERS

LAQ No. 482(57)

DR. NIMMALA RAMA NAIDU, DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY, SARVASRI GORANTLA BUTCHAIAH CHOWDARY, NIMMAKAYALA CHINA RAJAPPA, ATCHANNAIDU KINJARAPU, KARANAM BALARAMA KRISHNAMURTHY, MLAs

Will the Minister for Agriculture be pleased to state:-

a) Whether the Government has noticed that suicide of farmers are increasing in the State;
b) If so, the reasons therefor;
c) The District-wise details of farmers committed suicides since 1st June, 2019; and
d) The action taken by the Government to curb the suicides of the farmers and help the bereaved families?

HON'BLE MINISTER FOR AGRICULTURE (SRI KURASALA KANNABABU):

a) No, Sir.
b) Does not arise.
c) Details are placed on the Table of the House.
d) Details are placed on the Table of the House.

Answer to Clause (C) of the LAQ No. 482 (Starred)

The District wise details of farmers committed suicides since 1st June, 2019

S No	District	Preliminary report of Districts
1	Srikakulam	0
2	Vizianagaram	0
3	Visakhapatnam	0
4	East Godavari	3
5	West Godavari	8
6	Krishna	3
7	Guntur	13
8	Prakasam	12
9	Nellore	6
10	Ananthapuramu	0
11	Chittoor	11
12	YSR Kadapa	10
13	Kurnool	1
	Total	**67**

Answer to Clause (d) of the LAQ No. 482 (Starred)

THE ACTION TAKEN BY THE GOVERNMENT TO CURB THE SUICIDES OF THE FARMERS AND HELP THE BEREAVED FAMILIES

- The Government of Andhra Pradesh is providing financial assistance of Rs.13,500/-(Including Rs.6000/- from PM-Kisan) per land owning farmer family per year under "YSR Rythu Bharosa- PM KISAN" Scheme from Rabi, 2019-20.
- The landless BC, SC, ST and Minority Tenant farmer families are also provided with the financial assistance of Rs.13,500/- from the State Government Budget.
- The Government is extending Y.S.R Vaddileni Runalu to all the farmers who have taken crop loans up to Rs. 1.00 lakh and repaid in time.
- To reduce financial burden on the farmers, the Government is implementing Free Crop Insurance scheme for all the notified crops in notified areas from Kharif 2019 onwards and Rs.1/- is collected from the farmer per loan account/transaction for facilitating electronic tracking of each transaction.
- The Government was committed to bear the additional subsidy burden on the State Exchequer and an amount of Rs.1163.00 Crores was already budgeted in the Current Financial Year.
- As per the GO.Ms.No.102, Agri. & Coop. (Agri.II) Dept., dt.14.10.2019, the Government has enhanced the Exgratia amount to Rs.7.00 lakhs and the total amount is being provided towards the Rehabilitation of the family members of the deceased farmer.

PARTNERSHIP SUMMITS IN THE STATE

LAQ No. 681(58)

SARVASRI MADDISETTY VENUGOPAL, ALLA RAMA KRISHNA REDDY, GUDIVADA AMARNATH, MLAs

Will the Minister for Industries & Commerce be pleased to state:-

a) The quantum of amount spent by the Government in conducting partnership summits during 2014 to 2019;
b) If so, the investments and employment generated by these summits; and
c) The details thereof?

HON'BLE MINISTER FOR INDUSTRIES, COMMERCE, INFORMATION TECHNOLOGY (SRI MEKAPATI GOUTHAM REDDY):

a) The quantum of amount spent by the Government in conducting partnership summits during 2014 to 2019 is as follows:

Years	Expenditure In Rs.
2016	37,39,98,562
2017	26,64,99,749
2018	44,67,98,135
Total	1,08,76,96,446

In the years 2014, 2015 and 2019 no partnership summits were held.

b) 1,182 large & mega investment projects have signed MoUs with an investment of Rs.12.32Lakh Crores and employment of 22.81Lakh cutting across various sectors pertaining to 18 departments, which are now being facilitated and tracked by the respective departments.

Out of the 1,182 projects, 309 large & mega projects have gone into production, with committed investment of Rs. 1.39lakh crore, and committed employment of 1.54lakh. The abstract is as follows:

Description	No. of Projects	Investment (Rs. Cr)	Employment
Total Projects attracted in three partnership summits cutting across various sectors pertaining to 18 departments	1,182	12,32,089	22,81,093
Projects gone into production pertaining to 18 departments	309	1,39,617	1,54,338

c) Details are enclosed.

Annexure

1,182 large & mega investment projects have signed MoUs with an investment of Rs. 12.32 Lakh Crore and employment of 22.81 Lakhs cutting across various sectors pertaining to 18 departments, which are now being facilitated and tracked by the respective departments.

S. No	Departments	No. of projects	Investment (Rs. Cr)	Employment
1	Industries	263	288,584	864,643
2	Infrastructure And Investment	26	57,423	46,050
3	EDB	139	153,274	295,401
4	AP Infrastructure And Township Development Corporation (APITDCO)	6	22,343	161,983
5	APCRDA	74	112,308	143,440
6	Animal Husbandry	5	215	4,125
7	State Energy Conservation Mission	6	24,700	0
8	NREDCAP	75	378,320	151,254
9	Food Processing	266	14,258	76,911
10	Higher Education	11	17,115	358
11	Information Technology	69	9,149	79,590
12	Mines And Geology	44	17,990	22,050
13	Roads And Buildings	1	73,970	0
14	Skill Development	19	3,000	48,000
15	Handlooms And Textiles	43	6,981	84,380
16	Tourism	130	10,460	51,908
17	Housing	4	41,500	250,000
18	MAUD	1	500	1,000
	Total	1,182	1,232,089	2,281,093

(P.T.O)

-2-

Out of the 1,182 projects, 309 large & mega projects have gone into production, with committed investment of Rs 1.39 lakh crores, and committed employment of 1.54 lakhs. The abstract is as follows:

S. No	Department Name	No. of projects	Investment (Rs. Cr)	Employment
1	Industries	60	24,424	73920
2	Infrastructure And Investment	1	1,000	2000
3	EDB	15	2,595	4122
4	AP Infrastructure And Township Development Corporation (APITDCO)	0	0	0
5	APCRDA	5	14,680	8600
6	Animal Husbandry	3	155	3525
7	State Energy Conservation Mission	0	0	0
8	NREDCAP	26	81,433	23388
9	Food Processing	120	2,199	14777
10	Higher Education	5	11,318	205
11	Information Technology	29	573	13255
12	Mines And Geology	4	130	950
13	Roads And Buildings	0	0	0
14	Skill Development	0	0	0
15	Handlooms And Textiles	6	425	4200
16	Tourism	35	685	5396
17	Housing	0	0	0
18	MAUD	0	0	0
	Total	309	139,617	154,338

RYTHU BHAROSA SCHEME IN THE STATE

LAQ No. 533(59)

SARVASRI NIMMAKAYALA CHINARAJAPPA, DR. NIMMALA RAMA NAIDU, DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY, GORANTLA BUTCHAIAH CHOWDARY, ATCHANNAIDU KINJARAPY, KARANAM BALARAMA KRISHNA MURTHY, MLAs

Will the Minister for Agriculture be pleased to state:-

a) Whether it is a fact that it has been stated by the Government that an amount of Rs. 12,500/- will be given to each farmer in the family under Rythy Bharosa;
b) If so, the number of farmers and number of tenant rythos getting benefited under Rythu Bharosa; and
c) The guidelines issued by the Government to identify beneficiaries under the said scheme?

HON'BLE MINISTER FOR AGRICULTURE (SRI KURASALA KANNABABU):

a) No Sir.
b) The Government has decided to provide Rs. 13,500/- per farmer family per year, including the tenant farmer families of SC, ST, BC & Minority categories, under "Rythy Bharosa Scheme".
c) The No. of farmer families benefitted as on 18.11.2019 – 45,82,505.
The No. of land holding farmer families – 44,57,732.
The No. of tenant farmer families – 1,24,773.
d) Details are placed on the Table of the House.

Answer to Clause (C) of the LAQ No. 533 (Starred)

As per G.O.Ms.No. 96, Agriculture & Cooperation (Agri.II) Department, dated 19.09.2019 & Amendments issued vide G.O.Ms.No. 113, Agriculture & Cooperation (Agri.II) Department, dated 26.11.2019, the following are modalities for selection of Ryoths under 'YSR Rythu Bharosa' Scheme:-

A. Land Owner Farmer Families:

- Farmer families Cultivating under ROFR lands and D Patta Lands (which are duly incorporated in the relevant records) are eligible for benefit under YSR Rythu Bharosa.
- Farmers cultivating Acquired Lands for which compensation was not paid are eligible for benefit under the scheme.
- In case of joint holding, the benefit will be transferred to the bank account of the person within the family with highest quantum of landholding.
- If the quantum of cultivable land owned by two or more individual family members is same, the benefit will be transferred to the bank account of the elder/eldest, as the case may be, of such members of that farmer family.

B. Land Less Cultivators:

- The tenant farmer / family member shall not have any Agriculture / Horticulture / Sericulture Land of his own.
- Support will not be extended for lease agreements with in the family.
- Minimum Area to be taken for lease by a single individual Landless Tenant is as follows.

S.No	Crop	Minimum Economical Lease Extent (acres)
1	All Agriculture, Horticulture and Sericulture Crops	**1.0 Acre (0.4 Ha)**
2	Vegetables, Flowers and Fodder crops	**0.5 Acre (0.2 Ha)**
3	Betel Vine	**0.1 Acre (0.04 Ha)**

- Irrespective of Size of Holding, benefit will be extended to only one cultivator per Land Owner family between whom there will be lease agreement.
- Only One Tenant / cultivator belonging to SC, ST, BC and Minority Category will get benefit along with Land Owner Farmers. In case of multiple tenants to a single land owner, preference is given to the ST tenant for providing financial benefit followed by SC, BC, Minority tenants in the order of preference as per the existence of such categories.
- In tribal areas, as per the Statute, only Tribal Cultivators / tenants are recognized.
- A Land Less Tenant / Cultivator having multiple lease agreements is eligible to get benefit as single unit.
- The lease agreement entered between Landless Tenant / Cultivator and a Marginal Farmer who are residing in the same village will not be entertained.
- Cultivators / Tenants cultivating the lands of Owners of excluded categories are eligible for the benefit under Rythu Bharosa.
- Tenants cultivating Inam lands / Endowment lands will be extended benefit as per the recorded evidence available with Department of Endowments.

SHOPS OF SRI ANKAMMATHALLI DEVASTHANAM IN KANDUKURU

LAQ No. 599(60)

SRI MANUGUNTA MAHEEDHAR REDDY

Will the Minister for Endowments be pleased to state:-

a) Whether it has been brought to the notice of the Government that temporary shops belonging to Sri Ankammathalli Devasthanam in Kandukuru Town have been allotted to the persons of other religions contrary to Endowments Act and Hindu Dharma;
b) If so, the action taken thereon by the Government;
c) Whether it is also a fact that the tenants have to pay huge dues to the said shops; and
d) If so the action taken in this regard?

HON'BLE MINISTER FOR ENDOWMENTS (SRI VELLAMPALLI SRINIVASA RAO):

a) Yes Sir. Out of 35 tenants, 5 members are non Hindus.
b) Action is initiated for cancellation of the lease granted in favour of 5 non Hindu tenants.
c) Yes Sir. Out of 35 tenants, 32 tenants are defaulters and irregular in payment of rents, total dues as on date is Rs.45,53,400.00 (Rupees Forty five lakhs fifty three thousands and four hundred only)
d) O.A.s were filed before the Hon'ble A.P.Endowments Tribunal for realization of arrears and orders are awaited.

వాయిదా తీర్మానం

అమరావతి, పోలవరం పనులకు సంబంధించి రివర్స్ టెండరింగ్ గురించి మద్దాలి గిరిధర్‌రావు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

The House is adjourned for Tea break.

(Then the House adjourned at 10.54 a.m.)

ఉ.11.20

(The House Re-Assembled at 11:25am with Hon'ble Speaker in the Chair)

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH STATE COMMISSION FOR SCHEDULED CASTES BILL, 2019 (L.A.BILL NO.44 OF 2019).

MR.SPEAKER: Let us take up the Bills. I shall now request the Minister for Social Welfare to move the motion for taking into consideration the Andhra Pradesh State Commission for Scheduled Castes Bill, 2019 (L.A.Bill.No.44 of 2019)

SRI PINIPE VISWARUP (MINISTER FOR SOCIAL WELFARE): Sir, I beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes Bill, 2019 be taken into consideration"

MR.SPEAKER: Motion moved. Minister shall explain the salient features of the Bill.

SRI PINIPE VISWARUP (MINISTER FOR SOCIAL WELFARE): The Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes was constituted by an Act No.9/2003 to perform the duties as conferred under Article 338 of Constitution of India. The earlier National Commission for Scheduled Castes and Scheduled Tribes was bifurcated into two different Commissions viz. National Commission for Scheduled Castes and National Commission for Scheduled Tribes by the 89th Amendment Act to the Constitution in 2003. The Government of Andhra Pradesh has decided to bifurcate the existing Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes into two separate Commissions, Andhra Pradesh State Commission for Scheduled Castes and Andhra Pradesh State Commission for Scheduled Tribes. The decision to constitute a separate Commission for Scheduled Castes is taken with an objective top, monitoring all the safeguards provided for the Scheduled Castes under Constitution or other laws more effectively. Accordingly, the State Government after a careful examination has decided to make legislation for the constitution of separate Andhra Pradesh State Commission for Scheduled Castes as it felt necessary to safeguard the interests of

Scheduled Castes more effectively. The Bills is alived to achieve more objectives.

డా. మేరుగు నాగార్జున (DR.MERUGU NAGARJUNA)(వేమూరు):అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను విభజించి ఎస్సీలకు ఒక కమీషన్, ఎస్టీలకు ఒక కమీషన్ తీసుకురావడం చాలా ముదావహం. వ్యవస్థలో అసమానతలు, అవహేళనలు, దాడులు, అకృత్యాలు, అమానుషాలు, వెలివేతలు రూపుమాపాలనే ఉద్దేశంతో అంబేడ్కర్‌గారి ఆలోచనా విధానాన్ని ఈ రాష్ట్రంలో అమలుచేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు పూనుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత గత అయిదు సంవత్సరాలలో దళితుల పరిస్థితి చూస్తే ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లుగా దళితులపై దాడులు,అత్యాచారాలు చేసి హత్యలు చేసిన పరిస్థితి ఉంది. అలాగే అసమానతలు కూడా చూపారు. నగరపర్రులో అంబేడ్కర్ గారి విగ్రహం పెడతామంటే దళితులను వెలివేసిన పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రంలో గత అయిదు సంవత్సరాలలో దళితులను భయపెట్టి వారి భూములను లాక్కున్న పరిస్థితి ఉంది. ప్రకాశం జిల్లా దేవరపల్లిలో తెలుగుదేశం పార్టీ నాయకులు దళితుల భూమిని లాక్కుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అక్కడ ఉద్యమం చేయాల్సి వచ్చింది. అలాగే దళిత మహిళలను వివస్త్రలను చేసి బహిరంగంగా కడుపులో తన్నిన పరిస్థితులు కూడా ఉన్నాయి. విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గంలో జెర్రిపోతుల గ్రామంలో ఆనాటి తెలుగుదేశం శాసనసభ్యుల ప్రోద్బలంతో దళిత మహిళను వివస్త్రను చేస్తే చివరకు జాతీయ ఎస్సీ కమీషన్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి వచ్చింది.

ఉ.11.30

అధ్యక్షా, నిన్న సోదరుడు అప్పలరాజు గారు చెప్పారు. మీ నియోజకవర్గంలో బహిరంగంగా ఒక దళిత స్త్రీని అచ్చెన్నాయుడు గారు కడుపులో తంతే ఆమె అప్పటి ముఖ్యమంత్రిగారికి మొర పెట్టుకోవాలని వస్తే ఆమె గోడు కూడా వినకపోతే ఆమె ఆత్మహత్య చేసుకున్నది. కేసు ఇప్పటికీ కూడా ఉన్నది. మీకు కూడా తెలుసు. అదేకాకుండా జోగినీ వ్యవస్థ, మాతంగి వ్యవస్థ, రెండు గ్లాసుల సిస్టమ్, వెలివేతలు ఇంకా అక్కడక్కడ జరుగుతూనే ఉన్నాయి. వీటన్నింటినీ రూపుమాపాలి. దళితులకు మనోధైర్యం కల్పించాలి. రాజ్యాంగబద్ధంగా దళితులకు రావలసిన ప్రతీ అంశంలోనూ పాజిటివ్‌గా స్పందించి వాళ్లకు సహాయం చేసే విధంగా కమీషన్ ఉండవలసిన పరిస్థితి ఉంది. ఆ కోణంలోనే డా.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఈ రాష్ట్రంలో దళిత, గిరిజన సమస్యల మీద అవగాహనతో పనిచేసింది. ఆ కమీషన్‌కు నేనే ఛైర్మన్‌గా పనిచేశాను. డా.రాజశేఖర్ రెడ్డి గారి టైములో దళితులు చాలా ధైర్యంగా గుండెమీద చెయ్యివేసుకుని బ్రతకడానికి ఆస్కారం కలిగే విధంగా పరిపాలన జరిగింది. కానీ గత 5 సంవత్సరాలు.... ప్రతిపక్ష నాయకులు సభ నుంచి వెళ్లిపోతున్నారు (శ్రీ నారా చంద్రబాబు నాయుడు సభ నుంచి వెలుపలికి వెళ్లారు). వారి హయాంలో ఈ రాష్ట్రంలో మేము భయపడి బ్రతకాల్సి వచ్చింది. ఎస్సీ, ఎస్టీ కమీషన్ చేతులెత్తేసింది. రాజ్యాంగబద్ధంగా ఉన్న కమీషన్ ఈ రాష్ట్రంలో దళిత సంక్షేమం కోసం దళిత అభివృద్ధి కోసం, దళితుల బాగోగుల కోసం,

దళిత చట్టాలను రక్షించాల్సిన కమీషన్‌ను భక్షించే విధంగా పనిచేశారు. అందుకనే మనసున్న నాయకుడు, ఈ రాష్ట్రంలో దళిత, గిరిజన సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు, నవరత్నాలను తీసుకుని వచ్చి మన ఇంటి తలుపులను తట్టే విధంగా చూసే నాయకుడు, మేనిఫెస్టోలో పెట్టిన ప్రతీ కార్యక్రమం దళిత, గిరిజనుల ఇళ్లకు వచ్చి గుండెమీద చెయ్యి వేసుకుని హాయిగా బ్రతకడానికి ఆస్కారం కలిగే విధంగా పరిపాలన చేస్తున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు. భారతదేశంలోని నేషనల్ కమీషన్‌లో ఎస్సీ, ఎస్టీ కమీషన్ విడివిడిగా ఉంది. ఈరోజు చాలా దగ్గరగా దళిత, గిరిజనుల సమస్యలు, వారి చట్టాలు, దళితులకు అందాల్సిన రాజ్యాంబద్ధమైన హక్కులు, దళితులకు రావలసిన వాటా, గిరిజనులకు అందాల్సిన వాటా, గిరిజన చట్టాలను రక్షించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం భక్షించిన విధంగా కాకుండా బ్రహ్మాండంగా ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను విభజించడం చాలా దగ్గరగా, చాలా సూక్ష్మ పద్ధతిలో ప్రతీ కార్యక్రమం రాబోయే రోజుల్లో వీళ్లకు అందాలి, వీళ్లు భరోసాగా బ్రతకాలి, చట్టాలను ఇదివరకటి తెలుగుదేశం ప్రభుత్వం చుట్టాల్లాగా వాడుకున్న పరిస్థితిని కాకుండా రాజ్యాంగ విలువలతో కూడిన చట్టాలు ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేయాలనే ఉద్దేశంతో ఈరోజు ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను విభజించడం ముదావహమని తెలియపరుస్తున్నాను.

ఒక విషయం అందరూ గమనించాలి. అంబేడ్కర్ గారు రాజ్యాంగాన్ని ఏ విధంగా పొందుపరచారో భారతదేశ రాజ్యాంగ వ్యవస్థలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత నిశితంగా గమనించి, ఇంత సూక్ష్మ పద్ధతిలో గమనించి ప్రతీ చట్టము, ప్రతీ కార్యక్రమము, ప్రతీ జీవో ఈ రాష్ట్రంలో అణగారిన కులాల అభ్యున్నతి కోసం, బహుజన కులాల బాగు కోసం, రాజ్యాంగబద్ధంగా సాయం జరగాలి, వాళ్ల అభ్యున్నతే నా ధ్యేయమని గౌరవ ముఖ్యమంత్రి గారు భావించారు. చట్ట సభల్లో ఈరోజు మంత్రి పదవులు, రెండు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చి మాకు మనోధైర్యం కల్పించిన ఒక చారిత్రక ఘట్టం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఈ ఆంధ్రరాష్ట్రంలో తీసుకుని వచ్చి భారతదేశంలో ఇతర రాష్ట్రాలు కూడా ఈ రాష్ట్రం వైపు చూసే విధంగా దళితులకు, గిరిజనులకు నేను ఇచ్చే అవకాశం భారతదేశంలో ఏ రాష్ట్రంలోను జరగడం లేదని చెప్పే విధంగా ఈరోజు పరిపాలనలో మమ్మల్ని భాగస్వాములను చేశారు. అదేగాకుండా, ప్రతీ దాంట్లో 50 శాతం మాకు రిజర్వేషన్ కల్పించడమంటే మాకు ఎన్నో హక్కులు వస్తున్నాయి, మాకు చివరకు కాంట్రాక్టులలో కూడా రిజర్వేషన్ తీసుకుని వచ్చిన మహోన్నతమైన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు. ఒక దళిత మహిళను హోంమినిస్టర్‌ను చేయడం చాలా సాహసమైన నిర్ణయం. ఎందుకంటే చాలా మంది చూస్తూ ఉంటారు. మా పనితనం, మా క్యారెక్టర్, మా బిహేవియర్, మా పద్ధతి నిశితంగా గమనించి ఈ రాష్ట్రంలో దళిత గిరిజనులు నమ్ముకున్న వారివెంటే జీవితం గడుపుతారని చెప్పడానికి నిదర్శనం, నిలువుటద్దం ఈరోజు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చేసిన ప్రతీ పని. అందుకనే డా.రాజశేఖర్ రెడ్డి గారి కుటుంబం పేద ప్రజల కోసం, బడుగు, బలహీన వర్గాల కోసం, పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన కుటుంబంగా ఆయన బాటలోనే ఆయన కుమారుడు తీసుకున్న నిర్ణయాలు ఈ రాష్ట్రంలో భావితరాలకు దిక్సూచి కాబోతున్నాయి. మాలాంటి దళితులు, గిరిజనుల జీవితాలు ఉన్నంత

వరకూ ఈ రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి గారి కుటుంబం వెంట నడవాల్సిన పరిస్థితి తీసుకు వచ్చిన పరిస్థితి. అందుకనే సాంఘిక సంక్షేమ శాఖామంత్రి గారు ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను విభజించే బిల్లు చారిత్రాత్మకమైన బిల్లు కాబోతున్నది. ఎస్సీలకు ఎక్కడ ఇన్సిడెంట్ జరిగితే వెంటనే రియాక్టు కావడానికి, ఎస్టీలకు ఎక్కడైనా ఇన్సిడెంట్ జరిగితే రియాక్టు కావడానికి వాళ్ల హక్కులను కాపాడటానికి రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యయుతంగా ఈ కమీషన్‌లు పనిచేసే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు కచ్చితమైన నిర్ణయం తీసుకున్నందుకు చాలా సంతోషిస్తున్నాను. అంబేడ్కర్ ఆలోచనా విధానం ఈ రాష్ట్రంలో విరాజిల్లుతుంది అని చెప్పడానికి ఎక్కడా ఒక సెకన్ కూడా ఆలోచించకుండా మేమంతా కచ్చితంగా ఈ రాష్ట్రంలో ఉన్న దళిత, గిరిజనులు జగన్మోహన్ రెడ్డి గారి వెంట జీవితాంతం నడుస్తారు. నడవడానికి అన్నీ అవకాశాలు కల్పించారు. భారతదేశ రాజకీయ వ్యవస్థలో ఈ విధంగా ఎవరూ చేయలేదని చెబుతూ చాలా ఆనందపడుతున్నాను. ఇలాంటి చట్టాలు తీసుకుని రావడం ఈ చట్టాలు చేసే సభలో నాలాంటి వ్యక్తిని కూడా శాసనసభ్యుడిని చేసిన డా.రాజశేఖర్ రెడ్డి గారి కుమారుడు జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గొల్ల బాబూరావు(SRI GOLLA BABU RAO)(పాయకరావుపేట): అధ్యక్షా, ఈరోజు ఎస్సీ, ఎస్టీ కమీషన్ విభజన మన ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక నూతన అధ్యాయం. అణగారిన వర్గాలు తరతరాలుగా రాష్ట్రంలో ఎన్నో అసమానతలు, అవమానాలకు గురై ఈరోజు వరకూ కూడా ఇంకా వివక్ష ఎంత దారుణంగా కొనసాగుతుందో మన రాష్ట్రంలో ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలు ఏ రకంగా అవమానాలకు గురయ్యారో సోదాహరణంగా మన సభ సాక్షిగా చెప్పాలనుకుంటున్నాను. రాజ్యాంగంలో 238 ఆర్టికల్ ప్రకారం బాబాసాహెబ్ అంబేడ్కర్ ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. నేను ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేడ్కర్ ఎస్సీ, ఎస్టీ కమీషనే కాదు ఎన్నో రాయితీలు కల్పిస్తే ఈ రాష్ట్రంలో ఆ రాయితీలన్నీ నిజంగా రాజ్యాంగ స్ఫూర్తితో అమలు చేసిన మహానాయకుడు, మొట్టమొదట దివంగతనేత రాజశేఖర్ రెడ్డి గారు ఒకడుగు ముందుకు వేస్తే, నేను మూడు అడుగులు ముందుకు వెళతానని ఈరోజున ఈ అణగారిన వర్గాలకోసం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు, అద్భుతమైన ఎన్నో నిర్ణయాలు ఈరోజున మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్నారు. ఆరోజున దివంగత నేత పేద వర్గాల కోసం రచ్చబండకు వెళ్తూ మరణిస్తే ఈరోజు మన జననేత జగన్మోహన్ రెడ్డి గారు పేద వర్గాల కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీల కోసమే జీవిస్తున్నారనడంలో ఏమాత్రం సందేహం లేదని సభ సాక్షిగా మీకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, మే 31వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రమాణస్వీకారం చేసిన తరువాత తీసుకున్న నిర్ణయాలన్నీ కూడా పేదవర్గాల కోసమే. ఈరోజున పింఛన్లు, అమ్మఒడి, రైతు భరోసా ఏ కార్యక్రమం చేపట్టినా ఈ కార్యక్రమాలన్నీ కూడా పేదవర్గాల కోసమే అని నేను గర్వంగా సభ సాక్షిగా చెప్పదలచుకున్నాను. మా ముఖ్యమంత్రి గారి గురించి నేను ఒక ముఖ్య విషయం చెప్పాలి. 2018లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ యాక్టు కింద అరెస్టు చేయనక్కరలేదని సుప్రీంకోర్టు ఆర్డర్ ఇస్తే అది చాలా

అన్యాయం, ఆ రకంగా జరిగితే ఈ పేదవర్గాలకు, దళితులకు, గిరిజనులకు న్యాయం జరగదని ఆరోజున మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఆరోజు మోడీ గారికి ఒక లేఖ రాసి మరలా నేషనల్ లెవల్లో దానిని లాబీయింగ్ చేసి మరలా కచ్చితంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ యాక్టు కింద అరెస్టు చేయాల్సిందే అని చెప్పిన మహా నాయకుడు మా నిజమైన దేశోద్ధారకుడు మా దళితులకు, పేదవర్గాల వారికని చెప్పి సభాపూర్వకంగా మనవి చేస్తున్నాను.

ఉ. 11.40

ఈరోజు నేను ఒక విషయం చెప్పదల్చుకున్నాను. గత ఐదు సంవత్సరాల చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో ఒక్క అవమానం కాదు, వెస్ట్ గోదావరిలో గరగపర్రు గ్రామంలో విశాఖపట్నం జిల్లాలో జెర్రిపోతులపాలెంలో చూడండి, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను చిన్న పురుగులు, చీమల మాదిరిగా చూసిన ఆనాటి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఈరోజు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి నేను ఒకటే కోరుతున్నాను. ఎస్సీ ఎస్టీ కమీషన్ విభజన వలన ఎస్సీ ఎస్టీలకు ఇంకా స్పీడీ జస్టిస్ జరుగుతుంది. ఎందుకంటే **delayed the justice denied the justice** అన్నారు. ఈ రోజు ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను విడదీసి వారికి కావాల్సిన కమీషన్ ఛైర్మన్లను ప్రత్యేకంగా మనం ఏర్పాటు చేసినట్లయితే ఖచ్చితంగా రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీలకు లాభం చేకూరే విధంగా ఈ బిల్లు ఎంతగానో ఉపయోగపడుతుందనడంలో ఏ విధమైన సందేహం లేదు. ఈ రోజున ఎస్సీల్లో కూడా ఇంకా బాగా వెనుకబడిన ఎన్నో కుటుంబాలు ఉన్నాయి. ఎన్నో ఉప కులాల కోసం మా గౌరవ ముఖ్యమంత్రి గారు మాల కార్పోరేషన్, మాదిగ కార్పోరేషన్, రెల్లి కార్పోరేషన్ ఏర్పాటు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నేను భావిస్తున్నాను. బాబా సాహేబ్ అంబేడ్కర్ గారు ఏ ఉద్దేశంతోనైతే ఆ రోజు రాజ్యాంగంలో ఈ ఫెసిలిటీస్, ఎమెనిటీస్ అన్నింటినీ పొందుపరచారో దానికన్నా ఎక్కువగా ఈరోజు మన ముఖ్యమంత్రి గారు ఈ అణగారిన వర్గాలకు అమలుచేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు చూస్తున్నారు. నేను ఒకే ఒక్క విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకురాదల్చుకున్నాను. ఏసీబీ కోర్టు అనేది స్టేట్ సబ్జెక్టు, అలాగే ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీస్ యాక్ట్ అనేది సెంట్రల్ సబ్జెక్టు. సెంట్రల్ సబ్జెక్ట్ అయినా నిందితులను పోలీసులు ఈ రోజుకు కూడా అరెస్ట్ చేయకుండా ఎన్నో కేసుల్లో దాగుడు మూతలు ఆడుతున్నారు. నేను ఒకటే ఈ సభ సాక్షిగా మా గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీస్ యాక్ట్‌ను కూడా కట్టుదిట్టంగా అమలుచేయాలి. ఈ దిశా యాక్ట్‌ను ఈ విధంగా మీరు అమలు చేస్తున్నందుకు ఈ రోజు ప్రపంచమంతా మీకు నిరాజనాలు పలుకుతున్నారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ యాక్టుని కూడా అంత పకడ్బందీగా అమలుచేసి, అనాదిగా అణగారిన వర్గాలు సుమారు 2500 సంవత్సరాల నుంచి వివక్షతకు గురవుతున్న నేపథ్యంలో మీరు ప్రపంచంలోనే గాక ఈ రాష్ట్ర చరిత్రలోనే చిర స్థాయిగా నిలుస్తారని, పేద వర్గాల వారి గుండెల్లో, వారి మనస్సులో చిర స్థాయిగా మీరు ఉంటారని

నేను భావిస్తూ, ఈ రోజు ప్రవేశ పెట్టిన ఈ బిల్లుని మనస్ఫూర్తిగా నేను సమర్థిస్తూ తమరి దగ్గర సెలవుతీసుకుంటున్నాను ధన్యవాదాలు.

శ్రీ కంభాల జోగులు(SRI KAMBALA JOGULU)(రాజాం): అధ్యక్షా, ఈరోజు ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను విభజిస్తూ ఒక మంచి పరిపాలనను చేయడానికి మా నాయకుడు గౌరవనీయులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. ఎస్టీ ఎస్టీ కమీషన్ ఒకటిగా కలిసి ఉండటం వలన ఎక్కడ చూసినా ఎక్కడికక్కడ ఇబ్బందికరమైన వాతావరణం ఉంది. ఎక్కడా పనులు కావడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు పరిపాలనా సౌలభ్యం కోసం, అలాగే అందరికీ నవరత్నాలు అందేలా చేస్తూ 50 పర్సెంటు నామినేటెడ్ పదవులు గానీ, 50 శాతం నామినేటెడ్ పనులు గానీ, అన్ని విధాలుగా భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ పరిపాలన చేస్తున్న ఒక గొప్ప నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు. అదే విధంగా గతంలో చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో ఎన్ని దారుణాలు జరిగాయో చెప్పాలంటే, 2018 జనవరిలో గుంటూరు జిల్లా గొట్టిపాడులో దళితుల మీద మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీ నాయకులు దాడులు చేసినా చంద్రబాబు నాయుడు గారు నోరు విప్పలేదు. అదేవిధంగా 2018 జనవరిలో కుప్పం నియోజకవర్గంలో దళిత మహిళను వివస్త్రను చేసిన సంఘటనను మనమంతా చూశాము. 2017 జూలైలో ప్రకాశం జిల్లా దేవరపల్లిలో 70 ఏళ్లుగా దళితులు సాగు చేసుకుంటున్న భూమిని నీరు–చెట్టు కార్యక్రమం క్రింద ఆక్రమించుకోవడం జరిగింది. ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా అని చంద్రబాబు నాయుడు గారు దళితుల గురించి అన్నారు. మరి దీనిని చూస్తుంటే ఎస్సీలంటే వారికి ఏ విధమైన అభిప్రాయం ఉందో మనం గమనించాలి. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారిని చూస్తుంటే అన్నీ పథకాలు, నవరత్నాలు, మిగిలిన పథకాలు ఏదైనా అన్ని విధాలుగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఈ రాష్ట్ర కేబినెట్‌లో కూడా భారతదేశంలో ఉన్న ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా ఎస్టీ మహిళకు డెప్యూటీ చీఫ్ మినిస్టర్‌గా, ఎస్సీ మహిళకు రాష్ట్ర హోం మినిస్టర్‌గా అవకాశం ఇచ్చిన ఒక గొప్ప వ్యక్తిగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అన్ని విధాలుగా అమలుచేస్తున్న పథకాలను ప్రజలందరూ చూస్తున్నారు. ఈ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారి పరిపాలనను మనం చూస్తున్నాం. నవరత్నాల ద్వారా అందరికీ వృద్ధి చేకూరుతుంది. అన్ని విధాలుగా ఎస్సీ, ఎస్టీలను అభివృద్ధి చేస్తారని తెలియజేస్తూ ఈ బిల్లులను సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రాపాక వరప్రసాదరావు(SRI RAPAKA VARAPRASADA RAO)(రాజోలు): అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను రెండుగా విభజించి దళితులకు, గిరిజనులకు సపరేట్‌గా రెండుగా విభజించడమనేది చాలా సంతోషించాల్సిన విషయం. ఇది జగన్‌మోహన్‌రెడ్డి గారు తీసుకున్న ఒక చారిత్రాత్మక నిర్ణయం. గతంలో ఎస్సీ, ఎస్టీల పైన జరుగుతున్న దాడులు చాలా దారుణమైన పరిస్థితి ఉంది. కొన్నిచోట్ల అయితే కుల వివక్ష చాలా తీవ్రంగా ప్రబలుతున్న పరిస్థితి ఉంది. దీనిని నిర్మూలించాలన్న ఆలోచన ప్రభుత్వాలకు రావడం, ఇవాళ ముఖ్యంగా జగన్‌మోహన్‌రెడ్డిగారు తీసుకున్న

ఈ నిర్ణయాన్ని పూర్తిగా సమర్థిస్తున్నాను. ఎందుకంటే ఈ జాతులను ముందుకు తీసుకురావాలి, అందరితోబాటు సమాజంలో సమానమైన స్థానాన్ని పొందాలనే ఆలోచనను కలిగి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని పూర్తిగా సమర్థిస్తున్నాను. అలాగే గతంలో జరిగిన దాడులు పునరావృతం కాకుండా జగన్‌మోహన్‌రెడ్డి గారు తీసుకుంటున్న కొన్ని చర్యల వల్ల ఇవాళ ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలి. మన ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు మాత్రమే అయ్యింది. ఇంకా చాలా కాలం ఉంది. మనకు ఇంకా నాలుగున్నర సంవత్సరాల టైమ్ ఉంది. ఈ ప్రభుత్వ కాలంలో పూర్తిగా వీళ్లు అభివృద్ధి చెందుతారనే ఆశ మాకు ఉంది. వారిని సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఈ వర్గాలన్నీ గతంలో కాంగ్రెస్ పార్టీకి సపోర్టుగా ఉండేవి. అటువంటిది ఈరోజు పూర్తిగా జగన్‌మోహన్‌రెడ్డి గారి వెంట ఉన్నారు. వారి మీద ఒక నమ్మకం ఏర్పడింది. జగన్‌మోహన్‌రెడ్డిగారి వెంట మేము ఉంటే మాకు న్యాయం జరుగుతుందనే ఆలోచనతో ఇవాళ వాళ్లందరు కూడా జగన్‌మోహన్‌రెడ్డి గారి నాయకత్వాన్ని కోరడం జరిగింది. రాబోయే కాలంలో వారి అభివృద్ధి కోసం పూర్తిగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, ముఖ్యంగా మన జగన్‌మోహన్‌రెడ్డి గారి పైన ఉంది. వారు కూడా ఆ దిశలో ప్రయాణం చేస్తున్నారు. కాబట్టి తప్పనిసరిగా వారి అభివృద్ధికి కృషి చేయాలని, వారి జీవితాలు మెరుగుపడే విధంగా ప్రయత్నం చేయాలని, ప్రభుత్వం నిర్ణయాలు, ఆర్థికంగా వారిని పైకి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని కోరుతూ ఈ బిల్లును సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.50

శ్రీ పినిపె విశ్వరూపు(SRI PINIPE VISWARUPU): అధ్యక్షా, Just a minute..... అధ్యక్షా, 89వ రాజ్యాంగ సవరణ ద్వారా 2003వ సంవత్సరంలో జాతీయ స్థాయిలో జాతీయ ఎస్సీ కమీషన్ గానూ, జాతీయ ఎస్టీ కమీషన్ గానూ గుర్తిస్తూ కేంద్రంలో బిల్లును తీసుకురావడం జరిగింది. అందుకు అనుగుణంగానే 2003లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఏర్పడింది. అది ఇప్పటిదాకా కూడా కంబైన్డ్‌గానే ఉంది. పాలనా సౌలభ్యం కోసం ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను ఎస్సీ కమీషన్ గానూ, ఎస్టీ కమీషన్ గానూ విభజించడానికి సంబంధించిన సవరణ. కాబట్టి దీన్ని గౌరవ సభ్యులు గమనించాలని నేను మీ ద్వారా కోరుతున్నాను. ఎస్సీ కార్పోరేషన్‌కు సంబంధించిన అంశం కాదు, కేవలం ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను ప్రత్యేకంగా ఎస్సీ కమీషన్ గానూ, ఎస్టీ కమీషన్ గానూ విభజించడానికి సంబంధించిన సవరణ మాత్రమే.

శ్రీ కోరముట్ల శ్రీనివాసులు(SRI KORAMUTLA SREENIVASULU): అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ఉమ్మడి కమీషన్‌ను విభజిస్తూ ప్రత్యేకంగా ఎస్సీ కమీషన్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయాన్ని నేను హర్షిస్తున్నాను, స్వాగతిస్తున్నాను. గతంలో ఎస్సీ, ఎస్టీల జీవన పరిస్థితులు చాలా దారుణంగా ఉండేవనే మాట వాస్తవం. ఆనాడు శ్రీమతి ఇందిరాగాంధి గారు సివిల్ రైట్స్ అనే

నినాదంతో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వాళ్లందరిని కూడా వారు ప్రొటెక్ట్ చేయడం జరిగింది. దాన్ని మళ్లీ 1989లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పరిధి క్రిందకు తీసుకువచ్చి అందులో రాజ్యాంగబద్ధంగా కొన్ని మార్పులు, చేర్పులు చేయడం జరిగింది. కానీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలన్నీ ఆ చట్టం అమలు విషయంలో తూట్లు పొడిచాయి. గతంలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చాలా సంవత్సరాలు అధికారంలో ఉండింది. ఆ కాలంలో నా నియోజకవర్గ పరిధిలో చిట్వేలు గ్రామంలోని మాదిగ సామాజిక వర్గం పైన ఒక సామాజిక వర్గం ఉమ్మడిగా దాడి చేయడం జరిగింది. ఆనాడు సంఘటనకు సంబంధించిన చర్చ సందర్భంగా అసెంబ్లీ యావత్తు దద్దరిల్లింది. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు గారు ఆ విషయాన్ని కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. అదే విధంగా ఆనాడు కమ్యూనిస్ట్ పార్టీ సభ్యులు అసెంబ్లీలో లేవదీసిన అంశాన్ని పరిగణనలోకి తీసుకుని కుల సంఘాలన్నీ కూడా రోడ్ల పైన ధర్నాలు, రాస్తారోకోలు చేయడం జరిగింది. ఆ తరవాత సి.పి.ఐ., సి.పి.ఐ. (యం) పార్టీలు లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆనాటి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఏర్పాటు విషయాన్ని పరిశీలించడం జరిగింది. 2004లో దివంగతనేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల స్థితిగతులను చూసి అదే సంవత్సరంలోనే ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఏర్పాటుకు వారు శ్రీకారం చుట్టారు. ఆనాడు ఏర్పాటైన ఎస్సీ కమీషన్‌లో నేను కూడా సభ్యుడిగా ఉన్నాను. ఆ కమీషన్ ఏర్పాటైన తర్వాత కమీషన్ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి మొత్తం 23 జిల్లాలను పర్యటించడం జరిగింది. ఆ పర్యటన సందర్భంగా క్షేత్ర స్థాయిలో ఎస్సీ, ఎస్టీల స్థితిగతులను స్వయంగా చూడటం జరిగింది. ఆనాడు కమీషన్ చేసినన్ని సిఫార్సులను ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అమలుచేయలేదు. కానీ, ఆనాడు రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చేసే సిఫార్సుల అమలుకు శ్రీకారం చుట్టారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మళ్లీ తుంగలోకి తొక్కే ప్రయత్నం చేయడం జరిగింది. కమీషన్‌కు ఒక జుడిషియరీ పవర్స్ ఉంటాయి. రాజ్యాంగబద్ధమైనటువంటి కమీషన్. Article 338, Constitution of India నందు ఆ అంశం పొందుపర్చబడి ఉంటుంది. 1990లోనే ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను విభజించాల్సి ఉంది. కానీ, మా ముఖ్యమంత్రి గారు ఈనాటి పరిస్థితులను రాష్ట్ర వ్యాప్తంగా వారి పాదయాత్ర సందర్భంలో ఓదార్పు యాత్ర సందర్భంలో స్వయంగా చూశారు. గతంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన కేసులు పేరుకుపోయాయి. కేవలం ఎస్సీ, ఎస్టీ సమస్యలను పత్రికల్లో, సమావేశాల్లో, సదస్సుల్లో ప్రస్తావించడానికి మాత్రమే గత ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చింది. ఏదేని ఒక ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ నిమిత్తం డీ.ఎస్పీ కేడర్ పోలీస్ అధికారితో విచారణ జరిపించాల్సి పోయి ఒక ఎస్సైతో లేదా ఏ.ఎస్సైతో విచారణ చేయించే పరిస్థితికి గత ప్రభుత్వం దిగజార్చింది. డీ.ఎస్పీ కేడర్ పోలీస్ అధికారి ఎస్సీ, ఎస్టీ కేసులను విచారణ చేయాల్సి ఉంది. విచారణ కూడా దరఖాస్తు అందిన 90 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ సమయాన్ని కుదించాల్సి ఉంది. మా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ సందర్భంగా మేం కొన్ని సూచనలు కూడా చేయదలిచాం. ఏవైతే ఎస్సీ, ఎస్టీ కమీషన్లు ప్రత్యేకించి

ఉన్నాయో ఆయా కమీషన్లకు కొద్దిగా పదునుపెట్టి 90 రోజుల లోపల చార్జ్‌షీట్‌పైన విచారణ చేయాలనే నిబంధన ఏదైతే ఉందో, దాన్ని 30 రోజుల వ్యవధిగా విచారణ సమయాన్ని సవరించినట్లైతే ప్రయోజనం చేకూరుతుందనే భావనతో గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఎవరికి కూడా వ్యతిరేకం కాదు. కాకపోతే సమాజంలో All are equal before Law. All are equal before Society అనే సదుద్దేశంతో కమీషన్ ఉంటుంది. అట్టడుగు స్థాయిలో ఉన్న ఎస్సీ, ఎస్టీలను ఉన్నత స్థానంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ కమీషన్లు ఉండాలని భావించారు. తద్వారా ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుంది. ఎక్కడో మారుమూల గ్రామాల్లో, కొండల్లో, గుట్టల్లో కోనల్లో నివాసం ఉండే ఎస్టీలకు సమస్య ఏర్పడినప్పుడు తగిన న్యాయం సత్వరమే జరగదనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రహించారు కాబట్టే ఉమ్మడిగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను విభజించడం జరిగింది. గతంలో నేను కమీషన్ సభ్యుడిగా ఉన్న కాలంలో కూడా ఎక్కువగా ఎస్సీలకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా ప్రస్తావనకు వచ్చేవి. ఎస్టీలకు సంబంధించిన సమస్యలు తక్కువగా ప్రస్తావనకు వచ్చేవి. అందుకు గల ప్రధాన కారణం ఎస్టీ ప్రజానీకానికి కమీషన్‌కు సంబంధించిన అవగాహన లేకపోవడం వల్లే, చాలా ఇబ్బందులకు గురి కావడం జరుగుతోంది. కమీషన్ ఉంటే హక్కులకు, స్వేచ్ఛకు భంగం వాటిల్లదనే భావన, కమీషన్ ఒక కవచంలాగా ఉంటుందనే భావన వాళ్లలో ఉండేడిది కాదు. జగన్మోహన్ రెడ్డి గారు ఈరోజున తీసుకున్న నిర్ణయం ఏదైతే ఉందో ఎస్సీ కమీషన్, ట్రైబల్ కమీషన్ అని వేరు వేరుగా విభజించాలనే నిర్ణయం చాలా అద్భుతమైన పరిణామం. తద్వారా ఎక్కడో శ్రీకాకుళం, విజయనగరం వంటి జిల్లాల్లోని కొండల్లో, గుట్టల్లో నివసించే గిరిజనులకు తగిన న్యాయం చేకూరేందుకు అవకాశం ఉంది. కమీషన్ సిఫార్సులను అమలుచేసినట్లైతే ఆయా వర్గాలకు మరింత ప్రయోజనం చేకూరుతుంది. సమాజంలో ఎస్సీ, ఎస్టీలను ప్రభుత్వం అక్కున చేర్చుకుంటే బాగుంటుంది. తద్వారా వాళ్లు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా కూడా ఎదగగల్గుతారు. అందుకు ఈ ప్రభుత్వం ఎల్లప్పుడు తోడు నీడగా ఉంటుంది. అందుకు కారణం చెబుతున్నాను. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన నవరత్నాల్లోని ప్రతి అంశం కూడా ఎక్కువగా లబ్ధి పొందడానికి అవకాశం ఉన్న సెక్షన్ ఏదంటే బలహీనవర్గాలకు సంబంధించినదే. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సంబంధించిన అంశాలే. సమాజంలో అందరినీ సమానం చూసేందుకు అవకాశం ఈ కమీషన్ ఏర్పాటు ద్వారా కల్గుతుంది. ధన్యవాదాలు.

డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి(DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY): అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజున ఇక్కడున్న గౌరవ శాసనసభ్యులందరిలో ఎక్కువ మంది 2014 నుంచి అసెంబ్లీలో కూడా సభ్యులుగా ఉన్నారు. అప్పట్లో ఎస్సీ సబ్‌ప్లాన్ చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ చట్టాన్ని పటిష్టంగా అమలుపర్చింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం. అదేవిధంగా 2014కు ముందు సభ్యులుగా ఉన్నప్పటికి కూడా ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు అధ్యక్షుడి, సభ్యుల నియామకం చేయబడలేదు.

ఇందులో చాలా మంది ఆరోజున మంత్రులుగా కూడా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పటికే చాలా కాలంగా ఖాళీగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు చైర్మన్‌ను, సభ్యుల నియామకాన్ని చేపట్టడం జరిగింది. ఏదైనా గానీ, కేసులు విపరీతంగా కమీషన్ ముందు పెండింగ్‌లో ఉన్న పరిస్థితుల్లో ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను రెండుగా విభజించడాన్ని మేం సమర్థిస్తున్నాం. అదే విధంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో ఎస్సీల సంక్షేమానికి కట్టుబడి ఉండేది. ఈరోజున చూస్తే, రాజశేఖరరెడ్డి గారు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించడం జరిగింది. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించారు. అదేవిధంగా ఎస్సీ అసైన్డ్ భూములను ఇడుపులపాయలో ఆక్రమించిన విషయాన్ని కూడా మేం ప్రజల దృష్టికి తీసుకువస్తున్నాం.

(ట్రెజరీ బెంచ్ సభ్యులు సర్వశ్రీ గొల్ల బాబురావు, మేరుగు నాగార్జున తదితరులు ప్రసంగాన్ని అడ్డుకుంటూ అంతరాయం కల్గించసాగారు)

అంటే, ఎస్సీల సంక్షేమం కోసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు ఇన్నోవా కార్లు ఇచ్చి వాళ్లను ధైర్యంగా ఉండమని చెప్పినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదే. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగింది.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి(SRI ANAM RAMANARAYANA REDDY): అధ్యక్షా.....

డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి(DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY): రామనారాయణ రెడ్డి గారూ, ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడేటప్పుడు కూడా మీరు అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఎట్లాండీ?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః వీరాంజనేయ స్వామి గారూ, మరల మీకు మాట్లాడే అవకాశం ఇస్తాను. రామనారాయణ రెడ్డి గారిని మాట్లాడనీయండి.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి(SRI ANAM RAMANARAYANA REDDY)(వెంకటగిరి): అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఒక వివరణ ఇచ్చే నిమిత్తం నేను నిలిచాను. కానీ, వారిని ఆపాలని కాదు. గౌరవనీయులు డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ సబ్‌ప్లాన్ చట్టం లేదు. ఉన్నటువంటి బడ్జెట్‌లోనే రిజర్వేషన్స్ ప్రకారం, ఆనాడు ఉన్న కేటగిరీస్ ప్రకారం ఎస్సీలకు ఇంత, ఎస్టీలకు ఇంత అని బడ్జెట్‌లో వాళ్లు నిధులు కేటాయించేవాళ్లు. కానీ, 2012-13లో ఎస్సీ సబ్‌ప్లాన్ చట్టం వచ్చింది. ఆ విషయం కూడా తెలుసుకోకుండా గౌరవ సభ్యులు ఇవాళ సభలో లేనటువంటి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి మీద నింద వేసే ప్రయత్నం చేయడం సరైంది కాదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः వీరాంజనేయులు గారూ, మీరు కంప్లీట్ చేయండి.

మ.12.00

డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి (DR.DOLA SREE BALA VEERANJANEYA SWAMY)ः అధ్యక్షా, ఇంతకు మునుపు గౌరవ సభ్యులు నాగార్జున గారు మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గం దేవరపల్లిలో భూముల విషయమై ఎస్.సి లను ఇబ్బంది పెట్టారని మాట్లాడటం జరిగింది. 40 సంవత్సరాలుగా ఉన్నటువంటి సమస్యను పరిష్కారం చేశాం. ప్రభుత్వం 17 ఎకరాల నల్లరేగడి భూమిని ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కొనుగోలు చేసి ఎస్సీ రైతులకు ఇవ్వడం జరిగిందన్న విషయాన్ని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. జస్టిస్ పున్నయ్య కమిషన్ చేసిన 42 సిఫార్సులను తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా అమలుచేసిందని తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తి అయ్యింది. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద బడ్జెట్ కేటాయించబడింది. ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది నెలలు పూర్తి చేసుకుని ఇంకా మూడు నెలలు మాత్రమే మిగిలి ఉంది. ఇప్పటికి ఆ బడ్జెట్‌లో ఎంత ఖర్చు చేశారని మీ ద్వారా అడుగుతున్నాను. అధ్యక్షా, కేటాయించిన బడ్జెట్‌లో మూడవ వంతు మాత్రమే ఖర్చు చేశారని తమకు తెలియజేసుకుంటున్నాను. చెప్పినది చాలా అయినా ఆచరణలో మాత్రం శూన్యమేనని తమద్వారా తెలియజేసుకుంటున్నాను.

(శ్రీ మేరుగు నాగార్జున, ఇతరులు తమ సానం నుండి లేచి సభకు అంతరాయం కలిగించసాగారు)

అదేవిధంగా అధ్యక్షా, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేశాం, అందులో కమ్యూనిటీ సమావేశాలు నిర్వహించుకుంటున్నారు. ఆ కమ్యూనిటీ హాల్స్‌ను ఈ రోజు గ్రామ సచివాలయాలుగా మార్చిన సందర్భం ఈ ప్రభుత్వంలోనే ఉంది. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన వేలాది కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలను ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత నిలుపుదల చేసిన మాట వాస్తవం కాదా అని ఈ సందర్భంగా తమద్వారా అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత పల్నాడులో ఆత్మకూరు దగ్గర దళితులను గ్రామాల నుండి వెళ్లగొడితే ఈ ప్రభుత్వం వారి కోసం ఏ చర్యతీసుకున్నదో తెలియజేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. బయటకు వచ్చిన దళితుల కోసం, వారి ఆత్మరక్షణ కోసం తెలుగుదేశం పార్టీ శిబిరాలను ఏర్పాటు చేసి ఆదరించింది. ఆ తరువాత పోలీసులు స్పందించారు. దళితులను గ్రామాల నుండి వెళ్లగొడుతుంటే ఈ ప్రభుత్వం చోద్యం చూసిందని కూడా తమకు తెలియజేసుకుంటున్నాను. మేడిపండు చందాన చెప్పుకోడానికి చాలా చెప్పుకుంటారు తప్ప ఆచరణలో మాత్రం చాలా లొసుగులు కనిపిస్తున్నాయి. పరిపాలనా సౌలభ్యం కోసం ఎస్సీ, ఎస్టీ రెండు కమీషన్లుగా ఏర్పాటు చేయడాన్ని మేము సమర్థిస్తున్నాము.

(అధికారపక్షానికి చెందిన శ్రీ మేరుగు నాగార్జున, మల్లాది విష్ణు మరియు ఇతరులు తమ సానం నుండి లేచారు)

(సభకు అంతరాయం)

డా.మోపురుగుండు తిప్పేస్వామి (DR. MOPURUGUNDU THIPPESWAMY) (మడకశిర): అధ్యక్షా, The Andhra Pradesh State Commission for Scheduled Castes to safeguard the interests of the Scheduled Caste people in the State అనే బిల్లును గౌరవ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు సభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషం. ముందుగా రాష్ట్రంలోని దళితుల తరఫున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇంతటి ప్రాముఖ్యత గల బిల్లుపై సభలో చర్చ జరుగుతుండగా గౌరవ ప్రతిపక్ష నాయకులు ఉద్దేశపూర్వకంగా గైర్హాజరు కావడం చాలా విచారం, దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశంలో ఎస్సీ, ఎస్టీలు చాలా వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు గురించి 338 ఆర్టికల్‌లో స్పష్టం చేయడం జరిగింది. అంత స్పష్టం చేసినప్పటికీ నలభై సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి జరగలేదని కేంద్రం గుర్తించి 1990లో 68వ రాజ్యాంగ సవరణ చేసి నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను తీసుకువచ్చింది. దీని ఉద్దేశం ఏమంటే దేశంలో ఉన్న ఎస్సీలు, ఎస్టీలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదు, ఇంకా బాగా అభివృద్ధి చెందాలని రాజ్యాంగ సవరణను చేసింది. అవి అమలులోకి వచ్చినప్పటికీ, ఎస్సీ, ఎస్టీల స్థితిగతులు ఆశించిన విధంగా మారలేదని మళ్లా 89వ రాజ్యాంగ సవరణ ద్వారా 2003లో నేషనల్ ఎస్సీ కమిషన్, నేషనల్ ఎస్టీ కమిషన్‌గా విడగొట్టి రెండుగా విభజిస్తే ఇంకా కొంత అభివృద్ధి జరుగుతుందేమోనని కేంద్రం యోచించి 2003లో నేషనల్ ఎస్సీ కమిషన్‌ను విభజించారు. 1990లో రెండింటిని కలిపి ఒకటి చేశారు. 2003లో ఎస్సీ కమిషన్, ఎస్టీ కమిషన్‌గా విడగొడితే మన రాష్ట్రంలో 2003లో స్టేట్ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌గా ఏర్పాటు చేశారు. ఐనప్పటికీ ఎస్సీ, ఎస్టీల పరిస్థితుల్లో ఎటువంటి మార్పులు రాలేదని తెలిసినా కూడా గత ప్రభుత్వాలు ఎటువంటి ఆలోచన వారి గురించి చేయలేదు. అది గమనించిన మన ముఖ్యమంత్రి గారు వారి అభివృద్ధి కోసం ఈరోజున స్టేట్ ఎస్సీ కమిషన్, స్టేట్ ఎస్టీ కమిషన్‌గా మరింత మెరుగ్గా వేగవంతం చేయాలని ఆలోచించారు, బిల్ ప్రవేశపెట్టినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇంతటి మంచి బిల్లుపై చర్చ జరుగుతున్న సందర్భములో ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇవ్వకపోగా విమర్శలు చేయడం బాగులేదు. రాజ్యాంగం ఈ వర్గాలకు అనేకరకాల సదుపాయాలు కల్పించినప్పటికీ అప్పట్లో డా. బి.ఆర్ అంబేడ్కర్ గారు రిజర్వేషన్స్ కావాలని కోరుకున్నది పది సంవత్సరాలు మాత్రమే. ఆ పది సంవత్సరాల కాలం మనస్ఫూర్తిగా రిజర్వేషన్లు అమలు చేయండి తరువాత మేమే రిజర్వేషన్లు వద్దు అనే స్థాయికి వస్తామని మనస్ఫూర్తిగా చెప్పారు. ఇన్ని సంవత్సరాల తరువాత ఆలోచిస్తే చాలా బాధ అనిపిస్తోంది. అప్పటికీ, ఇప్పటికీ మార్పు జరిగినప్పటికీ ఆశించిన రీతిలో దళిత వర్గాలకు అభివృద్ధి జరగలేదన్నది వాస్తవం. ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఇది మాత్రం నగ్నసత్యం. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి గారు దళిత వర్గాలకు పెద్దపీట వేస్తూ డెప్యూటీ ముఖ్యమంత్రులు, మంత్రులు, హోం మంత్రులను చేయడం, మంచి మంచి శాఖలు కేటాయించడం, వారి సామర్థ్యాన్ని వెలికితీసే ప్రయత్నం చేయడం గొప్ప చరిత్ర. we are

appreciating the Government. ప్రతిదానిలోనూ బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం వంటి బిల్లులు గత సభలో మనందరం చూశాం. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు, మేధావులు కోరుకుంటున్నది ఏమంటే నామినేటెడ్ పదవులు, పనుల్లోనూ మాకు వాటా కావాలని కోరుకున్నాకూడా ఎవరూ అమలు చేయలేదు. కాని ఈ ముఖ్యమంత్రి గారు మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్సీ, ఎస్సీ, బీసీ, మైనారిటీలకు ప్రతి చోటా, ప్రతి దానిలోనూ యాభై శాతం రిజర్వేషన్స్ కల్పించారు, ఆ ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. ఆ విధంగా ఈ ప్రభుత్వంలో ఎస్సీలకు తగిన న్యాయం జరుగుతోందని నేను భావిస్తున్నాను.

మ.12.10

అవిగాక, ఈ ఆరు నెలలుగా ఎస్సీలకు తగిన న్యాయం జరుగుతోందని నేను భావిస్తున్నాను. అదేవిధంగా శాచ్యురేషన్ పద్ధతే కాబట్టి ఎస్సీ వర్గాలకు ఇండ్లు, పెన్షన్స్, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ అందుతుంది కాబట్టి విద్య, ఆరోగ్యం చాలా ముఖ్యం. కాబట్టి దళితులకు వాళ్లు అనుకున్నది ఈ ప్రభుత్వంలో వస్తుందని అందరూభావించడమే కాకుండా దళితులకు ఈ ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందని ఇప్పుడిప్పుడే నమ్మకం కలుగుతోంది. దీనిని ఇట్లాగే కొనసాగించమని కోరుతున్నాను.(బెల్)

అధ్యక్షా, మనం అనుకున్నంతగా గ్రామ స్థాయిలో పరిస్థితి అంత బాగోలేదు. నిన్న గాక మొన్న సాక్షాత్తు శాసనసభ్యుల్నే అవమానించిన సంఘటనలను చూశాము. ఈనాటికి కూడా చాలా గ్రామాల్లో దళితులకు ఆలయ ప్రవేశం కొన్ని కొన్ని గ్రామాల్లో అమలు కావడం లేదు. మేము కర్ణాటక బోర్డరులో ఉన్నాము. నాకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండే గొల్లహటిలోకి ఇటీవల సాక్షాత్తు నారాయణస్వామి అన్న ఎంపీగారిని రానివ్వలేదూ అంటే ఈ దేశంలో ఇంకా ఎంతవరకు ఈ కుల వివక్ష ఉందని మీరంతా అర్థం చేసుకోవాలి. కుల వివక్ష ఉంది, ఇంకా ఆలయ ప్రవేశం లేదు, దీనిని పూర్తిగా అరికట్టే ప్రయత్నం ఈ కొత్త ప్రభుత్వంలోనే జరగాలని మేమంతా ఆశిస్తున్నాము, జరుగుతుందని మాకు నమ్మకం ఉంది. కాబట్టి వీటన్నిటినీ కూడా అమలుచేయాలి. ఆర్థికాభివృద్ధి జరిగినప్పుడే దళిత వర్గాలు బాగుపడతాయని, సమానంగా ఉంటాయని ఒక ప్రగాఢమైన విశ్వాసం దళితవర్గాల్లో ఉంది. ఆర్థికాభివృద్ధికి ఈ వర్గాలకు ఏమేమి చేయాలో అన్ని చర్యలూ తీసుకోమని సవినయంగా ఈ ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు సభలోకి వచ్చారు)

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU) (విజయవాడ సెంట్రల్)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను ఆమోదించే టైంలో చంద్రబాబునాయుడుగారు ఆరోజు సభకు వచ్చారు గానీ సభలో లేకుండా పక్కనే ఉన్న ఆయన ఛాంబర్లో ఉన్నారు. ఆరోజు ఆ బిల్లు

ఆమోదం పొందకుండా అడుగడుగునా అర్ధరాత్రి 12 గంటలవరకూ అనేకరకాలుగా అడ్డం పడింది తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులే. కావాలంటే మీరు ఒకసారి రికార్డులు పరిశీలించండి. తెలుగుదేశం గత 5 సంవత్సరాల్లో సమర్థవంతంగా అమలుచేసిందని ఏ మొహం పెట్టుకుని చెబుతారు? కాబట్టి ఎస్సీల గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబునాయుడుగారికి, వారి శాసనసభ్యులకు లేదని చెబుతున్నాను. రాజశేఖరరెడ్డిగారే 2009లో ఈ రాష్ట్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన చట్టం అది. దానిగురించి మాట్లాడే నైతిక హక్కు తెలుగుదేశానికి ఎక్కడుంది? (బెల్)

(అధికార పార్టీ సభ్యులు శ్రీ గొల్ల బాబూరావు, అలజంగి జోగారావు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ గొల్ల బాబూరావు (SRI GOLLA BABU RAO) : (మైకు లేకుండా) సభ్యులు డా. బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సబ్‌ప్లాన్స్ అన్నీ కూడా తు.చ. తప్పకుండా వారు ఇంప్లిమెంట్ చేశారని చెబుతున్నారు. నిజంగా రైతు రుణమాఫీకి రూ.805కోట్లు ...

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : బాబూరావుగారూ కూర్చోండి, మీరు ఆల్‌రెడీ మాట్లాడారు. ఆర్డర్ లేకపోతే నేను సభను నడపటం కష్టం. బాలరాజుగారూ, మాట్లాడండి.

శ్రీ తెల్లం బాలరాజు (SRI TELLAM BALARAJU) (పోలవరం): అధ్యక్షా, మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. ఎస్సీ, ఎస్టీల కోసం మాట్లాడే అర్హత ప్రతిపక్షనేతకు లేదు. ఎందుకంటే గత ప్రభుత్వంలో ఎస్సీలు, ఎస్టీలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యారు. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలకు దక్కవలసినవి సబ్‌ప్లాన్ చట్టం ద్వారా అమలుచేయాల్సిన పథకాలను కూడా తుంగలో తొక్కిన ఘనత చంద్రబాబునాయుడుగారిదే. ఈరోజు ఎస్సీ, ఎస్టీల కోసం నేను ఉద్ధరించానని చెబుతున్నాడు. ఆ టైంలో ఏవిధంగా ఎస్సీ, ఎస్టీలు అన్యాయానికి గురయ్యారో, ఎటువంటి వేధింపులకు గురయ్యారో ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. అందుకనే మొన్న ఎస్సీ, ఎస్టీలు చంద్రబాబునాయుడుగారికి గట్టిగా బుద్ధి చెప్పారు.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH): అధ్యక్షా, ఈరోజు ఎస్సీ కమీషన్, ఎస్టీ కమీషన్. రెండింటినీ కూడా సెపరేట్‌గా చేస్తూ ఈరోజు బిల్లు తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ, చాలామంది సభ్యులు మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఎస్సీలు, ఎస్టీలు బాగా వృద్ధి చెందారని చెప్పారు. నేను మీద్వారా అడుగుతున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన రాష్ట్రంలో చాలామంది ముఖ్యమంత్రులు పనిచేశారు. గత ఐదు సంవత్సరాల్లో ఎస్టీ లేని కేబినెట్ ఏదైనా ఉందీ అంటే అది నారా చంద్రబాబునాయుడిగారిదేనని మీకు సభాముఖంగా చెబుతున్నాను. అధ్యక్షా, అసలు మంత్రివర్గంలో ఒక ఎస్టీ కూడా లేకుండా ఐదు సంవత్సరాల పాటు వారు పరిపాలన చేసి ఎస్టీలను ఉద్ధరించానని ఈ

సభలో చెప్పడానికి సిగ్గు లేదా అని వారిని అడుగుతున్నాను. ఎస్సీలను కూడా బాగా ఉద్ధరించారని చెబుతున్నారు. నిజంగా సాక్షాత్తు ఆనాటి ముఖ్యమంత్రే "దళితుల్లో ఎవరైనా పుట్టాలని అనుకుంటారా" అని మాట్లాడితే, ఇంత నీచంగా, అసలు వారికి ఎస్సీల, ఎస్టీల గురించి, మాట్లాడే అర్హత వారికుందా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇంకొకటి కూడా చెబుతున్నాను. వారు ఎస్టీలను గనుక బాగా ఉద్ధరించి ఉన్నట్టయితే కనీసం ఒక్క ఎస్టీ సీటు అయినా వారు గెలిచారా? ఒక్క సీటు కూడా గెలవలేని వాళ్లు ఎస్టీలను ఉద్ధరించాం, ఎస్సీలను ఉద్ధరించామని చెబుతున్నారు. ఈరోజు నిజంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఈ చట్ట సభలో మేమేదో ఉద్యమాలు చేస్తేనో, పోరాటాలు చేస్తేనో, ఆందోళన చేస్తేనో వచ్చిన చట్టాలు కావు ఇవి. మా అంతరాత్మ, మా మదిలో ఉన్న ఆలోచనలు, మా అభిలాష, మేము పడుతోన్న కష్టాలు, బాధలు, కన్నీళ్లు అన్నీ తెలిసి మా వర్గాల ప్రజల ఉన్నతికోసం ఈరోజు చేస్తోన్న చట్టాలు ఇవి. ఈరోజున మాకు యాభై శాతం నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ కల్పించడని మేమేమీ ముఖ్యమంత్రిగారిని అడగలేదు. స్వయంగా ముఖ్యమంత్రిగారు ఆయన 3,648కిలోమీటర్ల పాదయాత్రలో ప్రతి గ్రామం తిరుగుతూ, ప్రతి వర్గాన్ని, ప్రతి కులాన్ని, ప్రతి మతాన్ని వాళ్ల బాధలేంటి, వాళ్ల కష్టాలేంటి, వాళ్లు రాజకీయంగా, ఆర్థికంగా, వారు పడుతోన్న బాధలేంటో తెలుసుకుని స్వయంగా ఆయన మనసుతో ఈరోజు ఈ చట్టాలు చేస్తున్నారు. బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనారిటీలకు నామినేటెడ్ పదవుల్లో 50శాతం రిజర్వేషన్ ఇస్తామని బిల్లు పెట్టినప్పుడు నారా చంద్రబాబునాయుడుగారు గాని, వారి శాసనసభ్యులు గాని ఉన్నారా అధ్యక్షా? నామినేటెడ్ పదవుల్లోనే కాదు, నామినేటెడ్ వర్క్‌ల్లో కూడా 50శాతం రిజర్వేషన్ మహిళలకు ఇస్తామని చెప్పినప్పుడు నారా చంద్రబాబునాయుడుగారు ఉన్నారా?

మ.12.20

నేను ఒకటే చెబుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

గుడ్డివాళ్లకు కనపడదు.

(గుడ్డోళ్లకు కనపడదు, భూతద్దాలు పెట్టుకోండి అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) అన్నారు)

మిస్టర్ స్పీకర్: రమేశ్ గారూ ముగించండి, సమయం చాలా తక్కువగా ఉంది, చాలా బిల్లులు ఉన్నాయి.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH): అధ్యక్షా, రెండు నిమిషం, ఎక్కువ సమయం తీసుకోను. ఈరోజు రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగుతూ, అన్నిరంగాల్లో రాణిస్తున్నారు. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. మా కృష్ణా జిల్లాలో ఒక మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కావాలంటే తలకింద తపస్సు చేసినా అయ్యే పరిస్థితులు ఉండేవి కావు. మొత్తం 19 మార్కెట్ యార్డ్‌లు ఉంటే పది మార్కెట్ యార్డ్‌ల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఒక చట్టం చేసి జగన్మోహన్ రెడ్డి గారు మాకు అందించారు.

రాష్ట్రంలో 215 మార్కెట్ యార్డులు ఉంటే సుమారు 110 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు చైర్మన్లు అవుతున్నారు. 2,500 డైరెక్టర్ల పదవులు ఉంటే 1,300 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు డైరెక్టర్లు అవుతున్నారు.(బెల్)

ఇవే కాకుండా దేవాలయాల చైర్మన్లు, నామినేటెడ్ పదవులు ఇంకా ఎన్నో పదవుల్లో ఉంటున్నారు. చిన్న ఉదాహరణ చెబుతాను. ఉదాహరణకు మా కృష్ణా జిల్లా తీసుకుందాం, ఇంగ్లీష్ మీడియంపై మొన్న చర్చ జరిగింది. ఇది మా వర్గాలకు సంబంధించి కృష్ణా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు వర్గాలకు చెందిన పిల్లలు ఊరికి ఒకరు ఇతర దేశాల్లో ఉంటే గొప్ప. ఇతర దేశాల్లో అగ్రవర్ణాలకు చెందిన పిల్లలు ఇంటికి ఒకరు ఉంటారు. మా పిల్లలు చదువుకోలేదని కాదు, ఉద్యోగాలు చేయలేరని కాదు, వారిపై వివక్ష చూపించడం. మేము ఆర్థికంగా, సామాజికంగా ఎదగలేకపోయాం. అగ్రవర్ణాల్లో ఇంటికి ఒకరు ఉద్యోగం చేస్తుంటారు, పైచదువులు చదువుతుంటారు. అమెరికాలోనూ, ఆస్ట్రేలియాలోనూ, కెనడాలోనో నివసిస్తుంటారు. మావాళ్లు ఊరికి ఒకడు, ఎల్లయ్య కొడుకో, పుల్లయ్య కొడుకో ఉంటే మాకు గొప్ప. (బెల్)

అసమానతలను తొలగించి మా పిల్లలను కూడా ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌లో చదివిస్తే మా పిల్లలు కూడా అమెరికాలో, అస్ట్రేలియా చదువుతారు. మంచి చట్టాన్ని తీసుకొస్తూ మంచి ప్రయోజనకరంగా ఈ బిల్లును రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతుంటే హర్షించకుండా వారు కోడిగుడ్డుపై ఈకలు పీకుతుంటే, అసలు కోడిగుడ్డుపై ఈకలు ఉంటే కదా వాళ్లు పీకడానికి. ఎస్సీ కమీషన్, ఎస్టీ కమీషన్ ఈ బిల్లును సమర్థిస్తూ,కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ప్రతిపక్ష నాయకుడు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः చంద్రబాబు నాయుడు గారూ, మాట్లాడండి.

(దళితవర్గాలకు చెందిన కొంతమంది అధికారపక్ష సభ్యులు లేచి దళితులపై మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబు నాయుడు గారికి లేదు, ఎవరైనా దళితుల్లో పుట్టాలని అనుకుంటారా అని అన్న చంద్రబాబు

నాయుడు గారు దళితుల గురించి సభలో మాట్లాడితే మేము ఒప్పుకోం, ఆయన మాట్లాడే ముందు దళితులకు క్షమాపణ చెప్పాలి, ఆయన మనల్ని అవమాన పరిచాడు, క్షమాపణ చెప్పిన తరవాతే మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి అధ్యక్షా, క్షమాపణ చెప్పకుండా ఇలాంటి చారిత్రాత్మకమైన బిల్లుపై చంద్రబాబు నాయుడు గారికి మాట్లాడే హక్కు లేదు, మా మనోభావాలను గుర్తించండి అధ్యక్షా అని అన్నారు)

MR.SPEAKER: Its not correct, ఆయన్ను చెప్పనీయండి.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు)ః (మైక్ లేకుండా) చంద్రబాబు నాయుడు గారు మాట్లాడే ముందు నాకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా, కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పిన తరవాతే ఆయనకు మాట్లాడే అవకాశం ఇవ్వండి. కేంద్రప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ రికమెండేషన్ ప్రకారం రాష్ట్రంలో అమలు చేస్తున్నారు గానీ చంద్రబాబు నాయుడు గారు ఏమీ చేయలేదు.

మ.12.30

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, చరిత్ర ఎవరూ కూడా తిరగరాయలేరు. ఈ ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఎప్పుడు పుట్టిందంటే జస్టిస్ పున్నయ్యగారు వన్ మ్యాన్ కమీషన్ కింద కమీషన్ వేసి 42రికమెండేషన్లు చేసి ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఏర్పాటు కావాలని, ఆయన రికమెండ్ చేసిన తరవాత తెలుగుదేశం పార్టీ, నా ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఏర్పాటైనది. ఈరోజు డివైడ్ చేస్తున్నందుకు వెల్‌కం చేస్తున్నాం. ఎస్సీలకు న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ అనే విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది.

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

కొంతమంది ఎమ్మెల్యేలకు అర్థం కాకపోవచ్చు. ప్రజలు ఆలోచిస్తున్నారు.

(ఇందులో విమర్శ ఏముంది సర్, దీనిలో ఏదైనా విమర్శ ఉందా అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

(అధికారపార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

లోక్‌సభ స్పీకర్‌గా దళిత వర్గానికి చెందిన బాలయోగి గారిని రాజ్యాంగ పదవిలో మొదటిసారిగా పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. అసెంబ్లీ స్పీకర్‌గా ప్రతిభా భారతి గారిని నియమించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. దళిత వర్గానికి చెందిన మాధవరావుగారిని చీఫ్ సెక్రటరిని చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఎస్సీలకు ల్యాండ్ పర్చేజింగ్, ఎస్సీలకు 50శాతం హౌసింగ్‌లో రిజర్వేషన్, ఎస్సీలు ప్రమోషనలో ఉంటే రిజర్వేషన్లు

పెట్టింది తెలుగుదేశం పార్టీనే. కెఆర్ నారాయణ్ గారిని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా చేసింది ఆరోజు యునైటెడ్ ఫ్రంట్‌లో తెలుగుదేశంపార్టీ మాత్రమే.

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఎన్టీరామారావుగారు ఉన్నప్పుడు అంబేడ్కర్‌గారికి భారతరత్న ఇప్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఏ ఊరికి వెళ్లినా ఎస్సీ కాలనీల్లో సిమెంటు రోడ్లు, గ్యాస్ కనెక్షన్‌లు ఇవ్వడం, మరుగుదొడ్లు కట్టడం, సోషల్ వెల్ఫేర్‌లో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ పిల్లలకు తెచ్చింది తెలుగుదేశం పార్టీ కానీ వైఎస్సార్ కాంగ్రెస్ కాదు. కాంగ్రెస్ కాదు. వీళ్లంతా అప్పటికి పుట్టనే పుట్ట లేదు. వీళ్ల చందం చూస్తూ ఉంటే గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించినట్టు ఉంది. చరిత్ర ఒకసారి చదువుకొంటే తెలుగుదేశం పార్టీ ఏమి చేసిందో చరిత్ర చెబుతుంది. మాల, మాదిగలందరికీ న్యాయం జరగాలని ఎస్సీ కేటగరైజేషన్ బిల్లు తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ.

(అధికారపార్టీ సభ్యులు వారి వారి స్థానాల్లో నిలబడి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

దానివల్ల మాదిగలకు న్యాయం జరిగింది. జగన్మోహన్‌రెడ్డిగారు మొన్న ఎస్సీల్లో చిచ్చుపెట్టామని అన్నారు. చిచ్చు కాదు, సామాజిక న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ, ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. 2019-20 బడ్జెట్‌లో చూస్తే 1500కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సి ఉండగా, వారు 6011 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. తొమ్మిది నెలలు అయిపోయింది.

(అధికారపార్టీ సభ్యులు వారి వారి స్థానాల్లో నిలబడి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారురు)

ఇంకా మూడు నెలలు ఉన్నాయి. వారు డబ్బులు ఖర్చు పెట్టలేదు. ఆవిషయం మాట్లాడండి. ఇంకొకపక్క ఎస్సీ, ఎస్టీలకు 5వేల కోట్లు ఖర్చు పెట్టవలసి వస్తే, వారు 2వేల కోట్లే ఖర్చు పెట్టారు. అదే తెలుగుదేశం పార్టీ హయాంలో 2018-19లో 10,044 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 2017-18లో 9000కోట్ల రూపాయలు ఖర్చు తెలుగుదేశం ప్రభుత్వం పెట్టింది. 2016-17 సంవత్సరంలో 7వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది తెలుగుదేశం ప్రభుత్వం. అదేమారిగా ఈరోజు 2015-16 సంవత్సరంలో 5వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది తెలుగుదేశం ప్రభుత్వం. వారు ఇన్ని మాట్లాడుతున్నారు. నిన్న దిశ బిల్లు తీసుకువస్తే మేము సపోర్టు చేశాం. నిన్న గుంటూరులో ఒక ఎస్సీ కులానికి చెందిన లావణ్య అనే అమ్మాయిని లక్ష్మణ్‌రెడ్డి అనే అతను రేప్ చేస్తే వారికి *** అనిపించట్లేదా అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. మాటలు కోటలు దాటుతున్నాయి. చేతలు మాత్రం గడప కూడా దాటడం లేదు. మమ్మల్ని విమర్శించే హక్కు మీకు లేదని మరొక్కసారి హెచ్చరిస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

*** Expunged as ordered by the Chair

తమాషా అనుకోవద్దండీ. ఎస్సీలకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. న్యాయం చేయబోయే పార్టీ తెలుగుదేశం పార్టీ. వారికోసం పోరాడే పార్టీ తెలుగుదేశం పార్టీ. జగన్మోహన్‌రెడ్డిగారి క్యారెక్టర్ రెచ్చగొట్టడం. నిన్నే అందరూ చూశారు. నేను అనని మాటలు నా మీద ఆపాదించారు. నేను ఒక మార్షల్‌ని *** అన్నానని, కావాలని తప్పుడు సమాచారం పెట్టిన వ్యక్తి ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి. దానిపైన నిన్ననే ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాం. ప్రివిలేజ్ మోషన్ పైన సమాధానం చెప్పకుండా పారిపోయిన ముఖ్యమంత్రి ఈ జగన్మోహన్‌రెడ్డి. అందుకనే మాటలు కాదు చెప్పాల్సింది, చేతల్లో చూపించండి. (మైకు కట్ చేయబడింది)

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, ఒక్కవిషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అబద్ధం అనే పదం derogatory కాబట్టి నేను ఆ పదం అనను. ఆయన దిశ చట్టం తీసుకొచ్చిన రోజునే లావణ్య అనే అమ్మాయి పైన లక్ష్మణ్‌రెడ్డి అనే అతను చట్టం వచ్చిన రోజునే రేప్ చేస్తే, చట్టం వల్లే రేప్ చేశారని చెబుతున్నారు.

(ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

ప్రతిదీ వక్రీకరణే. ఆయన ఎస్సీల అభ్యున్నతి కోసమే పుట్టినట్టుగా మాట్లాడుతున్నారు. మేమందరం శాసనసభ్యులుగా ఉన్నప్పుడు 2009-14 మధ్యలో ఈ రాష్ట్ర శాసనసభ కీలకమైన చట్టాలను చేసింది. ఎస్సీలకు, ఎస్టీలకు సబ్‌ప్లాన్ ఇవ్వాలని ఒక చట్టం చేసింది. ఆరోజు గౌ. ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదు. ఎందుకు రాలేదంటే, ఆయన పాదయాత్ర చేస్తున్నారని సభకు రావడం మానేశారు. నిజంగా ఎంతో చారిత్రాత్మకమైన చట్టం చేసినప్పుడు రావాలి, రాలేదు, పోనీ అది అయిపోయింది. గత ఐదు సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి, స్వప్రయోజనాల కోసం వారు వాడుకున్నారు. వారు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో కూడా చూపిస్తారు. వాళ్లు మాట్లాడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ నిధులను వీళ్లు దొంగ దీక్షలకు ఖర్చు పెట్టారు.

ఇంతకుముందు దిశ బిల్లు వచ్చిన రోజునే అత్యాచారం జరిగిందని చెప్పారు. దిశ బిల్లును సభ లో వైఎస్‌జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అలాంటి చట్టం చేయాలనే దమ్ము **ఎ**ప్పుడైనా ఉందా? గత ఐదేళ్లలో ఎప్పుడైనా మహిళల గురించి ఆలోచించారా? ఇవాల్టికి కొన్ని కేసుల గురించి పత్రికల్లో రాస్తున్నారు. వాళ్ల హయాంలో జరిగిన కేసుల గురించి రాశారు. నాగార్జునా యూనివర్సిటీలో ఒక కేసు జరిగింది. రితికేశ్వరి కేసు గురించి ఆయన ఎప్పుడైనా మాట్లాడారా? ఆయేషా కేసు గురించి ఐదేళ్లలో ఆయనేమైనా చేశారా? నేను ఒకటే చెబుతున్నాను. ఆయన ఏరోజు చిత్తశుద్ధితో పనిచేయరు. ఆయన చిత్తశుద్ధి ఒక్కటే జగన్మోహన్‌రెడ్డిగారిని ఏవిధంగా తప్పు బట్టాలి, దుయ్యబట్టాలి. ఆయన నాయకత్వంపై ఏవిధంగా బురదజల్లాలి అనే ఒకే ఒక్క ఎజెండాతో పనిచేస్తున్నారు తప్ప ఇంకొకటి లేదు.

(ఈ సభ అంతా చూస్తోందని శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు)

ఆయన ఎస్సీ,ఎస్టీ గురించి గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడుతూ ఆందోళన వ్యక్తం చేశారు. నిజంగా వారికి నైతిక హక్కు లేదు. నేను మీ ద్వారా వారికి చెప్పేది ఒక్కటే. సీనియర్ నాయకుడిని వక్రీకరించడం మానేయమనండి. ప్రతీదానిని వక్రీకరణ చేసే కార్యక్రమం మానేయండి. ఎంత చెప్పినా కూడా ఆయన వక్రీకరణ మానుకోవడం లేదు.

(అధికార పక్ష సభ్యులు కుక్క తోక వంకర అని అన్నారు.)

దయచేసి స్ట్రైట్‌గా మాట్లాడమనండి. ఆరోజు అత్యాచారం జరిగితే మీకు*** లేదా అని అన్నారు. 21రోజుల్లో ఉరి తీయాలని చట్టం పెడితే జగన్మోహన్‌రెడ్డిగారు ఆయనని దేశమంతా ఇవాళ అప్రిషియేట్ చేస్తోంది.

మ.12.40

ఇప్పుడే మీరు దిల్లీ ప్రభుత్వం మన చట్టాన్ని పంపించమందని మాకు చెప్పారు. దేశం మొత్తం మనవైపు తిరిగి చూస్తోంది. ఇంత గొప్ప చట్టం చేసిన నాయకుడిని మేమందరం కూడా అనుసరిస్తున్నామని వారు కడుపు మంటతో మాట్లాడుతున్నారు. మేము చెప్పేది ఒకటే. ఇప్పుడే ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల గురించి, వర్గీకరణ గురించి వారు చాలా చెప్పారు. వారు ఏరకంగా మాట్లాడతారో, ఏరకంగా కులాల మధ్యన విభజన చేస్తారనేది ఈ దేశం, రాష్ట్రం చూసింది . దయచేసి ఆ వక్రీకరణను ఉపసంహరించుకోమని విజ్ఞప్తి చేస్తున్నాను.

(కొంతమంది అధికారపక్షసభ్యులు తమకు మైకు ఇవ్వాల్సిందిగా కోరారు)

డా. మేరుగు నాగార్జున (DR.MERUGU NAGARJUNA): అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను విభజించడంపై గత ప్రభుత్వానికి మాట్లాడే హక్కులేదని తెలియజేస్తున్నాను. అయినా ఇది దేవాలయం. దేవాలయంలో దెయ్యాలు వేదాలు వల్లిస్తే ఎట్లా ?

(ప్రతిపక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

చంద్రబాబునాయుడుగారు మోకాలికి *** ముడి పెట్టారు. ఈ రాష్ట్రంలో ఎన్ని సీట్లు ఉన్నాయి. ఈయన ఎస్సీలకి బాగా చేస్తే, వాళ్లు ఎన్ని ఎస్సీ సీట్లు గెలిచారు? ఒక్కడు గెలిచాడు. ఇతను కులాలు, మతాలతో రాజకీయం చేశారు. ఎస్సీలలో ఎవరు పుడతారని చెప్పారు. ఇన్ని దాడులు జరిగితే నోరు మెదపలేదు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిర్వీర్యం చేశారు. దయచేసి ఇలాంటి వ్యక్తి ఎస్సీల కోసం ఈ చట్ట సభలో మాట్లాడుతుంటే చాలా బాధపడుతున్నాం. నిజంగానే నేను దళితున్నే. దళితులలో ఎవరు పుడతారు అని చెబుతున్నారు. ఇతను నిజమైన రాజకీయ నాయకుడు అయితే చట్టసభలో దానికి క్షమాపణ

*** Expunged as ordered by the Chair

చెప్పమనండి. ముక్కును నేలకు వేసి రాయమనండి. ఈయన జగన్మోహన్‌రెడ్డిగారి గురించి, రాజశేఖర్‌రెడ్డిగారి గురించి మాట్లాడతారు. రా వాళ్ల కాళ్ల బూడిదకి కూడా సరిపోరు. వారు మా దళితులకు వాళ్లు చేసిన సేవ, దళితులపై వాళ్లకు ఉన్నటువంటి విశ్వాసం. చట్టసభలలో దళితుల్ని అవహేళన పరచిన వ్యక్తివి దళిత చట్టాలను, చుట్టాలుగా తీసుకున్న వ్యక్తివి దళితుల మీద దాడిచేసిన వ్యక్తికి మాట్లాడే అర్హత ఎక్కడని అడుగుతున్నా?. దళితులకి ఏమి చేశావని చెబుతున్నావు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద ఎంత ఖర్చు చేశారో, ఎంత మింగారో...*** లాగా మింగారు.

(ప్రతిపక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

మాకు రావలసిన హక్కులు కాలరాశారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అయిపోయాక ఒక్కసారి వెనక్కి వెళ్లి మొదటి కేసు చంద్రబాబునాయుడు గారి మీద పెట్టాలి. దళితులకు అన్యాయం చేసిన వ్యక్తి. మొదటి కేసు చంద్రబాబునాయుడు మీద పెట్టాలి.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి(SRI KALATTUR NARAYANASWAMY): అధ్యక్షా, ఈ సభలో గౌరవనీయులు చంద్రబాబునాయుడు గారిని నేను విమర్శించదలచుకోలేదు. వారు నారావారిపల్లిలో పుట్టారు. నా బంధువులు అక్కడ ఉన్నారు. ఈ సభలో ఆత్మసాక్షిగా మూడు ప్రశ్నలు వేస్తాను. వాటికి జవాబులు చెప్పమనండి. నేను మీకు తలవంచి నమస్కరిస్తాను. నారావారిపల్లిలో వారి గుడిలో మాల, మాదిగలు ఇప్పటికైనా వెళ్తున్నారా అని అడగండి.

(పేమ్, పేమ్ అని అధికారపక్షసభ్యులు అన్నారు)

రెండవ ప్రశ్న తెలుగుదేశం వచ్చింది. బ్రహ్మాండంగా ఎస్సీల చట్టాలు తెచ్చాము. మేము చట్టాలు తెచ్చిన వ్యక్తులమని ఆ మహానుభావుడు చెబుతున్నాడే. నేను పాదిరికుప్పంలో పుట్టినవాడిని. పాదిరికుప్పంలో పెరిగిన వాడిని. ఇతను వాళ్ల మామతో చేతులు కలిపి కాంగ్రెస్‌లో అప్పుడు ఎమ్మెల్యే అయ్యాక ఊరికే కాంగ్రెస్ నుంచి కంటెస్ట్ చేసినట్టు ఒక ఫోజు కొట్టి తెలుగుదేశంవారి మీద గౌరవంతో ఓట్లు వేసుకున్నాం. ఏమీ తప్పు చెయ్యలేదు. ఎవరి ఊళ్ల పైన పడలేదు. మా 300 ఇళ్లు కాల్చారు వీళ్లు. కాంగ్రెస్ తరఫున ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారేమో అడగండి. మాల, మాదిగలను నేను అభివృద్ధి చేశాను అని కండ్లు ఉరుముకుంటూ మాట్లాడుతున్నారు. అధ్యక్షా, మాదిగపల్లిని ఏమి చేశారు? ఇతను ముఖ్యమంత్రి అయిన తరవాత కారంచేడు వ్యవహారం ఎంతవరకూ వచ్చింది. చనిపోయిన వాళ్ల పరిస్థితి ఏమయ్యింది. వాళ్లకు శిక్ష ఏమైనా పడిందా? ఒక ముఖ్యమంత్రిగా ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదని మీ ద్వారా అతనికి విన్నవిస్తున్నాను. ఈ మూడింటికి జవాబు చెప్పమనండి నేను వేరేవాటికి పోను. ఎస్సీ, ఎస్టీలు 35మంది ఉన్నారు. ఈ ఐదు సంవత్సరాల పరిపాలనలో జగన్మోహన్‌రెడ్డిని వాళ్ల నాయన్ని విపరీతంగా తిట్టారు. వాళ్ల నాయన లేకపోతే భిక్షం పెట్టేవాడే లేడు.

*** Expunged as ordered by the Chair

35మందిలో వారు ఎంతమందిని గెలిపించుకున్నారు? 1981లో సమితి అధ్యక్షుడిగా నేను పోటీ చేస్తే మహానుభావులు ఎవరు నామీద పోటికీ రాలేదు. ఒక ఎక్స్ ఎమ్మెల్యే చిత్తూరు అతన్ని తీసుకువచ్చి పెట్టి ఎన్నో బాధలు పెట్టారు. మా తమ్ముడు శ్రీ కోనేటి ఆదిమూలం ఇక్కడే ఉన్నాడు. నేను 16000 మెజార్టీతో గెలిచాను. మళ్లీ నాకు బేరసారాలు పెట్టాడు. ఆరోజు నుంచి ఈరోజు వరకూ ఆ మహానుభావుడు మొహం చూడాలంటే, ఇంక చెప్పాలంటే మావల్ల కాదు. అధ్యక్షా, చివరిగా నా విన్నపం. ఆయన ఏమంటున్నాడు. దళితుల్ని నేను బాగా చూశాను అంటున్నాడు. దళితుల్ని నేను బ్రహ్మాండంగా తీసుకువచ్చాను అంటాడు. మాకోసం ఒక చిన్న స్టేట్‌మెంట్ ఇవ్వగలిగాడా. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ వస్తే, కంప్లీట్‌గా గొడవలు పెట్టాడు. మాల, మాదిగలను చీల్చేశాడు. మేము అన్నదమ్ములుగా ఉన్నాం. మహానుభావుడు ఎట్లా వచ్చాడో వాళ్లమ్మ ఉండుంటే ఇటువంటి అతన్ని కన్నందుకు కడుపు మంట, మంట అని కొట్టుకుంటుంది. మమ్మల్ని రెండుగా చీల్చేశాడు సార్. మాల వాళ్లు చూస్తే మాదిగ వాళ్లు కాదు, మాదిగ వాళ్లని చూస్తే మాల వాళ్లకి కాదు అని పెట్టి మా కుటుంబాలను సర్వనాశనం చేసిన ఏకైక నాయకుడు ఈదేశంలోనే ఆ మహానుభావుడు ఒక్కడే .

(అధికారప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

నేను విమర్శించడం లేదు. ఆయన గుణగణాలను తీసుకువచ్చి ఈ పవిత్రమైన దేవాలయంలో చెబుతున్నాను. ఆ ఒక్కదానికి జవాబు చెప్పమనండి.

(అధికార,ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు(SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు): అధ్యక్షా, ఈరోజు ఈ చట్టసభలో గౌరవ ఉపముఖ్యమంత్రి గారు సంధించిన ప్రశ్నలు మూడిటికి సూటిగా చెప్పాల్సిన బాధ్యత ప్రతిపక్షనాయకుడి మీద ఉంది. అలాగే ఈ నిండు సభలో రాజ్యాంగపరంగా ప్రజల ఓట్లతో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు కూర్చున్న ఈ దేవాలయంలో ఒక దళితుడిగా ఎస్సీ రిజర్వ్డ్ స్థానం నుంచి గెలిచి వచ్చి ఈ చట్టసభల్లో రాజ్యాంగపరమైన సమాన హక్కులతో కూర్చున్న నేను మీ ద్వారా ప్రతిపక్షనాయకుడి గారిని సూటిగా మా ఉపముఖ్యమంత్రిగారు వేసిన ప్రశ్నలకు కొనసాగింపుగా నేను కొన్ని ప్రశ్నలు మీ ద్వారా అడుగుతున్నాను. సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రతిపక్షనాయకుల మీద ఉంది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः కంప్లీట్ చెయ్యండి. చాలా బిల్లులు ఉన్నాయి. సుధాకర్‌బాబుగారు.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు(SRI T.J.R. SUDHAKAR BABU) : అధ్యక్షా, డొంక తిరుగుడు సమాధానాలు, కప్పదాటు సమాధానాలు లేకుండా ఎలాంటి పక్కకు మర్లకుండా సూటిగా సమాధానం చెప్పాలి. స్వయాన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు గారు ఆంధ్రప్రదేశ్‌ని

పరిపాలించేటప్పుడు ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాలలుగా, మాదిగలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని ఆయన అన్నారా, లేదా? అని ఉంటే ఆయన ఆనాడు ముఖ్యమంత్రిగా ఉండడానికి అనర్హుడు. ఈరోజున ఈ నిండు సభలో నేను దళితుల పక్షపాతినని, కే.ఆర్.నారాయణ్‌ని కూడా నేనే సపోర్టు చేశానని, ప్రతిభాభారతిని నేను స్పీకర్ చేశానని, బిల్ క్లింటన్‌ను, బిల్‌గేట్స్‌ను నేనే చేశానని వారు చెప్పే ఊకదంపుడు ఉపన్యాసాలు, మాటలు కాదు. వారు ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అన్నది రాజ్యాంగ విరుద్ధమా, కాదా? వారు నిండు సభకు క్షమాపణ చెప్పిన తరవాత మాత్రమే దళిత అనే పదాన్ని ఉచ్చరించడానికి ఆయనకి అర్హత ఉందని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

మ.12.50

అది ఒకటో ప్రశ్న. రెండోది, మా పార్టీ నుంచి మా నాయకుడి మొఖాన్ని చూపించి ఓట్లు పొంది ఫ్యాన్ గుర్తు మీద గెలిచి వారి పార్టీలోకి వెళ్లి వారి కేబినెట్ మంత్రి అయిన ఆదినారాయణరెడ్డిగారు దళితులను ఉద్దేశించి మీకు చదువురాదని, మీరు శుభ్రంగా ఉండరని, మీ దగ్గరకు వస్తే వాసన వస్తుందని అన్న మంత్రిని వారు ఎందుకు కేబినెట్‌లో కొసాగించారు? అతను దొంగగా మా దగ్గరనుంచి పారిపోయి వారిచ్చిన తాయిలాలకు ఆశపడి వారి కేబినెట్‌లో చేరిన మంత్రిగారు చేసిన ఉచ్చరణకు రాజ్యాంగ పదవిలో వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేత ఎందుకు రాజీనామా చేయించలేదు? అలాగే చింతమనేని ప్రభాకర్ సామ్యవాదానికి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాబడిన ఒక వీధి రౌడీ మమ్మల్ని ఉద్దేశిస్తూ దళితులకు రాజకీయాలు ఎందుకన్నారు. మీకెందుకురా అని సంబోధించారు. ఆ వీడియో క్లిప్పింగులు వారి చెవికి వినపడలేదా? వారి కళ్లకు కనపడలేదా? వారు ఈ నిండు సభలో దళితోద్ధారకులని, దేశోద్ధారకులని వారు చెప్పే సుత్తి మాటలు, చెత్తమాటలకు దయచేసి చరమగీతం పాడాలి. ఇకనైనా వారిని కళ్లు తెరవమని కోరుతున్నాను. అలాగే మా పార్టీ తాడికొండ శాసనసభ్యులు డా.శ్రీదేవిగారు గణేశ్ మండపానికి వెళ్లినపుడు వారి పార్టీ కార్యకర్తలు ఆమెను ఆ మండపానికి రాకుండా అడ్డుకున్నారు. వారి పార్టీ కార్యకర్తలు ఆమె ఎస్సీ కాదని, క్రిస్టియన్ అని కోర్టులలో వ్యాజ్యాలు వేయించిన మాట నిజమా, కాదా? ఈ సభకు వారు క్షమాపణ చెప్పాలి. వారిది కరడుగట్టిన దళిత వ్యతిరేకవాదమని అనేకసార్లు రుజువైనది. జెర్రిపోతులపాలెం వారి పార్టీ శాసనసభ్యులు మూర్తిగారు దళిత మహిళలను అవమానపరిస్తే ఆ శాసనసభ్యుల మీద చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కనీసం వారిని మందలించారన్న లీకేజీ వార్తలు కూడా లేవు. ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు ఎపుడైనా దళితుల మీద జరిగిన దాడులను ఒక్కరోజైనా ప్రచురించాయా? దళితుల గురించి ఇపుడు మాట్లాడతారా?

వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి కుమారుడు జగన్మోహన్‌రెడ్డిగారి గురించి ఈ సభలో మాట్లాడేందుకు నారా చంద్రబాబు నాయుడుగారికి హక్కు లేదు, లేదు, లేదు. ఎందుకంటే వారి కేబినెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపులకు ఒక్కో ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చి మొట్టమొదటిసారిగా వారికి

రాజ్యాంగపరమైన హక్కులు కల్పించారు. గత ప్రభుత్వంలో వారి కేబినెట్‌లో మైనారిటీలకు, ఎస్టీలకు చెందినవారు ఎందుకు మంత్రులుగా లేరని మీద్వారా ప్రశ్నిస్తున్నాను. వారు సామాజికన్యాయం గురించి, రాజ్యాంపరమైన పదవుల గురించి మాట్లాడుతారా? వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి కుమారుడు జగన్మోహన్‌రెడ్డిగారి గురించి ఈ సభలో మాట్లాడే హక్కు నారా చంద్రబాబు నాయుడుగారికి వారు జీవించినంతకాలం ఉండదు. తెలుగుదేశం పార్టీకి కొత్త నాయకత్వం వస్తే వారు మాట్లాడితే మేం వింటాం కానీ, ఈ సోగ్గాళ్లను చూసే కర్మ మాకు వద్దు. వారి సుత్తిమాటలు ఆపివేసి నిబద్ధతతో మాట్లాడే మాటలు మాత్రమే మాట్లాడమని మీద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU)ః అధ్యక్షా, ఇదే సభలో అడ్వైజర్స్ విషయంలో ఇదే జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడినపుడు ఎస్సీ, ఎస్టీలలో ఎలిజిబిలిటీ అభ్యర్థులు లేరు, కొన్ని వర్గాలలోనే ఉన్నారని జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పారు.

(అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయం)

నేను ఒకటి కాదు, అన్ని విషయాలు చెబుతున్నాను. చుండూరులో ఊచకోత జరిగి 13మందిని చంపివేస్తే ఆ విషయాల గురించి ఎవరూ మాట్లాడలేదు.

(అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః చంద్రబాబు నాయుడుగారూ, బిల్లుపై మాత్రమే మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU)ః అధ్యక్షా, వారు చెప్పిన విషయాలన్నింటికీ సమాధానం చెబుతాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః బిల్లుకు కన్‌ఫైన్ అవండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU)ః అధ్యక్షా, వారు బిల్లుపై మాట్లాడారా?

(అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయం)

130 ఎస్సీ కుటుంబాలను ఆత్మకూరులో ఊరిలో నుంచి బయటకు పంపిస్తే ..... (మైక్ కట్)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(SRI Y.S.JAGANMOHAN REDDY)ః అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు నోరు తెరిస్తే సత్యదూరమైన మాటలు తప్ప వేరే మాటలే రావు. ఇంత దారుణంగా

సత్యదూరమైన మాటలు చేప్పేవారు, ఇంత దారుణంగా మోసం చేసేవారు ఒక్క చంద్రబాబు నాయుడుగారు తప్ప ప్రపంచ చరిత్రలో ఎవరూ ఉండరు.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

ఈరోజు ఎస్సీ, ఎస్టీలకు రెండు కమీషన్లు వేసే గొప్ప కార్యక్రమం ఈసభలో జరుగుతుంటే చంద్రబాబు నాయుడుగారు చాలా సుదీర్ఘంగా మాట్లాడారు.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

వారు మాట్లాడినంతసేపు మా సభ్యులు వారి వారి స్థానాల్లో కూర్చున్నారు. వారు మాట్లాడిన తరవాత మా సభ్యులు మాట్లాడారు. వారు మాట్లాడిన తరవాత ఫినిషింగ్‌గా ముఖ్యమంత్రిగా నేను జవాబు ఇస్తుంటే ముఖ్యమంత్రిగారి మాటలు బయటకు వెళతాయేమోనని, వెళ్లకూడదని, ఏకంగా గొడవ చేయాలని ఎస్సీలు, ఎస్టీల పట్ల వారికున్న ప్రేమ వారి వ్యవహారశైలి చూస్తే అర్థమవుతున్నది. ఇటువంటి దారుణమైన ఎస్సీ, ఎస్టీ ద్రోహి ఒక్క చంద్రబాబు నాయుడుగారు తప్ప ప్రపంచంలో ఎవరూ ఉండరు.

(వారు ఆరోపణలు చేస్తారు, మీరు వింటారు, మా సమాధానం చెప్పనివ్వరా, ఇది చాలా రాంగ్ ఆర్ అని పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

(స్పీకర్ పక్షపాత వైఖరి నశించాలి, స్పీకర్ పక్షపాత ధోరణి నశించాలని పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

చంద్రబాబు నాయుడు ఎపీ స్టేట్ ఎస్సీ కమీషన్ గురించి మాట్లాడుతూ 2003లో ఈ కమీషన్‌ను మేమే తెచ్చామని చెప్పుకుంటున్న దిక్కుమాలిన పరిస్థితుల్లో ఈ రాజకీయ వ్యవస్థ ఉంది. నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఎపుడు వచ్చిందంటే 1992లో. 1995లో ఈయన ముఖ్యమంత్రి అయిన తరవాత ఏరోజూ ఎస్సీ, ఎస్టీ కమీషన్ స్థాపించాలని వారు అనుకోలేదు. 2004 ఎన్నికలకు ముందు మాత్రమే ఈ పెద్ద మనిషికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ స్థాపించాలనే రాజకీయ ఆలోచన మాత్రమే వచ్చి 2003లో ఈ రాష్ట్రంలో స్థాపించారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్ 1992లో ఏర్పాటైతే అప్పటినుంచి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఏర్పాటుచేయాలన్న కనీస ఇంగితజ్ఞానం లేకుండా ముఖ్యమంత్రిగా పరిపాలన చేశారంటే ఈయన ఎంత దారుణమైన ముఖ్యమంత్రో అని అర్థం చేసుకోవడానికి ఇంతకన్నా మరొక దారుణం లేదు.

(వియ్ వాంట్ జస్టిస్ అంటూ ప్రధాన ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

దళితులుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా అని ముఖ్యమంత్రి స్థానంలో చంద్రబాబు నాయుడుగారు మాట్లాడితే కిందస్థాయిలో ఉన్న వ్యక్తులు దళితులను ఏవిధంగా గౌరవిస్తారో ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నాను. ముఖ్యమంత్రి స్థాయిలోని వ్యక్తి దళితుల గురించి చులకనగా

మాట్లాడితే, ఎస్సీ, ఎస్టీలుగా ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అంటే ఆ తరవాత జరిగిన పరిణామాలను ఒకసారి ఆలోచించాలి. వారి కేబినెట్‌లోని ఒక మంత్రి దళితుల గురించి చాలా తక్కువగా, లోకువగా మాట్లాడుతూ దళితులు స్నానం చేయరు, వాసన వస్తారని చులకనగా మాట్లాడారు.

మ.1.00

(పోడియం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులు వుయ్ వాంట్ జస్టిస్ అని నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, అటువంటి మాటలు మాట్లాడినా ఎటువంటి యాక్షన్ తీసుకోరు. ఆయన నిస్సిగ్గుగా దళితుల గురించి లోకువగా మాట్లాడతారు. చంద్రబాబు నాయుడు గారికి దళితుల మీద ఏ స్థాయిలో ప్రేమ ఉంది అని చెప్పడానికి ఇంకొక నిదర్శనం. ఇదే రాజధాని ప్రాంతంలో సిఆర్‌డిఏ ప్యాకేజీ ఇచ్చారు. ఇదే సిఆర్‌డిఏ ప్యాకేజీలకు ఇదే పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు గారు ఓసీలకు సంబంధించిన పట్టా భూములకు సంబంధించి ఎకరాకు వెయ్యి గజాలు అంటాడు. కమర్షియల్ ప్లాటు మరలా 250 గజాలంటాడు. వెట్‌ల్యాండ్‌కి అయితే పట్టా భూములకు రెసిడెన్షియల్ ప్లాటు వెయ్యి గజాలంటాడు. కమర్షియల్ ప్లాటు మరలా 450 గజాలంటాడు.

(స్పీకర్ గారి ఏకపక్ష వైఖరి నశించాలి అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు)

అసైన్డ్ భూములకైతే అంటే దళితులకు, బీసీలకు, పేదవాళ్లకు ఏవైతే భూములు ఇస్తారో అటువంటి అసైన్డ్ భూముల్లో పట్టాదారులకు రెసిడెన్షియల్‌కు కేవలం 800 గజాలేనట. కమర్షియల్ ప్లాటు, పట్టా భూములకు 250 గజాలు ఇస్తామని చెప్పి, అసైన్డ్‌భూములు కమర్షియల్ ప్లాటు ఇచ్చేది 100 గజాలేనట. అదే వెట్ భూమి, పట్టా భూమి అయితే రెసిడెన్షియల్‌కు వెయ్యి గజాలట. కానీ అసైన్డు భూములకు రెసిడెన్షియల్‌కు మాత్రం 800 గజాలట. అదే పట్టా భూములు కమర్షియల్ ప్లాటు అయితే 450 గజాలట. వెట్ ల్యాండ్ అయితే అదే అసైన్డ్ భూములకు కమర్షియల్ అయితే 200 గజాలేనట. అంటే ఎక్కడ చూసినా కూడా దళితులు, బీసీలు, ఎస్టీలు, మైనార్టీలు ఎవరైతే అసైన్డ్ భూములు పొంది ఉంటారో, ఇటువంటి పేదవాళ్లు ఎవరైతే ఉంటారో వారికి ప్రతీచోటా వివక్షే. చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో సాక్షాత్తూ ఇదే రాజధాని ప్రాంతంలో సిఆర్‌డిఏ భూములకు సంబంధించిన ప్యాకేజీ వివరాలు నేను చెప్పాను. ఈ మనిషి దళితుల గురించి మాట్లాడతాడు. దళితుల మీద ప్రేమ అంటాడు. చివరకు ఈ పెద్ద మనిషి ఎటువంటి దారుణమైన వ్యక్తి అంటే ఈ మనిషికి రాజకీయంగా ఏది అనుకూలమో, రాజకీయంగా ఓట్ల కోసం ఏమి చేస్తే ఓట్లు పెరుగుతాయని దుర్బుద్ధి పుడుతుందో ఆ ఓట్ల కోసం కులాన్నైనా చీల్చేస్తాడు. సొంత అన్నదమ్ములనైనా చీల్చేస్తాడు. కూతురుని ఇచ్చిన ఎన్‌టి రామారావు గారిని రాజకీయాల కోసం వెన్నుపోటు పొడవగలిగే నీచమైన వ్యక్తిత్వం గల మనిషి ఎవరైనా ఉన్నారంటే ఈ ప్రపంచంలో అది నారా చంద్రబాబు నాయుడు గారు.

(అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

అధ్యక్షా, ఈ పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ దళితుల మీద ప్రేమని అంటాడు. ఎస్సీలు, ఎస్టీలకు సంబంధించి మొత్తం 36 సీట్లు రాష్ట్రంలో ఉండగా, వాటిలో 29 సీట్లు ఎస్సీలు, 7 సీట్లు ఎస్టీలుంటే, చంద్రబాబు నాయుడు గారి పార్టీకి ఒక్క సీటు వచ్చింది. అంటే ఏ స్థాయిలో ఈయన ఉన్నారో ఇంత కంటే నిదర్శనం అక్కర లేదు. ఇటువంటి పెద్ద మనుషుల వలన దేశం ఎట్లా భ్రష్టుపట్టిపోతుందో అని వంద సంవత్సరాల క్రితం గురజాడ అప్పారావు గారు ఒక మాటన్నారు. అప్పట్లో ఇటువంటి చంద్రబాబు నాయుడు గారి నైజం ఉన్న వ్యక్తుల గురించి గురజాడ గారు ఒక మాట అన్నారు.

"ఎంచి చూడగా మనుషులందున మంచి చెడులను రెండే కులములు...
మంచి అన్నది మాల అయితే ఆ మాలనేనవుతా"

అని అప్పట్లోనే వంద సంవత్సరాల క్రితం గురజాడ గారు చెప్పారు. వంద సంవత్సరాల క్రితం ఆయన ఆ మాట అంటే దళితులుగా ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అని ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడతాడు. వంద సంవత్సరాల క్రితం మాట్లాడిన మాటలకు చంద్రబాబు నాయుడు గారి అన్యాయమైన మాటలకు తేడా ఏమిటో ఒక్కసారి ఆలోచన చేయమని అడుగుతున్నాను.

(వుయ్ వాంట్ జస్టిస్, స్పీకర్ గారి మొండి వైఖరి నశించాలి అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు)

అధ్యక్షా, ఈరోజు ఒక విప్లవాత్మకమైన బిల్లును తెస్తున్నాము. ఎస్సీలకు, ఎస్టీలకు రెండు వేరు వేరు కమీషన్లు తీసుకుని వచ్చి ఎస్సీల మీద ఫోకస్ పెట్టాలని, ఎస్టీల మీద ఫోకస్ పెట్టాలని వాళ్ల వాళ్ల సమస్యలను ఇంకా గట్టిగా స్టడీ చేయాలని, వాళ్ల సమస్యలకు మెరుగైన పరిష్కారం తీసుకురావాలని తపన, తాపత్రయంతో మరొక రెవల్యూషనరీ స్టెప్ వేస్తూ ఎస్సీ, ఎస్టీ కమీషన్ను వేరు చేస్తూ ఈ బిల్లును తీసుకుని రావడం జరిగింది. అధ్యక్షా, ఈ ఆరు నెలల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ....

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు ఓ... అని అరవసాగారు)

చూశారా అధ్యక్షా . ఎంత ***లేకుండా మాట్లాడుతున్నారో చూడండి. ఎస్సీల గురించి, ఎస్టీల గురించి మాట్లాడుతుంటే మాటలు ఎక్కడ బయటకు పోతాయో అని మాటలు బయటకు పోకూడదని దిక్కుమాలిన దుర్బుద్ధితో అరుస్తున్నారంటే అధ్యక్షా, వీళ్లా ఎంఎల్ఏలు. వీళ్లా అధ్యక్షా నాయకులు? ఇటువంటి వాళ్లా పాలకులు కావలసింది ఒకసారి ఆలోచన చేయమని నేను ప్రజలను అడుగుతున్నాను.

*** Expunged as ordered by the Chair

ఇటువంటి వాళ్లను ముందు పెట్టి వెనకాల *** లేకుండా నవ్వుతూ ఉన్న ఆ పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు గారిని ఒక లీడర్ అంటారా? ఎస్సీల మీద, ఎస్టీల మీద ప్రేమ ఇదేనా? ప్రజలు చూస్తున్నారు. ఒకసారి గమనించమని అడుగుతున్నాను. ఇటువంటి దారుణమైన నాయకుడు ప్రతిపక్ష హోదాలో ఉండటం కూడా ఎంతటి నేరమో ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారి పరిపాలన చూశాం. ఈ ఆరు నెలల్లో ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనార్టీలకు నిజంగానే వాళ్ల జీవితాలు మార్చాలని ప్రతీ అడుగులోనూ వాళ్లకు మంచి చేసే దిశగా అడుగులు వేశాము. ఇది మొట్టమొదటి ప్రభుత్వము. చంద్రబాబు నాయుడు గారు ఇటువంటి ప్రభుత్వాన్ని చూసి నేర్చుకోవాలి. కేబినెట్‌లో 60 శాతం ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలకు ఇచ్చిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది మా ప్రభుత్వమని ఈరోజు గర్వంగా చెబుతున్నాను. ఐదు మంది ఉప ముఖ్యమంత్రులుంటే వారిలో నలుగురు ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలే అని నేను గర్వంగా ఈ వేదిక నుంచి చెబుతున్నాను. ఒక దళిత మహిళ ఈ రాష్ట్ర హోమ్‌మినిస్టర్‌గా ఉందని గర్వంగా ఈ వేదిక నుంచి నేను చెబుతున్నాను. గతంలో చంద్రబాబు నాయుడు గారి హయాంలో కనీసం ఒక్క ఎస్టీకి కూడా మంత్రి పదవి కూడా ఇవ్వని ఘనత చంద్రబాబు నాయుడు గారిది. ఎన్నికలు వచ్చేదాక కనీసం మంత్రి పదవి కూడా ఇవ్వని ఘనత చంద్రబాబు నాయుడు గారిదైతే ఒక ఎస్టీ మహిళను డెప్యూటీ చీఫ్ మినిస్టర్ చేసిన ఘనత మాదీ అని ఈరోజు గర్వంగా చెబుతున్నాను.

(చర్చ నుంచి పారిపోతున్న ప్రభుత్వం షేమ్ షేమ్ అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు)

అధ్యక్షా, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీల కోసం దేశంలో ఎక్కడా జరగని విధంగా రాష్ట్రంలో ఎప్పుడూ చూడని విధంగా 50 శాతం రిజర్వేషన్లు నామినేటెడ్ పదవులలో, నామినేటెడ్ కాంట్రాక్టులలో 50 శాతం రిజర్వేషన్ ఇచ్చిన చరిత్రగల రాష్ట్రం దేశంలో ఏదైనా ఉందంటే అది మన రాష్ట్రం, మన ప్రభుత్వమని నేను గర్వంగా చెబుతున్నాను.

మ.1.10

కృష్ణాజిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు సంబంధించిన పదవులను ఒక్కసారి చూసుకోండి. గతంలో ఎప్పుడైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు రావాలంటే రాజకీయంగా ఎంతో పలుకుపడి ఉన్న అగ్రవర్గాలకు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితి నుంచి ఇవాళ ఇదే కృష్ణా జిల్లాలో 19 మార్కెట్ కమిటీలు ఉంటే, అందులో 10 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే చైర్మన్లుగా

ఉన్నారు. అది మా ప్రభుత్వంలో జరిగిందని సగర్వంగా చెప్పగలుగుతున్నాము. ఈరోజు నారావారిపల్లె గురించి మా డెప్యూటీ చీఫ్ మినిష్టర్ గారు మాట్లాడుతూ నారావారిపల్లెలో కనీసం గుడిలోకి కూడా పోలేని పరిస్థితుల్లో దళితులు ఉన్నారని చెప్పారు. అటువంటి నారావారిపల్లెకు చెందిన చంద్రబాబు నాయుడుగారి గురించి, వారి సొంత ఊరు గురించి మాట్లాడుతున్నారు. కానీ ఈ రోజు నేను చెబుతున్నాను ప్రతి గుడిలోను చైర్మన్లుగా ఈరోజు 50 శాతం మంది ఎస్సీలు, ఎస్టీలు, బీసీలే ఉన్నారని గర్వంగా నేను చెప్పగలుగుతున్నాను. పేదవాడి ప్రభుత్వమంటే ఏమిటనే దానికి ఇంతకంటే బుజువులేమీ అవసరం లేదు. మొన్నటికిమొన్న గ్రామ సచివాలయాల ఉద్యోగాలను ఇచ్చాము. దేశ చరిత్రలో ఎక్కడా జరగని విధంగా నాలుగు నెలల్లోనే లక్షా 20 వేల పర్మనెంట్ ఉద్యోగాలను ఇచ్చి, గ్రామ సచివాలయాల్లో కూర్చోబెట్టాము. ఆ లక్షా 20 వేల పై చిలుకు ఉద్యోగాలలో 82.5 శాతం ఉద్యోగాలను ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలకే ఇచ్చామని గర్వంగా ఈ వేదిక మీద నుంచి చెబుతున్నాను. ఇటువంటి అడుగుల్లో ప్రతి అడుగు ఒక రెవల్యూషనరీ స్టెప్‌గా వేస్తూ ప్రతి పేదవాడికి తోడుగా ఉండే అడుగులు వేస్తూ ఈ రోజు ఆ అడుగులను మరికొంత ముందుకు తీసుకుపోతూ ఎస్సీల కోసం, ఎస్టీల కోసం ప్రత్యేక కమీషన్లను ఏర్పాటు చేస్తూ మరొక చారిత్రాత్మక నిర్ణయమే ఈ బిల్లు అని సగర్వంగా ఈ వేదిక మీద నుంచి తెలియజేస్తున్నాను. ఇటువంటి గొప్ప కార్యక్రమం జరుగుతున్నా కూడా దిక్కు మాలిన రీతిలో, ***లేని రీతిలో, ***, *** ఏ మాత్రం లేని పరిస్థితుల్లో సాక్షాత్తు ***ల మాదిరిగా ప్రవర్తిస్తున్న ఇటువంటి తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండ్ చేసినా ఏ మాత్రం తప్పు లేదని ఈ వేదిక మీద నుంచి తమరికి సూచన చేస్తున్నాను.

(టీడీపీ పార్టీ సభ్యులు "స్పీకర్ మొండి వైఖరి.. నశించాలి" అంటూ నినాదాలను చేశారు)

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 20, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 20, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

*** Expunged as ordered by the Chair

The Motion was adopted and Clauses 2 to 20, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Social Welfare to move the motion for passing the Andhra Pradesh State Commission for Scheduled Castes Bill, 2019.

SRI PINIPE VISWARUP (MINISTER FOR SOCIAL WELFARE): Sir, I beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes Bill, 2019 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

(ఈ దశలో పోడియం దగ్గర నిలబడిన గౌరవ టీడీపీ పార్టీ సభ్యులు వారి స్థానాల్లోకి వెళ్లి కూర్చున్నారు.)

2.THE ANDHRA PRADESH STATE COMMISSION FOR SCHEDULED TRIBES BILL, 2019.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Tribal Welfare) to move the motion for taking into consideration the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2019.

SMT.PUSHPA SRIVANI (DEPUTY CHIEF MINISTER (TRIBAL WELFARE)): Hon'ble Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on the Bill.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి(SMT.PAMULA PUSHPA SRIVANI)ః ధన్యవాదాలు అధ్యక్షా, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటుచేసే బిల్లును ఈ సభలో ప్రవేశపెడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. సమాజంలో అన్ని రకాలుగా వెనుకబడిన మరియు నిరాదరణకు గురవుతున్న గిరిజనుల హక్కులను కాపాడేందుకు ప్రత్యేక ఎస్టీ కమీషన్‌ను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలోగానీ, విభజించిన రాష్ట్రంలోగానీ ఏ ముఖ్యమంత్రి చేయని ఆలోచన మా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగారు చేయడం నిజంగా గిరిజనుల పట్ల ఆయనకున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనం. ఇంత కాలం ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఉండేది దాని వలన గిరిజనుల హక్కుల పరిరక్షణ

అంత సమర్థవంతంగా జరగడంలేదన్న భావన గిరిజనులలో ఉంది. ఇప్పుడు ప్రత్యేకంగా ఎస్టీ కమీషన్‌ను తీసుకురావడంతో ముఖ్యమంత్రిగారు ఆ లోటును తీర్చి గిరిజనులకు తమ హక్కులకు ఇప్పుడు ఢోకా లేదనే నమ్మకాన్ని కలిగించారు. చరిత్రలో గిరిజనుల హక్కుల కోసం తెల్ల దొరలతో పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అయితే ఈ రోజు గిరిజనుల హక్కుల కోసం ఎస్టీ కమీషన్‌ను తీసుకొచ్చి మరో అల్లూరి సీతారామరాజుగా మా గిరిజనుల గుండెల్లో జగన్‌మోహన్‌రెడ్డి గారు నిలిచిపోతారని తెలియజేస్తున్నాను. గిరిజనుల హక్కులకు భంగం కలిగినా, గిరిజనులపై సామాజిక వివక్షను చూపించినా, గిరిజన మహిళలపై అత్యాచారాలు జరిగినా, గిరిజనుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసినా ఎస్టీ కమీషన్ ప్రశ్నిస్తుంది, గిరిజనుల పక్షాన నిలుస్తుంది. గిరిజన సబ్‌ప్లాన్ నిధుల వినియోగాన్ని పరిశీలించడంతోబాటు గిరిజనుల సామాజిక, ఆర్థిక రాజకీయ అభ్యున్నతికి అవసరమైన సలహాలను ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు ఇచ్చేందుకు ఈ కమీషన్‌ను ఏర్పాటు చేస్తున్నాము. గిరిజనుల హక్కులను కాపాడే అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోన్‌రెడ్డిగారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎస్టీ కమీషన్ ఈ రాష్ట్రంలోని గిరిజనులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగారు ఇస్తున్న శాశ్వత రక్షణ కవచమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి గారిని మా గిరిజనులంతా దేవుడిలా పూజిస్తారు. మా గిరిజన ప్రాంతంలో దీపంలేని గూడెం ఉంటుందేమో గానీ వైఎస్ఆర్‌ని ఆరాధించని గుండె మాత్రం ఉండదు. ఎందుకంటే మా గిరిజనులకు అభివృద్ధి అనే అమృతాన్ని తొలిసారి రుచి చూపించింది డా.వైఎస్ రాజశేఖరరెడ్డి గారు మాత్రమే. పసరు మందే గతి అనుకునే గిరిజనులకు ఆరోగ్యశ్రీని ఇచ్చారు. ఫీజు రియంబర్స్‌మెటు పథకాన్ని ఇచ్చి, ఉన్నత విద్యను అందించారు. పట్టె మంచాల్లో మృత్యు పోరాటం చేసే మాకు 108 సంజీవిని ఇచ్చారు. అంబలితో ఆకలి తీర్చుకునే మాకు రెండు రూపాయల కిలో బియ్యానిచ్చారు. గూడులేని గిరిజన గూడేలకు సొంత గూడునిచ్చారు. తరతరాలుగా గిరిజనులు సాగు చేసే నేల నీది కాదని సమాజం వెక్కిరిస్తే తొలిసారి గిరిజనులకు భూమి హక్కులను కల్పించిన ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి గారు. అంత గొప్ప మహారాజు కాబట్టే కల్మషం లేని గిరిజనులు సాయం చేసిన చేతులను, ప్రాణం పోసిన దేవుడ్ని ఎప్పటికీ మర్చిపోరు. ఆ దేవుడు మళ్లీ సూర్యుడు ఉదయించినట్లు వైఎస్ఆర్ నిలువెత్తు రూపం జగన్‌మోహన్‌రెడ్డి గారిలా వచ్చిందని ఈ రోజు నమ్ముతున్నారు. రాష్ట్రమంతా ఎలా ఉన్నా 2014 ఎన్నికల్లో గానీ, 2019 ఎన్నికల్లో గానీ గిరిజనులు జగన్‌మోహన్‌రెడ్డిగారికి అండగా నిలిచారనే విషయాన్ని ఘంటాపథంగా తెలియజేస్తున్నాను. ప్రతిపక్షాలకు అడ్రసు లేకుండా చేసి మరీ జగన్‌మోహన్‌రెడ్డిగారిని గిరిజనులు నమ్మారు. ఈ రోజు మన ముఖ్యమంత్రిగారు ఆరు నెలల పాలనతో మా గిరిజనుల నమ్మకం నిజమైయింది, నిరూపించారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నాన్న ఒక్కడుగేస్తే నేను రెండడుగులు ముందుకేస్తానని పాదయత్ర సందర్భంలో చెప్పడం జరిగింది. కానీ ఈరోజు మా గిరిజనుల కోసం జగన్‌మోహన్‌రెడ్డిగారు రెండడుగులు కాదు వందడుగులు వేస్తున్నారని సగర్వంగా ఒక గిరిజన శాఖామంత్రిగా తలెత్తుకుని మరీ ఈ శాసనసభ సాక్షిగా తెలియజేస్తున్నాను.

ఎందుకంటే గత ప్రభుత్వం గిరిజన సలహా మండలిని దాదాపు మూడున్నర ఏళ్ల పాటు ఏర్పాటు చేయలేదు.

మ. 1.20

కానీ, మా ముఖ్యమంత్రి, జగన్మోహన్ రెడ్డి గారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే గిరిజన సలహా మండలిని ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా గిరిజనులకు ఆరోగ్యశ్రీ సేవలు, గిరిజన ప్రాంతాల్లో మండలానికి ఒక వాహనం ఏర్పాటుచేసి 108 సేవలు, గిరిజన తల్లులకు అమ్మఒడి పథకం, గిరిజన రైతులకు రూ.13,500 లు రైతు భరోసా క్రింద ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా గిరిజన బిడ్డలు, బాలింతలకు సంబంధించి 77 గిరిజన మండలాల్లో రెట్టింపు పౌష్టికాహారం అందించడం, గిరిజన పల్లెల్లో ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు, గిరిజన విద్యార్థులకు సంపూర్ణ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం, గిరిజన విద్యార్థులకు ఇరవై వేల రూపాయలు జగనన్న వసతి దీవెన పథకం క్రింద ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా గిరిజన ఇండ్లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, గిరిజన రైతు పొలానికి ఉచిత విద్యుత్, గిరిజన పంటలకు ఉచితంగా బోర్లు, అదే విధంగా గిరిజన రైతులకు భూపట్టాల పంపిణీ వంటి సంక్షేమ పథకాలు ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలుచేయనటువంటి రీతిలో అమలు చేస్తోన్న ఏకైక గిరిజన పక్షపాత ముఖ్యమంత్రి ఎవరన్నా ఉన్నారంటే వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారే అని చెప్పి తెలియజేస్తున్నాను. అందుకే, ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారు రెండు అడుగులు కాదు, వంద అడుగులు ముందుకు వేస్తున్నారని అందుకే అంటున్నాం.

అధ్యక్షా, గిరిజనుల కోసం పాడేరు నందు మెడికల్ కాలేజీ ఏర్పాటు. అదే విధంగా కురుపాం నందు గిరిజన విద్యార్థుల కోసం ఇంజనీరింగ్ కాలేజీ, గిరిజనుల కోసం సాలూరు నందు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు, గిరిజన ప్రజలు వాళ్ల జీవితాల్లో మొట్టమొదటిసారిగా వింటున్న పదాలు ఇవి అని చెప్పాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, వందేళ్లలో ఎవరూ గిరిజన ప్రాంతంలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలనే ఆలోచనే చేయలేదు. అదే విధంగా వందేళ్లలో గిరిజన ప్రాంతాల్లో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు ఆలోచనే చేయలేదు. కానీ, మరో వందేళ్ల లోపైనా చూస్తామో, లేదో అనుకునే వాటిని మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన వంద రోజులలోపలే వాటి ఏర్పాటుకు సంబంధించి ప్రకటించారన్న విషయాన్ని నేను సభ ద్వారా తెలియజేస్తున్నాను. అందుకే, నాన్న ఒక అడుగు ముందుకువేస్తే, మా జగనన్న ఈ వంద అడుగులు మా గిరిజనుల కోసం వేస్తున్నారని తెలియజేస్తున్నాను. ఎన్ని గొప్ప సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేసినా, ఎంత అభివృద్ధి చేసినా గిరిజనుల ఆత్మాభిమానం, హక్కులను గౌరవించే వ్యవస్థలు లేకపోతే గిరిజనులకు సాధికారత లభించదు. అందుకే గిరిజనుల సాధికారత సాధనలో ఒకటైన ప్రత్యేక ఎస్టీ కమీషన్‌ను ఈరోజున తీసుకువస్తున్నది మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారనే విషయాన్ని తెలియజేస్తున్నాను. గిరిజనులందరి పక్షాన

మా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ బిల్లు ఆమోదానికి సభ మొత్తం సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను మరి ముఖ్యంగా గత ప్రభుత్వంలో గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వకపోతే ఈరోజున గిరిజన మహిళనైన నాకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పీడిక రాజన్నదొర(SRI PEEDIKA RAJANNA DORA)(సాలూరు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ శాసనసభ గత సెషన్‌లోనే ప్రభుత్వం చారిత్రాత్మకమైన తొమ్మిది బిల్లులను పాస్ చేయడం జరిగింది. ఇదే సెషన్‌లో కూడా మొన్ననే భారతదేశం హర్షిస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పేరు ఎక్కడ చూసినా కూడా మారుమోగుతోంది. అందరూ స్మరిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, అక్కలు, చెల్లెల్లు, తల్లులందరు కూడా హర్షిస్తున్నారు. అటువంటి చారిత్రాత్మకమైన బిల్లును కూడా మొన్ననే సభలో పాస్ చేయడం జరిగింది. అదే విధంగా ఈరోజు కూడా మరోరెండు చారిత్రాత్మకమైన బిల్లులు సభ ముందుకు ఆమోదం నిమిత్తం రావడం జరిగింది. అందులో ఒకటి దళితులకు, మరొకటి గిరిజనులకు సంబంధించినవి. ఏమిటంటే, ఎస్సీ కమీషన్ మరియు ఎస్టీ కమీషన్ ఏర్పాటు. అందుకే ముందుగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారికి ఇటువంటి బిల్లులు సభ ముందుకు తీసుకువచ్చినందుకు గిరిజనులందరి తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే, సమాజంలో దళితులు మరియు గిరిజనులు అణగారిన వర్గాలు అట్టడుగు వర్గాలని అందరికీ తెలిసిన విషయమే. అణగారిన వర్గాలు. ఈ అణగారిన, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ఆ మహానీయుడు డా. బి.ఆర్.అంబేడ్కర్ గారు రాజ్యాంగంలో అనేక అంశాలను పొందుపర్చడం జరిగింది. అవకాశాలు కల్పించారు, హక్కులు కల్పించారు అదే విధంగా రిజర్వేషన్లు ఇచ్చారు. కానీ, అవన్నీ కూడా సక్రమంగా అమలు జరగడం లేదు. అందుకే దేనికది చట్ట రూపంలో అవసరమనేది నాడు భావించారు. ఇటువంటి తరుణంలో గౌరవ ముఖ్యమంత్రి గారు దూరదృష్టితో ఆలోచించారు. ఆ విషయమై మనం కూడా ఒక నిమిషం పాటు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, గౌరవ ముఖ్యమంత్రి గారి గురించి మా ఉప ముఖ్యమంత్రివర్యులు చెప్పినట్టుగా గతంలో గిరిజన మంత్రిత్వ శాఖకు మంత్రి పదవి ఇవ్వడం కోసం నేను ఇదే సభలో ఆనాడు రాజశేఖరరెడ్డి గారి హయాంలో ఆనాటి ప్రభుత్వాన్ని అడిగాను. పోలవరం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తోన్న గౌరవ శాసనసభ్యులు, శ్రీ తెల్లం బాలరాజు గారికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పదవి ఇవ్వమని కూడా నేను కోరడం జరిగింది. ఆనాడు వారికి అవకాశం లభించలేదు. చివరి నిమిషంలో ఇచ్చారు. కానీ, ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే మా ముఖ్యమంత్రివర్యులు, జగన్మోహన్ రెడ్డి గారు గిరిజన సంక్షేమ శాఖతో పాటు ఉప ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టారు. గిరిజనులంటే వారికున్న అభిమానం, ఆపాయ్యత, అనురాగం, గిరిజనులతో ఉన్న అనుబంధం అటువంటిది. అంతటితో ఆగిపోలేదు. ఇదే శాసనసభకు తమరే మూడు సంక్షేమ కమిటీల చైర్మన్లను గౌరవ ముఖ్యమంత్రి గారు

సిఫార్సు మేరకు ఏర్పాటుచేయడం జరిగింది. సాలూరు నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా ఉన్న నాకు అంచనాల సమితికి చైర్మన్‌గా నియమించడం జరిగింది. అదే విధంగా గిరిజన సంక్షేమ కమిటీకి పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులైన శ్రీ తెల్లం బాలరాజు గారిని చైర్మన్‌గా నియమించడమే కాకుండా మహిళ, శిశు సంక్షేమ కమిటీకి పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యురాలైన శ్రీమతి విశ్వాసరాయి కళావతికి చైర్మన్ పదవిని కట్టబెట్టారు. ఇవి కాకుండా నామినేషన్ పదవుల్లో కూడా 50 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఇన్ని ఇచ్చారు. ఇవ్వకముందే ఆనాటి మహానేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి మీద ఉన్న అభిమానంతో మా గిరిజన ప్రజానీకం అంతా జగనన్న పక్షాన నిలిచారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఏడుకు ఏడు గిరిజన శాసనసభ నియోజకవర్గాల్లో కూడా మమ్మల్ని అత్యధిక మెజారిటీతో అంటే ఇరవై నుంచి నలభై వేల మెజారీటీ వరకు ఇచ్చి గెలిపించారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతంలో ముందంజలో గిరిజన ప్రజానీకం ఉంది. దానికి కారణం ఆ మహానేత గిరిజన సంక్షేమానికి పాటుపడిన తీరు వల్లే అని చెప్పక తప్పదు. ఇందాక ఉప ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. ఏమిటంటే, అణువణువున, అడుగడుగున మాకు కనిపించే నేత ఎవరంటే, ఆ మహానేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు. ఈరోజున నేను ఎస్సీ, ఎస్టీ కమీషన్ గురించి మాట్లాడదలిచాను. 2009 లోనే ఆనాటి మహానేతను మా గిరిజన శాసనసభ్యులందరూ కోరినప్పుడు తప్పకుండా ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను విభజించడం జరుగుతుందనే హామీ ఇచ్చారు. కానీ, అంతట్లోనే ఆ దేవుడు వారిని మాకు దూరం చేశారు. దాని వల్లే ఆ కమీషన్ ఏర్పాటు కాలేదు. ఆ తరువాత 2013 లో ఇదే బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అంతలోపే రాష్ట్ర విభజన జరగడం వల్ల ఆ అంశం అంతటితో ఆగిపోయింది. 19.06.2013వ తేదీన కూడా ఈ బిల్లు సభ ముందుకు వచ్చింది. ఇంత జరిగిన తర్వాత కూడా 2014లో వచ్చిన సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో సదరు అంశాన్ని చేర్చారు. మొన్నటి ఎన్నికల్లో ఈ నినాదం వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఎక్కడ కూడా పొందపర్చలేదు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఎక్కడ కూడా గిరిజన కమీషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటుచేస్తామని మా ముఖ్యమంత్రి గారు చేర్చలేదు. కానీ, 2014లో తెలుగుదేశం పార్టీ గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కమీషన్‌ను ఏర్పాటుచేస్తామనే అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చారు. ఐదు సంవత్సరాల పాటు ఆ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండింది. కానీ, గిరిజన కమీషన్ ఏర్పాటు మాత్రం జరగలేదు. గిరిజనులంటే అభిమానం అనేది మనస్సులో నుంచి రావాలి. మాటలతో కాదు. ఆ కోవలోనే గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తన మనస్సు ద్వారా ఇందాక చెప్పారు. ఏదైతే ఆ మహానేత రెండు అడుగులు ముందుకు వేస్తే, నేను పది అడుగులు ముందుకువేస్తానని అన్నారు. అందులో భాగంగానే గిరిజనులకు అవసరమైన ప్రతి ఒక్కటి కూడా అంచెలంచెలుగా ఇచ్చుకుంటూ ముందుకు వెళ్లుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ముమ్ముందు కూడా మా గిరిజన ప్రజానీకం సంక్షేమం కోసం అనేక మంచి కార్యక్రమాలను నిర్వహించవల్సి ఉంది. ఎందుకంటే ఎక్కడ చూసినా అత్యాచారాలే జరుగుతున్నాయి, ఎక్కడ చూసినా దౌర్జన్యాలే కనిపిస్తున్నాయి. అదే విధంగా ఎక్కడ చూసినా గిరిజనుల భూములు, ఆస్తులు ఆక్రమణలకు

గురి అవుతున్నాయి. అనేక సమస్యలను గిరిజనులు ఎదుర్కొంటున్నారు. అనేక అవహేళనలు ఎదుర్కొంటున్నారు. నిరాశ, నిస్పృహలకు గురి అవుతున్నారు. ఎక్కడ చూసినా వివక్షత, చిన్న చూపుకు గురి అవుతున్నారు. ఇటువంటి తరుణంలో ఈ బిల్లు చాలా అవసరం. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రెండూ గిరిజన సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలను చేస్తున్నాయి. కానీ ఆ చట్టాలు సక్రమంగా అమలు అవుతున్నాయా, లేదా అనే విషయాన్ని పరిశీలించడానికి, పరిశోధించడానికి మూలం ఈ చట్టమే. ఈరోజున మనం సభ ముందు ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఏర్పాటుకు సంబంధించిన చట్టం. ఆ చట్టం అమలుకు రావడం వల్ల గిరిజనులకు ఈరోజు ఏవైతే ఇబ్బందులు, సమస్యలున్నాయో వాటిని కమీషన్ దృష్టికి తీసుకవచ్చేందుకు అవకాశం ఉంటుంది. తమ బాధలను చెప్పుకోవచ్చు. ఏ ప్రభుత్వ శాఖ అయినా కావచ్చు, ఇతరములు కావచ్చు. ఏదైనా సరే గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగినా, ఎవరు అన్యాయం చేయాలని తలపెట్టినా, గిరిజనుల హక్కులను లాక్కొనేందుకు ప్రయత్నం చేసినా సరే, వెంటనే ఈ కమీషన్ కలుగజేసుకుని అవసరమైతే సమన్లు జారీచేసి బాధ్యులను పిలిపించి న్యాయం చేస్తుంది. అందుకే ఈరోజు ప్రవేశపెట్టిన గిరిజన కమీషన్ గిరిజనులకు చాలా అవసరమనేది తమ ద్వారా మా గిరిజన ప్రజానీకానికి మనవి చేస్తున్నాను. కమీషన్ ఏర్పాటు వల్ల మా గిరిజనుల కోరికలు తీరుతాయని చెబుతున్నాను. మా గిరిజనులకు నేను ఎప్పుడూ చెబుతుంటాను. మీరు కూడా ప్రెస్‌మీట్‌లు పెట్టి చెబుతుంటారు. ఎస్టీ కమీషన్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసే వారికి ఈరోజున మా ముఖ్యమంత్రి గారు మరియు మా ఉప ముఖ్యమంత్రివర్యులు దాన్ని రుజువు చేశారు. ముఖ్యంగా గిరిజన చట్టాల గురించి చెప్పుకోవాలి. ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ క్రింద గిరిజనులకు ఎక్కడైనా అన్యాయం జరిగినా ఈ కమీషన్ పరిశీలిస్తుంది. అలాగే ఇందాక మా గౌరవ సభ్యులు చెప్పారు. ఏమిటంటే, 1/13 Act, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, ఆయా చట్టాల్లో కూడా ఎక్కడైనా గిరిజనులకు అన్యాయం జరిగినప్పుడు గానీ, మా నిధులు ఎక్కడైనా సక్రమంగా ఖర్చు పెట్టనప్పుడు గానీ ఎస్టీ కమీషన్ వాటిని పరిశీలించవచ్చు. అదే విధంగా RoFR Act విషయాన్ని ప్రస్తావించుకోవాలి. గతంలో రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఒకేసారి ఆరు లక్షల ఎకరాలకు పైగా భూమిని గిరిజనులకు పంపిణీ చేశారు. 2008 లో గిరిజనులకు భూములను ఆ యాక్ట్ క్రింద వారు పంపిణీ చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో ఆ భూములు చాలా వరకు ఆక్రమణకు గురికావడం జరిగింది. అందువల్ల అటవీ హక్కు చట్టం, 2006 క్రింద కూడా పరిశీలన చేసి గిరిజన లబ్ధిదారులకు భూమి పంపిణీ జరిగేలా ఈ కమీషన్ తోడ్పడుతుంది.

మ.1.30

గిరిజనుల విద్యను పటిష్టపరిచే చట్టాన్ని కూడా పరిశీలించాలి. దీనితోపాటు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ 33/1989 ను 2018లో సవరించారు. పెద్దలు చాలామంది చెప్పారు. ఆలస్యం చేయకండి ముందు సుప్రీం కోర్టు చెప్పినప్పటికీ సవరించారు. అక్రమాలు, అత్యాచారాలు జరిగినప్పుడు

ఈ యాక్టును కూడా పరిశీలించవచ్చు, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌తో, హోమ్ శాఖ, ఇతర శాఖలతో మాట్లాడి న్యాయం చేయడానికి కూడా ఈ కమీషన్ ఉపయోగపడి ఉండేది.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

1998 పీసా చట్టం జిసిసి, ఐటీడిఏ, ట్రైకార్ డిపార్ట్‌మెంట్‌ల పనితీరు, న్యాయం జరుగుతుందా లేదా అర్థులకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయా లేదా అన్నది పరిష్కారం చేయాల్సి ఉంది. ఈ రోజు తీసుకు రాదలచిన చట్టం ద్వారా గిరిజన ప్రజలందరకీ న్యాయం జరుగుతుందని నమ్ముతున్నాను. ముఖ్యంగా గిరిజనులకు సామాజిక, ఆర్థిక న్యాయం జరిగేందుకు ఉపయోగపడుతుంది. రాజకీయ, విద్య ప్రయోజనాలు, గిరిజన హక్కుల పరిరక్షణ వంటివి అన్నీ విధాలుగా ఉపయోగపడుతుంది. అందుకు ముఖ్య, మూల కారణం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారే. వారు ముఖ్యమంత్రిగా ఉండటం వలనే ఇటువంటి చట్టాలకు శ్రీకారం చుడుతున్నారు. లేకపోతే మాకు ఈ గిరిజన సలహా మండలి ఉండదు, గిరిజనులకు మంత్రి పదవులు ఉండవు. ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ బిల్లును ఆమోదించాలని కోరుకుంటున్నాను, మా గిరిజనలందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి తమద్వారా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ తెల్లం బాలరాజు(SRI TELLAM BALARAJU)(పోలవరం): అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీలకు విడివిడిగా కమీషన్లను ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్రంలోని 30 లక్షల గిరిజనుల తరఫున హృదయపూర్వకంగా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు, అభినందనలు తెలియజేసుకుంటున్నాను. జగన్మోహన్ రెడ్డి గారు గిరిజనుల పక్షపాతి అని ఈ రోజు నిరూపించారు. గత ఆరు నెలల కాలంలో దేశ చరిత్రలో ఎవరూ తీసుకోని విప్లవాత్మకమైన నిర్ణయాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్నారు. అందుకు రాష్ట్ర ప్రజల తరఫున Hats offs తెలియజేస్తున్నాను. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి గారు 3600 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర చేశారు. అందులో గిరిజనుల కష్టాలను కళ్లారా చూశారు కాబట్టే గిరిజనులకు ప్రత్యేక కమీషన్ ఉంటే వారి జీవితాలు బాగుపడతాయి, సమాజంలో అందరితోపాటుగా అభివృద్ధి చెందుతారని ఎస్టీ కమిషన్ ఏర్పాటుకు పూనుకున్నారు. ఆయన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు గిరిజన గూడేలలో తిరిగారు. అక్కడ వారి సమస్యలు, కష్టాలను కళ్లారా చూడటమే కాకుండా అక్కడ గిరిజనుల స్థానిక భాషను కూడా నేర్చుకున్నారు. మా ప్రాంతంలో గిరిజనులు కోయ భాషను మాట్లాడుతారు, గిరిజనగూడేలలో నిద్రించి ఆ భాషను నేర్చుకున్నారు, ఆరోజు వారికి భరోసా కూడా ఇచ్చారు. అందుకనే జగన్మోహన్ రెడ్డి గారిని ఎస్సీ, ఎస్టీలు గుండెల్లో దాచుకుంటున్నారు. ఎందుకంటే ఆనాడు రాజశేఖరరెడ్డి గారు ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఎస్టీలకు సమైక్యాంధ్రప్రదేశ్‌లో అటవీ హక్కుల చట్టం కింద 25లక్షల ఎకరాల భూమిని పట్టాలు ఇచ్చిన ఘనత ఆ దివంగత నేత రాజశేఖరరెడ్డి గారికి దక్కుతుంది. అందుకే రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు రాజశేఖరరెడ్డి గారిని ఆరాధ్య దైవంగా భావిస్తున్నారు. వారి తనయుడు జగన్మోహన్ రెడ్డి గారు గత

ఆరునెలల కాలంలో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. నవరత్నాల పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి చేకూరుతుంది. విద్యాపరంగా వెనుకబడి ఉన్న ఎస్సీ, ఎస్టీలకు నాడు-నేడు పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది, విప్లవాత్మకమైన మార్పులు చేస్తున్నారు. నామినేటెడ్ పదవులు, పనులు కేటాయింపులలోనూ గతంలో న్యాయం జరగలేదు. చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఎస్సీ, ఎస్టీలు తీవ్రంగా నష్టపోయారు, అన్యాయానికి గురయ్యారు. ఆయన పరిపాలనలో ఎస్సీ, ఎస్టీలు చిన్నచూపుకు గురయ్యారు, ఎస్టీలకు మంత్రి పదవులు ఇవ్వలేదు, పట్టించుకోలేదు. అంతేకాదు చులకనగా మాట్లాడారు. ఆనాడు బాక్సైట్ తవ్వకాలుపై గిరిజనులు పోరాటం చేస్తే, బాక్సైట్‌ను దోచుకునేందుకు ఆనాటి మా గిరిజన శాసనసభ్యులు స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావును ప్రలోభాలకు గురిచేసి, పార్టీ ఫిరాయింపు చేసి తెలుగుదేశం పార్టీలోకి లాక్కొని ఆ శాసనసభ్యుని హత్యకు కారకులయ్యారు. అలాంటి పరిపాలనలో ఎస్సీ, ఎస్టీలు నలిగిపోయారు, అణచివేతకు గురయ్యారు. ఈ నాటి ప్రత్యేక కమిషన్ ఏర్పాటుతో మా ఎస్టీలకు న్యాయం జరుగబోతుంది. మాకు చట్టబద్ధంగా కల్పించాల్సిన చట్టాలు, హక్కులు ఏవైతే ఉన్నాయో అవన్నీ పరిరక్షించబడుతాయి. గిరిజనుల హక్కులు పరిరక్షించబడుతాయి. ఎస్సీ కమిషన్ ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్రంలోని గిరిజనుల తరపున ముఖ్యమంత్రి గారికి, ఉప ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER)ః డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(సభ్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సభలో లేరు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్(MR.DEPUTY SPEAKER) ः నిమ్మల రామానాయుడు ..

డా.నిమ్మల రామానాయుడు(DR.NIMMALA RAMANAIDU)ः అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బిల్‌పై జరుగుతున్న చర్చలో గిరిజనులకు సంబంధించిన బిల్‌ను పరిశీలించినట్లైతే ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను కేటాయించింది అవి సుమారు నాలుగువేల కోట్లు కానీ ఈ రోజుకు కేవలం రెండు వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిన పరిస్థితి ఉంది. సుమారు 40 నుండి 50 శాతం మాత్రమే ఖర్చు చేసింది. ఈ వివరాలు ప్రభుత్వం ఉంచిన నోటీసు బోర్డు నుండి మాత్రమే తీసుకున్న అధికారిక లెక్కలు. ఒకపక్క మాటలు చెబుతున్నారు, చేతలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. గిరిజన కార్పోరేషన్ ద్వారా గతంలో కాఫీ తోటలను అభివృద్ధిలోనూ గిరిజనోత్పత్తులకు మార్కెటింగ్ కల్పించి సరైన తోడ్పాటు అందించారు. ఆ మార్కెటింగ్‌ను ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తమద్వారా తెలియజేస్తున్నాను. సోదర సభ్యులు బాలరాజు గారు చెప్పినట్లు బాక్సైట్ తవ్వకాలకు సంబంధించి ఆనాడు చంద్రబాబు నాయుడు గారు దోసుకోడానికి తీసుకున్నారని చెప్పారు. ఏదైతే బాక్సైట్ తవ్వకాలకు సంబంధించి అన్‌రాక్ కంపెనీతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నది డా.వైఎస్. రాజశేఖరరెడ్డి గారు.

మ.1.40

బాక్సైట్ వెలికితీతకు అన్‌రాక్‌తో MoU చేసింది వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారే. 2014లో చంద్రబాబు నాయుడుగారు అధికారంలోకి వచ్చాక గిరిజనుల ఆందోళనను గుర్తించి ఆ MoUను రద్దుచేశారు. అటువంటి స్థితిలో వాళ్లు ఇంటర్నేషనల్ కోర్టుకు వెళ్లినా చంద్రబాబునాయుడుగారి ఐదు సంవత్సరాల పాలనా కాలంలో MoU ను రద్దుచేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలందరం చూశాము.

అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రిని కూడా అడుగుతున్నాను. ఎందుకంటే మే 30వ తేదీన జగన్మోహన్‌రెడ్డిగారు ప్రమాణస్వీకారం చేశారు. (బెల్) అధ్యక్షా, నాది అయిపోనివ్వండి, నాది అయిపోయిన తర్వాత మళ్లీ వాళ్లు సుదీర్ఘంగా మాట్లాడతారు.

(అధికార పార్టీ సభ్యులు శ్రీ పీడిక రాజన్నదొరగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ ఉప సభాపతిని కోరారు)

శ్రీ పీడిక రాజన్న దొర (SRI PEEDIKA RAJANNA DORA) : అధ్యక్షా, ఇప్పుడు రాజశేఖరరెడ్డిగారి గురించి, బాక్సైట్ గురించి మాట్లాడారు. బాక్సైట్ వెలికితీతకు పునాదులు వేసింది తెలుగుదేశం ప్రభుత్వమే. 2000వ సంవత్సరంలో విశాఖపట్నంలోని జీసీసీ ఆఫీసులోనే వీళ్లందరూ కూర్చొని 1/7 యాక్ట్‌ను సడలించి దొంగదారిలో, అడ్డదారిలో, దొడ్డిదారిన దూరి బాక్సైట్‌ను తవ్వడానికి ప్రయత్నించింది తెలుగుదేశం ప్రభుత్వమే. కాపీలు కావాలంటే ఇస్తాను. ఆరోజు గిరిజన సలహామండలి ఇచ్చిన తీర్మానం. అటువంటిది మహా నేత రాజశేఖరరెడ్డిగారిని తీసుకొచ్చి ఇప్పుడు చెప్పడం తప్పు. రామానాయుడుగారు మాట్లాడిన మాటను విత్‌డ్రా చేసుకోవాలి. వాళ్లే చేశారు. బాక్సైట్ తవ్వకాలకు పునాది వేసింది వాళ్లే. సభ్యులు బాలరాజుగారు చెప్పినట్టు బాక్సైట్ దోచుకోడానికి ప్రయత్నించింది వాళ్లు. అడ్డదారిన, దొడ్డి దారిన, దొంగదారిన చూసింది, ఈ తీర్మానం చేసింది అప్పుడున్న గిరిజన సలహామండలిలో ఎక్కువమంది వారే ఉన్నారు కాబట్టి భయపెట్టో, బెదిరించో ఇటువంటి తీర్మానాలు చేశారు. ఇప్పుడైతే ఎవరూ బెదిరించరు. ఏనాడూ రాజశేఖరరెడ్డిగారు ఇటువంటి తీర్మానాలు చేయమని చెప్పలేదు. వారు పెట్టిన తీర్మానాన్ని అనుసరించి కొన్నిసార్లు కొన్ని తప్పొప్పులుంటే ఉండొచ్చు గానీ, దానికి దారితీసింది మాత్రం పూర్తిగా తెలుగుదేశం ప్రభుత్వమే అని తమ ద్వారా ప్రతిపక్ష నాయకుడికి, ప్రతిపక్ష సభ్యులకు, మా గిరిజన ప్రజలకు కూడా తెలియజేస్తున్నాను.

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) : అధ్యక్షా, నేను నూటిగానే చెప్పాను. MoU అనేది వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి హయాంలో జరిగిందంటే ఆయన ఎందుకు ఉలిక్కిపడుతున్నారో నాకైతే అర్థం కావట్లేదు.

జగన్మోహన్‌రెడ్డిగారు మే 30వ తేదీన ప్రమాణస్వీకారం చేసేటప్పుడు ఆరోజు ఆయన క్లియర్‌గా చెప్పటం జరిగింది. అదేవిధంగా మొదటి సంతకం కూడా ఆరోజు జులై ఫస్ట్ నుండి షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు

50సంవత్సరాలకే పింఛను ఇస్తాము అని ఆరోజు మొదటి సంతకంగా జగన్మోహన్‌రెడ్డిగారు పెట్టిన పరిస్థితి, చెప్పిన పరిస్థితి. కానీ ఏడు నెలలు గడిచిపోయినప్పటికీ దాని ఊసు ఇప్పటివరకూ రాలేదు. అసెంబ్లీ జరుగుతున్న సమయంలో డిసెంబరు 15వ తేదీన జీఓ రావడం జరిగింది. ఆ వచ్చిన జీఓలో కూడా పెంచిన 50 సంవత్సరాలు, పెన్షన్ ఏ తారీఖు నుంచి అమలవుతుందో కూడా దానిలో ఎక్కడా క్లారిటీ లేదు. నేను దయచేసి జగన్మోహన్‌రెడ్డిగారిని కోరేదేమంటే, ఆయన జులై ఫస్ట్ నుంచి ఇస్తానని చెప్పారు. ఆయన మాట తిప్పను మడమ తిప్పను అని చెబుతూ ఉంటారో, ఆ మాటను పోషించుకుని జులై ఫస్ట్ నుంచి ఈ ఆరు నెలలు కూడా షెడ్యూల్డ్ ట్రైబ్స్ నష్టపోకుండా ఆ రూ.13,500లు ఇచ్చి మొదటి సంతకం మొదటి మోసం కాదు అని జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులచే అభ్యంతరం)

రెండవది, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి లోన్లు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్(MR.DEPUTY SPEAKER)ః మీరు బిల్లు మీద మాట్లాడండి.

డా. నిమ్మల రామానాయుడు(DR.NIMMALA RAMANAIDU)ః బిల్లుకు సంబంధించే మాట్లాడుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్(MR.DEPUTY SPEAKER)ః మీరు బిల్లు మీద ఎక్కడ మాట్లాడుతున్నారు?

(అధికార పార్టీ సభ్యులచే అభ్యంతరం)

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) ः "వాళ్లందరూ కూడా బిల్లు మీదే మాట్లాడారా సార్? ఎస్టీ సంక్షేమం కోసం మేము పోరాడామన్నారు. ఈ సంవత్సరం షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు సంబంధించి ఒక్క రూపాయి లోన్ ఇచ్చారా" మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడైనా ఒక్క లోన్ ఇచ్చారా అని నేను అడుగుతున్నాను. దయచేసి నేను అడిగిన దానికి సమాధానం చెప్పండి. ఎస్టీ కార్పోరేషన్ ద్వారా, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఒక్క లోన్ అయినా ఇచ్చారా? (మైకు కట్ చేయబడింది)

(అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ మా ప్రభుత్వం వచ్చి ఎన్ని నెలలు అయిందని అన్నారు)

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT.VISWASARAYI KALAVATHI) (పాలకొండ)ః అధ్యక్షా, సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. సార్, గతంలో జన్మభూమి కమిటీల్లో అర్హులైన ప్రతిఒక్కరికీ పెన్షన్లను ఎరియర్స్‌తో పే చేస్తారా ఇప్పుడు? వాళ్లకు ఎరియర్స్‌తో పే చేస్తారా? ఇప్పుడు యాభై సంవత్సరాలకు ఇస్తామన్నది అక్షరాలా పాటిస్తున్నారు. వాళ్లందరికీ జనవరి ఒకటవ తేదీ నుంచి తప్పకుండా ఇవ్వాలని నిర్ణయం కూడా చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇప్పుడు వాలంటీర్ వ్యవస్థ

ద్వారా పూర్తిగా దర్యాప్తు చేయించి వాటన్నిటినీ కూడా శాంక్షన్ చేయడానికి ప్రభుత్వంనుంచి అప్రూవల్ తీసుకున్నారు. అవి తప్పకుండా చేస్తారు, వాళ్లు వెయిట్ చేయకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్(MR.DEPUTY SPEAKER)ః కళావతి గారూ, మీరు బిల్లు గురించి మాట్లాడండి.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT.VISWASARAYI KALAVATHI)ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా షెడ్యూల్డు కులాల కమిషన్, షెడ్యూల్డ్ తెగల కమిషన్‌ను ఏర్పాటుచేస్తున్నందుకు ముందుగా ఆత్మబంధువైన జగనన్నకు నా తరఫున, ఆదివాసీ ప్రజల తరఫున ప్రత్యేక నమస్కారాలను తెలియజేస్తున్నాను. మా ఆదీవాసీలకు దేవుడు, ఆదీవాసీల గుండెల్లో చిరస్మరనీయుడైన మహనీయుడు స్వర్గీయ డా. వైఎస్. రాజశేఖరరెడ్డిగారు లేరు అనే మాట తప్ప జగనన్న రూపంలో ఆదివాసీలకు "నేను ఉన్నాను" అనే మాట ఈరోజు నిజం చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిగారిది. ఒక గిరిజన శాఖను కూడా గిరిజన మహిళకు కేటాయించిన ఘనత అంతా కూడా జగనన్నదే అని మీద్వారా తెలియజేసుకుంటున్నాను.

ఈ ఆంధ్ర రాష్ట్రంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన నాటినుండి వివిధ వర్గాల ప్రజల సంక్షేమానికి దృష్టి కేంద్రీకరించి వినూత్న పథకాలు రూపకల్పన చేస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలులోకి తీసుకొస్తూ, ఒకవైపు అభివృద్ధి పథకాలు, ఇంకోవైపు లక్షలాది ఉద్యోగాల భర్తీ, ఇంకోవైపు నూతన చట్టాలతో ఈ రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక పండగ వాతావరణం నెలకొంది. ఈ రాష్ట్రంలో వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు లేని లోటు మా జగనన్న తీరుస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేక చొరవ తీసుకొని వారి నాయకత్వంలో ఈ ప్రభుత్వంలో అందరి పాత్ర ఉండాలని ఒక ఆశయంతో అన్ని వర్గాల వారికి కార్పోరేషన్లను నెలకొల్పడం జరిగింది. వివక్షతకు గురికాబడుతున్న అన్ని వర్గాల సమస్యలు సత్వరమే పరిష్కారం జరగాలని ఒక వజ్రసంకల్పంతో నాగరిక సమాజానికి దూరంగా ఉన్న మా గిరిజనుల కోసం ప్రత్యేకంగా షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్‌ను ఏర్పాటుచేసి ఒక సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ఎమ్మెల్యేగా, ఈ రాష్ట్ర గిరిజనుల తరఫున అనంతకోటి వందనాలు తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే కేంద్రంలో 89వ రాజ్యాంగ సవరణ ప్రకారం, 2004లో షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు ప్రత్యేక కమీషన్ ఏర్పడినా దానికి భౌగోళికంగా, సాంస్కృతికపరంగా ఎస్సీ, ఎస్టీ సమస్యలు వేర్వేరుగా ఉన్నాయి కాబట్టి

రాష్ట్ర ప్రభుత్వం మా గిరిజనుల కోసం ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటుచేసి గిరిజనుల పక్షపాత ప్రభుత్వంగా నిరూపించుకుంది. రానున్న రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వం అందించగలదన్న పూర్తి విశ్వాసం మా వర్గాల్లో కలిగిందని ఈ సభ ద్వారా మీకు తెలియజేస్తున్నాను. ఈ కమీషన్ ఏర్పాటుచేయడం వలన రాజ్యాంగపరంగా, శాసనపరంగా, ప్రభుత్వ పరంగా మాకు పూర్తి రక్షణ కలుగుతుందని, మా అభివృద్ధికి అన్ని విధాలా తోడ్పడుతుందని, ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని మీద్వారా తెలియజేసుకుంటున్నాను. అంబేడ్కర్‌గారి ఆశయాలు నిత్యం ప్రజల్లో సజీవంగా నిలిచే విధంగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన ఆశయాలు కొనసాగించే విధంగా, ఆదివాసీల ఆశాజ్యోతిగా, అణగారిన వర్గాలు మా జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభ్వుత్వంలో మేము ఎంతో సంతోషంగా ఉన్నందుకు మాకు గర్వంగా ఉంది. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, చట్టాల సవరణ చేస్తూ కొత్త చట్టాలు రూపకల్పన చేస్తూ అందరూ ఈ ప్రభుత్వంలో ఎంతో సంతోషంగా ఉన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని అరాచకాలు చేశారో, దళితులను, గిరిజనులను, వారు, వారి మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంత హీనంగా మాట్లాడారో అందరూ చూశారు.

మ.1.50

ఎవరైనా ఎస్సీలుగా పుడతారా! అని, ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అన్నారు. నేను, వెంకయ్య నాయుడు గారు అమెరికాలో పుట్టివుండేవారం అన్నారు. భారదేశాన్ని కూడా అవమానం చేశారు. ఎస్సీ, ఎస్టీలను అభివృద్ధి చేశామని చెప్పుకోడానికి చంద్రబాబు నాయుడు గారికి ఎటువంటి అర్హతలేదని మీద్వారా తెలియజేసుకుంటున్నాను.

మా కోసం ఈ కమీషన్ ఏర్పాటుచేసిన తరవాత కేంద్రంలో ఉండే ఎస్టీ కమీషన్ మాదిరిగా, ఆ తరహాలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ కూడా ఆర్టికల్ 334(a) ప్రకారం Civil Court Judge అధికారపరిధిలోకి తీసుకురావాలని, ఈ కమీషన్ ద్వారా రాష్ట్రంలోని జిల్లాల్లో కూడా జీవో నం.105, 1997లో Rule of Reservations పనితీరుపై సమీక్షించే అధికారాలు కూడా కల్పించాలని కూడా మీద్వారా కోరుతున్నాం.

ఏ ప్రభుత్వ అధికారి అయినా రిజర్వేషన్ చట్టాన్ని ఉల్లంఘిస్తే ఆ అధికారిపై Act 24 of 97 Section 5 ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకునేవిధంగా ఉండాలని కోరుతున్నాం.(బెల్)

1998 లో వచ్చిన PESA Actను గత ప్రభుత్వం తప్పుదోవ పట్టించింది. గ్రామసభలు నిర్వహించకుండా, పంచాయతీలు కూడా విడదీసి వాళ్ల స్వప్రయెజనాలకు వాడుకున్నారు. గత ప్రభుత్వం మాకు చాలా ఇబ్బంది పెట్టింది. ఐటీడీఏలో ఆడిట్ కూడా జరగాలి. Legal Adviser కూడా లేరు. వీటన్నింటినీ గత ప్రభుత్వం అనుకూలంగా తీసుకొని గిరిజనుల అభివృద్ధికి తోడ్పడకుండా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించుకొని ఇష్టానుసారంగా గిరిజనేతరుల అభివృద్ధికి నిధులు దారి మళ్లించుకున్నారు.

ఈ ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటుచేసి మా గిరిజన జీవితాల్లో వెలుగునింపిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి అయిన గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గారికి మా గిరిజనుల తరఫున, ఆదివాసుల తరఫున హృదయపూర్వకమైన నమస్కారాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి (SMT. KOTTAGULLI BHAGYA LAKSHMI)(పాడేరు)ః ధన్యవాదాలు అధ్యక్షా, సపరేట్‌గా ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటుచేసినందుకు, మా ప్రియతమ నాయకులు గిరిజన పక్షపాతి అయిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా నా తరఫున, ఈ శాసనసభలో ఉన్న గిరిజన ఎమ్మెల్యేల తరఫున, గిరిజన ప్రాంత ప్రజలందరి తరఫున శిరస్సువంచి నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను.

రాజ్యాంగబద్ధంగా మాకు సంక్రమించిన హక్కులు, చట్టాలను గత ప్రభుత్వాలు కాలరాసిన తీరును మనందరం చూశాం. గత ప్రభుత్వంలో నాయకులందరూ కూడా మాకున్న హక్కులను, చట్టాలను భక్షిస్తూ వారు చేసిన తీరును మనందరం చూశాం. ఈరోజు గిరిజన పక్షపాతిగా, మనస్సున్న నాయకుడిగా, గిరిజనుల గురించి ఆలోచించే ఒక రక్షకుడిగా, గిరిజనుల చట్టాల్ని, హక్కుల్ని రక్షించేవిధంగా జగన్మోహన్ రెడ్డి గారు ఉండడం మేము గర్విస్తున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా స్వాతంత్ర్య పోరాటంలో మా గిరిజనుల పాత్ర చాలా గొప్పది. ఈ దేశ నిర్మాణంలో అల్లూరి సీతారామరాజు గారి వెంటవుండి ప్రముఖ అనుచరులుగా గాం మల్లుదొర, గంటందొర, వీరిద్దరూ వెన్నుదన్నుగా ఉంటూ స్వాతంత్ర్య పోరాటంలో వాళ్లు చేసిన సేవలు చిరస్మరనీయం. కనీస మౌలిక వసతులు లేకుండా నాణ్యమైన విద్య అందక, మెరుగైన వైద్యం అందక గిరిజన ప్రాంతాల్లోని గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈవిధంగా జరగరాదు, గిరిజన ప్రాంతాల్లో ఉన్న మనుషులు మనుషులే అని గుర్తించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

దివంగతనేత రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2006లో అటవీ హక్కుల చట్టాన్ని తీసుకొచ్చి అడవిపై పూర్తి హక్కులు కేవలం గిరిజనులకు మాత్రమే ఉంది, ఎట్టి పరిస్థితుల్లో వారికి అన్యాయం జరగరాదని పోడు వ్యవసాయం చేస్తున్న వారందరికి కూడా ROFR Act కింద పట్టాలు మంజూరు చేస్తూ, వారికి కూడా రైతు భరోసా పథకం వర్తించేవిధంగా చర్యలు చేపట్టారు. అందులో మొన్న సుప్రీం కోర్టు తీర్మానం చేస్తూ, కొన్ని సవరణలు చేస్తూ అటవీ నుంచి గెంటేయాలన్న నిర్ణయాన్ని మేము ఖండిస్తున్నాం. అటవీపై పూర్తి హక్కు గిరిజనులకు మాత్రమే ఉంది, ఎటువంటి పరిస్థితుల్లో మాకు అన్యాయం జరగకుండా చూడాలని ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాం.

గిరిజనులకు సంబంధించి Schedule 1/5 పరిధిలో 1/70 act ఉల్లంఘిస్తూ గతంలో చాలా కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు చేశారు. One of the Act is PESA Act and G.O.No.97 ఖనిజ సంపదను దోచుకోవడం గురించి గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు చాలా మాట్లాడుతున్నారు. 09-08-2014న తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిందో ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం రోజే జీ.ఓ.నం.97 గిరిజన ప్రాంతాల్లో ఉన్న బాక్సైట్ తవ్వకాలు జరపవచ్చు అని జీవో మంజూరు చేసిన ప్రభుత్వం వాళ్లది కాదా అని ప్రశ్నిస్తున్నాను.

ఈవిధంగా గిరిజనులను అడుగడుగునా అన్యాయం చేస్తూ, కనీసం మనుషులుగా చూడని ప్రభుత్వాలు మేము ఎన్నో చేశామని చెప్పుకోవడం చాలా దురదృష్టకరం. జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలో గిరిజనులకు పూర్తిగా న్యాయం జరిగింది. మొట్టమొదటిసారిగా ఒక మహిళకు ఉప ముఖ్యమంత్రి హోదాను ఇచ్చి గిరిజన శాఖను అప్పగించారు.

గిరిజనులకు ఉన్న అనేక సమస్యలు సభలో ప్రస్తావిస్తే న్యాయం జరుగుతుందంటే అది కేవలం ప్రభుత్వ కేబినెట్‌లో మా తరఫున ఒక మంత్రి ఉన్నందునే మాకు సాధ్యం అయిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గత ప్రభుత్వంలో Tribal Advisory Council ఒక్కసారి కూడా సమావేశాన్ని నిర్వహించని సందర్భాన్ని మనం చూశాం. గత నెలలో మాకు Tribal Advisory Council సమావేశం విజయవాడలో జరిగింది. మా గిరిజన ప్రాంతాల్లో మేము పడుతున్న అనేక సమస్యల్ని, ఇబ్బందుల్ని ఆ సమావేశంలో ప్రస్తావించాం. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. మా గిరిజన ప్రాంతాల్లోని, షెడ్యూల్ 5 పరిధిలో నాన్ షెడ్యూల్ ఏరియాలు చాలా ఉన్నాయి. అరకు ప్రాంతలోని అనంతగిరి మండలంలో చాలావరకు నాన్ షెడ్యూల్ గ్రామాలు ఉన్నాయి. నేను యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు ఎంతో రాజకీయ అనుభవం ఉన్న కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పటికీ అనేక సందర్భాల్లో నాన్ షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా మార్చాలన్న ప్రస్తావన తీసుకొచ్చినా కూడా ఈరోజుకు కూడా దానిపై ఏమాత్రం కూడా కదలికలేదు.

మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ఉన్న దాదాపు 554 నాన్ షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్ విలేజెస్ కింద మార్చడానికి ఈరోజు చర్యలు చేపట్టడం జరిగింది. గిరిజనులు ఐటీడీఏ ద్వారా ఫలాలు అనుభవించడానికి హక్కు ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా జీ.ఓ.నం.3 ప్రకారం షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనులకు మాత్రమే ఉద్యోగావకాశాలు కల్పించాలని ఎప్పటినుంచో ఉన్న డిమాండ్‌ని ఒక్క నాయకుడు కూడా దానిపై దృష్టి సారించడం లేదు. మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు వాలంటీర్స్ వ్యవస్థల్లో, సచివాలయం వ్యవస్థల్లో, ఏవైనా బ్యాక్‌లాగ్ పోస్టులు ఉంటే వాటిల్లో రిజర్వేషన్ ప్రకారం కేవలం గిరిజనులకు మాత్రమే

హక్కు ఉందని ఈనాటి ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయానికి మేమంతా శిరస్సువంచి ఆయనకు నమస్కారాలు తెలియజేసుకుంటున్నాం.

అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు, మహిళలకు యాభై శాతం రిజర్వేషన్స్ కేటాయిస్తూ, మాకు ఇంత ప్రాధాన్యత ఇస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లో ఈరోజు కూడా తెలుగుదేశం ప్రభుత్వం అంటే గిరిజనులకు అన్ని విధాలుగా వంచించి ద్రోహం చేశారు కాబట్టి ట్రైబల్ ద్రోహుల పార్టీగా ఈరోజు అభివర్ణిస్తున్నారు. ఇంత అన్యాయం చేసిన గత ప్రభుత్వం గిరిజనులకు మేము ఎంతో చేశామని చెప్పుకోవడం *** చేటని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మా గిరిజనులకు మంచి ప్రాధాన్యతలు, అవకాశాలు కల్పించిన మా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఎల్లప్పుడు ఆయనకు కృతజ్ఞతగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ.

మ.2.00

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT.PAMULA PUSHPA SRIVANI): ధన్యవాదాలు అధ్యక్షా, బిల్లు మూవ్ చేసేముందు ఒకవిషయం చెబుతాను. సభ్యులు రామానాయుడు గారు మాట్లాడుతూ, 50ఏళ్లకే పెన్షన్ అనేది ప్రమాణస్వీకారం రోజునే మాట ఇచ్చారని చెప్పడం జరిగింది. ఈ యాభై ఏళ్లకే పెన్షన్ అన్నది ఎలక్షన్లకు ముందు గిరిజనులు ఎవ్వరూ కూడా తెలుగదేశం పార్టీవైపు లేరని ఓట్లు వేయరనే ఉద్దేశంతో, కేవలం ఓట్లు కోసం ఎలెక్షన్స్ ముందు యాభై ఏళ్ల జీవోని తీసుకువచ్చారు. ఈరోజు వాటన్నింటిని కూడా మా ప్రభుత్వం కంటిన్యూ చేస్తుందని తెలియజేస్తున్నాను. 2019-20 బడ్జెట్‌లో రూ.1,05,874.36కోట్లు కూడా కేటాయించారని వారికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా జీవో నెంబర్ 97 గురించి మాట్లాడారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవమైన ఆగస్టు తొమ్మిదవ తారీఖున సభలో గిరిజనులందరి మధ్యన గిరిజనులకు అన్యాయం చేస్తూ జీవో నెం.97ని అనౌన్స్ చేసిన ఘనత ఆరోజు చంద్రబాబునాయుడుగారిదని తెలియజేస్తున్నాను.

(పేం అధికార పక్ష సభ్యులు అని అన్నారు)

అదేవిధంగా జీవో నెం.97ని 05.11.2015లో తీసుకురావడం జరిగింది. ఆ తరవాత 2015 డిసెంబర్ 10వ తారీఖున చింతపల్లిలో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు పెద్దఎత్తున లక్షల సంఖ్యలో గిరిజనులు అక్కడ అటెండ్ అయి ఆరోజు సభ నిర్వహించిన సమయంలో ఆరోజు మా నాయకుడు గట్టిగా వార్నింగ్ ఇచ్చిన తరవాత వారు ఆ జీవోని abeyance లో పెట్టారు. ట్రైబల్ మైనింగ్

*** Expunged as ordered by the Chair

కార్పొరేషన్ మైనింగ్ గిరిజనుల హక్కు ట్రైబల్ మైనింగ్ కార్పొరేషన్‌ని రద్దు చేసిన ఘనత గత ప్రభుత్వానిది. ఈరోజు గిరిజనుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం వారు మాట్లాడుతుంటే నిజంగా చాలా విడ్డూరంగా ఉంది.

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2019 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 18, Clause1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 18, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

"The motion was adopted and Clauses 2 to 18, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.DEPUTY SPEAKER: I shall now request the Deputy Chief Minister (Tribal Welfare) to move the motion for passing the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2019.

SMT. PAMULA PUSHPA SRIVANI (DEPUTY CHIEF MINISTER) (TRIBAL WELFARE): Sir, I beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2019 be passed."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2019 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

3. THE ANDHRA PRADESH TAX ON PROFESSIONS, TRADES, CALLINGS AND EMPLOYMENTS (AMENDMENT) BILL, 2019.

MR.DEPUTY SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for leave to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2019.

SRI KALATTUR NARAYANASWAMY (DEPUTY CHIEF MINISTER) (PROHIBITION, EXCISE & COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2019."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2019."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

MR.DEPUTY SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for taking into consideration the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2019.

SRI KALATTUR NARAYANASWAMY (DEPUTY CHIEF MINISTER) (PROHIBITION, EXCISE & COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2019 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, discussion on the Bill.

శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి (SRI BHUMANA KARUNAKAR REDDY)(తిరుపతి): అధ్యక్షా, సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొనే మన నవ యువ నాయకులు మన ముఖ్యమంత్రి గారు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER)ః మళ్లీ మాట్లాడుదురుగానీ, మంత్రి గారు ఈ బిల్లు గురించి వివరిస్తారు.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి (SRI KALATTUR NARAYANASWAMY): ఈ బిల్లు ఉద్దేశం. వృత్తి పన్ను విధించి వసూలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 15.06.1987 నుంచి వృత్తులు, వ్యాపారులు, ఆజీవికలు, ఉద్యోగులపై ఆంధ్రప్రదేశ్ పన్ను విధింపు చట్టం 1987ను ప్రవేశపెట్టడం జరిగింది. వివిధ కేటగిరి వృత్తుల వారు చెల్లించే వృత్తి పన్ను మొత్తాలను సదరు చట్టమునకు జతపరచబడిన మొదటి అనుసూచికలో పేర్కొనబడింది. సదరు చట్టంలోని మొదటి అనుసూచిలోగల 8వ నమోదు ప్రకారం, ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టం కింద నమోదు చేసుకోబడిన డీలర్లు వారి వార్షిక టర్నోవర్ రూ.10లక్షల నుండి 50లక్షల మధ్య ఉన్నట్లయితే సంవత్సరానికి రూ.1250లు టర్నోవర్ 50లక్షల రూపాయలు మించినట్లయితే సంవత్సరానికి రూ.2500 పన్ను చెల్లించాల్సి ఉంటుంది. రూ.10లక్షలకు

తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన డీలర్లను పన్ను నుంచి మినహాయించడం జరిగింది. అంతేగాకుండా సదరు చట్టంలో మొదట అనుసూచికలోగల 20నమోదు ప్రకారం ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టం కింద రిజిస్టర్ కానప్పటికి కంపెనీల చట్టం 1956, కింద రిజిస్టర్ అయిన అన్ని కంపెనీలు, వాటి వార్షిక టర్నోవర్ రూ.10లక్షలు మరియు అంతకుమించి ఉన్నట్లయితే సంవత్సరానికి రూ.2500ల పన్ను చెల్లించవలసి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టం 2017 చేయుట ద్వారా 01.07.2017 నుండి వస్తువులు, సేవల పన్నును ప్రవేశపెట్టిన తరవాత ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టం కింద రిజిస్టర్ చేసుకున్న డీలర్లు అందరు, ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టం, 2017 క్రిందికి రావడం జరిగింది. అట్టి ఈ డీలర్ల నుండి మరియు ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టం 2017 క్రింద కొత్తగా నమోదు చేసుకున్న డీలర్ల నుండి కూడా వృత్తి పన్ను వసూలుకు వీలు కల్పించే క్రమంలో, వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై ఆంధ్రప్రదేశ్ పన్ను విధింపు చట్టం, 1987లోని మొదటి అనుసూచిని సవరించవలసిన అవసరం ఏర్పడింది.

తదనుసారముగా, వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై ఆంధ్రప్రదేశ్ పన్ను విధింపు చట్టం, 1987ను తగు రీతిగా సవరించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లుపై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

మ.2.10

శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి(SRI BHUMANA KARUNAKAR REDDY): అధ్యక్షా, అత్యంత అమోఘంగా, చిత్తశుద్ధితో కార్యదీక్షాపరులైన మన నవ యువ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి నేతృత్వంలో సామాజిక రుగ్మత అయిన మద్యాన్ని నిషేధించే ప్రక్రియలో భాగంగా దానిని నియంత్రించడానికి, అనేక రూపాలలో మద్యాన్ని అడ్డుకట్ట వెయ్యడానికి, మద్యం ఆర్థిక వనరుగా కాకుండా వ్యక్తుల ఆదాయానికి సంబంధించిన అంశంగా కాకుండా సామాజిక బాధ్యతగా ఈ సామాజిక రుగ్మత రూపుమాపలనే సదాశయంతో ముందుకు వెళుతున్న మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారిని అభినందిస్తున్నాను.(మైకు కట్ చేయబడింది)

4. THE ANDHRA PRADESH EXCISE (SECOND AMENDMENT) BILL, 2019

MR.DEPUTY SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for the introduction of the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2019.

SRI KALATTUR NARAYANASWAMY (DEPUTY CHIEF MINISTER) (PROHIBITION, EXCISE & COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2019."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2019."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

5. THE ANDHRA PRADESH PROHIBITION (AMENDMENT) BILL, 2019.

MR.DEPUTY SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for the introduction of the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 2019.

SRI KALATTUR NARAYANASWAMY (DEPUTY CHIEF MINISTER) (PROHIBITION, EXCISE & COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 2019."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 2019."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

6. THE ANDHRA PRADESH GOODS AND SERVICES TAX (AMENDMENT) BILL, 2019

MR.DEPUTY SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for the introduction of the Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2019.

SRI KALATTUR NARAYANASWAMY (DEPUTY CHIEF MINISTER) (PROHIBITION, EXCISE & COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2019."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2019."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.DEPUTY SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for taking into consideration of the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2019.

SRI KALATTUR NARAYANASWAMY (DEPUTY CHIEF MINISTER) (PROHIBITION, EXCISE & COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2019 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి(SRI KALATTUR NARAYANASWAMY): అధ్యక్షా,

ఆబ్కారీ విధానంపై వివరణ

భారత రాజ్యాంగం యొక్క 47వ పరిచ్ఛేదం క్రింద రాజ్యాంగ బాధ్యతలకు అనుగుణంగా దశల వారీగా మద్య నిషేధ అమలుకు ప్రభుత్వం ఒక పాలసీ నిర్ణయాన్ని తీసుకుంది. అంతిమంగా 5 స్టార్ హోటళ్ళలో మాత్రమే మద్యం అమ్మకాలను పరిమితం చేస్తూ మూడు దశలలో మద్య నిషేధాన్ని అమలు చేయడమే లక్ష్యంగా 'నవరత్నాలు' గా పేర్కొన్న అత్యంత ప్రాధాన్యత విధానాలలో ఇది ఒకటి.

అంతేకాకుండా, ప్రజల ప్రాతినిధ్యం నుండి ప్రత్యేకించి వివిధ మహిళా సంక్షేమ సంస్థల నుండి కూడా, ఈ విషయంలో నిర్వహించిన సమావేశాలలో త్రాగినడపడం వలన జరిగే రోడ్డు ప్రమాదాలు, మద్యం ప్రభావంతో గృహహింస, నేరాలు మరియు ఇతర సామాజిక దురాచారాలను నివారించడానికి మద్యం లభ్యతను తగ్గించవలసిన అవసరం ఉందని గట్టిగా భావించడమయింది. మద్యం లభ్యతను ఆ విధంగా తగ్గించడం వలన పేద వర్గాలు ఆర్థికంగా నష్టపోకుండా కాపాడడమవుతుందని కూడా భావించడమయింది.

పై విషయాలను దృష్టిలో ఉంచుకుంటూ, దుకాణాలు మరియు బార్లకు సంబంధించి ప్రభుత్వం ఆబ్కారీ విధానాన్ని రూపొందించింది.

దుకాణ విధానం

2017-19 కాలంలో షాపు లైసెన్సుదారులు పాల్పడిన ఎంఆర్‌పి ధరల ఉల్లంఘనలు, బెల్టు షాపులు, బ్రాండ్ మిక్సింగ్, పలుచన చేయడం వంటి ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ కు (ఏపిఎస్‌బిసిఎల్) 01-10-2019 నుండి చిల్లర దుకాణాలను ఏర్పాటు చేయడం మరియు నిర్వహణ కొరకు ప్రత్యేక హక్కును మంజూరు చేయడం జరిగింది. చిల్లర దుకాణాలను సజావుగా నిర్వహించేందుకు,

(3366) దుకాణ సూపర్ వైజర్లు, (7931) దుకాణ సేల్స్‌మెన్ మరియు (3100) రక్షణ సిబ్బందిని నియమించడమయింది.

పైన పేర్కొన్న విధాన లక్ష్యాలను సాధించడానికి వీలుగా దుకాణాల సంఖ్యను (4380) నుండి (3500) కు తగ్గించడమయింది. పర్మిట్ గదులను తొలగించడమయినది. మరియు ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 10:00 వరకు ఉన్న వ్యాపార సమయాలను ఉదయం 11:00 నుండి రాత్రి 08:00 వరకు తగ్గించడం జరిగింది. గరిష్టంగా కలిగివుండే మద్యం పరిమితిని తగ్గించడమయింది. అదనపు చిల్లర ఆబ్కారీ పన్ను (ఎఆర్ఇటి) అనే కొత్త పన్నును విధించడం ద్వారా మద్యం / బీరు చిల్లర ధరలను పెంచడం జరిగింది.

దశల వారీగా నిషేధాన్ని అమలుచేసే దిశగా తీసుకున్న పై చర్యల వలన మద్యం వినియోగం గణనీయంగా తగ్గడంతో స్పష్టమైన ఫలితాలు రావడం ప్రారంభమయింది.

2019, అక్టోబరు మరియు నవంబరు నెలల్లో ఐఎంఎల్ మరియు బీర్ విక్రయం మరియు తత్సమాన కాలం (2018) తో పోలిస్తే వృద్ధి క్రింది విధంగా ఉంది.

నెల	ఐఎంఎల్ (లక్ష కేసులు)		వృద్ధి (శాతం)	బీర్ (లక్ష కేసులు)		వృద్ధి (శాతం)
	2018	2019		2018	2019	
అక్టోబర్	32.28	24.54	-24.00	23.86	10.76	-54.90
నవంబర్	29.60	22.31	-24.62	17.80	08.14	-54.26
మొత్తం	61.90	46.85	-24.30	41.66	18.89	-54.60

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా మద్యం (-24.30 శాతం) మరియు బీర్ (-54.60 శాతం) వినియోగం గణనీయంగా తగ్గింది.

ఎంఆర్‌పి మరియు బెల్ట్ షాపులకు సరఫరా వంటి దుకాణాల్లోని ఉల్లంఘనలకు కఠినమైన నియంత్రణలో ఉంది. ఉల్లంఘనలకు పాల్పడ్డవారిపై కఠిన చర్యలను తీసుకోవడమయింది.

బార్ విధానం :

పట్టణ స్థానిక సంస్థలలో ప్రస్తుతమున్న బార్ల సంఖ్యను 40 శాతం తగ్గించడం ద్వారా బార్ల సంఖ్యను తగ్గించడమయింది.

బార్ల లైసెన్సుల మంజూరు లాటరీ ద్వారా జరుగుతున్నది, మరియు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా ఆహ్వానించడమయింది. ఎంపిక ప్రక్రియలో పాల్గొనడానికి నాన్-రీఫండబుల్ దరఖాస్తు రుసుమును రూ.10 లక్షలుగా నిర్ధారించడమయింది. లైసెన్సు కాలం 01-01-2020 నుండి 31-12-2021 వరకు 2 సంవత్సరాలుగా ఉంది.

బార్ల విషయంలో లైసెన్సు రుసుము మరియు నాన్ రీఫండబుల్ రిజిస్ట్రేషను ఛార్జీలు సుమారు 100 శాతం పెంచడమయింది. 3 నక్షత్రాలు మరియు ఆ పై హోటళ్లు మరియు మైక్రో బ్రేవరీల విషయంలో సంవత్సరానికి రూ.1.5 కోట్లుగా నిర్ధారించడమయింది. వ్యాపార గంటలను ఉదయం 11:00 గంటలు నుండి రాత్రి 10:00 గంటలకు తగ్గించడమయింది. మద్యం వినియోగాన్ని తగ్గించడానికి పెంచిన అదనపు రిటైల్ అబ్కారీ పన్ను (ఎఆర్ఇటి)ను విధించడం ద్వారా బార్లలో విక్రయించే మద్యం / బీరు ధరలను పెంచడమయింది.

కఠినమైన శిక్షలను ప్రతిపాదించడమయింది :

మారిన పరిస్థితుల దృష్ట్యా అక్రమ బట్టీ, సుంకం చెల్లించని మద్యం సరఫరా నకిలీ మద్యం, అనధికారికంగా మద్యాన్ని విక్రయించడం మొదలైనటువంటి నేరాలు పెరిగే అవకాశమున్నందున 1968, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టం మరియు 1995, ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ చట్టాలకు తగిన సవరణలు చేయడం ద్వారా కఠినమైన శిక్షలను ప్రతిపాదించడమయింది.

మద్యం అక్రమ వ్యాపారం మరియు రవాణా నేరాల విషయంలో నేరస్తులపై క్రిమినల్ కేసులను నమోదు చేయడమవుతుంది. ఈ నేరాలు బెయిల్ ఇవ్వడానికి వీలులేనివి. కనీస జైలు శిక్ష 6 నెలలు. మొదటి నేరానికి 2 లక్షల రూపాయలకు తగ్గకుండా, మరియు రెండవ నేరానికి 5 లక్షల రూపాయలకు తగ్గకుండా జరిమానా ఉంటుంది. బార్ లైసెన్సుదారులు చేసిన నేరాల విషయంలో మొదటి నేరానికి హెచ్చరికతోపాటు లైసెన్సు రుసుముకు రెండు రెట్లు సమాన మొత్తం జరిమానా విధించడమవుతుంది. రెండవ నేరానికి లైసెన్సును రద్దు చేయడమవుతుంది.

అమలు విధానాన్ని పటిష్టపరచడం :

రాష్ట్రంలోనికి మద్యం తరలింపును అడ్డుకునేందుకు మరియు అక్రమ డిస్టిలేషన్లు, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ చలామణి, కల్తీ మద్యం, అనధీకృత మద్యం అమ్మకాలు మున్నగు వాటిని నియంత్రించేందుకు మద్యం మరియు ఇసుక విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంటు బాధ్యతను అదనపు పోలీసు డైరెక్టరు జనరల్ స్థాయి అధికారికి అప్పగించడమయింది.

అంతరాష్ట్ర సరిహద్దుల వెంబడి ఎన్‌ఫోర్స్‌మెంటును కట్టుదిట్టం చేసేందుకు సరిహద్దు చెక్ పోస్టులను మరియు సరిహద్దు మొబైల్ పార్టీలను పటిష్టపరచడమవుతుంది.

మద్యం సేవించడం వల్ల కలిగే చెడు ఫలితాల గురించి సాధారణ ప్రజలలో అవగాహన కల్పించేందుకు మద్య విమోచన ప్రచార కమిటీని ఏర్పాటు చేయడమయింది. ఈ విషయంలో ముమ్మర ప్రచారాన్ని చేపట్టడం జరుగుతుంది. మద్యానికి అలవాటుపడిన వారిని మద్యానికి దూరం చేసేందుకు ప్రతి జిల్లాలో డి-అడిక్షన్ క్యాంపులను ఏర్పాటు చేయడమవుతుంది. బెల్ట్ షాపులు, అక్రమ డిస్టిలేషను, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ మున్నగువాటి బెడదను నిర్మూలించేందుకు గ్రామ సచివాలయ ఫంక్షనల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, మహిళా శిశు సంక్షేమ అసిస్టెంట్లు సేవలను ఉపయోగించుకోవడమవుతుంది. ఈ అంశాన్ని వారి సమగ్ర జాబ్ చార్టులలో చేర్చడమైనది.

2019 సంవత్సరపు గత 6 నెలల్లో (4617) అనధీకృత మద్యం అమ్మకాల కేసులు (1074) నాన్-డ్యూటీ పెయిడ్ లిక్కర్, (7940) అక్రమ డిస్టిలేషను మరియు 115 గంజా కేసులు నమోదు చేసి (11,120) మందిని అరెస్టు చేయడమయింది.

మద్య నిషేధాన్ని దశలవారీగా అమలు చేసే, ఈ ప్రభుత్వ విధానం వల్ల కుటుంబాలు ముఖ్యంగా అల్పాదాయ వర్గాలవారు ఆల్కహాలు సేవించి ఆర్థికంగా పతనమవడాన్ని నిరోధించవచ్చును. వారి జీవన ప్రమాణ స్థాయిలను మెరుగుపరచవచ్చును.

ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆరోగ్యం, సామాజిక మరియు ఆర్థిక పరిణామాలను మెరుగుపరచడానికి మరియు సక్రమంగా వ్యాధులను నిర్మూలించడానికి మద్యము సంబంధిత హానికరమైన వాడకాన్ని తగ్గించడానికి చరిత్రాత్మకమైన చర్యలు తీసుకోవడం, 28.09.2018 తేదీన safe door అనే మ్యాగ్‌జైన్ ద్వారా ప్రభుత్వానికి పరోక్షంగా మద్దతు ఇవ్వడం జరిగింది.

మ.2.20

ఆల్కహాల్ వినియోగం తగ్గించడానికి ఆల్కహాల్‌పై పన్నులు పెంచడం, ధరలు పెంచడంవల్ల లభ్యతమైన అత్యంత ప్రభావితమైన ఆల్కహాల్ నియంత్రణ చర్యలలో ఒకటని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. అమెరికాలోని కేంబ్రిడ్జిలో సుమారు 14,000 మంది స్కాలర్స్‌తో విధానాలను మెరుగుపరచడానికి స్కాలర్స్‌కు స్ట్రాటజీ నెట్‌వర్క్ 2012లో ఆల్కహాల్‌పై పన్ను పెంపు ద్వారా మద్యపానాన్ని ప్రోత్సహించడంలో స్వీయ నియంత్రణ పాటిస్తుందని, జీవనప్రమాణాలను

మెరుగుపరుస్తుందని చెప్పారు. ఇతర కొనుగోలు శక్తిని పెంపొందించుకోవడంలో భద్రతను మెరుగుపరుస్తుందని పేర్కొంది. కాలిఫోర్నియా పసిఫిక్ స్టాన్స్ కూడా 112 అధ్యయనాలను చేసి తద్వారా 2009లో ప్రచురించిన ఎడిక్షన్ అనే జర్నల్‌లో ఆల్కహాల్‌పై పన్నులు పెంచడం, ధరలను పెంచడంవలన మద్యం వినియోగం తగ్గుతుందని పేర్కొంది. ఇపుడు ప్రధాన ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడుగారు కూడా సభలో లేరు. ప్రొహిబిషన్, సబ్సిడీ బియ్యంతో అభివృద్ధి అసాధ్యమని 27.2.1997లో అప్పటి ముఖ్యమంత్రిగారు సాక్షాత్తు సభలోనే ప్రకటించారు. తెలుగుదేశం ప్రభుత్వం కేవలం మద్యం అమ్మి తద్వారా వచ్చే ఆదాయంతో ప్రభుత్వాన్ని పాలించాలనే కార్యక్రమం తప్ప మద్యాన్ని దశలవారీగా కాకుండా పూర్తిగా నిషేధించే కార్యక్రమం ఏరోజూ పెట్టలేదు. వారు ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నారా, లేదా మద్యపాన నిషేధం చేయకూడదనేందుకు మద్దతు తెలుపుతున్నారా అనే విషయం రాష్ట్రంలోని మహిళలకు వారు చెప్పాలని కోరుతూ చర్చను ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి(SRI BHUMANA KARUNAKAR REDDY)ః అధ్యక్షా, ఎక్సైజ్ శాఖామాత్యులు నారాయణస్వామిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లులను నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. విత్తశుద్ధికి, చిత్తశుద్ధికి ఉన్న తేడా ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారి నేతృత్వంలో ప్రవేశపెట్టిన ఈ బిల్లులద్వారా చాలా స్పష్టంగా అవగతమవుతున్నది. మద్యం ఒక సామాజిక రుగ్మత కాబట్టి ఈ సామాజిక రుగ్మతను ఆదాయవనరుగా చేయకూడదు, మద్యం ద్వారా వచ్చే సొమ్ముతో ప్రభుత్వం ప్రజాసంక్షేమ కార్యక్రమాలను చేయడానికి వీలులేదని అన్న మహత్తరమైన ఆలోచనతో జగన్మోహన్‌రెడ్డిగారు తన పాదయాత్ర సందర్భంలోనూ, తను రాజకీయాలలోకి వచ్చిన తరవాత నిరంతరం ప్రజల మధ్య తిరుగుతున్న సమయంలో సామాజిక సమస్యగా మారిన మద్యాన్ని నిర్మూలించకపోతే ఈ రుగ్మత నుంచి సమాజాన్ని బయట పడవేయకపోతే ఆంధ్రరాష్ట్రంలోని మహిళల ఆక్రందనల్ని ఆపలేమని, మహిళల బాధాకరమైన ఆక్రందనల్ని చూసిన తరవాత మద్యాన్ని నిషేధించాలన్న మహిళల గొంతుకలకు తను చేదోడుగా నిలిచి మద్యాన్ని నిషేధించాలని ఎవ్వరూ కూడా తన పాదయాత్ర సందర్భంలోనూ గానీ మరే ఇతర సందర్భంలో గానీ డిమాండ్ చేయకపోయినా మద్య నిషేధాన్ని ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని దానిని నియంత్రిస్తూ మద్యనిషేధంవైపు దూసుకువెళ్తున్న ముఖ్యమంత్రిగారి ఆశయానికి చేదోడుగా ఈరోజు తీసుకొచ్చిన బిల్లులను ఉపకరణాలుగా యావత్ ఆంధ్రదేశం జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకొన్న ఈ నిర్ణయానికి మనస్ఫూర్తిగా అక్కున చేర్చుకొని ఆహ్వానిస్తున్నది.

ప్రపంచంలో మనుషులను చంపుటలో, హత్యానేరం చేయించుటలో మద్యాన్ని మించినదీ ఏదీ లేదు. ప్రపంచంలో ఇంతవరకు జరిగిన యుద్ధాలలో చనిపోయినవారి కంటె మద్యంద్వారా చంపబడినవారి సంఖ్య చాలా ఎక్కువ. మనుషులను పశువులుగా మార్చి కోట్లాది కుటుంబాల సౌఖ్యాన్ని రూపుమాపి కష్టాలను అనుభవించేట్లు చేసిన మహమ్మారి మద్యం. కోట్ల కొలది మందిని అధోజగతికి తీసుకొనిపోయే దారులు వేసి మనుషులను బలహీనులుగా చేసి ఆ బలహీనులను అంతమొందించే రాకాసి మద్యం. మద్యం ఇంతవరకు కోట్లాదిమంది బతుకులను బుగ్గి చేసింది. ఇలాగే కొనసాగితే

జీవితాలను సర్వనాశనం చేస్తుంది. ఆంధ్ర రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారించినది గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు. నెల్లూరు జిల్లా దూబగుంట గ్రామంలో 1991-92లో శ్రీమతి రోశమ్మ అనే మహిళ రాష్ట్రంలో మద్యం నిషేధించాల్సిన అవసరముందని నినదించగా ఆ నినాదం రణనినాదంగా మారి ఆరోజు పెద్దలు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి లాంటి మహానుభావుల నాయకత్వంలో మద్య విమోచన సమితి అన్న సంస్థద్వారా అనేక వీరోచిత ఉద్యమాలు చేసింది. తద్వారా ఆనాటి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఎన్టీ రామారావుగారు 1994 ఎన్నికలలో తాము అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్యనిషేధం పాటిస్తామని అక్టోబర్ రెండో తేదీన బహిరంగంగా ప్రకటించారు. ఆయన 1994లో అధికారంలోకి వచ్చిన తరవాత మద్యనిషేధం వలన ఎటువంటి ప్రయోజనం కలగడం లేదని, మద్యం నిషేధించడంవలన ప్రభుత్వానికి ఎటువంటి ప్రయోజనం కలగడంలేదని అప్పుడు ఆర్థికశాఖ మంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుగారు ఆనాడు తన తొత్తుల చేత, తనకు అనుకూలమైన ప్రసారమాధ్యమాల చేత ప్రచారం చేయించి ఎన్టీ రామారావుగారిని పదవినుంచి దించివేసిన తరవాత మద్య నిషేధం వలన ప్రభుత్వానికి నష్టం తప్ప లాభం లేదని తనకు కావలసిన పత్రికలద్వారా, ప్రసారమాధ్యమాల ద్వారా విపరీతంగా విషప్రచారం చేయించారు.

సంపూర్ణ మద్యనిషేధం ఉన్న రాష్ట్రంలో అంచెలంచెలుగా సంపూర్ణ మద్య నిషేధం ఎత్తివేసి ఈ రాష్ట్రంలోని చిన్నపిల్లలను కూడా మద్యానికి బానిసలను చేసిన విష సంస్కృతిని ప్రవేశపెట్టిన వ్యక్తి చంద్రబాబు నాయుడుగారే. ఇది చాలా దుర్మార్గమైన విషయం. ప్రపంచవ్యాప్తంగా మద్యం వలన సమాజం అనేకరకాలుగా పాడైపోతున్నది. అనంతపురం జిల్లాకు చెందిన స్వాతంత్ర్య పోరాట యోధుడు పప్పూరి రామాచార్యులు దేశంలో సంపూర్ణ మద్య నిషేధం పాటించాలని నిరాహారదీక్ష చేస్తే ఆ నినాదాన్ని మహాత్మా గాంధీగారు ఎత్తుకొని ఈ దేశంలో మద్యాన్ని నిషేధించాల్సిన అవసరాన్ని స్వాతంత్ర్య పోరాటంలో ఒక భాగం చేశారు. కానీ ఆ ఆలోచనను తుంగలో తొక్కి, చంద్రబాబు నాయుడుగారు తన రాజకీయ, ఆర్థిక, వ్యక్తిగత అవసరాలకోసం ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరినీ మద్యానికి బానిసలుగా చేసి సాధనాలుగా వాడుకున్నారు.

మ.2.30

అధ్యక్షా, మనందరికీ తెలుసు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రారంభమైన 1996 పార్లమెంటు ఎన్నికల నుంచి ప్రజలకు క్వార్టర్ బాటిళ్లను సరఫరా చేసే కార్యక్రమం ప్రారంభమైంది. చిన్న పిల్లలకు, స్కూల్‌లో చదువుకునే విద్యార్థులకు కూడా మద్యం బాటిళ్లను ఇచ్చే సంస్కృతి ప్రారంభమైంది. మద్యం ఎంత కీడు చేస్తుందో మానవాళి మనుగడకు ఎంత వినాశనకారో తెలిసి కూడా అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసమని తను ప్రజలకు రూ.3/- ముష్టి వేసి రూ.30/-ల ఆదాయాన్ని ఒక్కొక్క క్వార్టర్ బాటిల్‌మీద సంపాదించే కార్యక్రమం ప్రభుత్వం ద్వారా చేసిన ఘనత

చంద్రబాబు నాయుడు గారిది. తద్వారా ఆంధ్రరాష్ట్రంలో వేలాది మంది మహిళలు విధవలుగా మారే పరిస్థితి దాపురించింది. లక్షలాది మందిని చంద్రబాబునాయుడు గారు తాగుబోతులుగా మార్చారు.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి మద్యపాన కార్యక్రమాల వలన 25 నుంచి 40 సంవత్సరాల మధ్యన యువకులు మద్యానికి బానిసై లివర్‌లు చెడిపోయి పూర్తిగా అనారోగ్యం బారినపడి మనుషులు సమాజానికి ఉపయోగపడకపోగా సమాజానికి భారమై, తమ ఇంట్లోవాళ్లకు భారమై ఏ ఒక్కడూ కూడా ఎటువంటి శ్రమ చేయకుండా చివరకు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సులోనే తమ ప్రాణాలను బలిపెట్టుకున్నారు. చంద్రబాబు నాయుడు గారు ఇప్పుడు సభలో లేరు. పాద్దున వారి శాసనసభ్యులు మద్యనిషేధానికి సంబంధించి జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెడుతున్న విధానాలకు మద్యం షాపులకు సంబంధించిన అంగళ్లల్లో అద్దెలు ఎక్కువ, బెల్టుషాపులు నడుపుతున్నారు అనే మాటలు మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రంలో ఒక్క బెల్టుషాపు కూడా లేకుండా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారిది. జగన్మోహన్ రెడ్డి గారికి చిత్తశుద్ధి ఉంది, చేయాలన్న తపన ఉంది. తను చేసే కార్యక్రమానికి ప్రచారం చేసుకోవాలన్న ఆలోచన కాకుండా తను చేసే కార్యక్రమం కింది స్థాయి సామాన్యుడికి కూడా వెళ్లి తద్వారా వాళ్ల జీవితాలలో వెలుగులు, ఆనందం నిండాలన్న మహత్తరమైన ఆశయం ఉంది. అధికారం కోసమనే ఆశ కాదు. మద్యం ద్వారా వచ్చే కోట్ల రూపాయల ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు చేసి మళ్లీ ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలన్న ఆశ కాదు. ఈ రాష్ట్రంలో ఉన్న యువకుల జీవితాలు బాగుపడాలని, ఈ రాష్ట్రంలోని యువకులు కూడా తమ నెత్తురు, కండ, నరాలు సమాజ హితం కోసం, సామాజిక బాగు కోసం పనిచేయాలే తప్ప ఆ కుటుంబాలకు భారంగా ఆ తల్లికి, చెల్లికి, భార్యకు ప్రాణసంకటంగా ఉండకూడదు అన్న ఆశయం ఈరోజున మద్యాన్ని నిషేధించడానికి తీసుకుని పోయేవిధం ఈ చట్టాలల్లో దాగి ఉంది. చంద్రబాబు నాయుడు గారి కాలంలో ఎవరు అవుననుకున్నా, కాదనుకున్నా సమాజమంతా అంగీకరించిన విషయం మేము ఏ ఇంటికి వెళ్లినా వెంటనే మా ఇంటిలో ఈ మద్యాన్ని రాకుండా చేయండి. మా భర్త, మా పిల్లలు మద్యానికి బానిసలైపోయారు, మద్యం విచ్చలవిడిగా దొరుకుతోంది. ఎక్కడ చూసినా వీధికొక బార్, ఇంటికొక బీరు అన్నటు వంటిది చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ నినాదంగా మారింది. తద్వారా లక్షలాది మంది యువకుల జీవితాలు బుగ్గయ్యాయి, ఆరోగ్యాలు గుల్లయ్యాయి. రాక్షస విధానాల వలన చంద్రబాబు నాయుడు గారు ఆదాయవనరుగా భావించి మద్యాన్ని విచ్చలవిడిగా పారించడం కారణంగా ఆంధ్ర రాష్ట్ర యువత జీవితాలు, సగటు ఆయుఃప్రమాణాలు పూర్తిగా మాయమయ్యాయి. సమాజానికి యువకుల అవసరాన్ని గుర్తించి యువకులు లేకపోతే సమాజ అభ్యుదయం కుదరదు అన్న ఆలోచన చేసిన వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి గారు మద్యం ద్వారా ఎంత ఆదాయం వచ్చినా సరే ఈ రాకాసిని పారద్రోలాలి, ఈ రాక్షసిని ఆంధ్ర రాష్ట్ర గడప నుంచి వెళ్లగొట్టాలన్న ఆలోచనతోనే అంచెలంచెలుగా మద్యాన్ని నిషేధించే కార్యక్రమాలకు రూపకల్పన చేసి ఈరోజున ఈ చట్టాన్ని తీసుకుని వస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి అనే ఒక మహిమాన్వితుడు, క్రాంతికారుడు అద్భుతమైన ఈ చట్టాలను తీసుకుని రావడం ద్వారా పుస్తెలు

తెగుతున్న మహిళల జీవితాల్లో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, సౌభాగ్యాన్ని, వెలుగును ప్రసాదించేలా చేసే కార్యక్రమమే ఈ మద్య నియంత్రణ చట్టము. యువకుల ఆరోగ్యాన్ని కాపాడాలి, మహిళల సౌభాగ్యాన్ని నెలకొల్పాలి. ఈ ప్రక్రియలో భాగంగానే చేయగలమనే ఆలోచన చేశారు కాబట్టే మన ముఖ్యమంత్రి గారు మద్య నియంత్రణ చట్టాన్ని తీసుకుని వచ్చారు. మద్య నిషేధం సాధ్యం కాదు అన్న విషయం పూర్తిగా వాస్తవ దూరం.

అధ్యక్షా, గుజరాత్ రాష్ట్రంలో 1958వ సంవత్సరం నుంచి చాలా అద్భుతంగా మద్య నిషేధం జరుగుతోంది. పదేళ్ల క్రితం ఇదే రోజున ఏ రకంగానైతే మద్య నిషేధానికి సంబంధించి తూట్లు పొడిచే వ్యక్తుల పట్ల ఏ రకమైన కఠిన చర్యలు జగన్మోహన్ రెడ్డి గారు తీసుకుని వస్తున్నారో గుజరాత్ రాష్ట్రంలో కూడా అటువంటి కఠినమైన నియమ నిబంధనలను అమలు చేసున్నారు. ఆ రాష్ట్రంలో సాధ్యమైతే ఈ రాష్ట్రంలో సాధ్యం కాదా? ఈ రాష్ట్రంలో విప్లవ ఆలోచనలు చేసే, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడే ఒక స్ట్రాంగ్ లీడర్, ఒక సంఘటితమైన ఆలోచనలు కలిగిన వ్యక్తి ఎవరికి కూడా బెదరకుండా, చెదరకుండా ఉక్కు సంకల్పంతో దృఢ నిశ్చయంతో ఒళ్లంతా గుండె కలిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మద్య నిషేధాన్ని తూట్లు పొడిచే వ్యక్తుల యొక్క గుండెల్లో ఇనుప గునపమై గుచ్చుకుంటారు. కచ్చితంగా ఆంధ్ర రాష్ట్రంలో మద్య నియంత్రణ జరిగి తీరుతుంది, మద్య నిషేధం వైపు వెళుతుంది. మద్య నియంత్రణను మనస్ఫూర్తిగా ఆహ్వానించవలసిన సమయం ఇది. ఇంత మంచి చట్టాన్ని చేసిన మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచనను, ఆశయాన్ని మనస్ఫూర్తిగా సమర్థిస్తూ, ఈ బిల్లును మనస్ఫూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి విడదల రజని(SMT. VIDADALA RAJINI)(చిలకలూరిపేట)ః ధన్యవాదాలు అధ్యక్షా. ఇప్పుడు తీసుకువస్తున్న బిల్లు ద్వారా ఉల్లంఘిస్తే వాళ్లపై కఠినమైన చర్యలు తప్పకుండా తీసుకోవాలి. ఈ బిల్లును తీసుకు వస్తున్నందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను, స్వాగతిస్తున్నాను. ఎందుకంటే గాంధీ మహాత్ముడు అంతటి వాడే మద్యపాన విషయంలో అప్పట్లోనే చాలా కఠినంగా స్పందించారు.

మ.2.40

అధ్యక్షా, ఒక గంటసేపు నేను భారతదేశ నియంతనైతే ఎలాంటి పరిహారం ఇవ్వకుండా దేశంలోని అన్ని మద్యం దుకాణాలను మూసివేయిస్తానని గాంధీజీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ మాట్లాడారు. అంత తీవ్రంగా వ్యతిరేకించడానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. రీసెంట్ రిపోర్టులు, సర్వేలను తీసుకుంటే ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక నివేదికను విడుదల చేసింది. అందులో ఏముందంటే అతి మద్యపానం వల్ల చనిపోయే వారిలో 28 శాతం మంది దెబ్బలు తగలడం వల్ల చనిపోతున్నారు. మందు బాబులు మద్యం మత్తులో ఇతరులతో తగాదా పడటం, రోడ్డు ప్రమాదాలు, తమను తాము

గాయపరచుకోవడం వంటివే వారి మరణాలకు కారణం. నిండు ప్రాణం పోతుంటే మనం ఎలా ఊహించుకోగలుగుతాము. అందుకే మద్యం ఎక్కువగా త్రాగడం వలన 2016లో ప్రపంచ వ్యాప్తంగా 30 లక్షల మంది చనిపోయారని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచంలో ప్రతి 20 మరణాల్లో ఒకటి మద్యపానం వల్ల సంభవిస్తుంది. అంటే Out of 20deaths, one death is considered to be due to consumption of alcohol. The Lancet ఆరోగ్య పత్రిక ఈ మధ్య కాలంలో ఒక అధ్యయనం వెలువడింది. రోజూ స్వల్ప స్థాయి నుంచి ఒక మోస్తరు స్థాయి వరకు మద్యం త్రాగితే రక్తపోటు పెరుగుతుందని, గుండెపోటు ముప్పు తప్పదని ఈ పత్రిక మనకు తెలియజేస్తుంది. బ్రిటన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, చైనాలో పెంటిన్ విశ్వవిద్యాలయం, చైనీస్ వైద్య శాస్త్రాల ఎకాడమీ పరిశోధకులు సంయుక్తంగా ఇటీవల ఒక సర్వేని నిర్వహించగా రోజుకు ఒకటి రెండు పెగ్గులు త్రాగితే గుండెపోటు ముప్పు పది నుండి పదిహేను శాతానికి పెరుగుతుందని చెప్పారు. రోజుకు నాలుగు పెగ్గులు త్రాగితే గుండెపోటు ముప్పు 35 శాతం పెరుగుతుందని తెలియజేస్తున్నారు. రగ్గర్స్ యూనివర్సిటీ సైంటిస్టులు అతిగా మద్యం త్రాగే వ్యక్తుల పై ఒక పరిశోధనను నిర్వహించింది. మందు బాబులు జన్యువుల్లోనూ ప్రమాదకరమైన మార్పులు వస్తున్నాయని తేల్చారు. ఆంధ్రప్రదేశ్‌లో మన ప్రజలకు ఉన్న ఇబ్బందుల గురించి చెబుతాను. All India Institute of Medical Sciences ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ కూడా ఈ మధ్య ఒక అధ్యయనం చేయించింది. దానిప్రకారం దేశంలో దాదాపు 16 కోట్ల మందికి మద్యం అలవాట్లు ఉన్నట్లు తెలిసింది. అందులో 3 కోట్ల మంది మద్యానికి బానిసలయ్యారు. వీరిలో ఏకంగా 6 శాతం మంది ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం మనమంతా ఆలోచించాల్సిన విషయం. మన రాష్ట్రానికి సంబంధించి ఇది మనకు నిజంగా దుర్వార్తేనని చెబుతున్నాను. దేశంలో మద్యం త్రాగే వారిని పరిగణనలోకి తీసుకుంటే తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ మద్యం త్రాగుతున్నారని Indian Institute of Public Health కూడా తెలియజేసింది.

మద్యం వినియోగంలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నెంబర్ ఒన్‌గా ఉండేదని ఇటీవల పేర్కొన్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఏపీలో మద్యం త్రాగే వ్యక్తి సగటున ఏడాదికి 34.5 లీటర్ల ఆల్కహాల్ త్రాగుతున్నట్లు తేలింది. ఇది మనమంతా ఆందోళన చెందాల్సిన విషయం. That is why punishments and penalties should be laid strong to control and minimize the after affects of alcohol consumption అని తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల చాలా ఉద్యమాలను చూశాము. 2017 డిసెంబర్‌లో పశ్చిమ గోదావరి జిల్లా నిడమర్రుకు చెందిన 55 ఏళ్ల వరలక్ష్మి మరో 25 మంది మహిళలు తమ ఊళ్లో మద్యం దుకాణాలుగానీ బెల్టు దుకాణాలుకానీ నిర్వహించడానికి వీల్లేదంటూ ఆందోళనకు దిగారు. అయితే అప్పటి టీడీపీ ప్రభుత్వం దీనిని చెవికి ఎక్కించుకోలేదు. గత్యంతరం లేక ఆ ఊళ్లోని చేపల చెరువులో ఆ మహిళలు దూకారు. ఇవాళ ఆ గ్రామం చుట్టూ మద్యం దుకాణం అనేది లేదు. ఈ గ్రామంలో మహిళలు అప్పట్లో 16 రోజుల పాటు నిరసనలు తెలిపారు. దాదాపు 400 మంది మహిళలు పాల్గొన్నారు. ఇదే జిల్లాకు చెందిన చివటం

గ్రామంలోనూ అచ్చాయమ్మ, ఆ గ్రామ ప్రజలు 2019లో చేపట్టిన ఉద్యమం కారణంగా దాదాపు 10 బెల్టు దుకాణాలు మూతపడ్డాయి. చంద్రబాబు నాయుడి గారి హయాంలో మద్యం గురించి మాట్లాడాలంటే నాకు ఒక పాట గుర్తొస్తుంది. గోరటి వెంకన్న గారు పాడిన పాట అది. పల్లె కన్నీరు పెడుతుందో.. అన్నారు. ఎందుకు ఈ పాటను ఇప్పుడు గుర్తు చేస్తున్నానంటే, చంద్రబాబు నాయుడుగారి పరిపాలనలో మద్యం బారిన పడిన, ప్రతి కుటుంబంలో ఎంత కన్నీరు గోడుందో మాకు తెలుసు. మన రాష్ట్రంలో అసలు మద్యం పాపం మొత్తం నాటి ముఖ్యమంత్రి, నేటి ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిదే.

ఎందుకంటే 1994 ఎన్నికల్లో సంపూర్ణ మద్యపాన నిషేధం హామీతో టీడీపీ విజయం సాధించింది. అప్పట్లో మహిళలు చేసిన పోరాటం ఫలితంగా ఎన్‌టిఆర్‌గారు ఆ హామీనిచ్చారు. ఎన్నికల్లో గెలిచిన ఎన్‌టి రామారావుగారు తొలి సంతకం మద్యపానం నిషేధం మీద చేశారు. అయితే ఆయన్ను గద్దె దింపి దొడ్డిదారిలో ముఖ్యమంత్రి పీఠాన్ని దగ్గించుకున్న చంద్రబాబు నాయుడు గారు మద్యంపై ఉన్న నిషేధాన్ని ఎత్తేసి మహిళల ముఖాల్లో సంతోషం లేకుండా ఎలా చేశారో మనందరం చూశాము. మన రాష్ట్రంలో టీడీపీ హయాంలో జరిగిన అత్యాచార కేసుల్లో 90 శాతం నిందితులు మద్యం మత్తులో ఉన్నారని పోలీసుశాఖ చెబుతోందంటే, అప్పట్లో మద్యం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇష్టం వచ్చిన ధరలకు మద్యాన్ని షాపుల వాళ్లు అమ్ముతూ టీడీపీ ప్రభుత్వం కళ్లులేని కబోదుల్లా వ్యవహరించడం మనమందరం చూశాము. అర్ధరాత్రి దాటిన తర్వాత మద్యం విక్రయాలు కొనసాగుతున్నా పట్టించుకునే దిక్కులేరు. అప్పట్లో నాయకులు, అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ ప్రజల్ని రేయింబవళ్లు మద్యం మత్తులో ఉంచారు. టీడీపీ ప్రభుత్వంలో మంచినీళ్లు దొరకవుగానీ మద్యం మాత్రం ఏరులైపారుతుందని గ్రామాల్లో ఒక నానుడి ఉండేది. నిజమే ఎందుకంటే చాలావరకు "ఆరోగ్యానికి సారా హానికరమైతే ఆంధ్రప్రదేశ్‌కు నారా" హానికరం. అందుకని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరు ఆ నారా వద్దు, ఆ సారా మాకొద్దని గత ఎన్నకల్లో వాళ్లకు తగిన తీర్పునిచ్చారు.

ఇప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత వారి ఆలోచనలు ఎలా ఉన్నాయో చూద్దాం. మద్యం వల్ల కుటుంబాలు ఆర్థికంగా ఎంత చితికిపోయి ఉన్నాయనేది మనమంతా చూస్తున్నాం. ఎందుకంటే వారి పాదయాత్రలో ఈ దుస్థితిని ఆయన కళ్లారా చూశారు. మద్యపానం వల్ల ఎంత నష్టం జరుగుతుందో ఆయనకు తెలుసు. ఒక డాక్టర్‌కి కొడుకుగా మద్యపానం వల్ల మహిళలు ఎన్ని ఇబ్బందులను ఎదుర్కొంటారో ఆయనకు బాగా తెలుసు. ఒక కొడుకుగా, ఒక భార్యకు భర్తగా, ఒక అన్నగా, ఒక తండ్రిగా అన్ని అనుబంధాలు ఆయన చుట్టూ ఉన్నాయి. కాబట్టి మద్యపానం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంత ఆందోళనకరమైన పరిస్థితిలో ఉందో మన ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు. ఎందుకంటే ఆయన నిరంతరం మన రాష్ట్ర సంక్షేమం

గురించి పరితపించే వ్యక్తి కాబట్టి. మన ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్య విధానం ఎంతో విజయవంతమైయ్యింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం షాపుల నిర్వహణ, ప్రభుత్వ దుకాణాల ద్వారానే మద్యం విక్రయం, పర్మిట్ రూమ్‌లు మరియు లూజ్ సేల్స్ నిషేధం, ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరకు మద్యం అమ్మితే కఠిన చర్యలు, ఒక వ్యక్తికి గరిష్టంగా మూడు బాటిళ్ల విక్రయం, ఏదైనా ఒక వ్యక్తి దగ్గర మూడు బాటిళ్ల కంటే ఎక్కువ మద్యం దొరికితే కేసులు నమోదు చేయడం వంటి కఠిన నిబంధనలను ప్రభుత్వం అమలుచేయడం ఇప్పుడు రాష్ట్రంలోని మందు బాబులకు శాపంగా మారింది. ఇప్పుడు మన రాష్ట్రంలో ఎక్కడా బెల్టు షాపులు లేవు. కేవలం ఆరు నెలల కాలంలోనే మద్యం విషయంలో మన రాష్ట్రం సాధించిన గొప్ప విజయం ఇది. గ్రామంలో మద్యం మహమ్మారిని తరిమేందుకు గ్రామ, వార్డు సచివాలయాలలో 14,944 మహిళా కానిస్టేబుళ్లను మన ప్రభుత్వం నియమించడం ఎంతో హర్షించదగిన విషయం. మద్యపాన నిషేధంపై మనం వేస్తున్న అడుగులకు ఎన్ని సత్ఫలితాలు ఉన్నాయో చెబుతాను. గత ఏడాది నవంబర్‌లో 29 లక్షల 62 వేల కేసులను విక్రయించగా, ఈ ఏడాది నవంబర్‌లో 22 లక్షల 31 వేల కేసుల మద్యాన్ని మాత్రమే అమ్మడం జరిగింది. అంటే 24 శాతం మద్యం అమ్మకాలు తగ్గాయి. బీర్ల అమ్మకాల విషయానికొస్తే 2018 నవంబర్‌లో 17 లక్షల 80 వేల కేసులు అమ్ముడుపోగా, ఈ ఏడాది నవంబర్‌లో 8 లక్షల 13 వేల కేసులను మాత్రమే అమ్మబడింది. దీంతో 54 శాతం బీర్ల అమ్మకం తగ్గిపోయింది. అంటే మొత్తంగా చూసుకుంటే వాస్తవానికి 20 శాతం మాత్రమే మనం తగ్గించాము. అందులో ఇంత బెటర్ రిజల్ట్‌ని మనం చూస్తున్నాము. ఇది ఆదర్శం కాదా అని చెబుతున్నాను. మద్యం అమ్మకాల సమయాన్ని ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పరిమితం చేయడం, ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం లేకపోవడం, సమయాన్ని సక్రమంగా పాటించడం, గ్రామ సచివాలయాల నిఘా ఎక్కువగా ఉండటం, బెల్టు షాపులు లేకపోవడం వల్ల మద్యం అమ్మకాలు తగ్గాయి. నూతన మద్య విధానం వల్ల ఆదాయం తగ్గుతుందని అంతా భావించారు. అయితే ఎవరు ఊహించని విధంగా ఆదాయం పెరిగింది.

మ.2.50

గత ఏడాది నవంబర్ మాసాంతానికి వచ్చిన ఆదాయం కంటే ఈ ఏడాది 10 శాతం ఆదాయం పెరిగినట్టుగా అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యపాన నిషేధం నిర్ణయంపై లిక్కర్ ఇండస్ట్రీస్ దిగ్గజాలు కూడా ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. జూలై 2019లో జరిగిన United Spirits Company సర్వేలో జరిగిన చర్చ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ప్రస్తావన వచ్చింది. United Spirit సంస్థ ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలు విషయంలో ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం అడుగులు ముందుకు వేస్తోందని, ఆదాయం తగ్గకుండా నిషేధం కఠినంగా అమలు అయ్యేలా ప్రభుత్వం

వ్యవహరిస్తోందంటూ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చిన విషయాన్ని ఇక్కడ ప్రస్తావించాల్సిన అవసరం ఉందని నేను చెబుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు మహిళా పక్షపాతిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆరు నెలల పరిపాలనలోనే తనదైన శైలిలో ప్రజల నోట మంచి ముఖ్యమంత్రిగా నిలచి మద్యపాన నిషేధం అమలు దిశగా అడుగులు ముందుకువేస్తోన్నందుకు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి మనమంతా మద్ధతుగా నిలవాలి. Now, myself and especially on behalf of all the women of Andhra Pradesh, I welcome and support today's Bill on Excise Amendments. Thanking you for this opportunity.

శ్రీమతి ఆర్.కె.రోజా(SMT.R.K. ROJA) (నగరి): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం దశలవారీ మద్యపాన నిషేధాన్ని అమలు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ ఎక్సైజ్ చట్టం సవరణ బిల్లుపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదములు. మన జాతిపిత మహాత్మాగాంధీ గారు మన దేశం కోసం, మన దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడినప్పుడు ఈ దేశం ఎలా ఉండాలో కొన్ని కలలు కన్నారు. భరతమాత దాస్యశృంఖలాలు తెంచుకొని గ్రామ స్వరాజ్యం రావాలని ఆరోజు స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపించారు. కానీ, ఈరోజు మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చేస్తోన్న ప్రయత్నాలు చూస్తుంటే కచ్చితంగా మహాత్మాగాంధీ గారి కలలు నిజమవుతున్నాయని మాకు అనిపిస్తోంది.

అధ్యక్షా, ఈదేశంలో ప్రతి నాయకుడు, ప్రతి పార్టీ, ప్రతి ప్రభుత్వం గాంధీ గారిని గౌరవిస్తారు. గాంధీ గారి జయంతికి, వర్ధంతికి నివాళులర్పిస్తారు. కానీ, ఆ తరువాత ఆయన ఆశయాల కోసం పట్టించుకోవడంలో మాత్రం ఎవరూ లేరు. కానీ, First time in India, మహాత్మాగాంధీ గారి ఆశయ సాధన కోసం తొలి రోజు నుంచి పనిచేస్తోన్న ఏకైక వ్యక్తి మా ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని గర్వంగా చెబుతున్నాను.

అధ్యక్షా, మహాత్మాగాంధీ గారు గ్రామస్వరాజ్యం రావాలన్నారు. మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు సచివాలయం వ్యవస్థ తీసుకువచ్చి ఈరోజు ప్రజలందరికీ కూడా ప్రభుత్వాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజల కష్టాన్ని వారి వారి గ్రామాల్లోనే తీర్చే విధంగా అన్ని ప్రభుత్వ శాఖల నుంచి కూడా గ్రామ సచివాలయంలో సిబ్బందిని నియామకం చేయడం జరిగింది. అలాగే 14,900 మంది మహిళా పోలీసుల నియామకం కూడా చేపట్టి ప్రభుత్వం ఆడవాళ్ల రక్షణ కోసం మద్యపానాన్ని ఎక్కడికక్కడ అరికట్టడం కోసం ఏ విధంగా అడుగులు వేశారో ఒకసారి గమనించాలి. అలాగే, అర్ధరాత్రి ఆడపిల్ల స్వేచ్ఛగా తిరిగిన రోజు స్వాతంత్ర్యం వచ్చినట్టు అని మహాత్మాగాంధీ గారు అన్నారు. ఈరోజు దిశ చట్టంతో ఆడవాళ్లకు ఆ స్వేచ్ఛ లభించబోతోంది. గ్రామాల్లో మద్యపానం ఉండకూడదని ఆకాంక్షించారు. ఈరోజు అందుకోసం ఆరు నెలల్లోనే జగన్మోహన్ రెడ్డి గారు దశల వారీగా మద్యపాన నిషేధం జరుగుతుందని ఆయన ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఏ విధంగా ముందుకు

నడుస్తున్నారో ఒకసారి మనమందరం కూడా గమనించాలి. అందుకే నేను గర్వంగా చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో బ్రాందీ పాలనకు సమాధి చేసి గాంధీ పాలనను తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని గర్వంగా నేను చెప్పగలను.

అధ్యక్షా, మద్యపాన నిషేధమనేది ఒక పవిత్రమైన యజ్ఞం లాంటిది. ఈ దేశంలో ఎంతో మంది నాయకులు, ఎన్నో రాజకీయ పార్టీలు ఈ మద్యపాన నిషేధం గురించి హామీలు ఇచ్చారు. కానీ, ఓట్ల కోసం కొంత మంది, కోట్ల కోసం కొంత మంది ఆ మద్యపాన నిషేధాన్ని కాగితాలకే పరిమితం చేశారు. కానీ, మాట తప్పని, మడమ తిప్పని రాజశేఖరరెడ్డి గారి రక్తం పంచుకు పుట్టిన బిడ్డ అయిన జగన్మోహన్ రెడ్డి గారు మాత్రం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే దశలవారీగా మద్యపాన నిషేధాన్ని అమలు చేసి చూపించారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఆరు నెలల్లోనే 43 వేల బెల్ట్ షాపులను తొలగించారు, 20 శాతం వైన్ షాపులను తొలగించారు, ఇప్పుడు 40 శాతం బార్లను కూడా తగ్గించారు. రాత్రి 8.00 గంటలకే మద్యం అమ్మకాల సమయాన్ని కుదించారు. అలాగే గతంలో ఉన్న నాలుగు వేలకు పైగా ఉన్న పర్మిట్ రూమ్‌లను తొలగించారు. మహిళలకు ఇచ్చిన మాట కోసం ఇంత కమిట్‌మెంట్‌తో పనిచేసిన ముఖ్యమంత్రిని ఈ దేశంలో ఎక్కడైనా చూశారా అని నేను ప్రతి ఒక్కరిని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు ఇక్కడ ఉన్న మీరు గానీ, ఎమ్మెల్యేలు గానీ, మంత్రులు గానీ అందరం కూడా చరిత్రకారుల గురించి తెలుసుకున్నాం. ఇన్నాళ్లు మనం చరిత్రను విన్నాం, చరిత్రను చదివాం. కానీ మొట్టమొదటిసారిగా జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలో చరిత్రను వ్రాయటం కళ్లారా చూస్తున్నాం. నిజంగా ఈ అసెంబ్లీలో ముఖ్యంగా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో ఒక మహిళా ఎమ్మెల్యే అయినందుకు నేను నిజంగా గర్వపడుతున్నానని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మద్యపాన నిషేధం కోసం ముఖ్యమంత్రి గారు చేస్తోన్న ప్రయత్నాన్ని ఈ రాష్ట్రంలోని ప్రతి మహిళా కూడా అభినందిస్తోంది. ఎందుకు మహిళ అభినందిస్తోందంటే, జగన్మోహన్ రెడ్డి గారు దేశంలో ఎక్కడ లేనటువంటి విధంగా పేదరికాన్ని శాశ్వతంగా రూపుమాపేందుకు కృషి చేస్తున్నారు. ఈరోజు పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చి అమలు చేస్తున్నారు. పేదల కోసం అమ్మఒడి పథకాన్ని తీసుకువచ్చారు. రైతుల కోసం రైతు భరోసా పథకాన్ని తీసుకువచ్చారు. వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. కానీ ఇలాంటి సంక్షేమ పథకాలు ఎన్ని అమలు చేసినా కూడా ఆ ఇంటి యజమాని మద్యానికి బానిసైతే ఆ కుటుంబం ఎప్పటికి కూడా కష్టాల నుంచి బయటపడదు, ఆర్థికంగా ఎదిగే అవకాశం కూడా ఉండదనే ఉద్దేశంతో ఈరోజు మా ముఖ్యమంత్రి గారు దశలవారీగా మద్యపాన నిషేధమనే గొప్ప నిర్ణయానికి శ్రీకారం చుట్టారు.

అధ్యక్షా, ఆదాయం కోల్పోతామని కొందరు, అమలుచేయలేమని కొందరు, పథకాల అమలుకు డబ్బులు ఉండవని కొందరు, మగవాళ్లు ఓట్లు వేయరని మరికొంత మంది రకరకాలుగా ఈ మద్యపాన

నిషేధంపై మాట్లాడారు. కానీ ఇక్కడ ఉన్నది వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు. ప్రభుత్వానికి ఆదాయం కాదు నాకు ముఖ్యం, ఆడవాళ్ల సౌభాగ్యమే నాకు ముఖ్యం అన్న విధంగా ఆయన మద్యపాన నిషేధాన్ని అమలుచేస్తూ సభ ముందు బిల్లులను ప్రవేశపెట్టడమనేది మేమందరం కూడా చాలా అభినందిస్తున్నాం.

అధ్యక్షా, ఈరోజు గత ఐదేళ్ల నారా వారి సారా పాలన నుంచి మా అందరికీ అంటే ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలకు ఎందుకంటే మగవాళ్లు మద్యం సేవించిన కారణంగా జరిగే ప్రమాదాలైనా, మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యలను కొట్టినా, తాగిన మైకంలో ఆడవాళ్లపై అత్యాచారం చేసినా అన్ని రకాలుగా ఆడవాళ్లే బలి అవుతున్నారు కాబట్టి మాలాంటి మహిళలకు ఈరోజున విముక్తి కల్గించినందుకు జగన్మోహన్ రెడ్డి గారికి జన్మజన్మలు కూడా మేం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. మద్యం వల్ల పేదవాళ్ల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. కూలీల కుటుంబాలు కుదేలవుతున్నాయి. రైతుల కష్టం, శ్రామికుల కష్టం మొత్తం బూడిదలో పోసిన పన్నీరు అవుతోంది. ఆకలి చావులు, ఆడవాళ్ల పైన అఘాయిత్యాలు, రోడ్డు ప్రమాదాలు ప్రతి దానికి కారణం మద్యమే. గత ఐదేళ్ల చంద్రబాబు నాయుడు గారి పాలనలో మద్యం పాలసీతో కొన్ని లక్షల మంది మహిళల కుటుంబాలు అన్యాయమైపోయాయని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయితే ఎలాగూ వర్షాలు పడవు, చంద్రబాబు నాయుడు, కరవు కవల పిల్లలు. అందుకే, గత ఐదేళ్ల కాలంలో కృష్ణా నదిలో ఏనాడూ వరద నీరు ప్రవహించ లేదు. కానీ వాడవాడలా, వీధి వీధినా మద్యం మాత్రం ఏరులై ప్రవహించింది అనడంలో ఎలాంటి సందేహం కూడా లేదని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఈరోజు ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడు గారు సభలో లేరు ఎందుకంటే దీనికి సమాధానం చెప్పలేరు కాబట్టి సభ నుంచి పారిపోయారు. ఎందుకంటే, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆనాడు ఎన్.టి.ఆర్. గారు తీసుకువచ్చిన మద్యపాన నిషేధానికి తూట్లుపొడిచి మద్యాన్ని ఏరులై పారించి ఆడవాళ్ల జీవితాలను నాశనం చేశాడు కాబట్టి ఏమీ మాట్లాడలేని పరిస్థితిలో సభ నుంచి పారిపోయాడు. ఈరోజు నేను సూటిగా తెలుగుదేశం పార్టీ నాయకులను అడుగుతున్నాను.

మ.3.00

ఆయన ముఖ్యమంత్రి అయిన మొదటి రోజు అయిదు సంతకాలు చేశారు. అందులో బెల్టు షాపులు రద్దు చేస్తూ ఒక సంతం పెట్టారు. కాని తొలి సంతకాన్ని కూడా అమలుచేయలేని చీటింగ్ ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబునాయుడు గారేనని ఈ సందర్భముగా తెలియజేసుకుంటున్నాను. ఆయన తొలి సంతకంతోనే బెల్టు షాపులు రద్దు చేస్తానని చెప్పి ఆయన దిగిపోయే రోజుకు 43వేల బెల్టు షాపులు పెట్టిన మహానుభావులు అధ్యక్షా చంద్రబాబు నాయుడు గారు. ఆయన, ఆయన భజన బృందం ఎప్పుడూ చెప్పుకుంటూ ఉంటారు. మాది విజన్ 2020, మా సార్‌ది విజన్ 2020 అని చెప్పుకుంటూ ఉంటారు. వీళ్లది విజన్2020 కాదు సార్, విజన్ 420 అని

తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే అధ్యక్షా, ఎన్నికల మేనిఫెస్టోలో మద్యం అమ్మకాలు నియంత్రిస్తాం, బెల్ట్ షాపులు రద్దు చేస్తామని చెప్పారు. కానీ ఆయన చేసింది మాత్రం ఇరవై వేల కోట్ల రూపాయల మేరకు మద్యం విక్రయాలు జరుపాలనే లక్ష్యాన్ని ఉంచుకున్నారు. ఆయన విజన్ 2020నా 420నా అని దీనిని బట్టి ఈ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని ఈ సందర్భముగా చెబుతున్నాను. అధ్యక్షా, ఈ రోజు విమర్శ కోసం చేస్తున్న కామెంట్ కాదు అధ్యక్షా, లెక్కలు చూసుకుంటే అర్థమవుతుంది. ఐదు సంవత్సరాలలో చంద్రబాబు గారు ఏకంగా డెబ్భై అయిదు వేల కోట్ల విలువ కలిగిన మద్యాన్ని ప్రజల చేత తాగించి పేద ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పిచేశారు. ఎంత దారుణం అంటే, ఆయన కేబినెట్‌లో పనిచేసిన ఎక్సైజ్ మంత్రి బీరు హెల్త్ డ్రింక్ అనే స్థాయికి దిగజారిపోయారు అంటే.. ఈ మార్పు వారికి మరింత స్పష్టంగా తెలుస్తుందని ఈ సందర్భంగా అందరికీ తెలియజేస్తున్నాను. షాపులు కుదించడమే కాదు ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహించినా ఒకటికి మించి మద్యం బాటిల్స్ కలిగి ఉన్నా ఏకంగా ఆరు మాసాలు జైలు శిక్ష పడే విధంగా చట్టాన్ని తీసుకువస్తున్నారు. బెల్టు షాపుల నిర్వహణకు, నాటు సారా తయారీకి, నిల్వకు అనధికార మద్యం నిల్వ ఉంచుకోవడానికి, విక్రయించడానికి తావు లేదు. ఇటువంటి నేరాల నియంత్రణ కోసం ఏకంగా డైరెక్టర్ జనరల్ స్థాయి ఐపీఎస్ అధికారి సురేంద్రబాబు గారిని కూడా నియమించడం జరిగింది. అంతటి కమిట్‌మెంట్ ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ రోజు ఉదయం అసెంబ్లీకి వచ్చే ముందు టీవీ చూశాను ముఖ్యమంత్రి గారు పరిపాలనను రివర్స్‌లో చేస్తున్నారంటూ ప్రతిపక్ష నాయకులు, ఆయన సభ్యులు రివర్స్‌లో నడవడం చూశాను. నాకు అర్థం కాలేదు అధ్యక్షా, వారు రివర్స్‌లో ఎందుకు నడుస్తున్నారో ఐదేళ్ల వారి పరిపాలనలో 123 మంది ఎంఎల్ఏలను 23 మందికి రివర్స్‌లో పంపించిన తరువాత వీరెందుకు రివర్స్‌లో నడుస్తున్నారో నాకైతే అర్థం కాలేదు అధ్యక్షా. కాని వారు చెప్పింది ఒకటి నిజం. ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం రివర్స్‌లోనే నడుస్తుంది. ఎందుకంటే అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలనుకున్నారా, ఎస్టీలకు బుర్ర లేదని అన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి గారు ఎస్సీ, ఎస్టీలను ఏకంగా డెప్యూటీ సీఎంలుగా చేయడం మనం చూశాం. అలాగే ఎస్సీ మహిళను హోం మంత్రిగానే కాకుండా మరొక ఎస్సీ మహిళను స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా చేయడం మనం చూశాం. అంతే కాకుండా ఎస్సీ, ఎస్టీల కష్టాలను స్వయాన చూసి ప్రత్యేకంగా కమీషన్స్‌ను ఏర్పాటు చేసేందుకు చిత్తశుద్ధితో ముందుకు వెళ్లడాన్ని కూడా మనం చూస్తున్నాం. అలాగే బీసీలకు తోకలు ఎక్కువ ఆ తోకల్ని కత్తిరించాలన్నారు. కానీ బీసీలే చంద్రబాబు నాయుడు గారికి, ఆయన పార్టీకి తోకలు కత్తిరించి ఆ మూలకు కూర్చోపెట్టారు. బీసీ వ్యక్తికి డెప్యూటీ సిఎం ఇవ్వడమే కాకుండా బీసీ కమిషన్‌ను ఏర్పాటుచేసి బీసీలకు జగన్మోహన్ రెడ్డి గారు ఏ విధంగా అండగా ఉన్నారో మనందరం గమనిస్తున్నాం. అంతే కాకుండా సాగునీటి ప్రాజెక్టులలో అంచనాలు పెంచుకుని అమాంతం వారు దోచుకోవాలని చూస్తే జగన్మోహన్ రెడ్డి గారు రివర్స్ టెండరింగ్‌లోకి పోయి ఏవిధంగా కోట్లాది రూపాయలు ఆదా చేశారో ఒక్కసారి ఆలోచిస్తే నిజంగానే జగన్మోహన్ రెడ్డి గారు ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం రివర్స్‌లో వెళుతున్నారనడంలో సందేహం లేదని ఈ సందర్భముగా

తెలియజేసుకుంటున్నాను. ఎప్పుడు చూసినా చంద్రబాబు నాయుడు గారు 40 ఇయర్స్ ఇండస్ట్రీ గొప్ప విజనరీ, గొప్ప విస్తరాకుల కట్ట అని గొప్పలు చెప్పుకుంటుంటారు. కానీ ఆయన సంతకం చేసిన బెల్టు షాపులు తొలగించే దానిలో ఎలాగూ సఫలీకృతం కాలేక పోయారు కానీ కనీసం 25శాతం మద్యం షాపులు ఏనాడైనా తగ్గించారా అని అడుగుతున్నాను. ఈ రోజు సూటిగా చంద్రబాబు నాయుడు గారు ఈనాటి దశల వారీ మద్య నిషేధానికి వ్యతిరేకమని తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా విభాగంతో తీర్మానం చేయించగలరా అని నేను అడుగుతున్నాను. అలాగే మద్యం ఏరులై ప్రవహించాలి, మద్య నిషేధం వద్దు అని వారికున్న ఒక్కగానొక్క మహిళా శాసనసభ్యురాలితో తీర్మానం చేయించగలరా అని అడుగుతున్నాను. చంద్రబాబు గారికి మద్యం అంటే ఎందుకు అంత మక్కువో నాకు అర్థం కావడం లేదు. అప్పట్లో ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారు, ఆయన పెట్టిన మద్యపాన నిషేధానికి వెన్నుపోటు పొడిచారు. అక్కడైతే మామ ఎన్టీఆర్ కాబట్టి వెన్నుపోటు పొడవచ్చు. కాని ఇక్కడున్నది జగన్మోహన్ రెడ్డి గారు. పులి, మెన్న టీవీలో అక్కడున్నది 151 మంది మేకలు, ఇక్కడ ఉన్నది మేము 23 మంది పులులు అని చెబుతున్నారు.

మ.3.10

అధ్యక్షా, పులిహోర తింటే పులులు అయిపోరు. అది పులిహోర బ్యాచ్. పులి ఇక్కడ ఎలా ఉన్నారో చూడండి. ఎన్ని కష్టాలొచ్చినా, వాళ్లు ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా, వాళ్ల ఛానల్‌లో ఏవిధంగా బురదజల్లినా జగన్మోహన్‌రెడ్డిగారు ఎలా చిరునవ్వుతో ఎదుర్కొని తన నిజాయతీతో ప్రజల మనసు గెలుచుకుని ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఏవిధంగా నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతున్నారో అలాంటివాళ్లని పులులు అంటారు గానీ పులిహోర బ్యాచ్‌ని పులి అనరు అని మరొక్కసారి వారు తెలుసుకోవలసిన అవసరం ఉంది. (బెల్)

అలాగే ఈరోజు వారు మాట్లాడుతున్న మాటలు చూస్తుంటే, మద్యపాన నిషేధానికి వ్యతిరేకం అని, అలాగే మహిళా సంక్షేమానికి వ్యతిరేకం అని బాగా అర్థమవుతోంది. ఎందుకంటే అధ్యక్షా, పొద్దున్న ఆయన మాటలు మాట్లాడితే చాలా కోపం వచ్చింది నాకు. మీరు మొన్న చట్టం చేశారు, నిన్న ఎవడో రేప్ చేశాడంట, ఆ కులం పేరు స్ట్రెస్ చేసి చెబుతారు. ఇదేనా అధ్యక్షా ఈయన సీనియారిటీ. ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించుకున్నాం. దానిని శాసనపరిషత్‌లో ఆమోదింపచేయాలి, ఆ తర్వాత గవర్నర్ ఆమోదించాలి, ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదించిన తర్వాత నోటిఫికేషన్ వచ్చాకే అది అమలవుతుందని మూడుసార్లు ముఖ్యమంత్రి అయిన ఆ చంద్రబాబునాయుడుగారికి ఎందుకు అర్థం కాదో నాకు అర్థం కావట్లేదు. ప్రజల్ని కన్ఫ్యూజ్ చేయడానికి ఎంత దిగజారిపోతున్నాడో ఒకసారి అర్థం చేసుకోవాలి. ఈ సభలో దిశ బిల్లు తీసుకొచ్చినందుకు భరతమాత గడ్డపైన పుట్టిన ప్రతి బిడ్డ కూడా ఈ చట్టాన్ని అభినందిస్తోంది. దిల్లీ ప్రభుత్వం కూడా ఈరోజు ఆ చట్టాన్ని తెప్పించుకుని దానిని అమలుచేసుకోవాలని కేజ్రివాల్ గారు చెప్పారంటే దిల్లీ పెద్దలను సైతం కదిలించగలిగారు. చిన్నవాడైనా

పెద్ద మనసుతో ఆడపడుచుల గురించి ఆలోచించిన జగన్మోహన్‌రెడ్డిగారికి, మరి ప్రతిపక్ష నాయకుడుకు ఎందుకు అర్థంకాదో నాకు అర్థం కావట్లేదు. ఈరోజు ఈ చట్టాన్ని దేశ వ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో అమలుచేయాల్సిన అవసరం ఉంది, కచ్చితంగా దీనిని అందరూ కూడా ఆదర్శంగా తీసుకుని చేస్తారన్న నమ్మకం కూడా మాకుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు యావత్ భారతదేశంలో జాతీయ మీడియానే కాకుండా వీళ్లని జాకీలతో ఎత్తే మీడియా కూడా ఈరోజు వేరే దారిలేక జగన్మోహన్‌రెడ్డిగారిని పొగడాల్సిన అవసరం వచ్చింది. ఎందుకంటే జగనన్న తీసుకొచ్చిన చట్టం అలాంటిది. (బెల్) ఈరోజు అన్ని రాష్ట్రాల్లోని ఆడబిడ్డలు మా రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డిగారి లాంటి ముఖ్యమంత్రి లేరని బాధపడుతున్నారు.

ప్రతి సంవత్సరం రాఖీ పండగ వస్తుంది పోతుంది. కానీ ఈ చట్టం ఆమోదించిన రోజే మహిళలకు నిజమైన రాఖీ పండగ వచ్చిందని మేమందరం అనుకొంటున్నాం.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే, రక్షాబంధన్ నాడు ప్రతి అక్క, ప్రతి చెల్లె తన అన్నకో, తమ్ముడికో రాఖీ కడుతుంది. అన్నా నువ్వే నాకు రక్షగా నిలవాలని కోరుకుంటుంది. రాఖీ కట్టిన అన్నలంతా మరి వాళ్ల అక్కలను, చెల్లెలను కాపాడుతున్నారో, లేదో గానీ ఈరోజు జగనన్న ఇచ్చిన రాఖీ కానుక దిశ చట్టం మాత్రం ప్రతి మహిళకు రక్షగా నిలుస్తుందని మాత్రం చెప్పగలము.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

గొప్ప మనసున్న వారికి తోబుట్టువుగా పుట్టలేదన్న బాధ మాత్రం నాకుంది. ఆయన ప్రేమగా మమ్మల్నందర్నీ చెల్లెమ్మా అనే పిలుస్తారు. అయినా కూడా ఆయన రక్తం పంచుకు పుట్టలేదన్న బాధ మాకుంది. అయినా కూడా ఈరోజు దేవుడు మమ్మల్నందర్నీ ఆశీర్వదించే విధంగా ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిగారిని పంపించి ఆ పార్టీలో మమ్మల్ని ఎమ్మెల్యేలుగా చేసి మరి ఈరోజు మమ్మల్ని ఆశీర్వదించి మాకోసం ఇన్నిరకాలుగా అండగా ఉన్న జగన్మోహన్‌రెడ్డిగారిని నిజంగా ఆశీర్వదించాలా, అభినందించాలా, జన్మజన్మలకీ రుణపడి ఉండాలా, ఏమి చెప్పాల్నో కూడా అర్థంగాని పరిస్థితి. ఎందుకంటే అధ్యక్షా, ఈరోజు ఈ తెలుగు గడ్డమీద పుట్టిన ప్రతి మహిళ కూడా సుమంగళిగానే చనిపోవాలని ఆశ ఉంటుంది. మహిళలకు ప్రాణం కంటే తను పూసుకునే పసుపు-కుంకుమ మీదే గౌరవం ఎక్కువ. అలాంటి మహిళలు మన నాయకుడు పాదయాత్రగా వెళ్లినప్పుడు, వాళ్ల గ్రామాలకు వచ్చినప్పుడు నిరుపేద కుటుంబ మహిళలు జగనన్నకు కుంకుమ బొట్టు పెట్టి స్వాగతించి అన్నా, మా పసుపు-కుంకుమలు మీరే కాపాడాలి అన్నా అని చెప్పి వేడుకున్నారు. పసుపు-కుంకుమ అంటే చాలా

పవిత్రమైనది. ఏ ఆడబిడ్డకు పెళ్లి చేసి అత్తారింటికి పంపినా తల్లిదండ్రులు, అన్నదమ్ములు పసుపు-కుంకుమలతో కలకాలం ఉండాలని వాళ్లకు కావలసినవన్నీ ఇచ్చి పంపిస్తారు. అంత గొప్ప పసుపు-కుంకుమలు కూడా చంద్రబాబునాయుడుగారు తన ఎన్నికల కోసం మహిళలను మోసం చేయాలని ఒక తాయిలంగా చూపించారు. కానీ మహిళలు తెలివిగా ఆలోచించి తెలుగుదేశం పార్టీకి***, కారం, ఉప్పు పెట్టి 23ఎమ్మెల్యేలకు కుదించి ఆ మూలన కూర్చోబెట్టారు.

అధ్యక్షా, ఈరోజు మా జగనన్న మా కోసం ఏదైతే తీసుకొచ్చారో, దశలవారీ మద్యపాన నిషేధమే, అదే మాకు అసలైన పసుపు-కుంకుమ అని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ రాష్ట్రంలోని ప్రతి ఆడ బిడ్డ భర్త, పిల్ల పాపలతో నిండు నూరేళ్లు పసుపు - కుంకుమలతో సుమంగళిగా ఉండాలని చేస్తున్న ఈ పాలసీయే నిజమైన పసుపు-కుంకుమ అని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మహిళల మాంగళ్యాలను కాపాడే ఈ మద్యపానాన్ని నియంత్రించడానికి తీసుకొచ్చిన బిల్లుకు సంపూర్ణంగా మద్ధతిస్తూ, మరొకసారి ఈ రాష్ట్ర మహిళల తరఫున, మా ఎమ్మెల్యేల తరఫున జగన్మోహన్‌రెడ్డిగారికి అభినందనలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరుస్తూ, జై జగన్, జైజై జగన్ అన్నారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః కాపు రామచంద్రారెడ్డిగారు, తొందరగా ముగించండి. ఇంకా ప్రతిపక్షం వాళ్లు కూడా ఉన్నారు.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి (SRI KAPU RAMACHANDRA REDDY) (రాయదుర్గం)ః అధ్యక్షా, ఐదే నిమిషాలు. అధ్యక్షా, అడిగితే వరం ఇస్తే దేవుడు అంటారు. ఎందుకంటే మహా తపస్సు చేసి అడిగితేనే దేవుడు వరం ఇస్తాడు. అడక్కుండా వరం ఇస్తే జగనన్న అంటారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే మద్యనిషేధం మహిళలు అడగలేదు. వాళ్ల బాధలను అర్థం చేసుకుని చేశారు. దిశ చట్టం చేయాలని ఎవరూ అడగలేదు. పక్క రాష్ట్రంలో జరిగిన పరిస్థితుల్ని చూసి ఆయన చేయడం జరిగింది. అధ్యక్షా, నిన్న మొన్న చాలామంది దిశ బిల్లు వచ్చినప్పుడు మహిళలు సంతోషపడుతున్నారు మహిళలు సంతోషపడుతున్నారు అంటే, నిన్నటి రోజున రాయదుర్గంలో ఒక సభలో దిశా బిల్లు చట్టం అయినందువల్ల మహిళలు సంతోషపడుతున్నామంటే మధ్యలో ఒకతన లేచి నామీద సీరియస్

*** Expunged as ordered by the Chair

అయిపోయాడు. ఏమి మాట్లాడుతున్నావన్నా నీవు అని. ఏంటబ్బా అంటే మహిళలు మాత్రమే కాదు అన్నా, కుటుంబమంతా సంతోషపడుతున్నాం. మా అక్కకు ఆ గతి పట్టకూడదు, మా చెల్లెలకు ఆ గతి రాకూడదు, మా తోబుట్టువుకు, బిడ్డకు రాకూడదని ఒక తండ్రి కుటుంబమంతా మేము సంతోషిస్తున్నాము, కేవలం మహిళలు మాత్రమే కాదు అని మధ్యలో ఇంటర్‌ఫియర్ అయి చెబుతున్నారంటే ఈ రాష్ట్ర మహిళలే కాదు, రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ ప్రతి కుటుంబంలో కూడా దానిగురించి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మద్యపాన నిషేధం విషయంలో రెండు మాటలు చెప్పాలి. మహాత్మాగాంధీగారు ఒక మాట చెప్పారు. ఈ దేశానికి ఒక్కరోజు నియంతను అయ్యే అవకాశం నాకు వస్తే ఈ దేశంలో ఉండే మద్యం షాపులన్నింటినీ ఎలాంటి పరిష్కారం ఇవ్వకుండానే బంద్ చేస్తానని మహాత్మాగాంధీగారు అన్నారూ అంటే ఈ మద్యం పైన ఎంతటి బాధ ఆయనకుందో మనకు అర్థమవుతోంది. అదేవిధంగా కమిట్‌మెంట్ గురించి మన మహావ్యక్తి భారతరత్న డా.ఎపిజె అబ్దుల్‌కలాంగారు ఒక మాట అన్నారు. అది డిసెంబరు 15, 2013న A Leader must have vision and courage to take decisions. Courage and vision ఉండే నాయకుడు మన ముఖ్యమంత్రిగారు. Leader should be transparent in every act. The 21st Century needs Leaders working with integrity and succeed with integrity. Sri Y.S. Jagan Mohan Reddy is working with integrity and succeeding with integrity. So, he is the Leader that 21st century is expecting.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, రెండు నిజాలు మాత్రం చెబుతాను. ఎందుకంటే ఐదే నిమిషాలు ఇచ్చారు కాబట్టి. మొదటి సంగతి పెట్టారు. 44,000బెల్టుషాపులు ఆరోజు ఉన్నాయి. తర్వాత ఏమి చేశారు? ప్రతి మద్యం షాపుకు టార్గెట్ పెట్టారు. టార్గెట్లు అచీవ్ చేయకపోతే వాళ్ల షాపులకు సరఫరా ఇవ్వట్లేదు. మెక్‌డొనాల్డ్ విస్కీ కావాలంటే బ్యాగ్‌పైపర్ అమ్మాలట, బ్యాగ్‌పైపర్ అమ్మాలంటే బీరు అమ్మాలట. బీరు స్టాక్ కావాలంటే హెచ్‌డి అంటాం. బ్రాండ్ పేరు హెచ్‌డి. హెచ్‌డి అంటే Heaven's door liquor. ఆ Heaven's door liquor స్వర్గానికి దారితీస్తుందట. వీళ్లు ఎప్పుడైతే మద్యం షాపులపైన టార్గెట్లు పెట్టి ఫలానా బ్రాండ్ ఇంతకు అమ్మి తీరాలన్నప్పుడు వాళ్లేమి చేస్తారు? వాళ్లు పల్లెపల్లెలలో బెల్టుషాపుల ద్వారా అమ్మితేనే గానీ టార్గెట్లు రీచ్ కావు. కాబట్టి వీళ్లు పెట్టిన టార్గెట్ల వల్లనే ఇవి బెల్టుషాపులు అయ్యాయి.

మ.3.20

రాయదుర్గంలో ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉంది, దానిముందు ఒక టేబుల్ పెట్టుకొని, దానిపై మందు బాటిల్స్ పెట్టుకొని ఓపెన్‌గా కాయగూరలు మాదిరిగా మద్యం అమ్మారు. ఆ ఫోటోలు కూడా పేపర్‌లో పబ్లిష్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర 24X7 మార్కెట్‌లోలాగా టెబుల్స్‌పై పెట్టుకొని మద్యం సీసాలు అమ్మించిన ఘనత తెలుగుదేశం పార్టీ నాయకులది.

జగన్మోహన్ రెడ్డి గారు మంచి పాలసీలను తెచ్చి ప్రజలను బ్రతికించాలని చూశారు, కానీ ప్రజలు బ్రతకడానికి ప్రతిపక్షానికి ఇష్టం లేదు. ప్రజలు ఎవరైనా చనిపోతే ఆ శవాలతో శవరాజకీయం చేయాలని ఎదురుచూసే రాబందులు తెలుగుదేశం పార్టీ వాళ్లు.

మొన్న ఇసుక హారం, తరవాత ఉల్లిగడ్డల హారం వేసుకున్నారు, రాబోయే రోజుల్లో మందు హారం వేసుకుంటే ప్రతిపక్షం ఎలా ఉంటుందో మనం ఊహించుకోవాలి.

మా ఊరి దగ్గర దేవర జాతర జరుగుతుంది, అక్కడ మందు అమ్ముతారు. జాతరలో మందు ఎక్కడ దొరికిందని నేను అడిగాను. Temporary permit కింద జాతరలో అనుమతి ఇచ్చారు అని అన్నారు. ప్రతి జాతరలో Temporary permit అని ఇచ్చి, వారం, పది రోజులకు shop license ఇచ్చి జాతరలో మందు అమ్ముతున్నారు.

పల్లెల్లో బెల్టు షాపులకు అనధికారికంగా నడుపుకోడానికి జన్మభూమి కమిటీ సభ్యులు లైసెన్సులు ఇచ్చారు. వేలంపాట ద్వారా ఎవరు ఎక్కువగా పాడితే వాళ్లు బెల్టు షాపు నడుపుకోవచ్చు. ఆవిధంగా చేసి డబ్బులు దోచుకున్న దొంగలు తెలుగుదేశం పార్టీ నాయకులు.

మా రాయదుర్గం నియోజకవర్గంలో బొమ్మనహల్ మండలం, గుంతకల్ గ్రామంలో పాండురంగస్వామి గుడి ఉంది. ఆ గుడి ప్రత్యేకత ఏమంటే ఎవరైనా మందు తాగి..తాగి.. జీవితాలు నాశనం అయిన వాళ్లు మొక్కుకుంటారు. పాండురంగస్వామి దేవాలయానికి వచ్చి దీక్షబూని అక్కడ నీళ్లలో మునిగి మాల వేసుకుంటారు. ఆరోజు నుంచి ఇక మందు తాగరు. ఆ దేవాలయం పవిత్రత ఏమో ఎవరికీ తెలియదు. కానీ ప్రతిపక్షం ఏమి చేశారు, ఆ ఏరియాలోనే నాలుగు షాపులు పెట్టారు. ఆ దీక్ష కోసం వచ్చిన వాళ్లు ఏం చేస్తారంటే, ఈరోజు లాస్ట్ ఎంత తాగుతామో అంత తాగేద్దాం, ఈరోజు తాగితే రేపు దీక్ష ఉంటుంది, ఎళ్లుండి నుంచి ఇక తాగేది లేదని అక్కడకి వస్తారు. రాత్రంతా తాగీ.. తాగీ.. తాగీ.. పడిపోయి ఉదయం అవగానే మాలవేసుకోకుండానే, మాల లేదు, దీక్ష లేదు మళ్లీ వస్తామని వెళ్లిపోతున్నారు. నేను సత్యదూరమైన మాట చెప్పడం లేదు, ఇది నిజం. కావాలంటే వెరిఫై చేసుకోండి. అలాంటి పవిత్రమైన రుక్మిణీ పాండురంగస్వామి దీక్షలను నాశనం చేసి ఆ ఊళ్లో నాలుగు బెల్టు షాపులు పెట్టారు. ఇలాంటి వారిని ఏమనాలి?

మద్యపానం వలన విడాకులు తీసుకుంటున్నారు. ఎంతమంది పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయి, ఎంతమంది సంసారాలు అతలాకుతలం అవుతున్నాయి దానికి కారణం ఈ మద్యం. తెలుగుదేశం పార్టీకి తాగుడుదేశం పార్టీ అని పేరుపెడితే బాగుంటుంది.(బెల్)

సారాయి అమ్మి డబ్బు సంపాదించడం అంటే ప్రజల రక్తం పీల్చడం లాంటిది. ప్రతిపక్షం లెక్కలో ఇది సురాపానం, నారాసులు తాగే సురాపానం కాబట్టి వాళ్లు నారాసులుగా ఉండి సురాపానాన్ని అమ్మించి రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారు.

జగన్మోహన్ రెడ్డి గారి పాలసీ వల్ల మద్యం అమ్మకాలు బాగా తగ్గిపోతున్నాయి. జీవితాలు బాగుపడుతున్నాయి. బిహార్‌లో మద్యపాన నిషేధం అయిన తరవాత 27 శాతం క్రైం రేటు తగ్గింది. So, there is a direct link between alcohol and crime rate. కాబట్టి రాబోయే రోజుల్లో మద్యనిషేధం పూర్తిగా అవిరైన తరవాత ఈ రాష్ట్రంలో తప్పకుండా నేరాలు తగ్గుతాయి. ఆరోజు ప్రజలందరూ సంతోషంగా ఉంటారు. మద్యనిషేధం వల్ల డబ్బు మిగిలితే మంచి భోజనం చేస్తారు, మంచి బట్టలు కట్టుకుంటారు, ఇంట్లోకి టీవీ, ఫ్రిడ్జ్‌లు తెచ్చుకుంటారు. భార్యాభర్తలు, పిల్లలు అంతా సంతోషంగా ఉండగలుగుతారు. ప్రజలు సంతోషంగా ఉండడం ప్రతిపక్షానికి ఎంతమాత్రం ఇష్టం లేదు. మధ్యలో లేచి ఏమేమో మాట్లాడుతున్నారు.(బెల్)

జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయాలు ధైర్యంతో, నిబద్ధతతో, నిజాయితీతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి గారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU)ః అధ్యక్షా, నిన్న విశాఖపట్నం నుంచి ఇక్కడకు వస్తున్నాను, నా వెనుకాల కొంతమంది పెద్దలు శాసనసభ జరుగుతున్న తీరును గురించి మాట్లాడుతున్నారు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ (MR.DEPUTY SPEAKER)ః సబ్జెక్ట్ మాట్లాడండి. సబ్జెక్ట్ మాట్లాడకపోతే ఉపయోగమేంటి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, ఇంతమంది ఇన్ని మాట్లాడితే మీ చెవులకు వినిపించకపోతే ఎలా? నేను అసందర్భం మాట్లాడినా, అన్‌పార్లమెంటరీ పదాలు మాట్లాడినా, ఒక మనిషిని విమర్శించినా మైక్ కట్ చేయండి, నేనేమీ అనను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ (MR.DEPUTY SPEAKER)ః అచ్చెన్నాయుడు గారూ, మీరు సబ్జెక్ట్ మాట్లాడుతూ ఏదైనా సందర్భం వచ్చినపుడు మాట్లాడడం వేరు గానీ అసలు మీరు ఎత్తుకోవడమే విమర్శించి మాట్లాడుతున్నారు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU)ః నారాతీర్థమన్నారు మీకు జోలపాటలా వినిపించింది, నారాసురపానం అన్నారు, మీకు హాయిగా మత్తు కల్గించింది. ఇన్ని మాట్లాడుతున్నప్పుడు కనీసం మీరు స్పందించకుండా, మీరు ఏమీ మాట్లాడకపోతే...(మైక్ కట్‌చేయబడింది)

మిస్టర్ డెప్యూటి స్పీకర్ (MR.DEPUTY SPEAKER)ః అచ్చెన్నాయుడు గారూ, అవన్నీ తరవాత చెప్పండి. ముందు సబ్జెక్ట్ మాట్లాడండి. బిల్లు చర్చలో మాట్లాడండి. చర్చల్లోకి రండి.

(అధికార, విపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU)ః ఎంతమంది సభ్యులు ఇష్టానుసారంగా సబ్జెక్ట్ Excise Policy తప్ప అన్ని మాట్లాడారు.(మైక్ కట్‌చేయబడింది)

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU)ః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ సభ్యులకు స్పీకర్‌ను నిందించడమన్నది ఒక అలవాటుగా మారిపోయింది. ఉదయం పోడియం నుంచి కూడా స్పీకర్ గారిని ఇష్టంవచ్చినట్లు దుర్భాషలాడారు. ఇప్పుడు ఉప సభాపతి గారిని కూడా మీకు వినిపించలేదా, మీకు జోలపాటగా వినిపిస్తుందా అని వ్యంగ్యంగా, రకరకాలుగా మాట్లాడుతున్నారు. మా సభ్యులను ఏవైనా అన్నారనుకుంటే అర్థం చేసుకోవచ్చు. సభాపతి స్థానాన్ని గౌరవించడం చేతకాకపోతే ఎలా అధ్యక్షా? సభాపతి స్థానాన్ని గౌరవించండి, వ్యవస్థలను ఎందుకు చులకన చేసి మాట్లాడుతారు. ఉదయం కూడా పోడియం దగ్గర అదేవిధంగా మాట్లాడుతున్నారు.

(వాగ్వివాదం కొనసాగింపు)

మిస్టర్ డెప్యూటి స్పీకర్(MR.DEPUTY SPEAKER)ః అచ్చెన్నాయుడు గారూ, సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ అయి మాట్లాడండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, సభ్యులు మాట్లాడిన మాటల గురించి నేను చెబుతున్నాను, రోజా గారైతే నారాసురపానం అని అన్నారు. ఇప్పుడే సభ్యులు కాపు రామచంద్రారెడ్డి గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేరును సారాదేశమని పెట్టమన్నారు. అంటే ఇష్టానుసారం మాట్లాడుతుంటే మీరు కనీసం మందలించకుండా ఉన్నారు.

నేను విశాఖపట్నం నుంచి వస్తున్నప్పుడు కొంతమంది పెద్దమనుషులు శాసనసభ జరుగుతున్న తీరును గురించి మాట్లాడుతుంటే, వారివైపు చూశాను. ఇది ఏమి శాసనసభరా, 11 గంటలవరకు చంద్రబాబు నాయుడు గారిని తిడుతూ సభ జరుగుతోంది, 11 గంటల తరవాత గౌరవనీయులైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి పూర్తిగా డబ్బా కొట్టుకొని సభ జరుగుతోంది, అది ఏం శాసనసభ అని వారు మాట్లాడుతున్న మాటలు మీ ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను.

(అధికారంపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

(శాసనసభ జరుగుతున్న తీరు గురించి మీరు మాట్లాడుతున్నారా అచ్చెన్నాయుడు గారూ, గతంలో మీరు ఎలా చేశారు అని సభ్యులు కంభాల జోగులు గారు అన్నారు)

నూతన ఎక్సైజ్ పాలసీ గురించి మాట్లాడేముందు గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో ప్రతిపక్ష సభ్యులుగా ఉన్నప్పటి విషయాన్ని గుర్తుచేసుకోవాలి. ఆయన కష్టపడి ఊరూవాడా తిరిగి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే సంపూర్ణ మద్యపానాన్ని ఈ రాష్ట్రంలో తీసుకొస్తానని చెప్పారు

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

మ.3.30

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఒక ***ఫ్యాక్టరీ. (సభలో నవ్వులు) రోజుకొక ***ఆయన ప్రొడ్యూస్ చేస్తారు. మేనిఫెస్టోని చూడండి. దశల వారీ మద్యనిషేధమని పెట్టారు. చివరికి వచ్చేసరికి మద్యం ముట్టుకుంటునే షాక్ కొట్టేలా చేస్తానని చెప్పారే గానీ సంపూర్ణ మద్య నిషేధమని చెప్పలేదు. (వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలో ఉన్నవి చదువుతున్నారు)

"మద్యపాన నిషేధం కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతోంది. మానవ సంబంధాలు ధ్వంసం అయిపోతున్నాయి. అందుకే అధికారంలోకి వచ్చిన తరవాత మద్యాన్ని నిషేధిస్తాం. మద్యాన్ని పైవ్ స్టార్ హోటళ్లకే మాత్రమే పరిమితం చేస్తాం. లక్షలాది కుటుంబాల్లో వెలకట్టలేని సంతోషాన్ని అందిస్తామని" మేనిఫెస్టోలో చెప్పారు. (వైఎస్సార్ పార్టీ మేనిఫెస్టోని సభకు చూపిస్తూ) వారు ఎవరికి కనపడకుండా మేనిఫెస్టోని మడత పెట్టి పార్టీ ఆఫీసులో పెట్టుకున్నారు. మా మేనిఫెస్టోలన్నీ పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి. ప్రతీ కార్యాలయంలోనూ ఉన్నాయి. ప్రతీ చోటా ఉన్నాయి. గౌ.ముఖ్యమంత్రి కార్యాలయం మొదలుకొని శాసనసభ్యుల చేతుల్లో వరకు ప్రతీ చోటా ఉన్నాయి. వారు నిరక్షరాస్యుల్లాగా మాట్లాడుతున్నారు. ఇది చాలా దారుణం.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, నేను చెప్పింది పాయింట్‌కు పాయింట్ శాతం కూడా అవాస్తవం ఉండదు. నేను చెప్పింది వినండి. నేను చెప్పింది, విన్న తరవాత మీరు మాట్లాడమనండి. ముఖ్యమంత్రిగారు కష్టపడి రాష్ట్రమంతా తిరిగి ఊరూ, వాడా ప్రతీ సమావేశంలో కూడా సంపూర్ణ మద్యపాననిషేధమని చెప్పారని నేను చెప్పాను. ఈలోగా మంత్రిగారు లేచారు. వినండి.. (మైకు కట్ చేయబడింది)

(ఆయనేదో సత్యహరిచంద్రుడు లాగా చెబుతున్నారని అధికార పార్టీ సభ్యులు అన్నారు)

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI): మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు ఆయన పాదయాత్రలో, ఆ తరవాత గానీ, సంపూర్ణ మద్యపాన నిషేధం దశల వారీగా చేస్తామని చెప్పారు. ఇప్పుడున్న మద్యం షాపులను తగ్గిస్తాం,

*** Expunged as ordered by the Chair

బెల్టు షాపులు మొత్తం ఏరేస్తాం, బారులు తగ్గిస్తాం, మద్యం తాగాలంటే పాలసీలు షాకు కొట్టేటట్టు తీసుకువస్తాం. నేను పూర్తిగా మూడు దశల్లో మద్యపాన నిషేధం తగ్గిస్తానని చెప్పారు. ఎన్టీరామారావుగారు మద్యపాన నిషేధం పెడతానని అధికారంలోకి వస్తే ఈ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరవాత వీళ్లు ***లేకుండా ఆయనన్ను వెన్నుపోటు పొడిచారు. వారు మద్యపానాన్ని కంట్రోల్ చేయలేకపోతున్నానని చెప్పారు, నాటుసారా వస్తోంది, పక్క రాష్ట్రాల నుంచి మద్యం వస్తోంది, కాబట్టి నేను ఈ మద్యాన్ని కంట్రోల్ చేయలేకపోతున్నాను, దొంగ మద్యం వచ్చేస్తోందని చేతులు ఎత్తేసిన ***ఈ ప్రతిపక్ష నాయకుడు. వీరి దగ్గర సలహాలు తీసుకోవాల్సిన అవసరం మా ముఖ్యమంత్రిగారికి గానీ, మా పార్టీకి గానీ లేదు. వారు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. జగన్మోహన్‌రెడ్డి గారు ఇచ్చిన మాట తప్పని వ్యక్తి. ఈ రాష్ట్రానికి ఆదాయం ముఖ్యం కాదు, మనుషుల ప్రాణాలు ముఖ్యమని ముందుకు వెళుతున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి గారు, వారు సలహాలు ఇస్తే ఇవ్వమనండి కానీ ఈ చేతకాని వారి నుంచి తీసుకోవాల్సిన బాధ్యత మా మీద ఉంది కాబట్టి **ఈ** ***దగ్గర తీసుకుంటాం. వీళ్లకు మనిషికో మాట గొడ్డుకో దెబ్బ, వీళ్లకు తెలుగులో స్పష్టంగా చెబితే అర్థం కాదు. నాబోటివారు అప్పుడప్పుడు వారికి అర్థమయ్యే భాషలో చెప్పేందుకు అవకాశమివ్వండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, గౌరవమంత్రిగారు మాట్లాడిన మాటలు మీరు ఒకసారి వింటే ఏం మాట్లాడారో అర్థంమవుతుంది. సభలో ఏం మాట్లాడుతున్నారో ప్రజలందరూ చూస్తున్నారు. దానిని గమనంలోకి తీసుకోవాలి. నేను తప్పు ఏం మాట్లాడాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER)ః ఏదైనా సజెషన్స్ ఉంటే చెప్పండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, అవకాశమిస్తే ఆయన పాదయాత్రలో సంపూర్ణ మద్యపానం అన్నారో లేదో చూపించమంటే చూపిస్తాను. నేనేమీ తప్పు మాట్లాడటం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER)ః సభలో బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లుకు సంబంధించి సూచనలు,సలహాలు ఇస్తే ఇవ్వండి. ఎక్కడినుంచో ఎక్కడికో తీసుకువెళ్లి అనవసరంగా టైమంతా వృథా చేస్తున్నారు. ప్లీజ్ కంక్లూడ్ ..

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

*** Expunged as ordered by the Chair

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, ఆయన ఇష్టానుసారంగా మాట్లాడితే అది సూచన చెప్పండి. అది సూచనా సర్...

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER)ः దయచేసి కూర్చోండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, రాష్ట్రమంతా ఒకలా చెప్పి, మేనిఫెస్టోలో మూడు పేజీలు ఒకలాగాపెట్టి, ప్రజలను మోసం చేశారని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ మద్యం పాలసీ .... (మైకు కట్‌చేయబడింది)

శ్రీ పినిపె విశ్వరూపు (SRI PINIPE VISWARUPU): అధ్యక్షా, నాకు గుర్తు ఉన్నంతవరకు సంపూర్ణ మద్యపాన నిషేధం వచ్చిన తరవాత చంద్రబాబునాయుడు గారు అప్పుడు కొంతమందికి త్రాగడానికి పర్మిట్లు ఇచ్చారు. ఆరోగ్యం కోసం పర్మిట్లు ఇస్తే సంపూర్ణ నిషేధం కాదు పరిపూర్ణ మద్యనిషేధమని పరిపూర్ణ మద్యనిషేధానికి ఏవిధంగా తూట్లు కొట్టి ఆ వ్యవస్థనంతా నాశనం చేశారో మనమందరం చూశాం. సంపూర్ణ మద్యనిషేధం కాదు పరిపూర్ణ మద్యనిషేధమని చెప్పి మొత్తం వ్యవస్థను ఈనాడులో బ్యానర్ హెడ్డింగ్ లో "సరైన టైంలో సరైన చర్య" పైనుంచి కింద దాకా పెట్టారు. ఈ పరిపూర్ణ మద్యనిషేధానికి తూట్లు పొడిచారు. వీళ్లా మద్య నిషేధం గురించి, మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు గురించి మాట్లాడుతున్నారు. మా నాయకుడు ఏం చేశారు. ఏదైతే చెప్పారో అదే చేశారు తప్ప దశల వారీగా మద్య నిషేధమన్నారు తప్ప ఎక్కడా కూడా మీలాగా పరిపూర్ణ మద్యనిషేధమనలేదని ఈ సందర్భంగా మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

(రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో కూడా మానాయకుడు అన్నీ తగ్గిస్తున్నాడని అధికార పక్ష సభ్యులు అన్నారు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, ఎన్టీరామారావు గారు మద్యపాన నిషేధమని పెడితే మనం మద్యాన్ని కంట్రోల్ చేయలేకపోతున్నామని మేము మద్యం వైరం తీసుకువచ్చిన సంగతి అందరికి తెలుసు. నేను చెప్పింది వినండి.

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

1999 లో కూడా మేము అధికారంలోకి వచ్చాం. మళ్లీ 2014లో కూడా అధికారంలోకి వచ్చాం. సభ్యులు పాత విషయాల గురించి మాట్లాడుతున్నారు. నేను దాని జోలికి పోవడం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత 01.01.2019 నుంచి నూతన ఎక్సైజ్ పాలసీని రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. రేపు భవిష్యత్తులో 20శాతం షాపులను తగ్గిస్తున్నామని గౌ.ముఖ్యమంత్రి చెప్పారు. పాలసీలో కూడా పెట్టారు. అక్టోబర్ 1 నుంచి ప్రభుత్వం కొన్ని రోజులు మద్యం షాపులు నడిపింది. సుమారుగా 770 షాపులు

పూర్తిగా రెన్యువల్ చేసుకోలేదు. ఈ రాష్ట్రంలో అక్టోబర్ నెలలో ఈ పాలసీ వచ్చేసరికి మద్యం షాపులు ఆఫీషియల్‌గా 3603 ఉన్నాయి. ఇందులో 20శాతం తగ్గిస్తామని ఈ ప్రభుత్వం చెప్పింది.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI): (మైకు లేకుండా) *** ఆసుపత్రికి తీసుకువెళ్లాలి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, నేను ఏమైనా తప్పు మాట్లాడానా?

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI): (మైకు లేకుండా) ఈయన్ని *** ఆసుపత్రికి తీసుకువెళ్లకపోతే ఇబ్బంది. ఆయన్ని తీసుకెళ్లి *** చేయించాలి. ఈ *** గాడికి అర్థం కావడం లేదు.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి (SRI KALATTUR NARAYANASWAMY): అధ్యక్షా, వారు ఎప్పుడైనా నిజాలు చెప్పుంటే అందరూ సంతోషపడేవారు. మద్యం షాపులు 4380షాపులు ఉన్నాయి. 25శాతం తగ్గిస్తే 3500 మద్యంషాపులు ఉన్నాయి. మహిళలు వద్దంటే ఇంకా 150షాపులు తగ్గించడం జరిగింది. వీరి ప్రభుత్వంలో 43వేల బెల్టు షాపులు అయ్యాయి. వీళ్లే ప్రైవేటు వ్యాపారస్థులు, వీళ్లే బార్లు నడిపించారు, వీరే మద్యాన్ని కూడా నడిపించారు. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే 43వేల బెల్టుషాపులు పూర్తిగా రద్దు చేయడం జరిగింది. (బల్లలు చరిచారు) మహిళలు కూడా చాలా సంతోషించారు.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI): (మైకు లేకుండా) మొబైల్ షాపులు వీళ్లే నడుపుతున్నారంట, కేసులు పెట్టి లోపలికి తోసేయండి.

మ.3.40

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి (SRI KALATTUR NARAYANASWAMY): 27.02.2019లో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబునాయుడు గారు ఇదే సభలో రూ.2లకే సబ్సిడీ బియ్యంతో అభివృద్ధి అసాధ్యమని సభలోనే చెప్పారు. మద్యపాన నిషేధం పెడితే అసెంబ్లీకి పోవడం అవసరం లేదు. అభివృద్ధి పూర్తిగా నిర్వీర్యం అయిపోతుంది. ఎందుకంటే ఇది చేస్తే పేదవాళ్లందరూ బాగుపడతారని ఒకే ఒక దృక్పథంతో ఆరోజు రామారావుగారు పెట్టిన పూర్తి మద్యపాన నిషేధానికి

*** Expunged as ordered by the Chair

తూట్లు పొడిచెయ్యడమే కాకుండా, రామారావుగారిని వెన్నుపోటు పొడిచి కిందకు తోసేసిన వీళ్లా మద్యపాన నిషేధం గురించి మాట్లాడేది? మద్యంషాపులు ఉదయం 10 నుంచి రాత్రి 11 గంటల వరకూ పెడితే మన ముఖ్యమంత్రిగారు రాత్రి 8 గంటలకు మూసేశాక మహిళలందరూ వాళ్ల బిడ్డలు ఇంటికి వస్తున్నారని ఈరోజు మహిళలు సంతోషపడుతున్నారు. మద్యపానం వల్ల మహిళలు వితంతువులు అయ్యారు. దైవస్వరూపుడు అయిన జగన్మోహన్‌రెడ్డి పేదవాళ్లకు దాయాది. వాళ్లు పేదవాళ్లకు విరోధి. పేదవాళ్లను పేదవాళ్లుగా చేసే కార్యక్రమాలు చేసిన ఆ మహానుభావులు మద్యపానం గురించి మాట్లాడుతుంటే సిగ్గేస్తుంది. ఎందుకంటే ఆయన మాటిమాటికీ మా మేనిఫెస్టో గురించి మాట్లాడుతున్నాడు ఆయనకు మా మేనిఫెస్టో గురించి మాట్లాడే అర్హత కూడా లేదు. జగన్మోహన్‌రెడ్డిగారికి కులం లేదు, మతం లేదు, పార్టీ లేదు. ప్రజా వ్యవస్థే నా వ్యవస్థ. అదే పేదరిక వ్యవస్థకు నేను దాయాదిగా వస్తున్నాను. ఈ మేనిఫెస్టోను భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా తీసుకువచ్చి కులాలకు అతీతంగా పేదవాడు బాగుపడాలి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలలో పేదలు ఎక్కువగా సారా తాగుతారు. దానివాళ్ల అభివృద్ధి కాలేరని, వాళ్లకోసం మద్యం దుకాణాలు తియ్యాలని అన్నారు. మహిళలకు కానుకగా ఇవ్వాలి. ప్రతీ ఇల్లు సుఖపడాలి. ప్రతీ మహిళా ముత్తైదువుగా సంతోషపడాలి అనే భావంతో వారు చేశారు. మహిళాలోకం ఎక్కడా కూడా మాకు ఈ విధంగా చేశారని జగనన్నని ఒక మాట అనలేదు. ప్రతీ ఇంట్లో మహిళలు సంతోషపడుతున్నారు. అచ్చెన్నాయుడు గారి ఇంట్లో మహిళలు కూడా చాలా సంతోషంగా ఉన్నారు. జగన్మోహన్‌రెడ్డి శాశ్వతంగా ముఖ్యమంత్రిగా ఉండాలి. మహిళా పక్షపాతిగా మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా విజయసాయిరెడ్డి ద్వారా పార్లమెంటులో కూడా పెట్టారు. బీసీలకు రిజర్వేషన్ పెట్టమని విజయసాయిరెడ్డిద్వారా పార్లమెంటులో పెట్టిస్తున్నారు. అటువంటి మహానుభావుని గురించి మాట్లాడే అర్హత వారికి లేదు, లేదు, లేదు అని మళ్లీ ఒకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU) : అధ్యక్షా, నేను మాట్లాడిన తరవాత మంత్రిగారిని అరగంటసేపు రిప్లై ఇవ్వమనండి. నేను తప్పు మాట్లాడడం లేదు. 01.10.2019 వ తారీఖున మద్యం పాలసీ తెచ్చారు. ఆరోజుకు 3,603 షాపులు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. వారిని ఒక్కసారి వెరిఫై చేసుకోమనండి. తప్పు అయితే మళ్లీ వారి సమాధానంలో చెప్పమనండి. 3,603 షాపులు ఉంటే పాలసీలో 20శాతం షాపులు తగ్గిస్తామని వారే చెప్పారు. మేము చెప్పలేదు. అంటే దాదాపుగా 720 షాపులు తగ్గాలి. 20 శాతం షాపులంటే 720 షాపులు తగ్గాలి. అంటే ఈ రాష్ట్రంలో ప్రభుత్వ పాలసీ ప్రకారం 2883షాపులు ఉండాలి. కానీ ఈరోజు 3,500 షాపులు ఈ రాష్ట్రంలో ప్రారంభించారు. ఒకవేళ తప్పు ఉంటే వారిని రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పమనండి. నాకు ఉన్న సమాచారం మీకు చెబుతున్నాను. వారు పాలసీ తెచ్చేటప్పటికి ఉన్న షాపులు 20శాతం తగ్గిస్తామన్న తరవాత ఈ రాష్ట్రంలో ఉండవలసిన షాపులు 2883. వారు ప్రభుత్వంలోకి వచ్చిన తరవాత ప్రారంభించిన షాపులు 3500. అచ్చెన్నాయుడు గారు ఆరోజుకి ఇన్ని షాపులు ఉన్నాయి. 20శాతం

తగ్గించాం. ఇన్ని షాపులు ఉన్నాయని వారిని చెప్పమనండి. ప్రజలు నిర్ణయిస్తారు. నేనేమి తప్పు మాట్లాడడం లేదు ఇది నెం.1 పాయింట్. పాయింట్ నెం.2లో కొద్దిగా ఇబ్బంది ఉందని వారికి చెబుతున్నాను. వారి పాలసీలోనే చెప్పారు. మున్సిపల్ కార్పోరేషన్లో మద్యం very high sales ఉంటాయని వారే చెప్పారు. నేను చెప్పింది కాదు. వారు ఇచ్చిందే. కావాలంటే పంపిస్తాను. (కొన్ని పేపర్లు సభకు చూపిస్తూ) మున్సిపల్ కార్పోరేషన్లలో, మున్సిపాలిటీలలో మద్యం సేల్ చాలా ఎక్కువగా ఉంటుందని, మిగతా రూరల్ ఏరియాలో మద్యం సేల్ తక్కువగా ఉంటుందని వారు ఇచ్చిన పాలసీలో ఉంది. అయితే నేను ఒక జిల్లా ఉదాహరణగా తీసుకున్నాను. ఈరోజు ప్రభుత్వం మంచి పాలసీ తెచ్చింది.

వాస్తవంగా జరుగుతుందా, లేదా అని చూస్తే, విశాఖపట్నం జిల్లాను ఉదాహరణగా మంత్రిగారికి, ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పోరేషన్లో గతంలో 154 షాపులు ఉండేవి. 154 షాపులు ఉంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత 20 శాతం తగ్గించాలి. కానీ మొన్న 148 షాపులు గ్రేటర్ విశాఖపట్నంలో ప్రారంభించారు. అంటే high sales వస్తుంది కాబట్టి అక్కడ షాపుల శాతం తగ్గించకుండా యథాతథంగా 148 షాపులు ప్రారంభించారు. ఇది ఒకసారి తెలుసుకోమని నేను తెలియజేస్తున్నాను. రెండవది గ్రేటర్ విశాఖపట్నాన్ని ఆనుకుని అనకాపల్లి మున్సిపాలిటీ కూడా ఇప్పుడు గ్రేటర్‌లో కలిసింది. అదికూడా high sales. ఆ హై సేల్స్ మున్సిపాలిటీలో మొన్నటివరకూ అంటే ఈ ప్రభుత్వం పాలసీ తెచ్చేంతవరకూ అనాకపల్లిలో 23 షాపులు ఉండేవి. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత తెరిచిన షాపులు 23. అంటే high sales వచ్చే దగ్గర ఎక్కువ లిక్కర్ అమ్మకం అయిన దగ్గర షాపులు ఏమాత్రం తగ్గించలేదు. ఏదైతే రూరల్ ఏరియాలో 204షాపులు ఉన్నాయి. ఈ రెండు మున్సిపాలిటీలు, గ్రేటర్ విశాఖపట్నం తప్ప మిగతా విశాఖపట్నం జిల్లా అంతా 204 షాపులు ఉంటే వారు ఆ షాపుల సంఖ్యను 141 చేసి తగ్గించారు. నేను చెప్పేది ఏమిటంటే high sales ఉన్న దగ్గర వారు తగ్గించలేదు. ఎక్కడైతే సేల్స్ లేవో అక్కడ షాపులు తగ్గించారు. ఇది ఒకసారి గమనించమని నేను కోరుతున్నాను.

(వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : అధ్యక్షా, అసత్యాలను రికార్డులోకి తీసుకువెళ్లడం చాలా తప్పు. దయచేసి ఒక రెండు నిమిషాలు నాకు అవకాశం ఇవ్వండి. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు చాలా స్పష్టంగా దశలవారీగా మద్యాన్ని ఈ రాష్ట్రంలో నిషేధిస్తాం. షాపుల సంఖ్య తగ్గించుకుంటూ, సప్లై తగ్గించుకుంటూ వెళతాం అని పాలసీ ప్రకటించారు. ఆయన అత్యధికంగా అమ్ముడయ్యే షాపులను ఉంచి తక్కువ అమ్మకం గల షాపులను మూసేశారని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. మద్యం అమ్మకాలు తగ్గలేదని చెప్పే ప్రయత్నం అచ్చెన్నాయుడు గారు చేస్తున్నారు. 2019 సెప్టెంబర్ పోలిస్తే IML అంటే లిక్కర్ 34.92శాతం తగ్గింది. IMFL sale 34.92 శాతం తగ్గింది. బీర్ సేల్ 34.84శాతం తగ్గింది. అక్టోబర్ ఈ IMFL లో 25.11శాతం తగ్గింది.

బీరు 55.02శాతం తగ్గింది. నవంబరు 23.63శాతం లిక్కర్ సేల్‌లో తగ్గితే, బీర్ సేల్‌లో 54.22శాతం తగ్గింది. అంటే ఈ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు తగ్గుతున్నాయా, పెరుగుతున్నాయా? ఆయన ఏమి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు? షాపుల సంఖ్య తగ్గించలేదని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, చివరకు బార్లకి పాలసీ టైమ్ ఉండగా వాటిని కుదించి మళ్లీ కొత్త విధానాన్ని తీసుకువచ్చారు. ఈరోజు మద్యం తాగేవాడికే కాదు. మద్యం వ్యాపారం చేసే వాడికి కూడా షాక్ కొట్టే విధానాన్ని తీసుకువచ్చారు. ఎక్కడైనా తప్పు చేసి దొరికితే దానికి సంబంధించి రుసుం అంతా కూడా దానికి రెండు రెట్లు పనిష్మెంట్ వేసే విధంగా తీసుకువచ్చారు. అదేవిధంగా వీరికి వేరే చట్టాల కింద కూడా శిక్షించే విధానాన్ని తీసుకువచ్చారు. అచ్చెన్నాయుడు గారు చాలా గొప్పగా చెప్పారు. బెల్టుషాపులు తొలగిస్తామని చంద్రబాబునాయుడు గారు 2014లో మొదటి సంతకం పెట్టారు. ఆనాటికి అధికారికంగా బెల్టుషాపులు ఉన్నాయా? అధికారికంగా బెల్టుషాపులు లేవు. లేని షాపులను తొలగిస్తానని సంతకం పెట్టి ఆ తరవాత ఉన్న షాపులు కన్నా షాపుల సంఖ్య పెంచి చివరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఉపాధి అవకాశాలు బెల్టు షాపులలో ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వీధివీధిన షాపులు పెట్టుకునే కార్యక్రమానికి సహకరించిన చరిత్ర వాళ్లది. వాళ్లు వచ్చి ఈరోజు తప్పుడు సమాచారాన్ని సభలోకి, రికార్డులోకి తీసుకువచ్చి పాలసీని ఆచరించట్లేదు అనే ప్రయత్నం చెయ్యడం తప్పు. మీ ద్వారా తెలుగుదేశం పార్టీ సభ్యులకి నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. వారు తీసుకువచ్చిన సమాచారం ఎక్కడ నుంచి తెచ్చారో మాకు తెలియదు. ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారం చాలా కరెక్టుగా ఉంది. గతంలో కూడా సభల్లో తప్పుడు లెక్కలు ఇచ్చి మిమ్మల్ని పరీక్షించడానికి ఇచ్చానని చెప్పిన చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉంది. కాబట్టి దయచేసి మీరు సరిచూసుకుని లెక్కలు చెప్పండి తప్ప వారి ఇష్టం వచ్చిన అంకెలు తీసుకువచ్చి ఇక్కడ రికార్డులోకి తీసుకువచ్చే కార్యక్రమం చేయొద్దని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

మ.3.50

నాకు తప్పుడు లెక్కలు చెప్పవలసిన అవసరంలేదు. వారి ఆఫీసర్లున్నారు కాబట్టి సరైన సమాచారం తెప్పించుకోమనండి. నేనేమీ తప్పు మాట్లాడకపోయినా ఇంత మంది మంత్రులు మాట్లాడుతున్నారు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : అధ్యక్షా, గౌరవసభ్యులు జరిగే మంచి పనులకు కాదు అని తెలియజెప్పాలనే ఉత్సాహం ఎక్కువైనపుడు సమాచారం ఏదైనా త్వరగా తీసుకోవడానికి అవకాశముంది. వారికి తప్పు సమాచారం వచ్చినట్లుంది. ఎక్సైజ్ యాక్ట్‌లో జీవో నం.113 తేది.24.3.2017 ప్రకారం లైసెన్సుల కాలపరిమితి రెండు సంవత్సరాలు. The same number of shops fix for 2015 to 2017 that is 4,380 are retained for 2017-19 also. 2017 నుంచి 2019వరకు 4,380 షాపుల కాలపరిమితి 31.3.2019, 30.6.2016 అని ఉంది. 4,380 నుంచి 25శాతం తగ్గించి 3,456కు తేవడం జరిగింది. వారు ఉత్సాహంతో, ఆత్మతతో జరిగే మంచి పనిని కాదని ఈ సభద్వారా ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రయత్నిస్తున్నారు. ఆ

షాపులను ప్రభుత్వం చేపట్టడం ద్వారా మంచి పనులెన్నో జరిగాయి. ఎక్కువ ఉన్న చోట్ల అలాగే ఉంచారు, తక్కువగా ఉన్నచోట మాత్రమే తగ్గించారని చెప్పారు. తగ్గించడం, ఎక్కించడం అనేది కొంత కారణపరంగా జరుగుతుంది. ఉదాహరణకు రాష్ట్ర సరిహద్దులలో ఎక్కువ సంఖ్యలో తగ్గించలేదు. ఎక్కువ సంఖ్య లెక్కచారణంగా తగ్గించలేదు. సరిహద్దులలో ఎక్కువగా తగ్గిస్తే అంతరాష్ట్ర సరిహద్దులలో స్మగ్లింగ్‌కు అవకాశం కలుగుతుందనే ఉద్దేశంతో కొంతమాత్రమే తగ్గించడం జరిగింది. ఓవరాల్‌గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా జరుగుతున్నదా, లేదా? క్రమక్రమంగా ఎందుకు తగ్గించాలనుకున్నారంటే పేదవారు మద్యానికి బానిసై తన జీవితాన్నే గాక కుటుంబసభ్యుల జీవితాల్ని కూడా పాడుచేస్తున్నారు కాబట్టి ఆలోచనతో దామాషా పద్ధతిన తగ్గిస్తుండడాన్ని ఒప్పుకోకుండా దానిలో అవసరం కొద్ది సైంటిఫిక్‌గా, సాంకేతికంగా ఒకదానిని పట్టుకొని పాయింట్ ఔట్ చేయాలనే ఉద్దేశంతో వారు చేస్తున్నారు.

ప్రభుత్వం మద్యం షాపులు నిర్వహించడంవలన రాష్ట్రంలో 12,000 మందికి ఉపాధి కలిగింది. ఇంతకు ముందు ఉదయం 10.00 గంటల నుంచి రాత్రి 10.00 గంటలవరకు తెరిచే ఉండేవి. ప్రస్తుతం ఆ సమయాలను కుదించి ఉదయం 11.00 గంటల నుంచి రాత్రి 8.00గంటల వరకే మద్యం షాపులు తెరిచి ఉంటున్నాయి. గతంలో మద్యం షాపులలో పర్మిట్ రూంలు చాలా చక్కగా ఏర్పాటుచేశారు. గతంలో ఎవరైనా తాగేవారుంటే ఊరి బయట మద్యం దుకాణానికి చీకటిలో వెళ్లి కొనుక్కొని తాగివెళ్లేవారు. కానీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరవాత మద్యపాన నిషేధం అంటే రోశయ్యగారు ఒకసారి గతంలో చెప్పినట్లుగా ప్రభుత్వం మద్యనిషేధం, మద్యనిషేధం అని చెప్పి వారుణివాహిని పేరుతో చిన్న చిన్న పాకెట్లు ద్వారా అందించారు. చిన్న ప్యాకెట్లు పోతూపోతూ జేబులో వేసుకెళ్లి గుటుక్కున నోట్లో వేసుకోవచ్చు. వారు ప్రాక్టికల్‌గా ఆ విధంగా చేశారు. ఈరోజు వారు కూడా మమ్మల్ని అందరినీ కామెంట్ చేసి ప్రభుత్వ పాలసీని విమర్శిస్తున్నారు. వాస్తవానికి చాలా సైంటిఫిక్‌గా, పద్ధతిగా, సిస్టమేటిక్‌గా చేస్తున్నందుకు నిజంగా వారు అప్రిషియేట్ చేయాలి. వాస్తవానికి గ్రామీణ ప్రాంతాలలోని షాపులలో కంటె అర్బన్ ఏరియాలలో most responsible drinking ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలలో పేదరికం చాలా ఎక్కువ ఉంటుంది కాబట్టి ఎక్కువ పర్మిట్‌రూంలు, ఎక్కువ దుర్వినియోగమయ్యేందుకు అవకాశముంటుంది. ఇవన్నీ చూడాలి కానీ అనవసరంగా ప్రభుత్వాన్ని ఆపాదించడం న్యాయం కాదు.

(శ్రీ వెలగపూడి రామకృష్ణబాబుచే అంతరాయం)

2018 సెప్టెంబర్‌లో ఐఎంఎఫ్ఎల్ కేసులు 34లక్షలు అమ్ముడుపోతుండగా ప్రస్తుత సంవత్సరం సెప్టెంబర్‌లో 22 లక్షల కేసులకు పడిపోయింది. 2018 అక్టోబర్ నెలలో 32లక్షల కేసుల నుంచి ప్రస్తుత అక్టోబర్‌లో 24లక్షలకు పడిపోయింది. దాదాపు సగభాగం అమ్మకాలు తగ్గిపోతుంటే వారు కామెంట్ చేస్తున్నారు. దాదాపు సగభాగం అమ్మకాలు పడిపోయాయి. లిక్కర్, బీరు అమ్మకాలు తగ్గాయంటే దాని అర్థం తాగడం తగ్గినట్లా, లేదా? సభలో తప్పు మాట్లాడడం, తప్పు లెక్కలు చెప్పడం, సభద్వారా బయట ప్రజానీకానికి తప్పుడు సమాచారం పంపించడం చాలా పొరపాటు.

(ఆర్థిక మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU)ః అధ్యక్షా, నేను మాట్లాడినది ఏమిటంటే, ఆఫీసర్ల బాక్స్‌లో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాంబశివరావు గారున్నారు. జూలై 1వ తేదీకి ప్రభుత్వ పాలసీ పూర్తయినది. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత జూలై 1వ తేదీ నుంచి మూడు నెలలు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. జూలై 1వ తేదీకి ఈ రాష్ట్రంలో 4,380 షాపులు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. ఇది నిజం. మూడు మాసాల పొడిగింపు తర్వాత 777 షాపులు మేం వ్యాపారం చేయలేమని పొడిగింపు తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలసీ వచ్చే సమయానికి ఈ రాష్ట్రంలో 3,603 షాపులు మాత్రమే ఉన్నాయి. కాదంటే మీ అధికారులను అడిగి తెలుసుకోండి. నేను చెప్పినది తప్పు కాదు, మంత్రిగారు చెప్పినది తప్పు. వాటిలో 20శాతం షాపులు తగ్గించాలంటే 2,883 షాపులు ఉండాలి. కానీ ఈరోజు 3,500షాపులున్నాయి. ప్రభుత్వం దానికి సమాధానం చెప్పకుండా అచ్చెన్నాయుడు తప్పు చెప్తున్నారని అంటున్నారు. నేనేమీ తప్పు చెప్పడంలేదు. ప్రభుత్వమే తప్పు చెప్తున్నది.

శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని)(SRI PERNI VENKATRAMAIAH) ः అచ్చెన్నాయుడుగారు చంద్రబాబు నాయుడుగారి శిష్యరికం కాబట్టి ఆర్థికశాఖ మంత్రిగారు చెప్పిన లెక్కలను తప్పు అని చెబుతున్నారు, నేను బాగా చెబుతున్నాను, ఆర్థికమంత్రిగారికి తెలివి బాగా ఎక్కువైనది, నాకు ఇంకా ఎక్కువైపోయినది కాబట్టి నాదగ్గర లెక్కలున్నాయని చెబుతున్నారు.

(సరకు అంటే ఏమిటో చెప్పమనండి సార్ అని శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

సరకు అంటే లావుగా, ఎత్తుగా ఉంటే సరకు అనుకుంటున్నారు.

(ప్రతిరోజూ అధికార పక్ష సభ్యులు నా లావు గురించి మాట్లాడుతున్నారు అని శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

సరకు అంటే ఆయన ఉద్దేశమేమిటో ఈ సభకు చెప్పమనండి. మనం ఎంత బరువున్నామనా? గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా, అచ్చెన్నాయుడుగారు గూడా మంత్రిగా ఉన్నప్పుడు షాపులెన్ని ఉన్నాయి? జగన్మోహన్‌రెడ్డిగారు ఎన్నికలకు ముందు నేను షాపులు తగ్గిస్తాను, సారా వ్యాపారాన్ని తగ్గిస్తానని ప్రజలదగ్గరకు వెళ్లి ఓట్లు అడిగినపుడే ఆయన లెక్కలు చెప్పారు.

సా.4.00

దశల వారీగా సంవత్సరానికి ఇన్ని షాపులు తీసేస్తూ నేను చేస్తాను అని ఆయన విధివిధానాలను తను ఏ రకంగా పరిపాలించబోతున్నారు, తన పాలసీలు ఎలా ఉండబోతున్నాయని ఈ ప్రపంచానికి చెప్పడం జరిగింది. అది కూడా వారందరికీ తెలుసు. మిత్రులు చాలా మంది మైకు లేకుండా గట్టి గట్టిగా అటూ, ఇటూ తిరుగుతూ లెక్కలు చెబుతున్నారో, షాపులు మూసేశారని చెబుతున్నారో అలాంటి వాళ్లు చాలా మంది ఈ వ్యాపారంలో ఉన్నారు. ఆయన కూడా ఆఫ్ ది రికార్డు చెప్పాడు. మైకులోకి రాకుండా, అవును నాకు అనుభవముంది, నేను వ్యాపారం చేస్తున్నానని ఆ సభ్యుడు కూడా చెప్పడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం పడిపోయి జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత జగన్మోహన్ రెడ్డి గారు చెప్పిన పాలసీ మేరకు మేము షాపులు తగ్గిస్తామని చెప్పి ఆ పాలసీ తయారు చేయడంలో మూడు నెలలు టైము ఎక్స్‌టెండ్ చేస్తే వీళ్లందరూ ఎవరైతే వ్యాపారంలో అనుభవం ఉందని, తెలుగుదేశం పార్టీకి చెందిన షాపులకు చెందిన వ్యక్తులు ఆ షాపులు రెన్యువల్ చేయకుండా ఆగిపోతే ఆ లెక్క చెబుతున్నారు. వాస్తవంగా లెక్కలు ఏమి చెప్పాలి. చంద్రబాబు నాయుడు గారు పరిపాలన చేసినప్పుడు ఎన్ని షాపులున్నాయి? వారు పడిపోయి మేము వచ్చేనాటికి 1st July నాటికి ఎన్ని ఉన్నాయో లెక్కలు చెప్పండి. అంతేగానీ ఎట్లాగూ జగన్మోహన్ రెడ్డి గారు షాపులు పీకేస్తున్నారు కాబట్టి ఇక మనకు ఈ షాపులు అనవసరం నిన్నటిదాకా దొంగ బ్రాందీ అమ్మామో, ఏదో ఒక బ్రాందీ అమ్మామో, బెల్టుషాపుల ద్వారా అమ్మామో ఇట్లాంటి పరిపాలనలో ఉండి, ప్రభుత్వంలో ఉండి దొంగ బ్రాందీ వ్యాపారం చేసిన వాళ్లందరూ షాపులు మూసేసుకున్న ఆ సంఖ్య ఆయన చెబుతున్నారు.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి(SRI KALATTUR NARAYANASWAMY): అధ్యక్షా, గత ప్రభుత్వంలో వాళ్లు విచ్చలవిడిగా స్కూళ్ల దగ్గర, చర్చిల దగ్గర, గుళ్ల దగ్గర విపరీతంగా బెల్టుషాపులు పెట్టించారు. ఎ4 షాపులు పెట్టించారు. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యాక ఆదేశాలు ఏ విధంగా ఇచ్చారంటే సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కూడా ఎక్కడైతే వైద్యశాలలు, పాఠశాలలు, గుళ్లు, చర్చిలు ఉన్నాయో వాటికి దూరంగా పెట్టమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వాళ్లు పూర్తిగా మహిళలపైన మాట్లాడుతున్నారు. గత ఐదు సంవత్సరాలుగా చిత్తూరు జిల్లాలో మఠం అని ఒక గ్రామముంది. అక్కడ మహిళలంతా ఐదు సంవత్సరాలు ధర్నాలు చేస్తే కనీసం వాటిని తొలగించే కార్యక్రమం చేయలేదు. విజయవాడు ఏలూరు రోడ్డులో కీర్తివైన్ షాపు తొలగించాలని ఆరు నెలలుగా మహిళలు నిత్యం ధర్నాలు చేస్తే కనీసం వాళ్ల దగ్గరకు వెళ్లి కూడా మాట్లాడలేదు. వీరు మాటిమాటికీ ఏ విధంగా మాట్లాడుతున్నారంటే షాపులు ఎవరెవరివి ఉన్నాయో చెబుతాను. తెలుగుదేశానికి సంబంధించిన షాపులు తప్ప తెలుగుదేశానికి సంబంధించిన బార్లు తప్ప వేరే బార్లు లేవు. ఇప్పుడు కూడా బార్లకు తెలుగుదేశం నాయకులు, తెలుగుదేశం లీడర్లే అప్లై చేశారు. ఎంఎల్ఏలు, వాళ్లకు

సంబంధించిన వాళ్లు ఉన్నారు. ఇది నేను పూర్తిగా ఎవిడెన్స్‌తో చెబుతున్నాను. ఊరికే తప్పుదోవ పట్టించే మాట మాట్లాడను. చదవమంటే చదువుతాను. అధ్యక్షా, మీకు పంపిస్తాను. దీనిలో ఎంత మంది తెలుగుదేశం ఎంఎల్ఏలు, ఎంతమంది నాయకులు ఉన్నారు, ఎంతమంది మాఫియాలున్నారు. అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో పోయిన నెల చంద్రబాబు నాయుడు గారు వచ్చారు. చంద్రగిరి నియోజక వర్గం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిగారి నియోజక వర్గం. అక్కడ పోటీ చేయడానికి భయపడిపోయి కుప్పంకు వెళ్లిపోయారు. ఇప్పుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పైన కంటెస్ట్ చేయాలంటే భయభ్రాంతులవుతున్నారు. చంద్రబాబు నాయుడు గారు చంద్రగిరి నియోజక వర్గానికి వచ్చి ఒక మీటింగు పెట్టారు. ఆ మీటింగులో ఆయన మాట్లాడుతూ "తమ్ముళ్లారా జగన్మోహన్ రెడ్డి గారు మద్యపాన నిషేధం చేస్తున్నారంట, పూర్తిగా నిలిపివేయబోతాడంట, రేపోమాపో నాటుసారా రాబోతున్నది, అది విపరీతంగా రాబోతున్నది. ఎంత మంది తాగి చనిపోతారో తమ్ముళ్లారా మీరే ఆలోచించండి" అని చెప్పారు. అప్పుడు నేను అనుకున్నాను. చంద్రబాబు నాయుడు గారికి సంబంధించిన వాళ్లే ఈ సారా వ్యాపారం చేసిన వాళ్లు. చంద్రబాబు నాయుడు గారికి సంబందించిన వాళ్లే బ్రాందీ షాపులు నడిపినవాళ్లు. వీళ్లే ఆయనకు ఎలక్షన్లలో డబ్బులు ఇచ్చింది. నా భయం ఏమిటంటే ఇదే చంద్రబాబు నాయుడు వ్యాపారం పడిపోయింది. మద్యం వ్యాపారస్తులందర్నీ జగన్మోహన్ రెడ్డి గారు క్లోజ్ చేస్తున్నారు కాబట్టి రేపు వీళ్ల మనుషుల ద్వారా పంపించి అక్కడెక్కడో నాటుసారా ఏర్పాటు చేసి ఎక్కడ మందు తాగించి మనుషులను చంపుతారేమోనన్న భయం నాకు ఎక్కువగా ఉంది. వాళ్లకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే వాళ్ల నియోజకవర్గంలో ఎటువంటి పరిస్థితుల్లోనూ కూడా మద్యపానం లేకుండా చేసే కార్యక్రమం చేయమనండి. ఐడీ షాపులు రాకుండా చూసే కార్యక్రమం చేయమనండి. జగన్మోహన్ రెడ్డి గారి గురించి మాట్లాడే అర్హత లేదని మీకు పదే పదే చెబుతున్నాను. వారు లేచినప్పుడల్లా ఏదో ఒకటి చెబుతారు. ఈపక్కన నా వెనకాల వచ్చారు. ఆ పక్కన ముందుకు వెళ్లారు. ఈ సైడు ఒకరు వచ్చారు. ఎవ్వరూ వారి వైపు రారు. మహిళలైతే ఒక్కరు కూడా రారు. వారి ఇంట్లో ఉండే మహిళా ఓట్లు కూడా జగన్మోహన్ రెడ్డి గారికే వేస్తారు. దీనిని గుర్తుంచుకోమని కోరుతున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఓడిపోయేనాటికి వారు చెప్పినట్లుగా 4380 షాపులున్నాయి. వెరిఫై చేసుకోమనండి. నేనేమీ విమర్శ చేయడం లేదు. పాలసీమీద చర్చ చేయమని అందులో లోటుపాట్లు చెబుతుంటే మీరు అది స్వీకరించాలి. అధ్యక్షా, మేముండేటప్పుడు 4380 షాపులుండేవి. మీరు మూడు మాసాలు ఎక్స్‌టెండ్ చేసేటప్పుడు 7780 షాపులు అవి తెలుగుదేశం వాళ్లవి అవనీయండి, లేకపోతే అనేక కారణాలు కానివ్వండి 777 షాపులు రెన్యువల్ చేసుకోలేదు. అప్పుడు 3603 షాపులుంటే మీరు 20 శాతం తగ్గిస్తామని మీ పాలసీలో పెట్టారు. 3603 లో 20 శాతం అంటే 720 షాపులు. ఈ రాష్ట్రంలో 2883 షాపులుండాలి. 3500 షాపులున్నాయి. వెరిఫై చేయమని చెబుతున్నాను. దాని గురించి ఇంక చర్చ అవసరం లేదు. తగ్గించాలో, పెంచాలో ప్రజలు నిర్ణయిస్తారు. రెండవది ఇంకొక జీవో ఇచ్చారు. ఇవి

రేట్లు కూడా పెంచుతూ జీవో ఇచ్చారు. ఒక బాటిల్ మీద రూ.100/- కు రూ.20/- పెంచుతూ రూ.120/- ఇచ్చారు. టైమింగ్స్ కూడా ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు అని పెట్టారు. అందరూ మాట్లాడారు. ఇప్పుడే ఫైనాన్స్ మినిస్టర్ గారు ఒక అడుగు ముందుకు వేసి కేసులతో సహా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇన్ని కేసులు సేల్స్ అయ్యాయి. మేము ఈ పాలసీ తీసుకుని వచ్చిన తరువాత ఇన్ని కేసులు తగ్గాయని వారు గొప్పలు చెబుతున్నారు. గౌరవనీయులైన ఎక్సైజ్ మినిస్టర్ గారు, అధికారులు ఒకసారి గుర్తు పెట్టుకోవాలి. గ్రౌండ్ లెవల్లో రియల్ ఫిగర్స్ చెబుతున్నాను. ఇది మీకు నచ్చితే తీసుకోండి. లేకపోతే మీకు నచ్చకపోతే మానేయండి. గ్రౌండ్ రియాల్టీ చెబుతున్నాను. అంతరాత్మ సాక్షిగా ఎవరైతే సభ్యులున్నారో సభ్యులందరూ కూడా ఒకసారి ఆలోచన చేయండి. ఇందులో వాస్తవం తీసుకోండి. ఎందుకు కేసులు తగ్గాయంటే ఈరోజు విచ్చలవిడిగా కాపు సారా విపరీతంగా తయారవుతోంది. అది వారు నమ్మితే నమ్మమనండి. నమ్మకపోతే మానేయమనండి. అధ్యక్షా, రెండవది దానికి కూడా నేను వేగ్‌గా...

(శ్రీ బియ్యపు మధుసూధన్ రెడ్డిచే అంతరాయం)

మాట్లాడటం లేదు. ఎవరైనా అవ్వనీయండి. మా బ్యాచ్ అవనీయండి, మా మనుషులు అవనీయండి. ఇంకొకళ్లు అవనీయండి. అధ్యక్షా, దానికి కూడా.. నేను వేగ్‌గా చెప్పడం లేదు. డిపార్ట్‌మెంట్స్ అన్నీ మీ దగ్గరే ఉన్నాయి. నేను మంచి సలహా చెబుతాను.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU)ః సార్, మా నియోజకవర్గంలో ఒక తెలుగుదేశం పార్టీ నాయకుడు యానాం దగ్గర ఒక లంకలో సారా కాసి సముద్ర మార్గం ద్వారా పడవల్లో తీసుకుని వచ్చి సప్లై చేస్తుంటే పట్టుకున్నాము. పీడీ యాక్టు కింద లోపల వేశారు. తెలుగుదేశం పార్టీ వాళ్లే ఈ వ్యాపారాలు అన్నీ చేసేది. సారా వ్యాపారం, లిక్కర్ వ్యాపారం, ఇసుక వ్యాపారం అవన్నీ తీసుకుని వచ్చి మాకు ఆపాదించే కార్యక్రమం చేస్తున్నారు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU)ః అధ్యక్షా, మా సొంత మనుషులు ఎవరు చేసినా సరే చట్ట ప్రకారం యాక్షన్ తీసుకోండి. మేము ఆ జోలికి పోవడం లేదు. అయితే నేను కాపుసారా పెరిగిందని నేను వేగ్‌గా చెప్పడం లేదు. డిపార్ట్‌మెంట్స్ అన్నీ వారి దగ్గరే ఉన్నాయి. ఈ పాలసీ అక్టోబర్‌లో తీసుకు వచ్చారు. సారా తయారవ్వాలంటే బెల్లం అవసరం. అక్టోబర్ 1వ తేదీ వరకు బెల్లం సేల్స్ ఈ రాష్ట్రంలో ఎంత ఉండేది. ఈ పాలసీ వచ్చిన తరువాత బెల్లం సేల్స్ ఎంత పెరిగిందో ఒకసారి వెరిఫై చేయండి. ఇది నేను వేగ్‌గా మాట్లాడింది కాదు. అందరం కలిసి దీనిని చిత్తశుద్ధితో అమలు చేద్దాం. ఎందుకంటే ఒక మంచి ఉద్దేశంతో తీసుకు వచ్చినప్పుడు దీనిని అమలు చేయకపోతే దీనివలన ఫలితాలు ప్రజలకు రావు. ఎందుకు తగ్గిందంటే రెండు రకాలు. ఇల్లిసిట్ లిక్కర్

తయారవుతోంది. ఇక్కడ రేటు ఎక్కువ పెరగడం వలన బోర్డర్ రాష్ట్రాల నుంచి నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ విపరీతంగా వస్తోంది. ఈ రెండూ అరికట్టమనండి. ఇది అరికట్టాలంటే డిపార్ట్‌మెంటుకి మెన్ లేరు. ఉన్న మెన్ అంతా ఉదయం నుంచి ఎన్ని కేసులు, ఎంత సేల్ అయింది, డబ్బులు ఎలా కలెక్ట్ చేసుకోవాలి, ఏదైనా తేడా వస్తే ఇబ్బందని మొత్తం డిపార్ట్‌మెంటు అంతా ఈ షాపులు, షాపుల సేల్స్ మీదే దృష్టి పెట్టారు తప్ప ఈ రోజు నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ గానీ లేదా ఇల్లిసిట్ లిక్కర్ గానీ అరికట్టడంలో వారికి మెన్ కూడా తక్కువగా ఉన్నారు. దానిమీద దృష్టిపెట్టాలని నేను తెలియచేస్తున్నాను.

(శ్రీ అంబటి రాంబాబు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

అధ్యక్షా, ఇంపార్టెంట్ పాయింటు చెబుతున్నాను. (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్(MR.DEPUTY SPEAKER)ః రాంబాబు గారూ, మాట్లాడండి.

సా.4.10

శ్రీ అంబటి రాంబాబు(SRI AMBATI RAMBABU)(సత్తెనపల్లి): అధ్యక్షా అచ్చెన్నాయుడు గారు సుదీర్ఘంగా చాలా సందర్భాల్లో మాట్లాడారు. ఇంత చేస్తున్న ప్రభుత్వాన్ని ఒక్క విషయంలో కూడా అభినందించకుండా అదేదో సామెత చెబుతారు – కోడి గుడ్డు మీద ఈకలు పీకడానికి ప్రయత్నం చేసినట్లు చేశారు. చాలా స్పష్టంగా ఒక్క విషయాన్ని తమరి ద్వారా ప్రతిపక్ష సభ్యులకు, ప్రజలకు కూడా చెప్పదల్చుకున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యాన్ని దశల వారీగా నిషేధించాలనే పద్ధతుల్లో షాపులను తగ్గించారు. షాపులను 20 శాతం తగ్గించారంటే దానికేదో ఈ లెక్కలు ఆ లెక్కలు చెప్పారు. వాస్తవంగా దీంట్లో చాలా స్పష్టంగా నోట్ ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చే సమయానికి 4,380 మద్యం షాపులు ఉంటే కొత్త పాలసీ ప్రకారం 3,500 షాపులను ఇచ్చారని మేము చెబితే, వచ్చిన తర్వాత మూడు నెలలు ఎక్స్‌టెండ్ చేస్తే కొన్ని జారుకున్నాయి అన్నారు. అంటే మేము వచ్చిన తర్వాత తగ్గింపులోకి అవి కూడా వస్తాయనే కనీసమైన విషయాన్ని వారు గమనించకుండా కోడిగుడ్డు మీద ఈకలు పీకే పద్ధతుల్లో ప్రయత్నం చేయడం అన్యాయమైన అంశం. రెండో అంశమేమంటే ఇన్‌సిప్ లిక్కర్ పెరుగుతోందని, బెల్లం లెక్కలను కూడా తీసుకొచ్చారు. ప్రక్క రాష్ట్రాల నుంచి వస్తున్న లిక్కర్ గురించి కూడా వారు చెప్పారు. ఇలాంటివి సహజంగా జరిగే అవకాశం ఉన్న మాట వాస్తవం. దాంట్లో ఏ విధమైన సందేహం లేదు. ఎప్పుడైతే మద్యం బాగా అలవాటు పడినవాడికి అందుబాటులో లేకుండా తీసేసినప్పుడు ప్రక్కన ఇలాంటి ప్రయత్నం చేసే దుష్టశక్తులు ఉంటాయి. వారి దగ్గర సమాచారం ఉన్నట్లుగా ఉన్నది. వారి దగ్గర నిజంగా సమాచారం ఉంటే Please come on with information గవర్నమెంటుకు ఇవ్వండి, ఇదిగో ఫలానా సుబ్బారావు చేస్తున్నాడు, ఫలానా ఎల్లయ్య చేస్తున్నాడు, ఫలానా పుల్లయ్య చేస్తున్నాడు అనే ఒక సామాజిక బాధ్యతను, చంద్రబాబు నాయుడు గారే అలా

ఒదిలేస్తే ఎలాగా అని అడుగుతున్నాడు. మీరు అధికారులకు చెప్పండి. ఇవాళ మీరు మా మీద దుమ్మెత్తి పోసే కార్యక్రమాన్ని చేయకుండా వారు దయచేసి ఆ సమాచారమిస్తే, ఆ సమాచారం ప్రకారం మేము చర్యలను తీసుకోకపోతే తప్పు, ఎక్కడైనా అలాంటివి జరుగుతున్నాయని సమాచారం ఉండి కూడా ఇవ్వకపోతే వారు ద్రోహం చేసినవాళ్లు అవుతారని, దయచేసి మర్చిపోవద్దని మనవి చేస్తున్నాను.

మరొక అంశాన్ని ఈ సందర్భంగా నేను చెప్పదల్చుకున్నదేమంటే పొద్దుపొద్దాక వారి పర్సనాలిటీ గురించి మాట్లాడుతున్నారు. నిజంగా వారి పర్సనాలిటీ దివ్య మంగళ రూపం, దాని గురించి మాట్లాడాల్సిన అవసరం ఏమి లేదు. కాకపోతే నేను పోయినసారి కూడా ఒకటి చెప్పాను. వారిని తీసుకెళ్లి పశువుల ఆసుపత్రిలో చేర్చాలనే మాటను పెద్దలెవరో గౌరవనీయులు మాట్లాడారు, ఆ మాటను తొలగించాలని కోరుతూ లేదంటే ఆ మాటను మనుషుల ఆసుపత్రిలో చేర్చాలని సవరించాలని తమరిని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU)ః అధ్యక్షా, నాలాంటి పర్సనాలిటీ వారికి లేదని బాధపడటం ఒకటై ఉంటుంది. షాపుల విషయంలో ఎవరిమైనా షాపుకెళితే ఏ వస్తువు కావాలంటే ఆ వస్తువును కొనుక్కున్నట్లుగా అన్ని వస్తువులు అందుబాటులో ఉంచాలి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి ఎవరైతే ట్యాక్స్‌లను కడుతున్నారో ఆ బ్రాండ్లను తప్ప మిగిలిన బ్రాండ్లు ఏ షాపులో కూడా దొరకడం లేదు. లిమిటెడ్ బ్రాండ్లను పెట్టి ఆ బ్రాండ్లను మాత్రమే కావాలని అమ్ముతున్నారు. దీని మీద కూడా క్లారిటీ ఇవ్వమని గౌరవ మంత్రిగారిని ఆడుగుతున్నాను. మూడవది, చాలా మంది సోదరీమణులు, చాలా మంది సభ్యులు కూడా మాట్లాడారు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో నలభైవేలో యాభైవేలో బెల్టు షాపులు ఉండేవి, ఊరూరా బెల్టు షాపులు ఉన్నాయని మంత్రిగారు కూడా చెప్పారు. గ్రౌండ్ రియాలిటీ అందరికీ తెలుసు. కానీ వారు మాట్లాడితే మీకు ఇబ్బందని మాట్లాడరు. నేను వాస్తవం మాట్లాడతాను దాని మీద దృష్టి పెట్టమనండి. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు షాపులు ఉంటున్నాయి. ఈరోజు బెల్టు షాపుల గురించి వారు విమర్శిస్తున్నారు. కానీ ఇప్పుడు డోర్ డెలివరీ చేస్తున్నారు, వాస్తవం అక్టోబర్ ఒకటి తర్వాత ఈ రాష్ట్రంలో కొత్త రకం బట్టలొచ్చాయి. ఆ బట్టలేమంటే ఒక డ్రెస్ వేసుకోవడం, దానికి ఇరవయ్యో పాతికో జేబులను కుట్టిస్తున్నారు. ప్రతి జేబులో ఒక బాటిల్‌ని పెట్టుకుని ..

(అంతరాయం)

సరే అలవాటు అనుకోండి, ప్రతి జేబులో ఒక బాటిల్‌ని పెట్టుకుని వీధివీధికి తిరిగి అమ్ముతున్నారు. దీనిని కూడా అరికట్టాల్సిన అవసరం ఉంది.

శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(SRI Y.S.JAGANMOHAN REDDY)ః అధ్యక్షా, నోరు తెరిస్తే సత్యదూరమైన మాటలు, ఒక వైపునేమో ఎడాపెడా ఎడాపెడా కేసులు పెడుతున్నాము. 43 వేల బెల్టు

షాపులను మూసేశారు, చివరికి పర్మిట్ రూములు కూడా లేకుండా చేశాము. అధికారంలోకి మేము రాకమునుపు, మేము అధికారంలోకి వచ్చింది జూన్‌లో, మేము అధికారంలోకి వచ్చిన నెల తర్వాత నెంబర్ ఎంత అని చూస్తే, జూలై 1 నాటికి 4,380 షాపులు ఉన్నాయని సాక్షాత్తు ఎక్సైజ్‌శాఖ రికార్డులు చూపిస్తున్నాయి. జులై 1 నాటికి 4,380 షాపులు గనుక లేకపోతే అచ్చెన్నాయుడు గారు రాజీనామా చేస్తాడేమో ఒక్క మాట అడగండి. ఆయన రెడీ అంటే చెప్పండి మా ఎక్సైజ్ డిపార్ట్‌మెంటు వాళ్లు ప్రూవ్ చేస్తారు. జులై 1 నాటికి 4,380 షాపులు ఉన్నాయో, లేవో మా వాళ్లు చెబుతారు.

(అంతరాయం)

మేము అధికారంలోకి వచ్చింది మే చివర్లో, మేము అధికారంలోకి వచ్చిన తరవాత జులై 1 నాటికి 4,380 షాపులు ఉన్నాయని ఎక్సైజ్ డిపార్ట్‌మెంటు చెబుతుంటే, అంటే వాళ్ల హయాంలో ఉన్నట్లే కదా! దాని తర్వాత ఇప్పుడది తగ్గి 3,456కి వచ్చాయంటే 4380 షాపుల నుంచి 3456 షాపులకు వచ్చాయంటే తగ్గినట్లా, తగ్గనట్లా? దానిని కూడా వక్రీకరించి మాట్లాడుతున్నారు. బెల్టు షాపులను తీసేసినప్పుడు మద్యం అమ్మకం తగ్గించినప్పుడు, ఎడాపెడా కేసులు పెడుతున్న పరిస్థితుల్లో ఎవడో డ్రస్ వేసుకుంటాడంట, ఆ డ్రస్‌కి జేబులుంటాయంట, గ్రామాలన్నీ తిరుగుతున్నాడంట, గ్రామాలలో ఇంటింటికి పోయి బాటిల్స్‌ని అమ్ముతాడంట. ఇంత సత్యదూరమైన మాటలు మాట్లాడుతుంటే, అసలు ఈ చట్ట సభలో నోరు తెరిస్తే సత్యదూరమైన మాటలు మాట్లాడుతుంటే ఇట్లా సత్యదూరమైన మాటలు మాట్లాడే వ్యక్తిని అసలు హౌసులో కూర్చోబెట్టడం కూడా తప్పు. ఈ మూడు విషయాల మీద నేను ఆయన మీద ప్రివిలేజ్ మోషన్‌ని మూవ్ చేస్తున్నాను. I will show to him. మొదటిది ఏమంటే నేను పాదయాత్ర సందర్భంలో మాట్లాడుతున్నప్పుడు, నేను పాదయాత్రలో ఏమి మాట్లాడాను అనేది ఒక్కసారి ప్లే చేస్తాం.

(శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు మాట్లాడిన ఒక వీడియోను సభలో ప్రదర్శించారు)

"శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY) (మొదటి వీడియో): ఇవాళ ఏ గ్రామంలో చూసినా మద్యం ఏరులై పారుతోంది. ఏ గ్రామంలో చూసినా బెల్టు షాపులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మద్యాన్ని తీసేస్తానన్న పెద్ద మనిషి ఇవాళ మద్యం నుంచి డబ్బులు ఎలా ఎక్కువ తీసుకోవాలనే ఆరాటంతో పని చేస్తున్నారు. ఇవాళ ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు చెబుతున్నాను. 2018లోనో 2019లోనూ ఎన్నికలు జరగబోతున్నాయి. దీని తర్వాత మళ్లీ అయిదు సంవత్సరాలకు మళ్లీ ఎన్నికలు జరుగుతాయి. నేను మీ అందరికీ ఒకటే మాట చెబుతున్నాను. ఈ ఎన్నికలు అయిపోయిన తర్వాత మళ్లీ ఆ తర్వాత జరిగే 2024 ఎన్నికలు వచ్చేసరికి మద్యాన్ని పూర్తిగా తీసేసిన తర్వాతనే మీ దగ్గరకొచ్చి ఓట్లు అడుగుతానని మీ అందరికీ చెబుతున్నాను. మద్యం మీద పూర్తిగా మూడు దఫాలుగా యుద్ధం ప్రకటిస్తాం. మొదటి విడతగా మద్యాన్ని పూర్తిగా తగ్గించే దిశగా అడుగులు వేస్తాం. మద్యం వల్ల జరిగే హాని ఏమిటో, అన్యాయాలేమిటో కూడా వివరించడం

జరుగుతుంది. ప్రజలు మద్యానికి పూర్తిగా బానిసలైన పరిస్థితుల్లో మద్యాన్ని ఒకేసారి తీసేస్తే బ్రతకలేని పరిస్థితుల్లో మగవాళ్లందరూ ఇబ్బందిపడే పరిస్థితి వస్తుంది. కాబట్టి వాళ్లందరి కోసం ప్రతి నియోజకవర్గంలోనూ ప్రత్యేకమైన రిహాబిలిటేషన్ ఆసుపత్రులను తీసుకొచ్చి వాళ్లందరికీ మద్యాన్ని ఆపించే దశగా అడుగులు వేస్తాం. ఈ దిశగా మూడు అడుగులు వేసి మూడో దఫాకు వచ్చేసరికి పూర్తిగా మద్యాన్ని లేకుండా చేస్తామని మీ అందరికీ హామీనిస్తున్నాం. మద్యం త్రాగాలంటే ఎవడో కోటీశ్వరుడు తప్ప, ఏదో ఫైవ్ స్టార్ హోటల్‌కి పోతే తప్ప మద్యం దొరకని పరిస్థితుల్లోకి పూర్తిగా తీసుకొస్తానని మీకందరికీ హామీనిస్తున్నాను. గట్టిగా ఈ మాట చెబుతున్నాను."

"శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(SRI Y.S.JAGANMOHAN REDDY) (రెండో వీడియో)ః మద్యం కాపురాల్లో చిచ్చుపెడుతోంది. మానవ సంబంధాలను ధ్వంసం చేస్తోంది. అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తాం. మద్యాన్ని ఫైవ్‌స్టార్ హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తాం."

(వీడియో ప్రదర్శన ముగిసింది)

సా.4.20

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో మహిళా సదస్సు జరిగింది. నా పాదయాత్రలో ప్రజలతో interaction జరిగింది. పాదయాత్రలో వివిధ కులాలు, మతాలకు సంబంధించిన వారితో నా ఇంటారాక్షన్స్ జరిగాయి. అందులో నెల్లూరు జిల్లాలో జరిగిన మహిళా సదస్సులో నేను మాట్లాడిన మాటలు అవి. నా పాదయాత్ర సందర్భంగా మాట్లాడిన మాటలు. నా పాదయాత్ర సందర్భంగా నేను మాట్లాడాను, మీరూ విన్నారు. విన్న తరువాత మా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి చెప్పానో చదువుతున్నాను, వాళ్లను కూడా వినమనండి. "మద్యపాన నిషేధం, కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతోంది. మానవ సంబంధాలు ధ్వంసం అయిపోతున్నాయి. అందుకే మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తాం. ఇదే విషయాన్ని చెబుతున్నాను. మద్యాన్ని ఫైవ్ స్టార్ హోటల్స్‌కు మాత్రమే పరిమితం చేస్తాం". ఇదే విషయాన్ని నా పాదయాత్రలో చెప్పాను. ఇదే విషయాన్ని నా మేనిఫెస్టోలో చెప్పాను. ఇదే విషయాన్ని మరల ఇప్పుడు కూడా చెబుతున్నాను. కానీ సభను తప్పుదోవ పట్టిస్తూ, సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నందుకు వారి మీద ప్రివిలేజ్ మోషన్ కూడా మూవ్ చేస్తున్నాను.

అధ్యక్షా, రెండవ అంశం. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఇది. (జి.ఓ.కు సంబంధించి కూడా వీడియో ప్లే చేయమని గౌరవ సభా నాయకుడు అసెంబ్లీలోని టెక్నికల్ సెక్షన్ అధికారులను కోరారు) (మరొక పర్యాయం వీడియో ప్లే జరిగింది).

అధ్యక్షా, ఇది జి.ఓ. డేట్ చూడండి. 22.03.2017 వ తేది నాడు ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. కాపీ. నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. "The number of shops fixed for 2015 to 2017 i.e., 4,380 are retained for 2017 to 2019 వరకు also", అంటే ఇంతకు ముందు చంద్రబాబు నాయుడు గారి హయాం అంతా కూడా 2015 వ సంవత్సరం నుంచి 2017 వ సంవత్సరం వరకు ఏవైతే 2,380 మద్యం షాపులు ఉన్నాయో, అవి 2017 వ సంవత్సరం నుంచి 2019 వ సంవత్సరం దాకా retained. "The licence period of the shop shall end on 31.03.2019/30.06.2019". అంటే, 2019, జూన్ మాసం నాటికి. అంటే, 2019, 1st July. మేం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఎన్ని షాపులున్నాయని చూస్తే, చంద్రబాబు నాయుడు గారి హయాం తర్వాత 2019 మే మాసంలో మేం అధికారంలోకి వచ్చినాం. 1st July, 2019 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని షాపులున్నాయని అంటే 4,380 షాపులు. ఈరోజు ఎన్ని షాపులున్నాయనే లెక్క చూస్తే 3,456. అంటే అక్షరాల 25 శాతం మేరకు తగ్గింపు. జూలై 2019 నాటికి అదే మేం అధికారంలోకి వచ్చేనాటికి 4,380 షాపులు ఉండేవి. అంటే ఒక పద్ధతి ప్రకారం కావాలని ప్రతిపక్షపార్టీ సభ్యులు ఈ సభలో సత్యదూరమైన మాటలు మాట్లాడుతూ తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేయడం జరుగుతోంది.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, మూడవ అంశం ఏమిటంటే లిక్కర్ సేల్స్ selectively పెరిగాయి. లిక్కర్ సేల్స్ విపరీతంగా పెరగడం వల్ల లిక్కర్ ఎక్కడైతే తాగుతున్నారో అక్కడైతే పెరగడం లేదని ప్రతిపక్ష పార్టీ సభ్యులు చెబుతున్నారు. 2018, సెప్టెంబర్ మాసంతో 2019 సెప్టెంబర్ మాసంలో జరిగిన లిక్కర్ సేల్స్‌తో మనం కంపేర్ చేద్దాం. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మూడు మాసాలకు సంబంధించిన కంపేరిజన్ చెబుతాను. 2018 సెప్టెంబర్‌లో ఐ.ఎం.ఎల్. (Indian Made Liquor) సేల్స్ 34.20 లక్షల కేసులు (boxes) కాగా 2019, సెప్టెంబర్ మాసంలో 22.26 లక్షల కేసులకు సేల్స్ పడిపోయింది. అంటే డ్రాప్ అక్షరాల 34.92 శాతం. అదే విధంగా బీర్ అమ్మకాలకు సంబంధించి 2018, సెప్టెంబర్‌లో 22.19 లక్షల కేసులైతే, 2019, సెప్టెంబర్‌లో 16.46 లక్షల కేసులకు తగ్గింది. అంటే, డ్రాప్ అక్షరాల 34.84 శాతానికి తగ్గింది. 2018, అక్టోబర్‌లో ఐ.ఎం.ఎల్. సేల్స్ 32.28 లక్షల కేసులు కాగా అదే 2019, అక్టోబర్‌లో జరిగిన సేల్స్ 24.18 లక్షల కేసులకు పడిపోయింది. అంటే డ్రాప్ 25.11 శాతం. అదే విధంగా బీర్ల అమ్మకాల విషయానికి వస్తే 2018, అక్టోబర్‌లో 23.86 లక్షల కేసుల బీర్ల అమ్మకాలుంటే, అదే బీర్ల అమ్మకాలు 2019, అక్టోబర్‌లో 10.59 లక్షల కేసులకు అమ్మకం పడిపోయింది. అంటే డ్రాప్ 55.62 శాతం మైనస్. 2018, నవంబర్‌లో ఐ.ఎం.ఎల్. సేల్స్ 29.62 లక్షల కేసులైతే, 2019, నవంబర్‌లో 22.62 లక్షల కేసులకు అమ్మకాలు పడిపోయాయి. అంటే డ్రాప్ శాతం - 23.63 శాతంగా నమోదైంది. అదే బీర్ల అమ్మకాలైతే 17.80 లక్షల కేసులు 2018, నవంబర్‌లో జరగ్గా, 2019 నవంబర్‌లో అదే అమ్మకం 8.15 లక్షలకు పడిపోయింది. అంటే డ్రాప్ - 54.22 శాతం.

అధ్యక్షా, ఒకవైపున ఈ విధంగా లెక్కలు కనిపిస్తోంటే, మీరు వాళ్లకు మాట్లాడే అవకాశం ఇచ్చినప్పుడల్లా, మైక్ తీసుకున్నప్పటి నుంచి కె.అచ్చెన్నాయుడు గారు సత్యదూరమైన మాటలు చట్ట సభలో చెబుతూ ఉంటే, ఈ చట్ట సభలో ఇవే సత్యదూరమైన మాటలు రికార్డ్స్‌లోకి వెళ్లడం ఏ రకంగా this is going to be acceptable. చట్ట సభలో ఏ సభ్యుడైనా నిల్చొని మాట్లాడేటప్పుడు నిజాలు చెప్పాలి. నిజాలను మాత్రమే సభ దృష్టికి, సభ ద్వారా ప్రజల దృష్టికి తీసుకుపోవాలి. కానీ ఒక పద్ధతి ప్రకారం సత్యదూరమైన మాటలు మాత్రమే నేను చెబుతాను, సత్యదూరమైన మాటలను ప్రజలు నమ్మించేట్టుగా నేను చేయడం కోసమే ఈ సభలో నేను ఉన్నాను అనే పద్ధతిలో ఆ మనిషి అదే పనిగా అక్కడ నిల్చొని, కూర్చొని, లేచి సత్యదూరమైన మాటలే చెబుతున్నాడు. ఇటువంటి వ్యక్తికి మళ్లీ సభలో మాట్లాడేందుకు అవకాశం దయచేసి ఇవ్వకండి. We are moving a privilege motion against this person. ఇటువంటి దారుణమైన సత్యదూరమైన మాటలు మాట్లాడే వ్యక్తికి అసలు అవకాశమే ఇవ్వకూడదు.

అధ్యక్షా, I have to continue my debate also on this subject because there is no point అటువంటి వ్యక్తి దగ్గర్నుంచి సలహాలు వస్తాయని కూడా నేనేమి అనుకోవడం లేదు. కాబట్టి సలహాలేమి ఆయన ఇవ్వాల్సిన పనిలేదు. ఇట్లా సత్యదూరమైన మాటలతో కూడిన అడ్వయిజ్‌లను ఇవ్వాల్సిన పనిలేదు. I will just explain the policy. So that, కనీసం రాష్ట్ర ప్రజలకైనా పాలసీ అర్థమయ్యే పరిస్థితైనా ఉంటుంది. ఎందుకంటే ఇలాంటి వ్యక్తులు ఉన్నంతవరకు అసలు పాలసీలు ఏమిటనేది కూడా ప్రజలకు తెలయని పరిస్థితి కూడా వస్తుంది. తెలుసుకోలేని పరిస్థితిలో ప్రజలు ఉంటారు.

అధ్యక్షా, ఇంతకు ముందు నేను చెప్పాను. మేం అధికారంలోకి మేం రాకమునుపు ఎన్ని షాపులు ఉండేవి, అధికారంలోకి మేం వచ్చినాక ఏ రకంగా ఎన్ని షాపుల సంఖ్య తగ్గిందని చెప్పి కాసేపటి క్రిందట మీకు లెక్కలతో సహా చూపించాం. అదేరకంగా ఏ మాదిరిగా సేల్స్ కూడా ఒక పద్ధతి ప్రకారం తగ్గాయనేది కూడా లెక్కలు చూపించాను.

సా.4.30

అధ్యక్షా, ఇక్కడ కొన్ని విషయాలు చెప్పాలి. 2019-20 ఎక్సైజ్ పాలసీ అక్టోబర్ నెల 1వ తేది 2019న ప్రారంభించాము. గతంలో ఎక్కడ పడితే అక్కడ 43వేల బెల్ట్ షాపులు ఉండేవి. గత ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ ఎలా ఉండేది అంటే గత నెల కన్నా ఈ నెలలో మద్యం విక్రయాలు 15 శాతం పెరగాలి అని ఆబ్కారీ, మద్యనిషేధ శాఖ టార్గెట్లు విధించి, టార్గెట్స్ రీచ్ అయినందుకు ప్రోత్సహకాలు కూడా ఇచ్చే వారు. మద్యం షాపులన్నీ ప్రైవేట్ వ్యక్తులకు చెందినవే కాబట్టి ఆబ్కారీ, మద్యనిషేధ శాఖపై టార్గెట్స్ ఉండేవి. కాబట్టి 15 శాతం నెలవారీ మద్యం అమ్మకాలు పెంచాలి అంటూ సాక్షాత్తు ప్రభుత్వమే,

ఆబ్కారీ, మద్యనిషేధ శాఖ మీద ఒత్తిడి పెడుతుండేది. మద్యం దుకాణాదారులంతా కుడా యథేచ్ఛగా గ్రామంలో ఉండే గుడి పక్కన, వీధి చివరన, పాఠశాల పక్కనే ఆ గ్రామంలో ఒకటి కాదు అధ్యక్షా, కనీసం పది బెల్ట్ షాపులు నిర్వహించే పరిస్థితులు గత ప్రభుత్వ హయాంలో ఉండేటివి. రాష్ట్రంలో అక్షరాలా 43వేల బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న రోజులు అవి. మద్యం అమ్మకాలు విపరీతంగా గ్రామ స్థాయికి తీసుకువెళ్లారు. ప్రతి మనిషిని ఎలా తాగుబోతును చెయ్యాలా అన్న ఆలోచన ఉండేది. అధ్యక్షా, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే 43వేల బెల్ట్‌షాపులను తొలగించామని గర్వంగా తమకు తెలియజేసుకుంటున్నాను. ఏ ఒక్క గ్రామంలో కూడా కనిపించకుండా చేశాము. కారణమేమంటే ఇంతకు ముందు ప్రైవేట్ వ్యక్తులచే మద్యం షాపుల నిర్వహణ ఉన్న కారణంగా వారి వ్యకిగత లాభాపేక్ష కోసం గ్రామ స్థాయిలోకి యథేచ్ఛగా బెల్ట్‌షాపులు విస్తరించుకుంటూ పోయారు. అందుకు ప్రభుత్వమే దగ్గర ఉండి ప్రోత్సహించింది. కాని మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అలా మద్యం అమ్మకాలను ప్రోత్సహించ కూడదు అని ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహించడం ప్రారంభించింది. కాబట్టి ఇంతకు మునుపు 4380 మద్యం షాపులు ఉంటే వాటిని తగ్గించి, ఈ ప్రభుత్వం 3456కు కుదించింది. మద్యం షాపులు తగ్గించడమే కాకుండా లభాపేక్ష అన్నది లేకుండా చేశాం. 43వేల బెల్ట్ షాపులను రద్దు చేయడం జరిగింది. అదే కాకుండా గతంలో మద్యం షాపుకు పక్కనే పర్మిట్ రూమ్స్ పెట్టేవారు. ఆ పర్మిట్ రూమ్‌లో మద్యం సేవిస్తూ కూర్చోవడం జరిగేది. ఆ పర్మిట్ రూమ్‌లో 30 నుండి 40మంది వరకు ఒకేచోట గుమికూడి మద్యం సేవిస్తూ కూర్చుంటే ఆ పక్కనే ఒక అక్క కాని, ఒక చెల్లెమ్మకాని నడుచుకుంటూ వెళ్లాలి. 30,40 మంది మందు షాపు పక్కనే ఉండే పర్మిట్ రూమ్‌లో తాగుతూ ఉంటే మహిళలు అటువైపు నడుచుకుంటూ పోగలిగే పరిస్థితి ఉండేదా? అప్పటి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ హయాంలో, అంతటి దారుణమైన పరిస్థితుల్లో ఉంటే మేము అధికారంలోకి వచ్చిన తరువాత బెల్ట్‌షాపులు తొలగించడంతోపాటు మద్యం షాపులు తగ్గించాము. పర్మిట్ రూమ్స్ పూర్తిగా రద్దు చేశాం. అంతే కాకుండా ప్రభుత్వమే మద్యం షాపులను నిర్వహించడం జరిగింది, మద్యం విక్రయ వేళలు కూడా తగ్గించాము. గతంలో ఉదయం 10గంటలు నుండి రాత్రి 10గంటల వరకు మద్యం విక్రయాలు అంటూనే ఎప్పుడూ మద్యం విక్రయాలు ఆగేవి కాదు, పది కాదు కదా అర్ధ రాత్రి, ఒక గంట అయినా కూడా మద్యం విక్రయాలు ఆగేవి కాదు. ప్రస్తుతం ప్రభుత్వమే మద్యం షాపులు నడుపుతుంది కాబట్టి షాపులు ఉదయం 11గంటలకు తెరిచి తిరిగి రాత్రి 8గంటలకే మూసివేయబడుతున్నాయి. గతంలో ఆరు మద్యం సీసాలు కలిగి ఉండేందుకు అనుమతి ఉండగా ఆ సంఖ్య మూడుకు కుదించాము. గతంలో నేను నిర్వహించిన పాదయాత్ర సందర్భంలో పెట్టిన పబ్లిక్ మీటింగ్స్‌లో కూడా మద్యం ధరల విషయం చెప్పాను. ఆ విషయాన్ని ఇంతకు మునుపే సభలో వీడియో ద్వారా చూపించడం జరిగింది, మద్యం ధరలు షాక్ కొట్టే విధంగా ఉంటాయని చెప్పాను. అదే ఈ రోజు అమలు చేస్తున్నామని గర్వంగా చెబుతున్నాను. అదేవిధంగా రాష్ట్రంలో దురలవాటు, వ్యసనాల నిర్మూలనా కేంద్రాల ఏర్పాటుకు సన్నద్ధం కావాల్సిందిగా వైద్య, ఆరోగ్య శాఖకు కూడా తేది 25-09-2019 ఉత్తర్వులు జారీ చేశాం. ప్రతి జిల్లాలో ఆ కేంద్రాలు ప్రారంభించే కార్యక్రమంతోబాటు

ఆ కేంద్రాలను పెంచే కార్యక్రమం చేయాల్సిందిగా వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించాము. Establishment of de-addiction centres in each district to ween the alcohol addicts from consumption పాఠశాల విద్యా శాఖకు కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పాఠశాలల్లో inclusion of the subject of ill effects of alcoholism and drug addition under Moral Studies. పాఠశాలల్లో ఈ సబ్జెక్ట్‌ను కూడా తీసుకురావాల్సిందిగా 25-09-2019న ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ రోజు ప్రతి గ్రామ సచివాలయంలోనూ మహిళా పోలీసులు ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్షరాలా14,000లకు పైగా మహిళా పోలీసులు ఉన్నారు. వీరంతా గ్రామాలల్లో అనధికారిక మద్యం తయారీ, విక్రయాలు, అక్రమాలు జరగకుండా నియంత్రిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. వారి దృష్టికి వచ్చిన వెనువెంటనే స్పందించే విధంగా పని చేస్తున్నారు. ఇసుక నేరాల నియంత్రణతోపాటు మద్యం నేరాల నియంత్రణ బాధ్యతను కూడా అడిషనల్ డీజీపీ స్థాయి అధికారికి అప్పగించాము. ఆ తరహా సమాచారం అందిన వెంటనే స్పందించి నేరాలను గుర్తించి నేరస్తులపై కేసులు నమోదు చేసే విధంగా బాధ్యతలు అప్పగించాము. ఇందులో భాగంగానే ప్రభుత్వం మద్య విమోచన ప్రచార కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. to campaign against the ill effects of consumption of liquor సంబంధించి శ్రీ వి. లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన మద్య విమోచన ప్రచార కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. వారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారు. గతంలో సుమారు 840 బార్లు ఉండగా ఆ సంఖ్యను 40 శాతం కుదిస్తూ 487 బార్లకు తగ్గించేందుకు చర్యలు తీసుకున్నాం. ప్రతి చోటా మద్యాన్ని ఎలా నియంత్రించాలి, మద్యం విక్రయాలు ఎలా తగ్గించాలని అడుగులు వేస్తున్నాము. అందులో భాగంగానే ఈ సవరణ చట్టాన్ని తీసుకు రాబోతున్నాము. ఇందులో సేలియంట్ ఫ్యూచర్స్ ఏమంటే Criminal cases will be booked against the persons who indulge in illegal manufacture, possession, transport and sale of intoxicants. అధ్యక్షా, రాష్ట్రంలో వ్యక్తులు ఎవరైనా ఎక్కడ అయినా అనధికారిక మద్యం తయారీ, కలిగి ఉండటం, విక్రయించడం, రవాణా చేయడం వంటి కార్యక్రమాలకు పాల్పడినట్లైతే అటువంటి వ్యక్తి, వ్యక్తులు లేదా ఇతరులు ఎవరైనా సరే వారిపై నాన్ బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేయబడును ఆ మేరకు ఈ రోజు చట్ట సవరణ చేస్తున్నాం. ఇటువంటి నేరాలకు పాల్పడిన వారికి కనీసం ఆరు నెలలు పాటు శిక్ష విధించబడుతుంది. శిక్షతోపాటు మొదటి సారి ఈ తరహా నేరాలకు పాల్పడిన వారికి రూ.2.00 లక్షలు, రెండవ సారి నేరాలకు పాల్పడిన వారికి రూ.6.00 లక్షల అపరాధ రుసుముతోపాటుగా శిక్ష కూడా విధించబడుతుంది.

సా.4.40

ఆరు నెలలు మళ్లీ జైలుకు పోవలసి వస్తుంది బెయిల్ కూడా రాదు. క్రిమినల్ కేసు అవుతుంది. అదేమాదిరిగా బారు లైసెన్స్‌కు సంబంధించి ఇవాళ తీసుకొస్తున్న ఎక్సైజ్ అమెండ్‌మెంట్ యాక్టులో మార్పులు.

ఫస్ట్ అఫెన్స్ః బార్లకు సంబంధించి ఎవరైనా ఇల్లీగల్ యాక్టివిటీస్ చేస్తే ఫస్ట్ అఫెన్స్ లైసెన్స్ ఫీజు షాక్ కొట్టే విధంగా పెట్టాం, ఆ లైసెన్స్ ఫీజు రెండింతలు చేసే కార్యక్రమం జరుగుతుంది. రెండవసారి కూడా చేస్తే మొహమాటం లేకుండా లైసెన్సును రద్దుచేసే కార్యక్రమం జరుగుతుంది. ఇవాళ ఎక్సైజ్ యాక్టుకు సంబంధించి చేస్తోన్న అమెండ్‌మెంట్. This will go a long way in reducing the consumption of alcohol and also a long way in doing good to the people of this State.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మంచి జరుగుతుందని చెప్పి, దేవుడు ఆశ్శీరదిస్తాడని, ప్రజల చల్లని దీవెనలతో ఇది గొప్పగా జరుగుతుందని ఆశిస్తూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు కూడా తెలుపుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లల చరుస్తూ, జై జగన్, జైజై జగన్ అన్నారు)

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for passing the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2019.

SRI K.NARAYANA SWAMY (DEPUTY CHIEF MINISTER (EXCISE & COMMERCIAL TAXES)): Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for passing the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2019.

SRI K.NARAYANA SWAMY (DEPUTY CHIEF MINISTER (EXCISE & COMMERCIAL TAXES)): Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for passing the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 2019.

SRI K. NARAYANA SWAMY (DEPUTY CHIEF MINISTER (EXCISE & COMMERCIAL TAXES)): Sir, I beg to move:

"That the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 21, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 21, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 21, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for passing the Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2019.

SRI K. NARAYANA SWAMY (DEPUTY CHIEF MINISTER (EXCISE & COMMERCIAL TAXES)): Sir, I beg to move:

"That the Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

7. THE ANDHRA PRADESH STATE ROAD TRANSPORT CORPORATION (ABSORPTION OF EMPLOYEES INTO GOVERNMENT SERVICE) BILL, 2019

MR. SPEAKER: I shall now request the Minister for Transport to move the motion for the introduction of the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2019.

SRI PERNI VENKATARAMAIAH (MINISTER FOR TRANSPORT): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2019."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2019."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Transport to move the motion for taking into consideration the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2019.

SRI PERNI VENKATARAMAIAH (MINISTER FOR TRANSPORT): Sir, I beg to move:

"That the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on the consideration of the Bill.

శ్రీ పేర్ని వెంకట్రామయ్య (పేర్ని నాని) (SRI PERNI VENKATRAMAIAH (PERNI NANI)): అధ్యక్షా, రాష్ట్ర ప్రజల ఆస్తిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలోని ఉద్యోగస్తులందర్నీ కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా విలీనం చేయడానికి యువ ముఖ్యమంత్రిగారు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం ప్రజా రవాణా శాఖ అనే ఒక నూతన శాఖను రాష్ట్ర రవాణా శాఖ

ద్వారా ఏర్పాటుచేయుటకు ఈ చట్టం ద్వారా ఉపక్రమిస్తుంది. 2004 తర్వాత ఆర్టీసీ ప్రైవేటుపరం అయిపోతుందన్న దశలో నాడు రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆర్టీసికి ఏరకంగా అయితే జవం, జీవం పోశారో, మరలా 2019లో జగన్మోహన్‌రెడ్డిగారు ఎన్నికలకు ముందు వారు పాదయాత్ర చేస్తున్నప్పుడు వందల సంఖ్యలో ఆర్టీసి ఉద్యోగులు వచ్చి ఆర్‌టీసీలో జరుగుతున్న నష్టాలు, సంవత్సరం సంవత్సరం నష్టాల్లో ఏరకంగా ఆర్టీసీ కూరుకుపోతోంది, తమ జీతాలు అయినా సక్రమంగా ఒకటవ తారీకున వస్తాయా అన్న సంగతి అటుంచి, కనీసం ఆర్టీసి అనేది ఆస్థిగా బ్రతికుండే అవకాశం కూడా ఉండట్లేదు కాబట్టి మమ్మల్నందర్నీ కూడా ప్రభుత్వోద్యుగులుగా గుర్తించమని చెప్పి పాదయాత్రలో అందరూ కూడా చెప్పుకున్న పరిస్థితిని విని, ఏదైతే తాను గ్రామాల్లో నడిరోడ్డు మీద సమస్యలు విని, అదే నడిరోడ్డు మీద ఆ సమస్యకు పరిష్కారం చెబుతూ మనందరి ప్రభుత్వం వస్తే ఆర్‌టీసీ ఉద్యోగులందర్నీ కచ్చితంగా ప్రభుత్వోద్యోగులుగా నేను చేస్తానని ఎన్నికల ముందు పాదయాత్రలో చెప్పడమే కాకుండా ఎన్నికల్లో కూడా దానిని మేనిఫెస్టోలో చెప్పడం, ప్రచార సభల్లో, ఎన్నికల సభల్లో కూడా ఆర్టీసీ ఉద్యోగులందర్నీ కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా విలీనం చేస్తానని చెప్పిన మాట మేరకు ఇవాళ ఆర్టీసి ఉద్యోగులందర్నీ కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా చేయటం కోసం ఈ చట్టాన్ని తీసుకురావలసిన అవసరం ఏర్పడింది. ఆర్టీసీ ఉద్యోగులందర్నీ కూడా ప్రభుత్వంలో విలీనం చేయటానికి కొత్తగా ఒక చట్టం చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందంటే పెద్దలు చంద్రబాబునాయుడుగారు 14/ 1997 అని ఒక చట్టాన్ని తీసుకొచ్చారు.

సా.4.50

ఆ చట్టం ద్వారా ప్రభుత్వ అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా విలీనం చేయడాన్ని అడ్డుకోవడం కోసం ఆ చట్టాన్ని తీసుకొచ్చారు. ఎక్కడైనా ప్రభుత్వం ప్రజల, ఉద్యోగుల వెసులుబాటు, రక్షణ, మేలు జరగడం కోసం మనందరం చట్టాలు చేస్తాం. గడిచిన ఆరు మాసాల్లో చేసిన చట్టాలన్నీ కూడా ప్రజాహితం కోసం చేసిన చట్టాలు అయితే నాడు ఉద్యోగులకు భయంకరమైన కలగా తయారుచేసిన 1997లో చేసిన చట్టాన్ని అధిగమించడం కోసం ఇవాళ జగన్మోహన్ రెడ్డి గారు ఆర్టీసీ ఉద్యోగులందరినీ కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా విలీనం చేయడానికి ఈ కొత్త చట్టం చేయాల్సిన అవసరం వచ్చిందని తెలియజేస్తున్నాను.

పాలకుడు ఎట్టి పరిస్థితుల్లో కూడా హృదయంతో స్పందించాల్సిన అవసరం ఉంది. లేదా మెదడుతో స్పందించే వాడు మాత్రం కచ్చితంగా ప్రజలకు కష్టాలు ఎదురవుతాయని ఆర్టీసీ విలీనం కూడా ఒక పెద్ద ఉదాహరణగా ఉంటుంది. ఆర్టీసీ కార్మిక సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిందని 22-09-2017 తేదీన నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని పిలిచి భారీగా కార్మికులకు పోగుచేసి వరాలు అడిగారు. కార్మిక సంఘం వరాలు అడిగితే చంద్రబాబు నాయుడు గారు ఏమి చెప్పారో మీరు అనుమతి ఇస్తే వీడియో చూపిస్తాను, అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

ఆ సభలో చంద్రబాబు నాయుడు గారు ఏమి చెప్పారో దయచేసి వీడియో ప్రదర్శించమని అడుగుతున్నాను అధ్యక్షా.

(సభలో వీడియో ప్రదర్శించారు)

అందులో తప్పు ఏముంది అని ప్రతిపక్ష సభ్యులు అంటున్నారు, వారికి అర్థం కాలేదంటే మరలా వీడియోను ప్రదర్శించండి అధ్యక్షా.

(సభలో మరొకమారు వీడియో ప్రదర్శించారు)

ప్రతిపక్ష సభ్యులకు అర్థం కానట్లువుంది, ఆ వీడియోలో కార్మికులు ఏమి అడిగారంటే మమ్ములను విలీనం చేయమని నినాదాలు ఇచ్చారు. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఏమి చెప్పారంటే 'మిమ్ములను విలీనం చేసే సంగతి దేవుడెరుగు, ఇప్పుడున్న ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి కూడా ఏమీ బాగోదు, వారి పనితీరునుబట్టి వారికి జీతాలు ఇవ్వడం కూడా త్వరలో జరగబోతుంది' అని చెప్పారు. వారికి అర్థంకాకపోతే మరొక్కసారి వీడియోను వేద్దాం.

(అధికారపక్ష, విపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది)

పబ్లిక్ రంగ సంస్థ నుండి విలీనం చేయడం సాధ్యం కాదు, నష్టాలు వస్తాయని చంద్రబాబు నాయుడు గారు మాట్లాడారు. కార్మికులు కష్టాలు చెప్పుకుంటే ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎలా స్పందించారో విన్నాం. ఆర్టీసీ కార్మికులు కష్టాలు చెప్పుకుంటే ఆనాటి ప్రతిపక్షనేత, కాబోయే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఎలా స్పందించారో వీడియోలో చూద్దాం అధ్యక్షా.

(సభలో వీడియో ప్రదర్శించారు)

(వీడియో ప్రదర్శన అనంతరం అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

హృదయం ఉన్నవాడు ముఖ్యమంత్రి, పాలకుడు అయితే ఏ రకంగా ప్రజలకు మేలు జరుగుతాయన్నవి ఈ ఆరు నెలల్లో చక్కటి ఉదాహరణలు కోకొల్లలుగా ఉన్నాయి, వాటికి ప్రత్యక్ష సాక్షులుగా మనమున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

చెప్పిన మాట కోసం ఎలా నిలబడుతారన్నది మనం అర్థం చేసుకోవచ్చు. 30-05-2019 తేదీన జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. 08-06-2019 న తనతోపాటు సహచర మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసుకున్నారు. 14-06-2019 న ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా విలీనం చేయడం కోసం అంజనేయ రెడ్డి కమిటీ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటుచేశారు. సాగదీయడం కోసం ఏర్పాటుచేసిన కమిటీ కాదు. గతంలో ఎన్నికల సమయంలో చంద్రబాబు

నాయుడు గారు హామీలు ఇచ్చి వాటిని మొదటి సంతకాలుగా, సాధారణంగా మొదటి సంతకం అంటే ఒకటే సంతకం ఉంటుంది కానీ నాలుగు సంతకాలు పెట్టారు, వాటిల్లో రుణమాఫీకోసం కోటయ్య కమిటీ వేసి చాలా రోజులు సాగదీశారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులను కూడా పర్మనెంట్ చేస్తానని కమిటీ వేశారు. ఆ కమిటీ ఈనాటికి కూడా రిపోర్ట్ ఇవ్వలేదు. ఆ కమిటీ కాలం అయిపోయింది.

జగన్మోహన్ రెడ్డి గారు టైంబౌండ్ పెట్టి 14-06-2019 న అంజనేయ రెడ్డి కమిటీని ఎట్టి పరిస్థితుల్లో త్వరితగతిన రిపోర్ట్ ఇవ్వాలని చెబితే, కమిటీ 03-09-2019న నివేదిక ఇచ్చింది. 04-09-2019 న ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా విలీనం చేస్తున్నామని మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నారు.

ఇప్పడే ప్రదర్శించిన వీడియోలో మనం చూశాం, అందరికీ 60 ఏళ్లు చేశావు కదా, మాకు కూడా రిటైర్‌మెంట్ వయసు 60 ఏళ్లు చేయమని ఆర్టీసీ ఉద్యోగులు ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని అక్కడే కోరారు. 60 ఏళ్లు చేయడం కుదరదన్నారు. ఎవరూ అడగకుండానే సెప్టెంబర్ మాసం నుంచే ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికులందరూ కూడా 58 ఏళ్ల నుంచి 60 సంవత్సరాలు రిటైర్‌మెంట్ పెంచి ఆరోజే జగన్మోహన్ రెడ్డి గారు తీర్మానం చేశారు. 11-10-2019న ఉద్యోగుల విలీన ప్రక్రియ విధివిధానాల కోసం ఐఏఎస్ అధికారులతో, కార్యదర్శులతో ఒక కమిటీని ఏర్పాటుచేశాం. 01-11-2019న ఆర్టీసీ ఉద్యోగుల విలీనానికి ఆర్టీసీ బోర్డ్ ఆమోదించింది. ఆర్టీసి ఉద్యోగులందరినీ కూడా 01-11-2019న ప్రభుత్వంలో విలీనం చేశాం. అప్పుడు చాలామందికి అనుమానాలు వచ్చాయి, ఆర్టీసీ వీళ్ల జాగీరా, రాష్ట్రం ఒక్కరిదే కాదు కదా! ఆర్టీసీలో 69 శాతం రాష్ట్ర వాటా అయితే 31 శాతం కేంద్రానిది కదా! కేంద్రాన్ని అడిగారా అని చాలామంది చాలా సందేహాలు వెలిబుచ్చారు. ఆర్టీసీ బోర్డులో కేంద్రానికి సంబంధించిన వ్యక్తులు అందరూ ఏకగ్రీవ ఆమోదంతో ఆర్టీసీ ఉద్యోగులందర్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడానికి ఆర్టీసీ బోర్డ్ ఆరోజు తీర్మానించింది.

ఉద్యోగుల విలీన ప్రక్రియ కోసం కార్యదర్శుల కమిటీ నివేదికను 04-12-2019న సమర్పించారు. 11-12-2019న విలీన ప్రక్రియ కోసం కొత్త చట్టాన్ని ఏర్పాటుచేయాలని, ఎందుకంటే గతంలో కార్పోరేషన్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేయడానికి, విలీనం చేయడానికి వీలులేదని ఆనాటి ముఖ్యమంత్రి గారు 1997 లో చట్టం తయారుచేశారు. ఆ చట్టాన్ని అధిగమించడం కోసం 11-12-2019న కేబినెట్‌లో ఆమోదం చేశాం. 16-12-2019న అంటే ఈరోజు ఆర్టీసీ ఉద్యోగులందరినీ కూడా Public Transport Department-ప్రజా రవాణా శాఖా అని కొత్త శాఖను ఏర్పాటుచేసి ఆర్టీసీలో ఉన్న 50,000 పైచిలుకు కార్మికులందరినీ కూడా ప్రభుత్వం ఉద్యోగులుగా విలీనం చేయడం కోసం శాసనసభలో ఈ కార్యక్రమాన్ని ఉపక్రమించాం.

సా.5.00

జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికల్లో హామీ ఇచ్చిన మాట ఆచరించడం కోసం, మాట నిలబెట్టుకోవడం కోసం మే 31 వ తారీఖు నుంచి ఇవాల్టికి 200రోజులు. 200రోజుల్లో తను చెప్పిన మాట నెరవేర్చుకోవడం కోసం అందరూ ఇది కష్టం, ఇది అసాధ్యమని చెప్పినా, 40ఏళ్ల ఇండస్ట్రీ వ్యక్తులను కూడా నోరు మూయించేట్టు చేస్తూ, మనసుంటే మార్గం ఉంటుందని, దానిని నిలబెట్టుకోవడం కోసం 200రోజుల్లో ఆర్టీసీ ఉద్యోగులను కూడా విలీనం చేయడానికి గొప్ప చారిత్రాత్మకమైన నిర్ణయం భారతదేశంలో ఎక్కడా కూడా జరిగి ఉండదు. ఎక్కడా భవిష్యత్తులో జరగదనేది నా విశ్వాసం. ప్రభుత్వరంగం నుంచి ప్రైవేటు రంగానికి చూస్తున్నాం. ఈరోజు వాటాలు అమ్మడం చూస్తున్నాం. ప్రభుత్వ రంగ సంస్థల్ని కూడా ప్రైవేటీకరణ చేయడం చూస్తున్నాం. అలాంటిది భారతదేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ప్రభుత్వానికి అనుబంధ సంస్థగా ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను ఇవాళ ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చడం. వాళ్లు ఎంత సేపు రివర్స్ టెండరింగ్, రివర్స్ టెండరింగ్ అని రివర్స్ నడుచుకుంటూ వచ్చారు. ఇక్కడ కూడా జగన్మోహన్‌రెడ్డిగారు సిస్టంని వెనక్కి నడిపించి, భారతదేశంలో ఎక్కడా జరగని విధంగా, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులనుప్రభుత్వ ఉద్యోగులుగా తిరిగి గుర్తించడం జరిగింది. ఇప్పటికైనా, వారు వెనకటడుగులు మానేసి మనసులో జగన్మోహన్‌రెడ్డిగారికి ఒక క్లాప్ కొట్టమనండి. ఇప్పటికైనా సరే, వారి మనసులో అయినా సరే, వారి నాయకుడు చేయలేకపోతే చేయలేకపోయాడు కానీ జగన్మోహన్‌రెడ్డిగారు చేస్తున్నారని చెప్పి సంతోషపడమని మీద్వారా వారిని కోరుకుంటున్నాను.

2014లో మన రాష్ట్రం విడిపోయినప్పుడు ఆర్టీసి అప్పులు 2904కోట్ల రూపాయలు సంవత్సరం సంవత్సరం పెరుగుతూ ఉంది. ఇవాళ నలబై ఏళ్ల ఇండస్ట్రీ అని మాట్లాడతారు. 2015లో 3,435.98 కోట్ల రూపాయలు, 2016లో 4,171.47కోట్ల రూపాయలు, 2017లో 4,496.96కోట్ల రూపాయలు, 2018లో 5,652.99కోట్ల రూపాయలు నష్టంలోకి వెళ్లింది. 2019 మార్చి 31కి 6,816.67కోట్ల రూపాయలు ఉన్న ఎగబాకినది ఆర్టీసి. వారికి కావాలంటే రైటింగ్‌లో ఇస్తాను. మార్చి 31కి జగన్మోహన్‌రెడ్డిగారు ఇవ్వాల్సిన నవంబర్ 30 2019కి 6,816.67కోట్ల రూపాయలు ఉన్న నష్టాలు ఇవాళ 6,735కోట్ల రూపాయలకు తగ్గింది. దక్షుడుగా కమిట్‌మెంట్‌తో పాలనా దక్షతతో ఆర్టీసీని, ఈ సిస్టంని బాగుచేయాలనే దయగల సమర్థత గల ముఖ్యమంత్రి మా ముఖ్యమంత్రిని తెలియజేస్తున్నాను. సంవత్సరం సంవ త్సరం నష్టాలు ఎగబాకిన 40ఏళ్ల పాలన చూశాం. ఇవాళ ఆరు మాసాలు అనుభవం ఉన్న పాలన చూస్తున్నాం. నష్టాలను ఏ రకంగా తగ్గించుకుంటూ వచ్చిన పరిస్థితిని చూశాం. చరిత్రలో ఒక సంవత్సరంలో 1,572కోట్ల రూపాయలు ఆర్టీసికి ఇచ్చి ఆదుకున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డిగారు ఆయన రెండు అడుగులు ముందుకేస్తే, ఇప్పుడు మా నాయకుడు ఆర్టీసీ విషయంలో రెండు అడుగులు కాదు వందల అడుగులు ముందుకు వేసి, 1,572కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించి, ఆర్టీసీని బ్రతికించడం జరిగింది.

రాజకీయంగా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి గబాగబా కాగితాలపైన సంతకాలు పెడతారని అనుకుంటారు. కానీ, ఆర్టీసీ ఉద్యోగులందర్నీ కూడా ప్రజా రవాణా శాఖలో విలీనం చేయడం ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం పైన 3600కోట్ల రూపాయల ఆర్థిక బాధ్యతలను జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం భుజాలకు ఎత్తుకొంటోంది. గడిచిన పాలన, ఇవాళ జగన్మోహన్‌రెడ్డిగారి పాలన ఒకసారి పోల్చుకుంటే 2013లో పే-రివిజన్ కమీషన్ ఇచ్చిన జీతభత్యాల పెంపుదల ఉంది. అది 2014లో మన 40ఏళ్ల అనుభవం ఉన్న పాలకుడు ఒక మాట చెప్పారు. నేను పక్క రాష్ట్రంలో 42,43శాతానికి పెంచారు. ఆర్టీసీ ఉద్యోగస్థులు పెంచిన జీతాలు ఐదేళ్లలో 60శాతం మాత్రమే చెల్లించారు. 2014లో పెంచిన జీతంని ఆయన ఐదేళ్లలో తీర్చలేదు. మిగతా 40శాతం బకాయి పడ్డ జీతాలు సుమారు 252కోట్ల రూపాయల్ని ఈ ఆరుమాసాల్లో చెల్లించడం జరిగింది.

అలాగే, ప్రతీ సంవత్సరం జీతభత్యాల నుంచి కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి 80కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటే జగన్మోహన్‌రెడ్డిగారు మరొక ఆరువై కోట్ల రూపాయలు కలిపి తొందరంగా అప్పులు తీర్చమని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగులకు బకాయిలు పడ్డ కరెంట్ లయబిలిటీస్ తీర్చాలని, ఆయన ఆదేశాల మేరకు ఈ సంవత్సరం మరొక ఆరువై కోట్ల రూపాయలు సిపిఎస్‌కు అదనంగా చెల్లించడం జరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారు ప్రతీరోజు అధికారులకు, మాకు ఒక్కటే చెప్పేవారు. జనవరి ఒకటి నాటికి ఆర్టీసీ ఉద్యోగులందరూ కూడా ప్రజా రవాణా శాఖలో ఉద్యోగులుగా మారాలి ఈ టార్గెట్ ప్రకారం మీరు పనిచేయాలని వారం, వారం మా వెంట పడుతూ, ఇవాళ ఆర్టీసీ ఉద్యోగులందర్నీ కూడా ప్రజా రవాణా శాఖ ఉద్యోగులుగా జనవరి 1లోపే విలీనం చేయడానికి అన్ని రకాల మార్గాలు సుగుమం అవుతూ ఈరోజు ఇచ్చిన మాట నెరవేరుతుందని ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. జగన్మోహన్‌రెడ్డి గారు ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నెరివేర్చిన సంగతి సభ్యులందరూ విన్నారు కనుక జగన్మోహన్‌రెడ్డిగారిని అభినందిస్తూ ఈ బిల్లును ఆమోదించడానికి సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (SRI POCHIMAREDDY RAVINDRANATH REDDY)(కమలాపురం): థ్యాంక్యూ సర్. ఈ బిల్లుపైన మాట్లాడే అవకాశం కల్పించిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ బిల్లు ప్రవేశపెట్టిన రవాణా శాఖామంత్రిగారికి అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ఈ బిల్లు ప్రవేశపెట్టడానికి ఒక చరిత్ర ఉంది. 2015లో తిరుపతిలో మా యూనియన్ మీటింగులో ఆర్టీసీ నష్టాలను ఎలా గట్టెక్కించాలి అలాగే కార్మికులకు భరోసా కల్పించాలి, అలాగే ప్రజలకు మంచి రవాణా వ్యవస్థ ఉండాలనే ఉద్దేశంతో ఆరోజు 2015లో జగన్మోహన్‌రెడ్డిగారు కార్మికులందరికీ కూడా మాట ఇవ్వడం జరిగింది. ఏపీఎస్ఆర్‌టీసీనిప్రభుత్వంలో విలీనం చేయమని అప్పుడున్న తెలుగుదేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేద్దామన్నారు. ఒకవేళ గత ప్రభుత్వం చేయకపోతే వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన వెంటనే చేద్దామని ఆరోజు చెప్పడం జరిగింది. జగన్మోహన్‌రెడ్డిగారు మాటపైన నిలబడే వ్యక్తి కాబట్టి ప్రమాణ స్వీకారం జరగగానే దీనిపైన నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఇది ప్రజలకు హితమైన బిల్లు. అలాగే ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలనే ఉద్దేశంతోనే ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది.

సా.5.10

ఆర్టీసీకి ఎన్నో రకాల నష్టాలు ఉన్నాయి. లోన్స్ వల్ల మాత్రమే నష్టాలని కాదు, నష్టాలంటే కార్మికుల పిఎఫ్ డిపాజిట్ చేసిన డబ్బులు కూడా ఉపయోగించే స్థాయికి ఆర్టీసీ దిగజారిపోయింది. కార్మికులు కోఆపరేటివ్ సొసైటీలో పెట్టిన డబ్బులు, ఉద్యోగుల ఎరియర్స్‌కి సంబంధించిన డబ్బులు అన్నీ వాడుకుంటున్న పరిస్థితి. ఇదంతా కూడా కలిపితే క్యుమిలేటివ్ నష్టాలతో రూ.6934 కోట్లకు నష్టాలకు ఆర్టీసీ చేరుకోవడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో ఉద్యోగ భద్రత అంటే ఉద్యోగాలు ఉంటాయా, ఉండవా? ఆర్టీసీ ఉంటుందా, ఉండదా ఎందుకంటే అన్ని బ్యాంకులకు ఎన్‌పిఏ అయిపోయే పరిస్థితి. బ్యాంకులలో ఎన్‌పిఏ అయిపోతే ఆక్షన్ వేసే పరిస్థితి భవిష్యత్తులో వచ్చే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ఆర్టీసీ ఉంటుందా, ఉండదా? ఉంటే మన ఉద్యోగాలు ఉంటాయా, ఉండవా అని ఎవరికైనా కూడా అనుమానం వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో సిఎంగారు కార్మికులకు ఒక భరోసా కల్పించాలి అనే ఉద్దేశంతో ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఇది నభూతో నభవిష్యత్. ప్రపంచంలో ఏదేశంలోనూ, ఏ రాష్ట్రంలో ఈ రకంగా చేసి ఉండరు. ప్రైవేటైజేషన్ దిశగా నడుస్తున్న టైంలో ఆంధ్రరాష్ట్రంలో ఈ నిర్ణయం తీసుకోవడం ఒక చరిత్ర. ఇది కార్మికుల దృష్టిలో, ప్రజల దృష్టిలో అందరి దృష్టిలో ఒక కల. ఇది దమ్మున్న నాయకులు మాత్రమే చేసిన పని. మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారిని శ్లాఘించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. అదేకాకుండా తెలుగుదేశం పార్టీకి సంబంధించి చంద్రబాబునాయుడు గారు దాదాపు అంతకుముందు 15సంవత్సరాల కాలంలో కానీ, తరవాత ఇప్పుడు ఉన్న 5 సంవత్సరాల కాలంలో కానీ ఆర్టీసీకి మేలు చేసిన పరిస్థితే లేదు. ఆర్టీసీని నిజంగా నిర్వీర్యం చేసిన పరిస్థితి.

ప్రైవేటైజేషన్ అంటే ఆయనకి చాలా ముద్దు. ప్రైవేటైజేషన్ చెయ్యడం, డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చెయ్యడం ఇవన్నీ కూడా చంద్రబాబునాయుడుగారికి చాలా ఇష్టమైనవి. ఆయన 1994లోనే ప్రైవేటైజేషన్ ఏ దేశంలో చేశారు? ఎలా అభివృద్ధి చెందింది? పబ్లిక్ సెక్టార్ అయితేనేమి, గవర్నమెంట్ ఎంటర్‌ప్రైజెస్ అయితేనేమి నష్టాలు ఎలా వచ్చాయి? ఇవన్నీ కూడా ఎలా చెయ్యవచ్చు అని చెప్పి దీనిపైన ఒక బుక్ కూడా ప్రింట్ చెయ్యడం జరిగింది. 1994లోనే దాదాపు ఫస్ట్ ఫేజ్ లోనే 18యూనిట్లను ఆయన ప్రైవేటైజేషన్ చెయ్యడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఫస్ట్‌ఫేజ్‌లో ప్రైవేటైజేషన్‌కు టార్గెట్ 19 అని పెట్టడం జరిగింది. గవర్నమెంట్ ఎంటర్‌ప్రైజెస్ 18 అచీవ్ అయినట్టుగా దీంట్లో రాసి ఉంది. శ్రీ హనుమాన్ కోఆపరేటివ్ షుగర్ మిల్స్, ఏఎస్ఎమ్ కోఆపరేటివ్ షుగర్ మిల్స్ , అదిలాబాద్ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్, రాజమండ్రి కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్, నిజాం షుగర్స్ లిమిటెడ్, చాగల్లు డిస్టిలరీ, షక్కర్‌నగర్ షుగర్ మిల్, షక్కర్‌నగర్ డిస్టిలరీ, మోంబూజపల్లి షుగర్ మిల్, మెట్‌పల్లి షుగర్ మిల్, మధురానగర్ షుగర్ మిల్, మాంభోజిపల్లి డిస్టిలరీ, నంద్యాల కోఆపరేటివ్ షుగర్ మిల్, నాగార్జున

కోఆపరేటివ్ షుగర్ మిల్, పర్చూరు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ ఈ విధంగా 18 యూనిట్లు ఫస్ట్ ఫేజ్‌లోనే ఆయన ప్రైవేటైజేషన్ చెయ్యడం జరిగింది. ఆ టార్గెట్‌లో 19వది మిస్ కావడం జరిగింది తప్ప మిగతావన్నీ చెయ్యడం జరిగింది. అలాగే కొన్ని ఎంటర్‌ప్రైజెస్‌ని క్లోజ్ చెయ్యడం జరిగింది. అంటే నామినల్ రేట్లకు వాళ్ల బినామీలకు అమ్ముకోవడం జరిగింది. ఇవి కాకుండా చాలా ఎంటర్‌ప్రైజెస్ క్లోజ్ అయినవి ఉన్నాయి. ఎపి స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, ఎపి టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, ఆల్విన్ వాచెస్ లిమిటెడ్, నెల్లూరు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్, చీరాల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్, చిలకలూరిపేట కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ ఇవన్నీ కూడా క్లోజ్ అయిపోయాయి. ఇవి కాకుండా ఎంటర్‌ప్రైజెస్ రీస్ట్రక్చర్ జరిగినవి కొన్ని ఉన్నాయి. ఎపి స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ కూడా రీస్ట్రక్చర్ చెయ్యడం జరిగింది. అలాగే ఎపి స్టేట్ మీట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ కూడా మూసివెయ్యడం జరిగింది.

అలాగే ఎపి స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెలవప్‌మెంట్ కార్పోరేషన్, ఎపి హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఇవన్నీ కూడా ఫేజ్-1లో జరిగినవి. అలాగే ఫేజ్-2లో కూడా దాదాపు 68 టార్గెట్ పెట్టడం జరిగింది. దాంట్లో 15 ఎంటర్‌ప్రైజెస్ 2002-2003 కల్లా కంప్లీట్ చెయ్యాలి అని అనుకోవడం జరిగింది. ఏదైనా నిర్వీర్యం చెయ్యడంలోను, డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చెయ్యడం లోను దీంట్లో ప్రముఖ పాత్ర వహిస్తారు తప్ప, అభివృద్ధి చేయడం, నిర్మించడం చంద్రబాబునాయుడు గారి మనస్తత్వం కాదు. రైతులు ఎవరైనా పంటలు పండించుకోడానికి ఎక్కువ శ్రద్ధ చూపిస్తే, దొంగలు దోచుకుపోవడానికి, కోసుకుపోవడానికి చూస్తారు. ఈరకంగా ఆయన పరిపాలన అంతా సాగిన పరిస్థితి. ఇదేకాకుండా ఆర్టీసీని నిర్వీర్యం చెయ్యాలన్న ఉద్దేశంతో అదేపనిగా ఆర్టీసీ ఆస్తులన్నంతా కూడా ప్రైవేటుపరం చేసే కార్యక్రమం అంతా చెయ్యడం జరిగింది. తన బినామీలకు, అనుయాయులకు కట్టబెట్టిన పరిస్థితి. తరవాత డిపోలన్నీ కమర్షియలైజ్ చెయ్యాలన్న ఉద్దేశంతో విజయవాడ, వైజాగ్, రాజమండ్రి, ఏలూరు, కాకినాడ అట్లాగే మిగతా అన్ని చోట్ల ప్రైవేటైజేషన్ చేసి వాళ్ల అనుయాయులైన వాళ్లందరికీ ఇచ్చిన పరిస్థితి మనం చూస్తున్నాం. ఇదే కాకుండా అక్రమంగా రవాణా వ్యవస్థను కూడా ప్రోత్సహించడానికి జెసి.దివాకర్‌రెడ్డి బ్రదర్స్ వీళ్లకి దాదాపు 400-500 బస్సులు ఉంటాయి. అలాగే కేశినేనికి కూడా 400-500 బస్సులు ఉన్నాయి. అలాగే కాళేశ్వరి, మోడరన్ ట్రావెల్స్ కూడా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన బినామీ కంపెనీలు. అంటే సమాంతర వ్యవస్థను నిర్మించే కార్యక్రమం. 2004 సంవత్సరానికి ముందు అక్రమ రవాణా వ్యవస్థను ప్రోత్సహించగలిగితే ఆర్టీసీని రిలయన్స్‌కి అమ్ముకోవాలనే ఉద్దేశం ఉంది. అదృష్టవశాత్తు 2004లో రాజశేఖర్‌రెడ్డిగారు రావడం ఆగింది తప్ప ఆయన రాకపోయి ఉంటే ఆర్టీసీ అనేది రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పోరేషన్ కాకుండా రిలయన్స్ ట్రాన్స్‌పోర్టుగా కార్పోరేషన్ మార్చే అవకాశం ఉంది. అదృష్టం కొద్దీ రాజశేఖర్‌రెడ్డిగారు 2004లో ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి ఈరోజు ఆర్టీసీ బాగుపడిన పరిస్థితి. ఆర్టీసీకి తరవాత ఉన్న పరిస్థితి

అంతా మనకు బాగా తెలుసు. రాజశేఖర్‌రెడ్డిగారు రావడం, రాజశేఖర్‌రెడ్డిగారు వచ్చిన తరవాత ఆర్టీసీని ఎలా కాపాడారు అనేది కూడా మనందరికీ తెలిసిన విషయమే.

సా.5.20

(గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఆరోజువరకు ఉన్న దాదాపు రూ.1200కోట్లు ఎరియర్స్ ఆర్టీసీకి ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. దాదాపు 12,000 మంది కాంట్రాక్టు ఉద్యోగులను రాజశేఖరరెడ్డిగారు రెగ్యులరైజ్ చేశారు. బస్‌పాస్‌ల మొత్తాన్ని ప్రతి సంవత్సరం రూ.500కోట్లు విడుదల చేయాలనే ఆనవాయితీ రాజశేఖరరెడ్డిగారు తెచ్చారు. గతంలో చంద్రబాబు నాయుడుగారు అధికారంలో ఉన్నప్పుడు కూడా దానిని ఈరోజు వరకు కొనసాగించారంటే అది రాజశేఖరరెడ్డిగారు చేపట్టిన చర్యలే. ఆరకంగా ఆర్టీసికి నిధులు విడుదల చేసినందునే ఆర్టీసీ బతికి బట్టగలిగింది. జగన్మోహన్‌రెడ్డిగారు నాలుగు అడుగులు ముందుకు వేసి ఆర్టీసీని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రైవేట్ బస్ ఆపరేటర్లకు లాభాలు వస్తాయి గానీ ఆర్టీసీకి లాభం రాదు. మేనేజ్‌మెంట్ లోపం కావచ్చు, ఆర్టీకి ప్రభుత్వం మద్దతు చేయలేకపోవడం వలనో కానీ మొత్తం మీద ఆర్టీసికి నష్టం వస్తున్నది.

ఇంతకు ముందు రవాణా శాఖ మంత్రిగారు మాట్లాడుతూ కూడా చెప్పడం జరిగింది. ఈ రెండు నెలలలోనే రూ.200కోట్ల నష్టాన్ని తగ్గించగలిగామని చెప్పారు. నిర్మించగలిగే బుద్ధిగలిగిన వారెవరైనా సరే వ్యవస్థను బాగుచేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తారని నేను భావిస్తున్నాను. ఇపుడు మంచి రోజులు వచ్చాయి కాబట్టి జగన్మోహన్‌రెడ్డిగారు ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజు నుంచి తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకొని జనవరి 1వతేదీ నుంచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే కార్యక్రమం చేస్తామని చెప్పారు. ఆ మాటను నెరవేర్చే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్టీసీకి, కార్మికులకు మంచి రోజులు రాబోతున్నాయి. ఆర్టీసీ విలీనమైన తర్వాత కూడా రవాణా శాఖ మంత్రిగారు గమనించాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయి. గతంలో ఆర్టీసీలో ఒక్కో బస్సుకు నార్మ్స్ ప్రకారం ఎనిమిది మంది చొప్పున కార్మికులు ఉండేవారు. ఆ సంఖ్య ప్రస్తుతానికి ఐదుకు పడిపోయింది. మనకు ఇచ్చిన బిల్లులో మంజూరైన పోస్టులు, పనిచేస్తున్న సిబ్బంది గురించి కూడా చెప్పారు. దాదాపు 9,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అన్ని కేడర్లలోనూ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరముంది. ఆర్టీసీ బస్సు అనగానే మనకు కండక్టర్, డ్రైవర్, క్లీనర్ గుర్తుకు వస్తారు. కానీ కండక్టర్ లేని వ్యవస్థ ప్రస్తుతం ఆర్టీసీలో ఉంది. కండక్టర్ లేకపోవడంవల్ల, డ్రైవర్లు టిమ్స్ మెషిన్ల ద్వారా టిక్కెట్లు జారీచేయడంవలన డ్రైవర్లపై అదనపు భారం పడే పరిస్థితులున్నాయి. చాలా మంది డ్రైవర్లు స్టీరింగ్‌పైన పడి చనిపోయిన పరిస్థితులున్నాయి. పనిభారం పడి మెడికల్‌గా అన్‌ఫిట్ అయిన పరిస్థితులు కూడా ఉన్నాయి. అటువంటివి నివారించాలంటే కండక్టర్ పోస్టులు ఉండాలి.

కండక్టర్లు లేకపోవడంవలన టిమ్స్ ద్వారా డ్రైవరే టిక్కెట్లు కూడా కొట్టవలసి రావడంతో ఒకేసారి రెండు విధులు నిర్వర్తించాల్సి రావడం, హడావిడిలో ఒకటో, రెండో టిక్కెట్లు మిస్ అయినందుకు వారిని బాధ్యులను చేస్తూ ఉద్యోగాలనుంచి తొలగించిన పరిస్థితి కూడా ఉంది. దయతో కొంతమందికి ఉద్యోగాలిచ్చినా కూడా ఆరేడు నెలలు సస్పెండ్ అయి ఇంటి దగ్గర ఉండాల్సి వస్తుంది. ముందుగా డిపో మేనేజరుకు అప్పీల్ చేసుకోవాలి, ఆ తరవాత డివిజనల్ మేనేజర్‌కు, ఆ తరవాత రీజనల్ మేనేజర్‌కు అప్పీల్ చేసుకోవాలి. ఆవిధంగా ఆరేడు నెలలు ఇంటి దగ్గరే ఉండాల్సి వస్తున్నది. ఎన్జీవోలకు ఉన్న పింఛను సదుపాయాన్ని ఆర్టీసీ ఉద్యోగులకు కూడా కల్పించాలని మీద్వారా రవాణా మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుంతున్నాను. (బెల్)

2004కు ముందు నియామకమైనవారికి పాత పింఛను విధానం అమలులో ఉంది. 2004 తర్వాత సీపీఎస్ విధానం అమలులో ఉంది. సీపీఎస్ విధానం కాకుండా పాత పింఛను విధానం అందరికీ వర్తింపజేయాలని కోరుతున్నాను. మహిళా ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాను. ఆర్టీసీలో పారిశుద్ధ్య కార్మికులు కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తున్నారు. మునిసిపాలిటీల్లో, ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ.18,000 చెల్లిస్తున్నట్లుగా ఆర్టీసీలోని కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులకు కూడా చెల్లించాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నాలుగైదు సంవత్సరాలకు ఒకసారి ఛార్జీలు పెంచితే భారంగా కనపడుతుంది. అందుకోసం చార్జీల పెంపుకోసం రెగ్యులేటరీ కమీషన్ నియమించి డీజిల్ రేట్లు పెరిగినపుడు ఛార్జీలు సవరించితే బాగుంటుంది. దానితోబాటు అక్రమ రవాణాను కచ్చితంగా అరికట్టాలి. ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ల పేరుతో, కాంట్రాక్ట్ కారియర్ల పేరుతో ప్రైవేట్ బస్సు యజమానులు బస్సులను తిప్పుతున్నారు. అక్రమ రవాణాను తప్పకుండా అరికట్టాల్సిన అవసరముంది. అక్రమ రవాణాను నిరోధించడానికి ఒక ఐపిఎస్ ఆఫీసర్‌ను నియమించాల్సిన అవసరముంది. ఈవిధంగా దుబారా తగ్గించి అక్రమ రవాణాను నిరోధించినచో రవాణా సంస్థ బాగుపడుతుంది. ఇప్పటివరకు అమ్మో ఆర్టీసీ అనే స్థాయి నుంచి అబ్బా ఆర్టీసీ అనే స్థాయికి తీసుకురావాల్సిన అవసరముందని మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఈ ఆరు నెలలకాలంలోనే ముఖ్యమంత్రిగారు అనేక చర్యలను తీసుకొన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ఆర్టీసీ కార్మికుల కల. నేను గత ముప్పై సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మిక నాయకునిగా ఉన్నాను. ఇంతటి బృహత్తరమైన, ప్రజాహిత, కార్మిక సంక్షేమ కార్యక్రమాన్ని ఈ బిల్లు రూపంలో తీసుకొచ్చి జనవరి 1వ తేదీనుంచి చెప్పినందుకు వారికి పెద్దయెత్తున అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ముఖ్యమంత్రిగారు ఎపుడు చెప్పారో అప్పటినుంచి ఆర్టీసీ కార్మికులు పండుగ చేసుకుంటున్నారు. ఆరు నెలలకాలంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే కాకుండా వినూత్నమైన, విప్లవాత్మకమైన కార్యక్రమాలు బిల్లుల

రూపంలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును తీసుకొచ్చినందుకు రవాణాశాఖ మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా.5.30

మిస్టర్ డెప్యూటీ స్పీకర్(MR.DEPUTY SPEAKER)ः దయచేసి సభ్యులందరూ క్లుప్తంగా మాట్లాడండి. ఉదయభాను గారూ, సబ్జెక్టు మీదనే మాట్లాడండి.

శ్రీ సామినేని ఉదయభాను(SRI SAMINENI UDAYA BHANU) (జగ్గయ్యపేట): ः అధ్యక్షా, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసుకునే నిర్ణయం మీద ప్రవేశపెట్టిన బిల్లును నేను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను. ఇటువంటి చారిత్రాత్మకమైన బిల్లును ప్రవేశ పెట్టడానికి కారణం ఆనాడు జగన్మోహన్ రెడ్డి గారు సుదీర్ఘ పాదయాత్రలో ఆర్టీసీ కార్మికుల బాధలను స్వయంగా చూశారు, విన్నారు. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఒక మంచి సంస్థ.

అధ్యక్షా, గతంలో 1999 నుండి 2004 వరకు తరువాత 2014 నుండి 2019 వరకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారున్నారు. ఆ పది సంవత్సరాల్లో లాభాల బాటలో ఉన్న ఎపిఎస్ఆర్టిసి రెండుసార్లు నష్టాలలోకి వెళ్లింది. దీనికి కారణం ఏమిటంటే ప్రభుత్వ విధానాలు. ఆర్టీసీ అకౌంట్స్ ఉంటాయన్న సంగతి ఆనాటి ప్రభుత్వ పాలకులకు కూడా తెలుసు. కానీ మొట్టమొదటి నుంచి కూడా చంద్రబాబు నాయుడు గారు ఏ కార్యక్రమం చేసినా నవనిర్మాణ దీక్ష చేసినా, దానికి కృష్ణా, గుంటూరు, ప్రకాశం బస్సులన్నీ సుమారు వెయ్యి బస్సులు విజయవాడకు తరలిరావాలి. ఆ బస్సులకు పేమెంటు ఎక్కడా ఉండదు. అలాగే మధ్య మధ్యలో కృష్ణా నదికి ఆయన హారతులు ఇస్తుంటాడు. హారతులు ఇచ్చినప్పుడు డ్వాక్రా మహిళలందర్నీ ఉచితంగా తీసుకు రావాలి. దానికి పేమెంటు ఉండదు. ఆర్టీసీలో కొంతమంది పిల్లలను స్కూలు నుంచి తీసుకువచ్చే బస్సులు కొన్ని ఉంటాయి. వాటికి కూడా ప్రభుత్వం నుంచి కార్పోరేషన్‌కు పేమెంటు వెళ్లదు. కొన్ని ప్రైవేటు యజమానులకు ఇచ్చిన రాయితీలు కూడా ఆర్టీసీకి ఇవ్వదు. ఆర్టీసీ అనేది ప్రభుత్వ రంగ సంస్థ. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి, ప్రోత్సహించాలి. ఆర్టీసీ ప్రజా రవాణా సంస్థ. దానిలో సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా భావించాలి. కానీ ఆనాటి ప్రభుత్వం ఆ విధంగా గుర్తించకుండా ఆర్టీసీని ఇష్టమొచ్చినట్లుగా వాడుకోవడం వలన నష్టాలు పెరిగిపోయాయి. ఆనాడు 2004 నాటికి రూ.2400 కోట్లు బకాయిలు ఉన్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారి హయాంలో నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి ఒకేసారి వెయ్యి కోట్లు ఇచ్చారు. అప్పుడు నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాటలోకి వచ్చింది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం లాభాల బాటలోనే ఉంది. ఆ తరవాత వచ్చిన ముఖ్యమంత్రులు ... చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఇంకా లాభాలు తగ్గిపోయి రూ.6400 కోట్లకు నష్టాలు పెరిగిపోయాయి. ఈ రాష్ట్రంలో 128 బస్సు డిపోలో 12,127 ఆర్టీసీ బస్సులున్నాయి.

ఇవాళ ఇన్ని బస్సులు ఉన్నప్పటికీ కూడా కొన్ని బస్సు రూట్లలో మాత్రమే లాభాలు వస్తున్నాయి, కొన్ని బస్సు రూట్లలో నష్టాలు వస్తున్నాయి. ఇవాళ నష్టాలను తగ్గించి లాభాలను పెంచుకోవడం కోసం ప్రభుత్వ ప్రయత్నాలు ఎక్కడా లేవు. నష్టాలు మాత్రం పెరిగిపోతున్నాయి. తరవాత వచ్చిన మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఎలాగైనా సరే నష్టాల్లో ఉన్నా సరే నేను విలీనం చేస్తాను. నష్టాల్లో ఉన్న వాటిని ఆదుకోవాలి దీనిని పూర్తిగా మూసి వేయకూడదు అని ఆర్టీసీ కార్మికుల కళ్లల్లో ఆనందాన్ని చూడాలనుకుని నష్టాల్లో ఉన్న ఆర్టీసీని కూడా ప్రభుత్వంలో విలీనంలో చేస్తానని అన్న మాటకు కట్టుబడి దానిని ప్రభుత్వంలో విలీనం చేయడానికి అన్ని రకాల కార్యక్రమాలు చేశారు. ఆనాడు చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వ రంగ సంస్థలను విలీనం చేయాలంటే ఒక చట్టాన్ని చేశారు. మరలా ఆ చట్టంలో మార్పు తీసుకుని వచ్చి ఆర్టీసీని తిరిగి ప్రభుత్వంలో విలీనం చేయడం కోసం ఇవాళ బిల్లును ప్రవేశపెట్టి దీనికోసం చట్టంలో మార్పులు చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికులు, ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు పట్టలేని ఆనందంతో ఉన్నారు. జనవరి, 1వ తేదీ నుంచి ప్రభుత్వంలో విలీనం చేయడమనేది ఒక చారిత్రాత్మక నిర్ణయం. భారతదేశంలో ఏ రాష్ట్రం గానీ కర్ణాటక గానీ, మహారాష్ట్ర గానీ, తమిళనాడు గానీ, కేరళ గానీ ఎక్కడా కూడా ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయలేదు. మొట్ట మొదటిసారిగా మన రాష్ట్రంలో తీసుకువచ్చినందుకు జగన్మోహన్ రెడ్డి గారి నిర్ణయాన్ని మనమందరం హర్షిస్తున్నాము. హ్యాట్సాఫ్ టు జగన్మోహన్ రెడ్డి గారు. ఇటువంటి నిర్ణయం ధైర్యంగా తీసుకున్నందుకు ఆర్టీసీ కార్మికుల తరపున, ప్రజల తరపున వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, మొన్న సమావేశాల్లో 23 బిల్లులు పెట్టారు. ఈరోజు సమావేశాల్లో 18 బిల్లులు పెట్టి మంచి నిర్ణయం తీసుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కౌలురైతు కోసం ప్రత్యేకంగా బిల్లు పెట్టారు. మొన్న దిశ బిల్లు కూడా పెట్టి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. ఆర్టీసీలో డ్రైవర్, కండక్టర్ చనిపోతే వారి పిల్లలకు గత ప్రభుత్వంలో ఉద్యోగావకాశాలు ఎక్కడా రాలేదు. కానీ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కారుణ్య నియమకాలను కూడా ప్రోత్సహించి ఆర్టీసీకి ఒక ఆర్డర్ ఇచ్చి కారుణ్య నియామకాలను ఈ మధ్య నుంచి మొదలుపెట్టారు. దానికి కూడా ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియచేస్తున్నాను. ఏదేమైనప్పటకీ కూడా ఇవాళ ఆర్టీసీ బస్సులను ప్రభుత్వ బస్సులుగా గుర్తించి, సిబ్బందిని ప్రభుత్వ సిబ్బందిగా గుర్తించినందుకు అందరూ హర్షిస్తున్నారు. ఆర్టీసీలో ఖర్చులు చూస్తే కిలోమీటరుకు ఒక బస్సుకు రూ.44/- ఖర్చవుతుంటే వచ్చే ఆదాయం మాత్రం రూ.38 ఉంది. అంటే కిలోమీటరుకి రూ.6.53 పైసలు నష్టం వస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం ధైర్యంతో ముందుకు వచ్చింది. డీజిల్ రేటు 2015లో రూ.49/- ఉంటే ఇవాళ 2019లో రూ.70/- ఉంది. అంటే రూ.21/- డీజిల్ రేటు పెరిగినా మన ముఖ్యమంత్రి గారు ధైర్యంగా ఎంత నష్టం వచ్చినా ఫరవాలేదని ధైర్యసాహసాలతో ప్రభుత్వంలో విలీనం చేయడం పట్ల ముఖ్యమంత్రి గారిని మరొక్కసారి అభినందిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ ఈ బిల్లును మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.

శ్రీ కుందూరు నాగార్జున రెడ్డి(SRI KUNDURU NAGARJUNA REDDY)(మార్కాపురం): ధన్యవాదాలు అధ్యక్షా. ఆర్టీసీ మెర్జింగ్ బిల్లును ప్రవేశపెట్టిన ట్రాన్స్‌పోర్టు మినిస్టర్ పేర్నినాని గారికి ధన్యవాదాలు చెబుతున్నాను. ఈరోజు మనతోపాటు ఈ బిల్లు ప్రవేశపెట్టడాన్ని 52,000 మంది ఎదురు చూస్తున్నారు. వాళ్ల రెండు సంవత్సరాల నిరీక్షణ ఈరోజు ఫలించింది. దీనికి ముఖ్య కారణంగా ఇప్పుడే సభలో వీడియోను ప్రదర్శించినప్పుడు ఇద్దరు నాయకులు ఒకే అంశం మీద ఏ విధంగా స్పందించారో మనం చూశాం. ఆ తరువాత పాదయాత్రలో ఏ విధంగా అయితే మాట ఇచ్చారో దానికి పూర్తిగా కట్టుబడి ప్రభుత్వం వచ్చిన వెంటనే విలీనం ప్రక్రియ మొదలుపెట్టి ఈరోజు పూర్తిగా రూపురేఖలు తీసుకుని వచ్చి కచ్చితమైన ప్రణాళికతో జనవరి, 1వ తేదీ నుంచి దాదాపుగా ఆర్టీసీలో 51,488 ఉద్యోగులను పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగులుగా కన్వర్ట్ చేయడంలో మన ముఖ్యమంత్రి గారు ఆశాదీపమై వాళ్లందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారు. దీనికి గల కారణాలు మనం చూస్తే గడచిన కొన్ని సంవత్సరాల నుంచి ఆర్టీసీ పూర్తిగా ఎన్నో ఇబ్బందులతో ఉంది. 2015-16 రూ.734 కోట్లు, 2016-17 రూ.790 కోట్లు, 2017-18 రూ.1206 కోట్లు, 2018-19 రూ.1029 కోట్లు ఈ విధంగా నష్టాలతో పూర్తిగా ఇబ్బందులో ఉండి వాళ్లు ఒకటిన్నర, రెండు సంవత్సరాల ముందు మాకు జీతాలు, పిఎఫ్ వేరే అవసరాలు, రిటైర్‌మెంటు ప్లాన్స్ వాటితోపాటు ఆర్‌పిఎస్ అమౌంట్స్ ఇవన్నీ ఆగిపోతున్నాయి, కచ్చితంగా సహాయం చేయాలని వారు పాదయాత్రలో వేడుకున్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక మంచి ప్రణాళికతో ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఈరోజు పూర్తిగా దానిని ముందుకు తీసుకుని వచ్చి వారి ఆర్థిక కష్టాలు గానీ, ఎంప్లాయిస్ సెక్యూరిటీ, వాళ్ల పే స్కేల్స్ ఏదైతే ప్రభుత్వ ఉద్యోగుల పే స్కేల్స్ ఏ విధంగా ఉంటాయో అదే విధంగా ఇన్ని రోజులు వాళ్లు ఆర్టీసీలో ఉండి అక్కడున్న ఇబ్బందులతో ఇవన్నీ అందుకోలేని పరిస్థితుల్లో హోప్ క్రియేట్ చేసుకుని వాళ్లు ముందుకు వెళ్లవచ్చు.

అధ్యక్షా, మార్కాపురం, పొదిలిలలో రెండు బస్సు డిపోలున్నాయి. ఈ మధ్య కాలంలో చిన్నపిల్లలు స్కూలు నుంచి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటే ఆ డిపో మేనేజర్స్‌ని సాయంత్రం అదనంగా ఒక బస్సుపెట్టగలరా అని అడిగితే దాదాపుగా 8, 9 సంవత్సరాల నుంచి రిక్రూట్‌మెంటు ఆగిపోయింది, డ్రైవర్ల షార్టేజ్ దాదాపుగా రాష్ట్రం మొత్తం మీద 800 నుంచి 1000 వరకు ఉంది. అదనంగా బస్సును గానీ, డ్రైవర్‌నుగానీ తీసుకోలేని పరిస్థితి అని చెప్పారు. ప్రతీ సంవత్సరం వెయ్యి బస్సులు సగటున తీసుకోవలసిన పరిస్థితి ఉంటే గడచిన కొన్ని సంవత్సరాల్లో 300 నుంచి 350 కొత్త బస్సులు మాత్రమే కొనగలిగే స్థోమత ఏపిఎస్ఆర్‌టిసికి ఉంది.

సా. 5.40

ఇవన్నీ పరిగణనలోకి తీసుకుని ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులందరు కలిసి గడిచిన రెండు సంవత్సరాల నుంచి జగన్మోహన్‌రెడ్డిగారిని దీనికి ఖచ్చితంగా మీరు సహాయం చేయాలి, మీరు సహాయం చేస్తేనే ఏపీఎస్ఆర్టీసీకి ఒక కొత్త వెలుగు వస్తుందనే ఆలోచనను ముందుకు తీసుకొస్తే, పాదయాత్రలో మాట ఇచ్చిన విధంగానే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్మోహన్‌రెడ్డిగారు ఈ వీలీనం ప్రక్రియను మొదలుపెట్టి ఒక్క ఆరు నెలల కాలంలోనే దీనిని ఒక బిల్లు రూపంలో సభ ముందుకు తీసుకొచ్చి ఈ ఒక్క బిల్లుతో రేపు జనవరి నుంచి 52 వేల మంది ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు అంటే లక్షన్నర రెండు లక్షల మందికి ఇది ఒక కొత్త వెలుగునివ్వబోతోంది. ఈ విధంగా ప్రవేశపెడుతున్న ప్రతి ఒక్క బిల్లుతో కొన్ని లక్షల మంది జీవితాలలో వెలుగులు నింపి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు ప్రజల మనస్సును గెలుచుకుంటూ, లక్షల మందిని కలుపుకుంటూ లక్షల మందికి ఉపయోగపడుతూ లక్షల మందికి ఆశాజ్యోతిగా మారుతూ మంచి కార్యక్రమాలతో ముందుకు తీసుకెళుతున్నారు. ఇందుకు జగన్‌మోహన్‌రెడ్డిగారికి పాదాభివందనం చేసుకుంటూ ఈ బిల్లును ప్రవేశ పెట్టిన ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారికి ధన్యవాదాలను తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.నిమ్మల రామానాయుడు(DR.NIMMALA RAMANAIDU) : ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు ఆర్‌టీసీ విలీనానికి సంబంధించిన బిల్లు పై మనం చర్చించేటప్పుడు 50 వేల మంది ఆర్‌టీసీ కార్మికులు, ఉద్యోగులు, అదే విధంగా ఆర్‌టీసీ పై ఆధారపడి లక్షలాది మంది పేద ప్రజలు, మహిళలు, గృహిణులు ఉన్నారో వీరందరిని మనం దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అందులో ప్రత్యేకించి ఇవాళ ఆర్‌టీసీ విలీనానికి సంబంధించి కొంత మంది ఉద్యోగ సంఘ నాయకుల్లో కొన్ని అనుమానాలు ఉన్నాయి. పర్టిక్యులర్‌గా పెన్షన్స్ మీద కొంత కన్ఫ్యూజన్ ఉన్న పరిస్థితి. ప్రస్తుతం ఆర్‌టీసీలో 12 పర్సెంట్ ఉద్యోగుల వాటా క్రింద 12 పర్సెంట్ యాజమాన్య వాటా క్రింద మొత్తం 24 పర్సెంట్ ఉంటే ఇందులో వచ్చే యాజమాన్య కోటా 12 పర్సెంట్‌లో 8.33 పర్సెంట్ మాత్రమే ఈపిఎఫ్‌కి పోతుంది మిగిలింది మాత్రం ఆర్‌టీసీ పిపిఎఫ్ ట్రస్ట్‌కు పోతుంది. ఇందులో ఈపిఎఫ్ క్రింద ఉన్న 8.33 పర్సెంట్ మరియు జాతీయ పెన్షన్ పథకం ఎన్‌పిఎస్ క్రింద పదవీ విరమణ చేసిన వారికి ఇప్పటివరకు పెన్షన్ ఇస్తున్న పరిస్థితి. ఈరోజు ఎక్కువ మంది కార్మికులు, నాయకులు గానీ పాత పెన్షన్ విధానంలో ఇవ్వాలని కోరుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. అదే విధంగా ఐడీ యాక్ట్ ప్రకారం యూనియన్లను కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రస్తుతం ఆర్‌టీసీ కార్మికులకు సీలింగ్ లేని వైద్యం ఉంది, విలీనం తర్వాత కూడా దానిని యథావిధిగా కొనసాగించాలని తమరి ద్వారా కోరుతున్నాను. అదే విధంగా పోలీసులకు వర్తిస్తున్న రూ.20 లక్షల బీమా విధానం ఆర్‌టీసీ కార్మికులకు కూడా అమలు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా ఆర్‌టీసీలో కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న డాక్టర్లను కూడా రెగ్యులేట్ చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు అమలు చేస్తున్న అన్ని సెలవులను కూడా ఆర్‌టీసీలో ఉన్న మహిళలకు వర్తింప చేయాలని తమరి ద్వారా

కోరుతున్నాను. ఇవాళ డిపోల్లో మేము ఎక్కువగా గమనించిందేమంటే మహిళలకు ప్రత్యేకంగా విశ్రాంతి గదులు లేని పరిస్థితి ఉంది. తప్పనిసరిగా ఈ సౌకర్యాలను కూడా విలీనం తర్వాత అందజేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా ఎవరైతే 58 – 60 సంవత్సరాల రిటైర్మెంట్ వయస్సు రానప్పటికీ ఆర్టీసీ డ్రైవర్లను మెడికల్‌గా అన్‌ఫిట్ అని సూచిస్తున్నారో, ఆ విధంగా అన్‌ఫిట్ అయినప్పటికీ వాళ్లకు ఉద్వాసన లేకుండా ఆ డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలను ఆర్టీసీలో కల్పించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ప్రస్తుతం ఆర్టీసీలో దాదాపు 170 మంది ఉద్యోగులు మెడికల్ అన్‌ఫిట్‌గా ఉన్న పరిస్థితి. తప్పనిసరిగా వీళ్లకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలను కల్పించాలని కోరుతున్నాను. అదే విధంగా ఏవరైతే ఆర్టీసీలో మిగిలిపోయిన కాంట్రాక్ట్ కార్మికులందర్నీ కూడా విలీనం చేస్తున్నామని తీసేయకుండా దయచేసి రెగ్యులర్ చేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ ఉద్యోగులకు సదుపాయాలు ఉండాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో తీసుకునే పరిస్థితి ఉండకూడదు. ఎందుకంటే ఇప్పుడే మంత్రిగారు మాట్లాడుతూ ఆర్టీసీ విలీనానికి బడ్జెట్లో రూ.1572 కోట్లను కేటాయించామని చెప్పడం జరిగింది. ఆర్టీసీ ప్రయాణీకుల పై వెయ్యి కోట్ల భారం పడే విధంగా ఛార్జీలను పెంచడం జరిగింది. ఆర్టీసీ విలీనం వల్ల గానీ లేదంటే ఆర్టీసీ నష్టాలు కానివ్వండి, ఇవి ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి అందే విధంగా ఉండాలి తప్ప ప్రజల పై భారం వేసి ఆ లోటును పూడ్చుకునే విధంగా ఉండకూడదు. ఎందుకంటే...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్(MR.DEPUTY SPEAKER) : కంక్లూడ్ చేయండి.

డా.నిమ్మల రామానాయుడు(DR.NIMMALA RAMANAIDU): మంత్రిగారు గానీ, ముఖ్యమంత్రిగారు గానీ, వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజలకు జరగుతున్న నష్టం గురించి మాట్లాడరు. అపోజిషన్‌గా ఉన్న మేము మాత్రమే ప్రజలకు ఉన్న ఇబ్బందులను గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తాము. మా మాటలను వింటే ప్రభుత్వానికే మేలు జరుగుతుంది. ఎందుకు చెబుతున్నానంటే ఆ నష్టం పేద ప్రజల మీద వేస్తే ఆర్టీసీ ఆదాయం పెరుగుతుందని అనుకుంటాం, కానీ వాస్తవంగా చూస్తే ఎప్పుడైతే ఛార్జీలను పెంచారో ఆర్టీసీలో ఆక్యుపెన్సీ తగ్గిపోయి పరోక్షంగా ఆదాయం తగ్గిపోయే పరిస్థితి ఉంటుంది. ఎప్పుడైతే ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయో దానితో కంపేర్ చేసుకుని ప్రయాణీకులు ఆల్టర్నేటివ్ చూసుకునే పరిస్థితి ఉంటుంది. ఎందుకంటే నిన్న కూడా నేను ఆర్టీసీలో ప్రయాణం చేశాను. ఆర్టీసీలో పది రూపాయలది పదిహేను రూపాయలు చేయడం వల్ల 50 శాతం పెరిగింది, ఆటో అయితే రూ.10 లకే వస్తుందని ప్రయాణీకులు చెప్పడం జరిగింది. అంటే ఈ రకంగా ఆటోల్లో, ప్రైవేటు వాహనాల్లో ప్రజలు ప్రయాణం చేయడం వలన ఒకటి ప్రయాణీకులకు భద్రత ఉండదు, రెండోది ఆర్టీసీకి ఆదాయం కూడా తగ్గిపోయే పరిస్థితి ఉంటుంది. కాబట్టి దయచేసి ఆర్టీసీ ఛార్జీల విషయంలో పేదవాడి మీద భారం పడకుండా చూడాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసీ విలీనం గురించి కేసీఆర్‌గారు మాట్లాడుతూ కొంచెం హేళనగా మాట్లాడారు.

ఆయన హేళన చేసిన విధంగా ఆర్టీసీ విలీనం జరగకుండా ప్రభుత్వ ఉద్యోగులకంటే మెరుగైన సదుపాయాలను కల్పించే విధంగా, ప్రజలకు మరింత మేలు చేసే విధంగా ఆర్టీసీ విలీనం ఉండాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(SRI Y.S.JAGANMOHAN REDDY) : అధ్యక్షా ఇంత మేజర్ బిల్స్‌పై చర్చ జరుగుతుంటే చంద్రబాబు నాయుడు గారు సభలో కనిపించడం లేదు. రెండో అంశమేమంటే రామానాయుడు గారు మాట్లాడుతూ సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. మా డిమాండ్లను కరించండయ్యా.. విలీనం చేయండయ్యా.. అని వారు అధికారంలో ఉన్నప్పుడు ఆర్టీసీ ఉద్యోగులు పాపం కాళ్లావేళ్లా పడ్డారు. అప్పుడు ఏ మాత్రం కనికరించకుండా, వాళ్లకు పూర్తిగా అన్యాయం చేసిన ఈ పెద్ద మనుషులు, ఈ రోజు మైక్ పుచ్చుకుని ఆర్టీసీ కార్మికులే కాదు ఆర్టీసీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను కూడా మీరు విలీనం చేయండని సన్నాయనొక్కులు నొక్కుతూ మాట్లాడుతున్నారు. అంటే ఇలాంటి వాళ్లను చూసినప్పుడు రాజకీయం అన్న పదానికి నిజంగా అర్థం లేకుండా పోయే పరిస్థితి.

సా. 5.50

నిజంగా ఇట్లాంటి వాళ్లను చూస్తే అనిపిస్తోంది. రాజకీయాలు నిజంగా విలువలతో, విశ్వసనీయతతో కూడినవి. కానీ వీళ్ల మాటలు, వీళ్ల పరిస్థితులు, వీళ్ల రాజకీయాలు చూసినప్పుడు రాజకీయాలు నిజంగా ఏ స్థాయికి దిగజారిపోయాయి అని చెప్పి ఒక్కొక్కసారి బాధ అనిపిస్తుంది.

అధ్యక్షా, నిజంగానే Once again this is also historical Bill. అసలు ఈ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టవల్సి వస్తోందనేది నిజంగా అందరం కూడా ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉన్నది కారణమేమిటంటే 1997లో అప్పట్లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక బిల్లు సభ ముందుకు తీసుకువచ్చారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంగా హైదరాబాద్ నందు ఉన్నప్పుడు వారు ఒక బిల్లును తీసుకువచ్చారు. ఆ బిల్లు ఏమి చెబుతుందంటే ప్రభుత్వరంగ సంస్థలో పనిచేస్తున్న ఎంప్లాయిస్ ఏ ఒక్కరు కూడా ప్రభుత్వంలో విలీనం కావడానికి వీలు లేదు, వీలు కాకుండా ఉండేందుకు ఒక బిల్లును వారి ప్రభుత్వ హయాంలో 1997లో చంద్రబాబు నాయుడు గారు తీసుకురావడం జరిగింది. అంతటి దారుణంగా అప్పట్లో చంద్రబాబు నాయుడు గారు బిల్లును తీసుకురావడంలోని ఉద్దేశం ఏమిటంటే ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎంప్లాయిస్‌ను విలీనం చేసే పరిస్థితి రానే రాకూడదు అని అప్పట్లో విలీనాన్ని అడ్డుకునేందుకు 1997లో ఆయన తెచ్చిన బిల్లు ఉంది కాబట్టి ఇవాళ మా ప్రభుత్వం ఆర్టీసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలని అంటే కొత్తగా మరొక బిల్లును సభ ముందుకు తీసుకురావల్సిన అవసరం ఉన్న పరిస్థితుల్లో ఒక చారిత్రాత్మకమైన బిల్లును మళ్లీ ఇవాళ మా ప్రభుత్వం సభ ముందు ప్రవేశపెడుతున్నామని తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, దాదాపుగా ఆర్టీసి నందు 52 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తోన్న ఈ కార్మిక సిబ్బంది అంతా కూడా ప్రభుత్వంలో విలీనమవుతారు. ఏ రకంగానైతే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఉందో, ఏ రకంగానైతే హోం డిపార్ట్‌మెంట్ ఉందో, ఏ రకంగానైతే సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ ఉందో, ఏ రకంగానైతే మునిసిపల్ డిపార్ట్‌మెంట్ ఉందో, ఏరకంగానైతే పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ ఉందో అలా ఏరకంగానైతే different, different Departments ప్రభుత్వ పరిధిలో ఉన్నాయో అదే విధంగా ఇవాళ మళ్లీ ఒక కొత్త డిపార్ట్‌మెంట్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ క్రిందకు ఆర్టీసి ఎంప్లాయిస్ అందరినీ తీసుకోవడం జరుగుతుంది.

అధ్యక్షా, దీని వల్ల ఆర్టీసీ కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇంతకు మునుపు నేను చెప్పాను. 52 వేలకు పైగా ఆర్టీసి కార్మికులకు ప్రత్యక్షంగా మేలు జరుగుతుంది. 58 సంవత్సరాల వయస్సు ఇంతకు ముందు ఆర్టీసి నందు రిటైర్‌మెంట్ వయస్సుగా ఉంటే, ఆ 58 సంవత్సరాల వయస్సు ఉన్న వాళ్లు కూడా కాళ్లా వేళ్లా అప్పట్లో ప్రభుత్వాన్ని అర్థించారు. మిగతా ఎంప్లాయిస్ వాళ్లలాగే మాకు కూడా పదవీ విరమణ వయస్సును పెంచండి, మా జీవితాలు కూడా బాగుపడతాయి, మేం కూడా ప్రభుత్వరంగ సంస్థలోనే పనిచేస్తున్నాం కదా, మాకు కూడా రిటైర్‌మెంట్ వయస్సును పెంచండి అని అంటే, అప్పట్లో చంద్రబాబు నాయుడు గారు ఏ మాత్రం పట్టించుకోలేదు. కానీ మేం అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్టీసి కార్మికులు అడగకపోయినా కూడా ప్రభుత్వంలో పనిచేస్తున్నారో 60 సంవత్సరాలుగా ఉన్న పదవీ విరమణ వయస్సును వీళ్లకు కూడా 60 సంవత్సరాలుగా పదవీ విరమణ వయస్సును వర్తింపజేసేట్టుగా కూడా ముందుగానే ఆదేశాలు జారీ చేసి విలీన ప్రక్రియను తరవాత మొదలుపెట్టాం. విలీన ప్రక్రియ ఏ రకంగా జరుగుతోందనేది ఇంతకు ముందు రవాణా శాఖ మంత్రి పేర్ని నాని గారు సవివరంగా చెప్పడం జరిగింది. ఎక్కువ సమయం నేను తీసుకోకుండా, what I would like to stress is 2020, జనవరి మాసం 1వ తారీఖు నుంచి ఆర్టీసి కార్మికులు అందరు కూడా ప్రభుత్వోద్యోగులుగా చలామణి అవుతారని నేను సభ ముందు చెబుతున్నాను (హర్షద్వానాలు). అందుకోసమే ఇవాళ ప్రభుత్వం ఈ బిల్లును సభ ముందుకు తీసుకువస్తోంది. దీని వల్ల దాదాపుగా రూ. 3,600.00 కోట్లు ప్రభుత్వానికి భారం కానున్నది. ఆ మొత్తం ప్రభుత్వోద్యోగులకు ఇచ్చే జీతాల రూపంలో ప్రభుత్వం చెల్లించే కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. చిరునవ్వుతో ఈ కార్యక్రమాన్ని చేస్తాం. ప్రతి ఎంప్లాయి కూడా సంతోషంగా ఉండాలని చెప్పి మనసారా కోరుకుంటున్నాను. ఈ చారిత్రక నిర్ణయం వల్ల ఆర్టీసి ఎంప్లాయిస్ ఎప్పటి నుంచో కోరుకుంటున్న ఈ పని, ఈ నిర్ణయం ఏ ప్రభుత్వం గతంలో చేయడానికి ముందుకురాని ఈ నిర్ణయం మా ప్రభుత్వ హయాంలో జరుగుతున్నందుకు సంతోషంగా ఉంది. ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని, వాళ్లందరికీ ఈ రోజు పండుగ కావాలని, వాళ్లందరికీ మంచి జరగాలని మనసారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(హర్షద్వానాలు)

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government service) Bill, 2019 be taken into consideration.

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 8, Clause1, Enacting Formula and Long Title and they are before the House. Now, the Question is:

That Clauses 2 to 8, Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 8, Clause1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Transport to move the motion for passing the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government service) Bill, 2019.

శ్రీ పేర్ని వెంకట్రామయ్య (శ్రీ పేర్ని నాని)(SRI PERNI VENKATRAMAIAH) (PERNI NANI): అధ్యక్షా, బిల్లు పాస్ అయ్యే ముందుగా ఒక చిన్న అంశం ప్రస్తావించదలిచాను. మిత్రులు రామానాయుడు గారు ఇందాక ఒక అంశం ప్రస్తావించారు. సరే వాళ్లు చేయకపోతే చేయలేకపోయారు గానీ జగన్మోహన్ రెడ్డి గారు ఇంకా చాలా చేయాలని చెప్పి చాలా విషయాలు వారు ప్రస్తావించారు. వారు చాలా ఆవేదనతో మాట్లాడారు. మీరు రేట్లు పెంచడం వల్ల ఆర్టీసిలో ప్రయాణికులు దూరమైపోతారు, ప్రజలకు ఆర్టీసి దూరమైపోతుందని వారు చాలా బాధ పడ్డారు. తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను. ఏమిటంటే ఆ విషయంలో ఏమి మీరు బాధపడొద్దండి, మీరు విచారించేట్టుగా, మీరు బాధపడేట్టుగా ఆర్టీసిలో ఏమి జరగట్లేదని చెబుతున్నాను. ఎందుకంటే వారు చాలా ఆందోళనలో ఉన్నారు. ఆర్టీసి ప్రజలకు ఎక్కడ దూరమైపోతుందో, ఆర్టీసి బస్సును ప్రజలు ఎక్కడ ఎక్కకుండా పోతారో అని వారు ఆందోళనలో ఉన్నారు. వారిని ఆందోళన చెంద వద్దని మరొకసారి మీ ద్వారా గౌరవ సభ్యులకు చెబుతున్నాను.

అధ్యక్షా, 2019, నవంబర్ మాసంలో ఆర్టీసీ చార్జీలు పెంచినందుకు గానూ strike జరిగిందని వారు చెబుతున్నారు. అంటే Occupancy ratio పడిపోతుందని వారు చెప్పారు. ఆరోజున 86 percent occupancy ratio ఉంది. అలాగే మొన్న మేం ఆర్టీసీ చార్జీలు పెంచినప్పటికి కూడా 82.86 శాతం occupancy ratio ఉంటూ ఆ శాతం పెరుగుతూనే ఉంది. అంతేగానీ వారు కంగారుపడేట్టుగా ఏమి జరగడం లేదు. డిసెంబర్ మాసం 12వ తారీఖున occupancy ratio 85.14 శాతం ఉంది,

అలాగే 13వ తారీఖున 80.86 శాతం ఉంది, అదే విధంగా 14వ తారీఖున 88.15 శాతం, 15వ తారీఖున 85.72 శాతంగా నమోదైంది. కాబట్టి ఎక్కడ కూడా ప్రజలు ఆర్టీసీ బస్సు ఎక్కకుండా మానేయలేదు. రాష్ట్రమంతా occupancy ratio బాగానే ఉంది. కాబట్టి వాళ్లేమి దిగులు చెందనవసరం లేదు. తృప్తిగా ఉండమని చెప్పి ఆర్టీసీ బస్సునే ప్రజలందరూ ఎక్కుతున్నారని చెప్పి వారికి తెలియజేస్తున్నాను. అలాగే వారిని కూడా ఇంకొక విషయాన్ని గమనించమని కోరుతున్నాను. ప్రజల మీద, సామాన్యుడి మీద ఎక్కడ కూడా ఆర్టీసి చార్జీలు పెంచిన భారం పడలేదు. వారు కంగారు పడేట్టుగా రూ.1,000.00 కోట్ల భారం పడదు. తక్కువే ఉంటుంది. అంటే వారు ఏమని అనుకుంటున్నారంటే పెళ్లికి చావుకు ఒకే మంత్రం ఉంటుందని అనుకుంటున్నారు. పెళ్లికి పిండం పెట్టరు, చావుకే పిండం పెడతారు కానీ ఆయన పెళ్లికి, చావుకు పిండమే పెడతారని అనుకుంటున్నారు. చావుకేమో పిండం పెట్టే మంత్రం, ఇందాక ఎక్సైజ్ శాఖ ఉప ముఖ్యమంత్రి గారు చదివింది పిండం పెట్టడానికి మంత్రం. ఇదేమో పెళ్లికి చదివే మంత్రం. దానికి, దీనికి తేడా తెలియకుండా ఉంటే ఎట్లా రామానాయుడు గారూ.

అధ్యక్షా, మూడు స్టేజీల వరకు పల్లె వెలుగు బస్సులో పది కిలోమీటర్ల దూరం వరకు నయా పైసా చార్జీ పెంచలేదు. పల్లె వెలుగు బస్సులో ప్రయానించే ప్రయాణీకుడికి పది కిలోమీటర్ల దూరం ప్రయాణం వరకు నయా పైసా చార్జీ మూడు స్టేజీల వరకు పెంచలేదు. అలాగే సామాన్యులు ఎక్కువగా పయనించే సిటీ బస్సుల్లో 22 కిలోమీటర్ల దూరం వరకు ఒక పైస చార్జీ పెంచలేదు. సామాన్యుడి గురించా లేక ఎ.సి. బస్సుల్లో పయనించే వారి గురించా మీ బాధ? చెప్పండి. అసలు వీరి బాధ దేని గురించో చెప్పమనండి. నేను చెప్పేది సావధానంగా వింటే అర్థమవుతుంది. వారు చాలా దిగులుగా, బాధగా, కంగారు పడుతున్నారు కదా! కానీ వారి ప్రభుత్వ హయాంలో 22.10.2017వ తేదీన కిలోమీటర్‌కు పల్లె వెలుగు బస్సుకు 0.04 పైసలు, ఎక్స్‌ప్రెస్ బస్సుకు 0.08 పైసలు, అల్ట్రా డీలక్స్ బస్సుకు 0.21 పైసలు, సూపర్ లగ్జరీ బస్సుకు 0.11 పైసలు, ఇంద్ర బస్సుకు 0.14 పైసలు, గరుడ బస్సుకు 0.06 పైసల చొప్పున కిలోమీటర్‌కు వారి హయాంలో బస్సు చార్జీలను పెంచారు. అక్కడితో ఏమీ వదలలేదు. 15.12.2017 వ తేదీన మొత్తం అన్ని బస్సులకు per passenger, per ticket ఒక రూపాయి చొప్పున ఛార్జీ పెంచారు. అలాగే 01.06.2016వ తేదీన ఇంద్ర బస్సుకు కిలోమీటరు 0.07 పైసల చొప్పున, గరుడ బస్సుకు కిలోమీటరుకు 0.08 పైసలు, అమరావతి బస్సులో 0.10 పైసలు కిలోమీటరుకు బస్సు చార్జీని పెంచారు. అక్కడితో వాళ్లు ఊరుకోలేదు.

సా.6.00

అధ్యక్షా, వీరి బాధ సామాన్యుడు గురించా, ఏసీ బస్‌లో ప్రయాణించే ధనికుల గురించా? సామాన్య మానవులు ప్రయాణించే బసెస్‌లో 22 కిలో మీటర్స్ వరకు ఒక్క పైసా కూడా పెంచలేదు. వారు అంత బాధపడుతున్నారు కనుక సావధానంగా వినాలని తమద్వారా తెలియజేసుకుంటున్నాను.

వారి ప్రభుత్వంలో తేది. 22-10-2017న పల్లెవెలుగు బస్సుల ప్రయాణానికి కిలో మీటరు ఒక్కింటికి 0.04పైసలు, ఎక్స్‌ప్రెస్ బస్సు 0.08పైసలు, అల్ట్రా డీలక్స్‌కు 0.21పైసలు, సూపర్ లగ్జరీకి 0.11పైసలు, ఇంద్రాకు 0.14 పైసలు, గరుడ బస్సులకు 0.06 పైసలు చొప్పున పెంచారు. అంతటితో వదలక తేది.15-12-2015న అన్నీ రకాల బసెస్‌ల్లో ఒక్కొక టికెట్, ప్రయాణికునిపై 1.00 రూపాయ చొప్పన పెంచారు. తేది. 01-06-2016న, కిలో మీటరు ఒక్కింటికి ఇంద్రాలో 0.07 పైసలు, గరుడాలో 0.08 పైసలు, అమరావతిలో 0.10పైసలు చొప్పున పెంచారు. అంతటితో ఆగక తేది.01-07-2016న ఎవరు బస్సు ఎక్కినా కూడా టికెట్‌కు ఒక రూపాయి చొప్పున పెంచారు. అంతటితో ఆగక తేది. 01-07-2017న టికెట్ కొనుగోలు చేసిన ప్రయాణీకునికి తిరిగి ఇవ్వాల్సిన మొత్తం సమీపంలో ఉండే చిల్లర మొత్తాన్ని రూ.5.00 కు సరిచేస్తూ టికెట్ ధరలు పెంచారు. తిరిగి తేది.01-07-2018న మళ్లా చిల్లర సరిచేసే పేరుతో రూ.5.00 లకు సరి చేస్తూ టికెట్ ధరలు పెంచారు. ఆ విధంగా ఆర్‌టీసీ టికెట్ ధరలు పెంచిన వారు నీతి కబుర్లు చెబుతున్నారు, ప్రజలపై భారం అని చెబుతున్నారు. కాబట్టి మాట్లాడే దానిలో చిత్తశుద్ధి ఉండాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. భారతదేశంలోని ఏ రాష్ట్రంతో పోల్చుకున్నప్పటికీ, పొరుగున ఉండే తెలంగాణ రాష్ట్రంతో పోల్చుకున్నా కూడా దేశంలోనే తక్కువ రేటుతో ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న, రెండవ స్థానం కలిగి ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అని తమద్వారా తెలియజేసుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అనుసంగీకమైన విషయములను నిబంధించుట కొరకై ఈ బిల్లును గౌరవ సభ ఆమోదించవలసినదిగా అభ్యర్థిస్తున్నాను. Sir, I beg to move:

"That the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government service) Bill, 2019 be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the Question is:

"That the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government service) Bill, 2019 be passed."

(PAUSE)

The Motion was adopted and Bill was Passed.

8. THE ANDHRA PRADESH MILLETS BOARD BILL, 2019.

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Marketing to move the motion for leave to introduce the Andhra Pradesh Millets Board Bill, 2019.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE & COOPERATION): Sir, on behalf of the Minister for Animal Husbandry, Fisheries & Marketing I beg to move:

"That leave be granted to Introduce the Andhra Pradesh Millets Board Bill, 2019.

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to Introduce the Andhra Pradesh Millets Board Bill, 2019.

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.DEPUTY SPEAKER: I request the Minister for Marketing to move the motion for taking into consideration of the Andhra Pradesh Millets Board Bill, 2019.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE & COOPERATION): Sir, on behalf of the Minister for Animal Husbandry, Fisheries & Marketing, I beg to move:

"That the Andhra Pradesh Millets Board Bill, 2019 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now Minister shall explain the salient features of the Bill.

శ్రీ కురసాల కన్నబాబు(SRI KURASALA KANNABABU)ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ నేను రైతు పక్షపాతిని అని ప్రకటించిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరవాత ఈ రోజు విప్లవాత్మకమైన ముందుచూపు కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో చిరుధాన్యాల సాగు పెంచాలి. దీనివలన రైతులతోపాటు ప్రజలకు ఆరోగ్యానికి మేలు చేసే కార్యక్రమం జరుగుతుందని ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. చిరుధాన్యాలంటే హెల్త్ అండ్ న్యూట్రీషియస్ ఫుడ్. దీనిని Climate smart Crop అని కూడా అంటారు. 1966 నుండి 2006 వరకు చూసుకుంటే ఈ దేశంలోనే 44 శాతం మేర పంట విస్తీర్ణం తగ్గిపోయింది. దాదాపుగా 18 మిలియన్ల హెక్టార్లలో పండించే ఈ పంట 9 మిలియన్ల హెక్టార్లుకు పడిపోయింది. ఒక వైపు రైతులకు మేలు చేయడం, మరోవైపు ప్రజలకు ఆరోగ్యాన్ని ఇచ్చేటి ఈ పంటల విస్తీర్ణం ఏవిధంగా ఇతర పంటల వైపుకు అంటే ఎక్కువగా వరి, గోధుమ పంటల వైపు మళ్లింది. నిజానికి వరి, గోధుమ పంటలు కంటే అధిక పీచు పదార్థాలు చిరుధాన్యాలలో ఉంటుంది. చిరుధాన్యాలను ప్రోత్సహించినట్లైతే పౌష్టిక ఆహారాన్ని అందించినట్లవుతుంది, దానితోపాటు తక్కువ సారవంతం, వర్షపాతం ఉండే భూములలో కూడా ఈ చిరుధాన్యాలను పండించడానికి అనుకూలంగా ఉంటాయి. అధ్యక్షా, కొన్ని రకాల పంటల విక్రయాలకు గాను టుబాకో బోర్డు, సుగంధ, పరిమళ ద్రవ్యాల బోర్డు, కొబ్బరి అభివృద్ధి బోర్డుల వంటివి ఇప్పటికే ఉండగా, ఆ బోర్డుల తరహాలోనే చిరుధాన్యాల విక్రయాలకు గాను ఒక బోర్డును తీసుకువస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచన ఏమంటే రైతు పంట వేసినప్పటి నుండి ఆ పంట మార్కెట్‌కు తరలించేవరకు పూర్తిగా బాధ్యత తీసుకునే ఒక వ్యవస్థ ఉండాలనేదే వారి ఆలోచన. ఆ బాధ్యతను తీసుకునేందుకు ఈ బోర్డు పని చేస్తుంది. ఇందుకు ఒక చైర్మన్‌ను నియమిస్తారు. సంబంధిత శాఖాధికారులు ఇందులో సభ్యులుగా పనిచేస్తారు. శాస్త్రజ్ఞులు, నిపుణులు కూడా ఇందులో సభ్యులుగా ఉంటారు. భవిష్యత్తులో చిరుధాన్యాలను చౌకధరల దుకాణాల ద్వారా అందించాలని, పాఠశాల విద్యార్థులకు అందించే

మధ్యాహ్న భోజనం కూడా చిరుధాన్యాలతో అందించాలని గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పం. అందుకోసమే చిరుధాన్యాల సాగుబడిన పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని చిరుధాన్యాల పాలసీని కూడా త్వరలోనే ఈ ప్రభుత్వం తీసుకురాబోతుంది. ఇందుకోసం నిపుణులతో చర్చలు జరుగుతున్నాయి. ముఖ్యంగా చిరుధాన్యాల ప్రాసెసింగ్ పనులకు మహిళా, పొదుపు సంఘాలను ప్రోత్సహించాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు, అందుకోసం కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసుకుంటున్నాము. అధ్యక్షా, పూర్వ కాలంలో గ్రామ, పట్టణాల్లోనూ ఆరోగ్యవంతమైన సమాజం ఉండేది. మళ్లా తిరిగి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యవంతమైన సమాజం తీసుకురావాలంటే చిరుధాన్యాల లభ్యత పెరగటంతోపాటు అందరకీ అందుబాటులో వాటి ధరలు ఉండాలి. వీటన్నింటినీ ఇందులో పొందుపరచి, పర్యావరణ హితంగా, తక్కువ వర్షపాతం ఉండే రాయలసీమ వంటి ప్రాంతాల్లో ఈ చిరుధాన్యాల సాగుబడిని ప్రోత్సహించాలనేది మా కార్యాచరణ ప్రణాళికలో ఒక భాగము. కొద్ది రోజుల లోగా దీనికి సంబంధించిన అన్ని చర్యలు తీసుకోగలం. చిరుధాన్యాల బోర్డు ఏర్పాటు, ఆవశ్యకతకు సంబంధిత వివరాలతో ఈ సభముందు ఉంచబడిన బిల్లుకు సభ మద్దతు తెలుపవలసినదిగా తమ ధ్వారా అభ్యర్థిస్తున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ(SRI KARANAM DHARMASRI)(చోడవరం): అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా చిరుధాన్యాలు అనేవి ఆరోగ్య రీత్యా చాలా అవసరం అయినవే. వాతావరణ కాలుష్యం, ఆహరపు అలవాట్లు, అందులో భాగంగా పాశ్చాత్యపు ఆహారపు అలవాట్లను ఇప్పటి విద్యార్థులు, ఇతరులు అలవాటు చేసుకోవడం వలన ఆరోగ్యం పాడవుతున్నది. ఆ విషయంలో ప్రజలు ఇప్పడిప్పుడే చైతన్యవంతులు అవుతున్నారు. ఈ సందర్భములో రాష్ట్ర ప్రభుత్వం చిరుధాన్యాల సాగుబడి, ఉత్పత్తిపై దృష్టి సారించింది. వెనుకటి కాలంలో మనం గమనించినట్లైతే మనిషి జీవిత కాలం 90 నుండి 95 సంవత్సరాల వరకు ఉండేది. ప్రస్తుతం జీవిత కాలం సగటున 60 నుండి 70 సంవత్సరాలు మాత్రమే. అందుకు కారణం వాతావరణ, కాలుష్య కారకాలు ఒకటి కాగా, మనం తీసుకునే ఆహారం మరొకటి.

సా.6.10

కారణం ఏమంటే పొల్యూటెడ్ వాటర్ కావచ్చు, అలాగే ఫుడ్ విషయంలో కూడా, ఇదివరకు ఎక్కడైనా సరే మనం వరి విషయంలో చూసుకున్నా, తెల్ల అన్నం గానీ తీసుకోవాలనుకుంటే గతంలో వార్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అక్కడేమంటే ప్రతీది కూడా మాడిపై చేయడం, చిన్నప్పుడు మన తాత, తండ్రులు వీళ్లందరూ కూడా ఊదలు, గంటెలు, జొన్నలు, చోళ్లు, రాగులు వీటన్నింటినీ తినటం వల్ల వాళ్ల లైఫ్‌స్పాన్ బాగుండేది. ఇప్పుడు అందరూ కూడా వైట్ రైస్‌కు, గోధుమలకు అలవాటుపడటం, ఇలాంటి వాటికి ఎక్కువ ప్రాధాన్యతలు ఇవ్వడం వలన రానురాను చిరుధాన్యాల పంటల సాగుబడి రాష్ట్రంలో తగ్గిపోయి బాగా దిగజారిపోయిన పరిస్థితి ఉంది. దానివల్ల ఆరోగ్యానికి అనర్థం కలిగే పరిస్థితులు వచ్చాయి. కాబట్టి మన రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకుంది. వృత్తి పంటలు వేసేవాళ్లు

వరికి, గోధుమలకే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప ఎప్పుడూ ఈ చిరుధాన్యాలకు ప్రాధాన్యత ఇచ్చిన పరిస్థితులు లేవు. కానీ మన రాష్ట్రప్రభుత్వం ఎక్కువ ప్రయారిటీ ఇచ్చి దీనిమీద దృష్టి పెట్టడానికి గల కారణం ఏమంటే ఇక్కడున్న వారిలో 50శాతం మందికి షుగర్, బీపీ ఉంది. ఈ పరిస్థితులు క్లియర్‌గా కనిపిస్తున్నాయి. మిల్లెట్స్‌కు అలవాటుపడకపోవడం వల్లే ఈ పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి ఈరోజు ప్రభుత్వం కూడా సాహోసపేతమైన నిర్ణయం తీసుకుని చిరుధాన్యాల పంటలను పెంపొందించాలి దీనికి ఎక్కువ సాగునీరు కూడా అవసరం లేదు. వాటర్ సోర్సు తక్కువ ఉన్న ప్రాంతాల్లో కూడా ముఖ్యంగా ఈరోజు రాయలసీమ ప్రాంతాల్లో చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం ఇలాంటి మెట్ట ప్రాంతాల్లో కూడా పండించుకోడానికి సులువుగా, అనువుగా ఉంటుందనే ఉద్దేశంతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభదాయకమైన పంటలను తీయడం వల్ల ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. కాబట్టి, గోధుమలు, వరి తగ్గించే కార్యక్రమం చేయడం కోసం ప్రత్యేకించి ఒక బోర్డు ఏర్పాటుచేసి, ఆ బోర్డు ద్వారా సపోర్ట్ చేస్తూ, వీటిని పండిస్తున్న వారిని ఎంకరేజ్ చేయడం కోసం ప్రభుత్వం బ్రహ్మాండమైన ప్రోత్సాహకాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ముదావహం, ఆనందదాయకం. సాధారణంగా ఎక్కువగా వాణిజ్య పంటలకు ప్రాధాన్యత ఇచ్చిన పరిస్థితులు చూశాము. దానిలో భాగంగా ఇలాంటి మిల్లెట్స్‌కు కూడా ప్రాధాన్యత ఇచ్చి పాపులారిటీ సంపాదించే విధంగా ఈ ప్రభుత్వం ఒక బోర్డును ఏర్పాటుచేసి, ఆ బోర్డు ద్వారా ఎంకరేజ్‌మెంట్ చేయడం కూడా చాలా గ్రేట్ థింగ్. వ్యవసాయశాఖ మంత్రి అయిన కన్నబాబుగారు, అలాగే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈ బిల్లును ప్రవేశపెట్టినందున, దీనిని సమర్థవంతంగా అందరూ సపోర్ట్ చేయాల్సిన అవసరం ఉంది. దీనిని ప్రతిఒక్కరూ హర్షించాలని, అందరూ సమర్థించాలని ఈ సందర్భంగా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి (SRI KAPU RAMACHANDRA REDDY)ఃఅధ్యక్షా, భారతదేశంలో రాజస్థాన్‌లోని జైసల్మేర్ తర్వాత అత్యంత తక్కువ వర్షపాతం ఉండే ప్రాంతం అనంతపురం జిల్లా. మేము చిన్నప్పుడు కొర్రలు, ఊదలు, అండుకొర్రలు, అరికలు, సామలు, సజ్జలు, రాగులు తినే పెరిగాము. ఆరోజుల్లో పుష్కలంగా పండించేవాళ్లు. క్రమేణా వరి వచ్చిన తర్వాత ఇంతకుముందు దంపుడు బియ్యం దొరికేవి. ఇప్పుడు దంపుడు బియ్యం దొరికే కాలం పోయింది. పాలిష్డ్ రైస్ తినడం వల్ల హై కేలరీస్ అయిపోయి, గోధుమల్లో, బియ్యంలో గ్లూటెన్ ఎక్కువైపోయి రకరకాల సమస్యలు వస్తున్నాయి. మేము చిన్నప్పుడు మా పెద్దలందర్నీ చూశాము. కొర్ర అన్నము, సామల అన్నం, అరికలు, అండుకొర్రలు తిని చాలా ఆరోగ్యంగా ఉండేవాళ్లు. చిన్నపిల్లలకు పెట్టినా ఈజీగా అరిగిపోయేది. చిన్నపిల్లలు చాలా ఆరోగ్యంగా కూడా ఉండేవాళ్లు. కాబట్టి ఇప్పుడు మళ్లీ ఒక ఆర్గానిక్. ఇప్పుడు వరికి, గోధుమలకు బయట చూస్తున్నాము. విపరీతమైన ఫెర్టిలైజర్స్. విపరీతమైన పెస్టిసైడ్స్. అసలు ఉదయం లేస్తే కొన్నిదగ్గర్ల చూస్తున్నాము. Every alternative day ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వేస్తారు. వాటిలో కెమికల్స్ అన్నీ కూడా inorganic fertilizers, inorganic pesticides. ఇవి ప్రత్యేకంగా తక్కువ వర్షపాతం ఉండే ప్రాంతంలో పండుతాయి కాబట్టి ఏ inorganic fertilizers, inorganic pesticides అవసరం లేదు.

సులభంగా పండుతాయి కాబట్టి ప్రత్యేకించి ఈరోజు గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మిల్లెట్స్‌ను డెవలప్ చేయడానికి బోర్డును పెడుతున్నందుకు మా అనంతపురం రైతులు బాగా లబ్ధి పొందుతారని మాకు అనిపిస్తూ ఉంది. ఎందుకంటే తక్కువ వర్షపాతంలో ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ఏమీ లేకుండా పండే పంటలు ఈ మిల్లెట్సే. ఇదివరకు మిల్లెట్స్ అంటే బర్డ్స్ ఫుడ్ అనేవారు. ఇండ్లల్లో లవ్‌బర్డ్స్ పావురాలు పెంచుకుంటే ఈ కొర్రలు తీసుకుని వేసేవాళ్లు. (బెల్) కానీ అవి మనుషులకు ఇప్పుడు మంచివని అర్థమవుతోంది. మిల్లెట్స్‌తో దోశలు, ఇడ్లీలు, ఉప్మా కూడా తయారుచేయవచ్చు. కాబట్టి ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుంది. ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి వస్తుంది. అదేవిధంగా పిల్లల్లో మధ్యాహ్న భోజనానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుని నప్లె చేస్తే రైతులకు గిట్టుబాటు ధర వస్తుంది. తద్వారా అటు రైతులు బాగుపడతారు, ఇటు మనం బాగుపడతాము. ఒక ఆరోగ్యమైన ఈ రాష్ట్రాన్ని నిర్మిస్తామని చెబుతూ, ఈ బిల్లును ప్రవేశపెడుతున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబుగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ బిల్లును సంపూర్ణంగా సమర్థిస్తున్నాము. థాంక్యూ అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః వరప్రసాద రావు గారు, క్లుప్తంగా చెప్పండి.

శ్రీ వెలగపల్లి వరప్రసాద రావు (SRI VELAGAPALLI VARAPRASADA RAO) ः అధ్యక్షా, నీళ్లు తక్కువ ఉన్నా, ఫెర్టిలైజర్స్ కూడా ఏమీ అవసరం లేదు గనుక అన్ని చోట్ల కూడా ఈ చిరుధాన్యాలు పండుతాయి. వీటిని పాపులర్ చేయడానికి బోర్డు పెడుతున్నారు. చాలా మంచి ఆలోచన. నా సలహా ఏమంటే, రాబోయే కాలంలో మనం ఎక్స్‌పోర్ట్ చేయడానికి చాలా ఎక్కువ అవకాశాలు ఉన్నాయి గనుక మంత్రివర్యులు ఆర్గానిక్ కల్టివేషన్ మిల్లెట్స్ గనుక పెట్టగలిగితే చిరుధాన్యాలకు ధరలు ఎక్కువగా వస్తే రైతులు బాగుపడతారు. ఈమధ్య న్యూట్రిటీ వాల్యూ ఎక్కువ అవడం వలన, పీచు ఎక్కువ ఉండడం వలన అందరూ కూడా వాటివైపు ఆకర్షితులవుతున్నారు. కనుక చిరుధాన్యాలను ప్రోత్సహించాలంటే ఆర్గానిక్ కల్చర్ పెట్టి ఎక్స్‌పోర్ట్ చేయడానికి అవకాశాలు కల్పిస్తే రైతులకు మంచి గిట్టుబాటు ధర వస్తుందనేది నా భావన.

శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి (SRI KATASANI RAMBHUPAL REDDY) (పాణ్యం)ः స్పీకర్ సర్, మిల్లెట్స్ బిల్లును ప్రవేశపెట్టిన మంత్రిగారికి మీద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ మిల్లెట్స్‌కు సంబంధించి ఇక్కడుండే శాసనసభ్యులందర్నీ కూడా మీద్వారా కోరేది ఒక్కటే. మనం ప్రజలకు చెప్పేముందు మనం కూడా కచ్చితంగా మిల్లెట్స్ తింటే ప్రజలందరూ కూడా కచ్చితంగా దానిని ఆమోదిస్తారు. కాబట్టి రోజుకు ఒక్కపూట అయినా కూడా శాసనసభ్యులందరూ కూడా ఈ ఆరు రకాల మిల్లెట్స్‌ను కచ్చితంగా తినాలని మీద్వారా కోరుకుంటున్నాను. ఈ మిల్లెట్స్ అన్నీ కూడా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే విధంగా ఉంటే ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఎందుకు

చెబుతున్నానంటే, నేను ఒకటిన్నర సంవత్సరం నుంచి మిల్లెట్స్ తప్ప ఏమీ తినడం లేదు. ఇక్కడ కూడా మిల్లెట్స్ పెట్టండి అని స్పీకర్‌గారికి కూడా చెప్పాను. కానీ ఇంతవరకూ పెట్టలేదు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో అయినా పెట్టమని మీద్వారా కోరుకుంటూ, ఎవరైతే రైతులు మిల్లెట్స్ పండిస్తారో, వాళ్లందరికీ గిట్టుబాటు ధర వచ్చే విధంగా చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కురసాల కన్నబాబు **(SRI KURASALA KANNABABU)**: అధ్యక్షా, ఆల్‌రెడీ చిరుధాన్యాలకు గిరాకీ బాగా పెరిగింది. ఈమధ్య కాలంలో గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లుగా చాలామంది మిల్లెట్స్ తినడం అలవాటు చేసుకుంటున్నారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించమని శాసనసభ్యులు రాంభూపాల్ రెడ్డి గారు, వరప్రసాద్ రావుగారు చెప్పారు. దీనికి ఆల్‌రెడీ ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. తప్పకుండా దీనిని ప్రోత్సహిస్తున్నాము. అదేవిధంగా ఇప్పటికే ఎక్స్‌పోర్ట్స్‌కు ఉన్న అవకాశాలను ఎక్స్‌ప్లోర్ చేస్తున్నాము. దానికితోడు స్పెషలైజ్డ్ మార్కెట్స్ ఎక్కడ ఉన్నాయి, ఏ మాల్స్‌లో వీటిని అమ్మే అవకాశాలు ఉన్నాయి, దానివల్ల రైతాంగానికి ఏవిధంగా మేలు చేయవచ్చు అనేది చూస్తున్నాము. కొన్ని స్పెషలైజ్డ్ రెస్టారెంట్లు కూడా పెడతామని, ప్రభుత్వాన్ని సహకరించమని అభ్యర్థిస్తున్నారు. ఇవన్నీ కూడా చూస్తున్నాము.

సా.6.20

ఇప్పుడు ప్రారంభమైంది, back to pavilion. పూర్వం ఏమి తిన్నారో అవి తింటేనే ఆరోగ్యంగా ఉంటాం. ఇప్పుడు వరిబియ్యం తింటే అనారోగ్యం తెచ్చుకుంటామని అవగాహన పెరుగుతోంది కనుక దానికి తగ్గట్టుగా మన ప్రభుత్వం తయారవుతోంది.

గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు మాకందరికీ చెప్పింది ఏమంటే దేశంలో చిరుధాన్యాల పంటల సాగు, ప్రాసెసింగ్‌లో మనం అగ్రస్థానంలో ఉండాలని ఆదేశించారు, ఆ మేరకు మేము ప్రయత్నం చేస్తున్నామన్న విషయాన్ని సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ బిల్లును పాస్ చేయమని మిమ్ములను అభ్యర్థిస్తున్నాం అధ్యక్షా.

MR.DEPUTY SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Millets Board Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

I shall now put the Clauses to vote. There are no Amendments to Clauses 2 to 26 Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

That Clauses 2 to 26 Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 26 Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Marketing to move the motion for passing the Andhra Pradesh Millets Board Bill, 2019.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE & COOPERATION): Sir, on behalf of the Minister for Animal Husbandry, Fisheries & Marketing I beg to move:

"That the Andhra Pradesh Millets Board Bill, 2019 be passed."

MR.DEPUTY SPEAKER: Now, the Question is:

"That the Andhra Pradesh Millets Board Bill, 2019 be passed."

(PAUSE)

The motion was adopted and Bill was Passed.

9. THE ANDHRA PRADESH PULSES BOARD BILL, 2019.

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for marketing to move the motion for leave to introduce the Andhra Pradesh Pulses Board Bill, 2019.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE & COOPERATION): Sir, on behalf of the Minister for Animal Husbandry, Fisheries & Marketing I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Pulses Board Bill, 2019."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the Question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Pulses Board Bill, 2019."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Marketing to move the motion for taking into consideration of the Andhra Pradesh Pulses Board Bill, 2019.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE & COOPERATION): Sir, on behalf of the Minister for Animal Husbandry, Fisheries & Marketing I beg to move:

"That the Andhra Pradesh Pulses Board Bill, 2019 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU)ः అధ్యక్షా, ఇది చాలా కీలకమైన బిల్లు. Millet Board ఏవిధంగా ఉందో అదేవిధంగా కాయధాన్యాలు, పప్పుధాన్యాలకు సంబంధించి ఒక ప్రత్యేకమైన బోర్డును ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

(ఏపి పప్సా, హెరిటేజ్ పప్సా, గూగుల్ పప్సా అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) అన్నారు)

(సభలో నవ్వులు)

ఎందుకంటే చిరుధాన్యాలు, ఆహారంలో తీసుకురావల్సిన మార్పులను గురించి మనం మాట్లాడుకున్నాం. పప్పుధాన్యాలు పేదల మాంసకృత్తులు. మనం ఆరోగ్యవంతంగా జీవించడానికి మాంసకృత్తులు చాలా అవసరం. పప్పుధాన్యాల్లో మాంసకృత్తులు ఉంటాయి.

బరువుపరంగా కాయధాన్యాలు చూసుకుంటే 20 నుండి 25 శాతం మాంసకృత్తులు గోధుమలోని మాంసకృత్తుల పదార్థాల కంటే రెట్టింపు, బియ్యంలో కంటే మూడు రెట్లు అధికంగా ఉంటాయి. రోజుకు 80 గ్రాముల పప్పు తినాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసుకు విరుద్ధంగా భారతదేశంలో కాయధాన్యాల తలసరి నికర లభ్యతను రోజుకు 51.1 గ్రాములు ఉండాలని 1971లో ఉండేది. 2013లో 41.9 గ్రాములకు పడిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో అప్పుడప్పుడు ధరలు కూడా బాగా పెరిగిపోతున్నాయి. ధరలను నియంత్రించాలి, సామాన్యులకు కూడా అందుబాటులో రావాలని, వీటిని పండించే రైతులకు గిట్టుబాటు ధర రావాలి, వినియోగదారులకు మేలు జరగాలనే ఉద్దేశంతో ఒక ప్రత్యేకమైన బోర్డును ఏర్పాటుచేయాలని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఆదేశించారు.

ఇంతకు ముందే చెప్పినట్లుగా Coconut Development Board, Spices Board, Tobacco Board ఈవిధంగా పంటలవారీగా బోర్డులు ఉన్నట్లైతే close monitoring, planning, education ఉంటుందనే ఆలోచనతో ముఖ్యమంత్రి గారు ఈ బోర్డ్‌లను ఏర్పాటుచేయమని ఆదేశించారు. ఆ ప్రకారం ఈరోజు ఈ బిల్లును కేబినెట్ ఆమోదం తరవాత సభలో ప్రవేశపెడుతున్నాం.

చాలాచోట్ల రైతులకు ఆదాయం అధికంగా రావడం లేదని వీటిని పండించడానికి విముఖత చూపిస్తున్నారు. సాగు వ్యవస్థలో దీనిని అంతర్భాగం చేయాలి, ప్రతి రైతు పప్పుధాన్యాలను పండించే విధంగా ప్రోత్సహించాలనేది ప్రభుత్వ ఆలోచన. భవిష్యత్‌లో ఈ కాయధాన్యాలు, పప్పుధాన్యాలన్నింటికీ కూడా గిట్టుబాటు ధరను, కనీస మద్ధతుధరను అందించాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా తలసరి లభ్యతను పెంచాల్సివుంది కనుక వీటన్నింటినీ ఈ బోర్డ్ చూసేవిధంగా ప్రయత్నం చేస్తాం.

అంకితభావం కలిగిన ఒక వ్యవస్థను ఏర్పాటుచేసినట్లైతే ఆయా వ్యవస్థలు ఆ రంగాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తాయి. అందుకే ఈ బిల్లును ప్రవేశపెడుతున్నాం. ఈ బోర్డుకు ఒక చైర్మన్, కొంతమంది నిపుణులైన అధికారులు, శాస్త్రజ్ఞులు ఉండడం వల్ల ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు అవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో కాయధాన్యాలు, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం పెరగడంతోపాటు రైతులకు మేలు చేసే విధానాలు వస్తాయని భావిస్తున్నాం. దానితోపాటు ప్రాసెసింగ్‌ను కూడా పెత్తయెత్తున ప్రోత్సహించాలనేది అంతర్భాగం. ఈ బోర్డ్‌ను ఏర్పాటుచేసిన తరవాత ప్రాసెసింగ్‌ను పెంచడం, దానిద్వారా కొంత ఉపాధి అవకాశాలు రావడం జరుగుతుందని తెలియజేస్తూ, చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

డా.ఉండవల్లి శ్రీదేవి (DR.SMT. UNDAVALLI SRIDEVI) (తాడికొండ)ః ధన్యవాదాలు అధ్యక్షా, కాయధాన్యాల పంట, కాయధాన్యాల పరిశ్రమను రాష్ట్రప్రభుత్వ నియంత్రణ కింద అభివృద్ధికి సంబంధించి బిల్లును ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషంగా ఉంది. మన డైట్‌ను Carbohydrates, protein diet గా విభజిస్తాం. ప్రస్తుతం ఇప్పుడున్న mechanical life లో జనం ఎక్సర్‌సైజులు చేయడం చాలా తక్కువైంది. ఎక్కువ కార్బోహైడ్రేట్ డైట్‌ను తీసుకోవడంవల్ల అధిక బరువుతో బీపీ, షుగర్ లాంటి వ్యాధులు వస్తున్నాయి. ఇందాక సభ్యులు చెప్పినట్లు millets, green leafy vegetables, pulses వాడడం వల్ల మనకు కావలసిన మన బాడీకి కావలసిన శక్తిని ప్రోటీన్స్ ఇస్తాయి. మొన్న YSR Kishori Vikasam Scheme కింద చాలామంది పిల్లలకు చెప్పాం. అమ్మాయిలకు స్కూల్స్‌లో స్క్రీనింగ్ చేస్తునపుడు they are more of anaemic వారు చదవలేకపోతున్నారు, అలసట చెందుతున్నారు, కళ్లు తిరుగుతున్నాయని చెబుతున్నారు, పుస్తకాలు కూడా మోయలేకపోతున్నారు.

గర్భిణీ స్త్రీలల్లో మొదటి మూడు నెలల నుంచి వాళ్లకు antenatal check up చేసి వారి డైట్‌ను డాక్టర్లు సూచిస్తారు. Haemoglobin levels కూడా చెక్ చేసినపుడు anaemic condition లో ప్రెజెంట్ చేస్తున్నారు. కార్బోహైడ్రేట్స్ తగ్గించి ప్రోటీన్ డైట్‌ను తీసుకోండని సలహా ఇస్తాం. రక్తహీనత ఉన్న వారికి దడ రావడం, అలసట రావడం, పనిచేయలేకపోవడం, కళ్లు తిరిగినట్లు ఉండడం, కాళ్లు వాపురావడం ఇలాంటి లక్షణాలు చాలా ఉంటాయి. చాలామందికి heart enlarge అవుతుంది. ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు, గర్భిణీగా ఉన్నప్పుడు బిడ్డకు కావలసిన blood circulation దగ్గర నుంచి ప్రోటీన్స్ ఇవ్వాలి కనుక, ఆహారం ఎక్కువగా తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. 1000 calories in addition to 2500 calories. 1000 క్యాలరీలు తీసుకోవాలంటే అంత అన్నం తీసుకోలేరు. అందుకే ప్రోటీన్ డైట్ తీసుకోమని చెబుతాం. In protein diet suppose they are non-vegetarians take meat, egg కానీ వెజిటేరియన్ డైట్ ఎక్కువ తీసుకుంటే లైట్‌గా ఉంటుంది. Non Vegetarian is difficult to digest. కనుక వెజిటేరియన్ డైట్ తీసుకోవాలి.

సా.6.30

ICDS వాళ్లు అమృత హస్తమని, చిన్నపిల్లలకు బాల సంజీవని అని రకరకాల ప్రొడక్టులు ఇస్తున్నారు. ముఖ్యంగా నేను inspectionకి వెళ్లినప్పుడు అక్కడ రాగులతో దోశలు, ఇడ్లీలు, కొర్రలు, సజ్జలు, పంప్ కిన్స్, పాలకూర, Mustard seeds, broccoli, cauliflower, cabbage తీసుకోవడం వల్ల క్యాల్షియంతోపాటు ప్రొటీన్ లెవల్స్ బాగా పెరుగుతాయి. కనుక we encourage them to take protein diet than the non-vegetarian diet because it is easy to digest. మనం ఎప్పుడైనా ఆయిల్ ఫుడ్, నాన్ వెజిటేరియన్ ఫుడ్ తిన్నప్పుడు మనం ఏ పనిచేయలేము. వెజిటేరియన్ ఫుడ్ మనం తీసుకున్నప్పుడు చాలా లైట్‌గా అనిపిస్తుంది. మనం చాలా యాక్టివ్‌గా పనిచేసుకోగలము. ఇది low Glycaemia index అని కూడా చెప్పాచు. Carbohydrates మనం తీసుకున్న వెంటనే గ్లూకోజ్ లెవల్స్ పెరిగిపోతాయి. ఆ ఫుడ్ తినగానే మనకు మళ్లీ తినాలనే కోరిక ఉంటుంది, ఫుడ్ తిన్నామని అని పించదు. అదే గోధుమలు, రాగితో చేసిన ఐటెమ్స్, గ్రీన్ లీఫీ వెజిటబుల్స్ తీసుకుంటే గ్లూకోజ్ స్లోగా రిలీజ్ అవడం వల్ల బ్రైయిన్‌లో statutory center ఉంటుంది. అది శాటిస్‌ఫై అవుతుంది. తద్వారా వాళ్లు బరువు కూడా పెరగరు. కనుక గ్రీన్ లీఫీ వెజిటబుల్స్, ప్రొటీన్లు తీసుకుంటే బాగుంటుంది. బాలీ వుడ్ స్టార్స్ ఆరోగ్యం పైన దృష్టిపెట్టే వాళ్లు, క్రికెటర్లు రాత్రి పూట ప్రొటీన్ డైట్ మాత్రమే తీసుకుంటారు. కాబట్టి సభ్యులందరూ please have a vegetarian diet and protein diet. Be healthy and do well అని తెలియజేస్తున్నాను. (బల్లలు చరిచారు)

శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు (SRI BOLLA BRAHMA NAIDU)(వినుకొండ): అధ్యక్షా, ఈరోజు Pulses బిల్లు తీసుకురావడం చాలా మంచి కార్యక్రమం. పూర్తి స్థాయిలో మనం అమలు పరచాలనే విధంగా ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకున్నది. కానీ ఈరోజు ఏవిధంగా చూసినా రైతుకు అన్ని విధాలా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రైతులకు ఈ బిల్లు అన్ని విధాలా ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది.

పప్పు దినుసులు, చిరుధాన్యాలకు సంబంధించి రైతు ఏ పంట పండించినా మార్కెట్‌లో సరైన గిట్టుబాటు ధర లేకపోవడం, రైతులు పండించేందుకు ముందుకు రాని పరిస్థితి. రైతుకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం తరఫు నుంచి సబ్సిడీ ఏర్పాటు చేయడం, తద్వారా అన్ని విధాలా రైతులకు సహ కరించాల్సిన అవసరముంది. కొంతకాలం పోతే ఈ పంటలు పండించేందుకు రైతు ముందుకు వచ్చే పరిస్థితి ఉండదు. ఆ ప్రమాదాన్ని మనం గుర్తించాల్సిన అవసరముంది. ఎక్కడ చూసినా కూడా రైతు నష్టాల ఊబిలో చిక్కుకుపోయే పరిస్థితిలో ఉన్నారు. మన సైంటిస్టులు ఏ సాయిల్‌కి ఏ పంట వేస్తే బాగుంటుందో తెలియపర్చాల్సిన అవసరముంది.

మా వినుకొండ నియోజకవర్గంలో ఎక్కువ మెట్ట పంటలే పండించుకోవడం జరుగుతోంది. నాగార్జున సాగర్‌కు చిట్టచివరి ఉన్న భూముల రైతులు బాగా నష్టపోతున్న పరిస్థితి. ఈ బిల్లు ద్వారా వారికి న్యాయం జరుగుతుందని మేము నమ్ముతున్నాం. కానీ, వారికి తగిన విధంగా సబ్సిడీలు పూర్తి

స్థాయిలో అందించాల్సినవసరం ఉంది. విత్తనాల సబ్సిడీ, ఎరువుల సబ్సిడీ వారికి ఇవ్వాలి. అదేవిధంగా వారందరికీ ప్రభుత్వం సహకరించాల్సిన అవసరముంది. ఈ బిల్లుకు పూర్తి స్థాయిలో మద్దతు తెలుపు కుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అనంత వెంకట రామిరెడ్డి (SRI ANANTA VENKATARAMIREDDY) (అనంతపురం అర్బన్): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ముఖ్యంగా రాయలసీమ జిల్లాలో రబీలో వేరు శనగ పంటను పండిస్తున్నాం. కానీ, వేరు శనగకు ఇంతవరకు గిట్టుబాటు ధర లేదు. గత సంవత్సరంలో పండిన పంటను రైతులు గోదాములో నిల్వ చేసుకున్నారు. రెండు మాసాల్లో కొత్త పంట వస్తుంది. కాబట్టి పాత పంటను కొనడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్‌ని 3వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసి మొట్టమొదటి సారిగా వేరుశనగ రైతులకు దాదాపు 330కోట్ల రూపాయలు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్‌ని సహకారంగా అందజేశారు. పండించే రైతులకు గిట్టుబాటు ధర లభించక వారు నష్టపోతున్నారనే విషయం పాదయాత్రలో ఆయన దృష్టికి వచ్చింది. జగన్మోహన్‌రెడ్డిగారు నేను అధికారంలోకి వచ్చిన తరవాత సహకరిస్తానని చెప్పారు. క్వింటాళ్లకి 1500రూపాయల చొప్పున ఒక ఎక్కరానికి 6క్వింటాళ్లు లెక్కపెట్టి దాదాపు తొమ్మిదివేల రూపాయలు చొప్పున సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. చరిత్రలో పప్పుధాన్యాలకు ప్రభుత్వం సపోర్టు చేసింది ఎప్పుడూ లేదు ఇదే మొట్ట మొదటి సారి. ఇది చిన్న, సన్నకారు రైతులకు మేలు చేస్తోంది. ఎందుకంటే చాలా మంది పూర్తి పంటను వేయలేకపోతున్నారు, ఉన్న విస్తీర్ణాన్ని రెండుమూడు విధాలుగా తీసుకువచ్చి గట్లపైన పప్పు ధాన్యాలు పండిస్తారు. అసలు పంట మామూలుగా పండిస్తారు. దీనిని ప్రోసెసింగ్ చేయాలంటే ప్రభుత్వం పూర్తిగా రిపోర్టు చేయాలి. మార్కెటింగ్ సపోర్టు ఇవ్వాలి. కనీసం పెట్టుబడి ధర వచ్చే విధంగా ఒక ధరను సిఫారసు చేసి ప్రోత్సాహక ధరను ఇవ్వాల్సిన అవసరముంది. ఇవన్నీ క్లోజ్‌గా మానిటరింగ్ చేయాలంటే బోర్డులు ఉండాలనేది ఈ ప్రభుత్వం ఆలోచన. సిఎంగారు చెప్పిన ప్రకారం దీనిని రూపొందించాం. పప్పు శనగ కూడా దీంట్లోకి వస్తుంది. పప్పు ధాన్యాల ఆవశ్యకత గురించి సభ్యులందరూ మాట్లాడారు. అందరికీ తెలుసు. ఒక సామాన్యుడికి అవసరమైన పౌష్టికాహారంలో ఇది ముఖ్యమైనది. దీనికోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న బోర్డుని ఆహ్వానించాం. దీనికి సభ్యులందరూ మద్దతు తెలియజేయాలని మీ ద్వారా నేను రిక్వేస్టు చేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Pulses Board Bill, 2019 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 26, Clause1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 to 26, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 26, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Animal Husbandry, Fisheries & Marketing to move the motion for passing the Andhra Pradesh Pulses Board Bill, 2019.

SRI MOPIDEVI VENKATA RAMANA (MINISTER FOR ANIMAL HUSBANDRY, FISHERIES & MARKETING): Sir, I beg to move:

"That the Andhra Pradesh Pulses Board Bill, 2019 be passed."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Pulses Board Bill, 2019 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

10. THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES (SECOND AMENDMENT) BILL, 2019

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Agriculture & Co-operation to move the motion for leave to introduce the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2019.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE & CO-OPERATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2019."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2019."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Agriculture & Co-operation to move the motion for taking into consideration the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2019.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE & CO-OPERATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2019 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

సా. 6.40

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, ఇది ఒక మానవీయ కోణంలోని చూడాల్సిన బిల్లు. ఇప్పటి వరకూ సహకార సంఘాల ఎన్నికల్లో చెవిటి, మూగ, కుష్టు రోగులు పోటీ చేసే అవకాశం లేదు. సహకార సంఘాల బోర్డులో ఇప్పటివరకూ ఈ పదవిని కలిగి ఉండడానికి వీరికి అర్హత లేదు కనుక సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఇకపై చెవిటి, మూగ, కుష్టు వ్యాధిగ్రస్తులు కూడా దీనిలో సభ్యులుగా ఉండేందుకు, పోటీ చెయ్యడానికి ఉద్దేశించిన బిల్లు ఇది. అసక్తత ఆధారంగా ఏ వ్యక్తికీ పక్షపాత ధోరణితో అవకాశాల్ని నిరోధించకూడదనేది ఈ బిల్లులోని ముఖ్య ఉద్దేశం. సహకార సంఘాలలో చేర్చడం ద్వారా వీరందరినీ కూడా పరిపాలనలో భాగస్వామ్యులను చేసే అవకాశం వస్తుంది. సమాజంలో వివక్షత తొలగిపోతుందనేది ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం. గతంలో కూడా చాలామంది చెవిటి, మూగకు సంబంధించిన ప్రముఖులు ప్రపంచ వ్యాప్తంగా కూడా మంచి పేరు ప్రఖ్యాతులు సాధించిన వారు ఉన్నారు. వారి సత్తాను చాటినవారు కూడా ఉన్నారు. అలాంటప్పుడు ఏ ఒక్కరికీ దివ్యాంగులు కానీ, లేకపోతే కొన్ని వ్యాధులు ఉన్నాయని కానీ పరిపాలనలో భాగస్వామ్యులు అయ్యే అవకాశాన్ని ధిక్కరించకూడదనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ఆదేశాలతో ఈ బిల్లును ప్రవేశపెడుతున్నాం. ఇంతకుముందు దీనిని ప్రవేశపెట్టాలని సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలకు సూచనలు కూడా చేసింది. ఆ ప్రకారం పెడుతున్న ఈ బిల్లుకి మద్దతు ఇవ్వమని మీ ద్వారా ఈ సభను కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2019 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clause 2, Clause1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

"The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Agriculture & Co-operation to move the motion for passing the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2019.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE & CO-OPERATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2019 be passed."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2019 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

11. THE ANDHRA PRADESH MUNICIPAL LAWS (AMENDMENT) BILL, 2019

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for the introduction of the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2019.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2019."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2019."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for taking into consideration of the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2019.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2019 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, 2016లో జీఎస్టీ అమలులోకి వచ్చింది. దేశ వ్యాప్తంగా ఒకే పన్ను విధానం ఉండాలని, ఆ నిర్ణయం మేరకు ఇంతవరకూ కార్పోరేషన్ పరిధిలో ఉంటున్న Advertisement Tax వసూలు చేసే అధికారం ఇప్పుడు మున్సిపాలిటీలకు, మున్సిపల్ కార్పోరేషన్‌కు లేదు. దానివల్ల మున్సిపాలిటీలకు, మున్సిపల్ కార్పోరేషన్స్‌కు వచ్చే ఆదాయానికి గండి పడింది. ఈ నేపథ్యంలో ఏదైతే "Tax" అనే పదం ఉందో దానిని తీసి "Public Display" అనే పదంగా మారుస్తున్నాం. దీనివల్ల అర్బన్ లోకల్‌బాడీస్ ద్వారా మున్సిపాలిటీలకు, మున్సిపల్ కార్పోరేషన్లకు వచ్చే ఆదాయానికి గండి పడకుండా చుస్తాం. గతంలో ఇష్టారాజ్యంగా వేలంపాటలు, వారికి నచ్చిన పార్టీల వారికి ఇవ్వడమనేది ప్రమాదకరంగా ఉంది. ప్రస్తుతం వేలంపాటను క్రమబద్ధీకరించేందుకు స్థానికంగా ఉన్న మున్సిపల్ కమీషనర్‌కి అధికారాలు ఇవ్వాలనేది ఈ బిల్లు తాలూక ఉద్దేశం. బిల్లులో ఎక్కడైతే "Municipal Corporation Act, 1955" ఉన్న దానికి అమెండ్‌మెంట్ చేస్తూ, ఇది "ఆంధ్రప్రదేశ్ పురపాలక సవరణ చట్టం, 2019" ఈ బిల్లుని కన్సిడరేషన్ చేసి సభ ఆమోదిస్తే బిల్లుకు సవరణ చేస్తాం. ఇంతకుముందు ఉన్న బిల్లులో "an advertisement tax" అనే పదం తీసి "Public Display" అనే పదాన్ని మొత్తం బిల్లులో సవరించడం ద్వారా అన్ని సెక్షన్లలో వస్తుంది. బిల్లు ఉద్దేశం ఏమంటే ఇంతకుముందు పన్ను వెయ్యడానికి వీలు లేదు కాబట్టి జీఎస్టీ వచ్చిన తరవాత అర్బన్ లోకల్‌బాడీస్ నష్టపోతున్నాయి కాబట్టి ముఖ్యంగా మున్సిపాలిటీలకు వచ్చే ఆదాయం కోల్పోతుంది, దానితోపాటు క్రమబద్ధీకరణ కూడా చెయ్యాలి కాబట్టి ప్రభుత్వం ఈ సవరణను తీసుకువచ్చిందని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2019 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 5, Clause1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

"The motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for passing the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2019.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2019 be passed."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Municipal Laws (Amendment) Bill, 2019 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

12.THE ANDHRA PRADESH UNIVERSITIES ACTS (AMENDMENT) BILL, 2019

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Education to move the motion for leave to introduce the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2019."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2019."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Education to move the motion for taking into consideration of the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2019 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

డా. ఆదిమూలపు సురేశ్ (DR. AADIMULAPU SURESH): అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్ యూనివర్శిటీస్ యాక్ట్‌కు ఒక చిన్న సవరణ. యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో రెండు రకాల సభ్యులు క్లాజ్-1, క్లాజ్-2 అని ఉంటారు. క్లాజ్-1 సభ్యులు అందరూ Government Officials like Principal Secretary, School Education, Principal Secretary, Higher Education, Commissioner of School Education, Commissioner of Technical Education అని వీళ్లని క్లాజ్-1 మెంబర్స్ అంటారు. క్లాజ్-2 మెంబర్స్ are nominated by the Government. కొన్నిసార్లు టర్మ్ ఎవరిదైతే అయిపోతుందో ముఖ్యంగా వైస్‌ఛాన్సలర్ టర్మ్ కానివ్వండి. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ క్లాజ్-2 టర్మ్ మెంబర్స్ అయిపోతుందో అలాంటప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవాలన్నప్పుడు సుప్రీం బాడీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ద్వారానే యూనివర్సిటీ విధివిధానాలు, పాలసీ డెసిషన్స్ రూపకల్పన చేయాల్సిన అవసరం ఉంటుంది. వాళ్ల సమయాలలో చాలాసార్లు ఈ యూనివర్సిటీస్‌ని కంట్రోల్ చేయాల్సిన అపెక్స్ బాడీ ఒకటి ఉంది. Andhra Pradesh State Council for Higher Education. It is a very important body.

సా.6.50

We have one Chairman, two Vice-Chairmen and One Secretary. ఆంధ్రపదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలికి మూడు ముఖ్యమైన విధులున్నాయి. One is advisory nature, second is academic monitoring and third is co-ordination and control. ఈ మూడూ చాలా ముఖ్యమైనవి. ఉన్నతవిద్యా సంస్థలతో సమన్వయం చేసుకోవడం, కరికులం స్టాండర్డ్స్, క్వాలిటీ మెయింటైన్ చేయడం, విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘంతో లైజనింగ్ చేయడం, conducting all types of common entrance tests like Eamcet, Edcet, Lawcet. APSCHE is responsible for all these exams. విశ్వవిద్యాలయాల చట్టం సవరణద్వారా ఉన్నత విద్యామండలి చైర్మన్‌ను విశ్వవిద్యాలయాల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ఎక్స్-అఫిషియో సభ్యునిగా నియమించాలని ఈ బిల్లులో ప్రతిపాదించడమైనది. With this amendment, we will have better control over universities and we will exercise the rule of advising the University on various aspects like monitoring their control and encouraging the rural planning and development. గత ప్రభుత్వంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి పూర్తిగా అవినీతిలో కూరుకుపోవడం మనం చూశాం. చాలాచోట్ల వారిమీద అవినీతి ఆరోపణలు రావడం, నిన్న గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ బ్రిటీష్ కౌన్సిల్‌ను బ్రిటీష్ గవర్నమెంట్‌లో భాగంగా చెబుతూ మేం లక్ష మంది ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం పెంచామని చెప్పారు. That is not correct. బ్రిటీష్ కౌన్సిల్ ఒక ప్రైవేట్ ఏజెన్సీ. దానిలో కూడా ఒక పెద్ద కుంభకోణం జరిగింది. ఇలాంటి వాటికి రాష్ట్ర ఉన్నత విద్యామండలి నెలవుగా మారిపోయింది. ఇలాంటివాటిని ప్రక్షాళన చేస్తూ రాష్ట్ర ఉన్నత విద్యామండలిని పటిష్టపరుస్తూ దానికి నూతన జవసత్వాలు ఇస్తూ విశ్వవిద్యాలయాలలో కూడా ఉన్నత విద్యామండలి పాత్రను మరింత పెంచాలని ఉన్నతవిద్యా మండలి చైర్మన్ లేదా వారి నామినీని విశ్వవిద్యాలయాల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ఎక్స్‌అఫిషియో

మెంబర్‌గా ప్రతిపాదించడమైనది. This is the amendment in nutshell what we proposed. మేం ప్రతిపాదించిన సవరణను బలపరచవలసిందిగా మీద్వారా సభ్యులను కోరుతున్నాను.

డా.చెవిరెడ్డి భాస్కరరెడ్డి (DR.CHEVIREDDY BHASKAR REDDY) : అధ్యక్షా, ఒక బిడ్డ పుట్టిన తరవాత మొట్టమొదట అడుగుపెట్టే బాహ్య ప్రపంచం బడి. భావి భారతావనిలో భావిభారతం ఎలా ఉండాలో, ఎలా మెలగాలో నేర్పించే ఆధునిక దేవాలయాలు విద్యాలయాలు. స్వాతంత్ర్యం సిద్ధించి 72 సంవత్సరాలైన తరవాత సువిశాల భారతావనిలో కొందరు తూట్లు పొడుస్తుంటే కొందరు ప్రోత్సహిస్తుంటే ఈ విద్యావ్యవస్థ పడిలేస్తూనే ఉంది. One child, one pen, one student, one teacher can change the world అని అందుకే విద్య గురించి నోబుల్ గ్రహీత ఆ మాటన్నారు. విద్య ప్రాముఖ్యతను అరిస్టాటిల్ ఒక మాటలో చెబుతూ The fruits of the education is sweet. విద్య మూలాలు ఎంత చేదుగా ఉంటాయో, విద్యా ఫలాలు అంత తీయగా ఉంటాయని చెప్పారు. విద్యను దాచుకోవడంకన్నా దానిని పంచినపుడే అది పెరుగుతుందని గాంధీజీ చెబితే, విద్యను దాచుకోవడంకన్నా దోచుకోవడం, విద్యను వ్యాపారం చేసుకోవచ్చునని, ఆర్థికంగా ఎదగవచ్చునని విద్యను వ్యాపారంగా చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడుగారు. గత 50 సంవత్సరాలుగా యూనివర్సిటీలో పిహెచ్‌డి చేస్తూ చేస్తూనే ఉన్న 50 సంవత్సరాల విద్యార్థి అయిన చంద్రబాబు నాయుడుగారు తన ఆలోచనలతో విద్యను వ్యాపారం ఎలా చేయాలో ఆచరణలో, పరిపాలనలో చూపించిన వ్యక్తి చంద్రబాబు నాయుడుగారు. విద్యను వ్యాపారం చేయడం కోసం ఆరువేల ప్రభుత్వ పాఠశాలలను రేషనలైజేషన్ పేరుతో మూసివేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు. ఆ పాఠశాలలు మూసివేసిన తరవాత ఇంకా ఏమైనా ఆ పిల్లలు పాఠశాలలకు వెళతారేమోనని క్వాలిఫై కాని టీచర్లను విద్యాలయాలకు పంపిస్తూ, విద్యాలయాలలో లేబరేటరీలు లేకుండా చేస్తూ నాన్‌క్వాలిఫైడ్ టీచర్లకు కూడా సరిగా జీతాలు ఇవ్వకుండా చివరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు రిజిస్టర్లు కూడా లేకుండా పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడానికి పిల్లలు, వారి తల్లిదండ్రులు భయపడేలా చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): బిల్లుకు కన్‌ఫైన్ కావాలి. బిల్లుమీద మాట్లాడండి.

డా.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (DR.CHEVIREDDY BHASKAR REDDY): అధ్యక్షా, పదో షెడ్యూలులోని రాష్ట్ర విభజన చట్టంలో ఉన్నప్పుడు వారు గత అయిదు సంవత్సరాలలో చేయకపోతే నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఈ బిల్లులు తీసుకొచ్చిన శుభ సందర్భంలో ఈ బిల్లు ఇలా అయిందని మీద్వారా తెలియజేస్తున్నాను. మిగిలిన ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నారాయణ విద్యాసంస్థలే క్లాసులు నిర్వహిస్తాయి, పరీక్షలు నిర్వహిస్తాయని, వాల్యుయేషన్ చేస్తాయని చెప్పారు. ఈశా ఫౌండేషన్ క్వాలిఫైడ్ టీచర్లకు శిక్షణ ఇస్తారంటూ విద్యను నాశనం చేసిన పరిస్థితుల్లో ప్రభుత్వ

విద్యావ్యవస్థ పతనమైన పరిస్థితుల్లో విద్యావ్యవస్థలో జగన్మోహన్‌రెడ్డిగారు శస్త్రచికిత్సకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా వచ్చిన బిల్లుయే విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ Education is the best friend, Educated person respected everywhere, Education beats the beauty and young. విద్య యవ్వనాన్ని, అందాన్ని కూడా జయిస్తుందంటూ, విద్య మంచి స్నేహితుడంటూ, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యావ్యవస్థ ప్రక్షాళనకు జగన్మోహన్‌రెడ్డిగారు ప్రాధాన్యత ఇస్తూ చట్టాలకు, చట్టాల సవరణకు శ్రీకారం చుట్టడం జరిగింది. మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారి ఆలోచన ఒకటే. డిగ్రీలు ఇస్తేనో, సర్టిఫికెట్లు ఇస్తేనో పిల్లలు బాగుపడతారని అనుకోరు. డిగ్రీలు, సర్టిఫికెట్లు కాదు పిల్లలకు ఇవ్వవలసినది, వారికి సామాజిక చైతన్యం, సామాజిక సంస్కరణలు, మేధోమథనాలకు విశ్వవిద్యాలయాలు శ్రీకారం చుట్టాలని ఈరోజు విశవ్వవిద్యాలయాల సవరణ బిల్లులను తీసుకొచ్చారు. ఎన్ని డిగ్రీలు ఇచ్చామన్నది ముఖ్యం కాదు, ఎంత మందిని ప్రయోజకులను చేశామన్నది ముఖ్యమంటూ అనేక సంస్కరణలు సవరణ బిల్లులలో తీసుకురావడం జరిగింది. (బెల్) అధ్యక్షా, రెండు నిమిషాలలో ముగిస్తాను. జిల్లాలో కాదు, రాష్ట్రంలో కాదు, దేశంలో కాదు, ప్రపంచ జాబ్ మార్కెట్‌లో మన పిల్లలు ఉద్యోగాలు సాధించేలా నైపుణ్యమైన, నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని అనేక సంస్కరణలు విద్యావ్యవస్థలో తీసుకొచ్చారు. ఆ ప్రయత్నంలో భాగంగా ఈ రోజు ఈ సభలో నాలుగు బిల్లులు తీసుకొచ్చారు. అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతూ విద్యావ్యవస్థలో అనేక పథకాలు తీసుకురావడం జరిగింది. నాడు-నేడుతో పాఠశాలల పునరుద్ధరణ, అమ్మ ఒడి పథకంతో తల్లులు తమ పిల్లలను పాఠశాలలకు పంపే కార్యక్రమం, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా రూ.20వేలు వారికి వసతి, భోజనాలకు అందిస్తూ ప్రోత్సాహం అందించారు. సాధారణ డిగ్రీని హానర్స్ డిగ్రీగా మారుస్తూ ఉద్యోగ, ఉపాధికి అనుగుణంగా పాఠ్యపుస్తకాలను, పాఠ్యప్రణాళికలను సిద్ధం చేస్తూ అనుభవం లేకపోతే చదివిన విద్యార్థులు తరవాత ఇబ్బంది పడతారేమోనని ఒక సంవత్సరంపాటు అప్రెంటీస్‌షిప్ తీసుకొచ్చింది.

రూ.7.00

ప్రైవేటు విశ్వ విద్యాలయాల్లో సంస్కరణలకు రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమీషన్‌ను తీసుకు వస్తూ job oriented courseని curriculum లో తీసుకుని వస్తూ పిల్లలకు విద్యలో సంస్కరణలు తీసుకుని రావడం ద్వారా ప్రమాణాలు పెంచుతూ వసతులు నాణ్యమైన విద్యతోబాటు, నాణ్యమైన భోజనం, ఆర్.ఒ. వాటర్‌ప్లాంట్లు, ఇంగ్లీషు మీడియంలో విద్య ఈ విధంగా అనేక రకాలుగా తీసుకువస్తున్నది. అందులో భాగంగా ఈరోజు వై.ఎస్.ఆర్.హార్టీకల్చర్ ఆర్కిటెక్ట్ యూనివర్సిటీని కూడా తీసుకుని వచ్చే ప్రయత్నం జరిగింది. ఆ బిల్లు ఇప్పుడు మనముందుకు రావడం జరిగింది. అధ్యక్షా, ఈ సందర్భంగా మీకు తెలియచేసేది ఒకటే. ప్రభుత్వ పాఠశాలలు ఎప్పుడైతే మెరుగుపడతాయో, ఎప్పుడైతే నాణ్యమైన విద్య అందుతుందో, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీన విద్యార్థులను

ప్రామాణికంగా తీసుకుని, వాళ్లను ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని తన రాష్ట్రంలో ఉన్న పిల్లలందరూ కూడా ప్రపంచ మార్కెట్‌ను శాసించేలా ఎదగాలని అనేక సంస్కరణలతో విశ్వవిద్యాలయాల బిల్లులను తీసుకువచ్చిన జగన్మోహన్ రెడ్డి గారిని అభినందిస్తూ మా నాయకుడు తీసుకు వచ్చిన ఈ బిల్లును సమర్థిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మద్దిశెట్టి వేణుగోపాల్(SRI MADDISETTI VENUGOPAL) (దర్శి):ఃధన్యవాదాలు అధ్యక్షా. యూనివర్సిటీస్ అమెండ్‌మెంటు బిల్లును నేను హృదయపూర్వకంగా మద్దతిస్తున్నాను. హయ్యర్ ఎడ్యుకేషన్‌లో కేవలం డిగ్రీ చదివి, డిగ్రీ వచ్చిన తరువాత ఏమి చేయాలో తోచని పరిస్థితి మన విద్యార్థుల్లో మనం చాలా మందిని చూశాం. అలాంటి పరిస్థితుల్లో ఎవరో తక్కువ మంది నాలెడ్జ్ కోసమే గానీ, చాలా ఎక్కువ మంది జీవనాధారం కోసం, లేదా ఉద్యోగం కోసం చదువుతున్న పరిస్థితుల్లో ఇవాళ మనం ఉన్నాం. అలాంటి పరిస్థితుల్లో మనకున్న విద్యావిధానం ఏ విధంగా ఉంది, స్టాండర్డ్స్ ఏ విధంగా ఉన్నాయో చూస్తే మనకు అర్థమవుతుంది. గత ప్రభుత్వం విద్య పట్ల, విద్యావిధానం పట్ల వాళ్లు తీసుకున్న నిర్ణయాలు మనందరికీ తెలుసు. మన ప్రభుత్వం వచ్చిన తరవాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు రెవల్యూషనరీ డెసిషన్స్ తీసుకుని విద్యను గ్రాస్‌రూట్ లెవల్ నుంచి మార్చుకుని అది స్కూల్ విద్య కానివ్వండి, హయ్యర్ ఎడ్యుకేషన్ కానివ్వండి లేదా టెక్నికల్ ఎడ్యుకేషన్ కానివ్వండి ఈ మూడు ఎడ్యుకేషన్ విధానాల్లో రెవల్యూషనరీ ఛేంజెస్ తీసుకువస్తున్నారు. అవన్నీ మనం స్వాగతించాలి.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఎందుకంటే గ్రాస్ రూట్ నుంచి రావాలంటే ఇప్పుడు మనం ఇంగ్లీషు విద్య అని చెప్పుకున్నాం. అమ్మాయి గానీ, అబ్బాయి గానీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో కాన్ఫిడెంట్‌గా చదువుకుని హయ్యర్ ఎడ్యుకేషన్‌కు, టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు పోతే వాళ్లు అవుట్‌పుట్ ఏ విధంగా ఉంటుందో మనందరికీ తెలుసు. అలాంటి విషయాల్లో there is a serious need for the educational reforms. అందుకోసమే జగన్మోహన్ రెడ్డి గారు ఇలాంటి రెవల్యూషనరీ మార్పులతో విద్యా విధానాన్ని సంపూర్ణంగా మార్చడానికి తీసుకుంటున్న నిర్ణయాలను మనమందరం స్వాగతించాలి. ఎందుకంటే having experience in running engineering colleges and schools and also having experience as industrialist, there is a serious gap in the requirement as well as the availability of the human resources. We need to find a solution for this and that is what exactly our Chief Minister Jaganmohan Reddy is doing. He is changing the entire education system and it is going to be useful for the future generation. చంద్రబాబు నాయుడు గారు నిన్న మాట్లాడుతూ 2017లో we wanted to bring the English education but Jaganmohan Reddy garu resisted అని చెప్పారు. ఈయనకు నాదొక చిన్న సలహా ఏమిటంటే ఆయనకు చంద్రబాబు బదులు సాకుల బాబు అని పేరు పెట్టాలి. ఎందుకంటే ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఆయన

ఏమైనా చేయవచ్చు. కానీ ఎవరో ఏదో చెప్పారని నేను ఆగిపోయాను అని నిన్న చెప్పారు. జగన్మోహన్‌రెడ్డిగారికి అవకాశం వచ్చింది కాబట్టి తప్పనిసరిగా ఆయన చేయదలచుకున్నవన్నీ చేస్తున్నారు. అంటే when you are in power to take decisions, you need to take the decisions. You cannot take any excuses because you are meant for taking decisions. Whatever you feel right in taking decisions, you should take in the interest of the public. అధ్యక్షా, ఇంకొక విషయం ఏమిటంటే since there is a gap between what is required in the Industry and what is available, జగన్మోహన్‌రెడ్డిగారు స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లు ప్రతీ పార్లమెంటు నియోజకవర్గంలో మొదలు పెట్టబోతున్నారు. అదేవిధంగా స్కిల్ యూనివర్సిటీ కూడా డెవలప్ చేయబోతున్నారు కాబట్టి ఈ గ్యాప్ అంతా ఫిలప్ అవుతుందని నేను నమ్ముతున్నాను. ఇలాంటి మంచి నిర్ణయాలు తీసుకుంటున్నప్పుడు మనమందరం స్వాగతించాలి. ఇంకొక విషయం ఏమిటంటే మొన్న చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ నేను 150 మందికైనా సమాధానం చెప్పగలను అన్నారు. అధ్యక్షా, మీద్వారా ఒక రిక్వెస్ట్. ఏ డిబేట్‌కైనా రమ్మనమనండి. ఎవరైనా సరే ఏదైనా సబ్జెక్టు తీసుకుని మాట్లాడితే మీరు కొంచెం అవకాశమిస్తే మేమందరం రెడీగా ఉన్నాం. ఎవరికి ఎంత నాలెడ్జ్ ఉంది, ఎంత depth of knowledge ఉందో కూడా మాకు తెలిసింది. చంద్రబాబునాయుడు గారు నాకు వయస్సు డెబ్భై సంవత్సరాలైనా నా మనసు మాత్రం 25 సంవత్సరాలు లాగా ఉంటుంది, 25 సంవత్సరాల వయస్సు గల యువకుడి లాగా నేను ఆలోచిస్తాను అన్నారు. గత సెషన్‌లో బుచ్చయ్య చౌదరి గారు I am still young at heart అంటారు. నేను 17 సంవత్సరాల వయస్సు ఉన్నటు వంటి ఆలోచన కలిగి ఉంటానంటాడు. నాదొక చిన్న సలహా ఏమిటంటే ఎందుకంటే వాళ్లు చాలా సలహాలు తీసుకోండి, సూచనలు తీసుకోండి మాదగ్గర అని అంటుంటారు. నేను చిన్నవాణ్ణి అయినా నాదొక చిన్న సలహా మీరు తీసుకోవాలని కోరుకుంటున్నాను. బాడీకి, మైండ్‌కి ఉన్న కనెక్షన్ వాళ్లు తీసేస్తామంటున్నారు. ఎందుకంటే 70 సంవత్సరాలు ఉన్న బాడీ 25 సంవత్సరాలుగా ఎలా ఆలోచిస్తుందంటే కొన్ని వింత కోరికలు పుడతాయి. అది బాడీకి మంచిది కాదు. ఎందుకంటే మనం దిశ చట్టము కూడా తీసుకుని వచ్చాము. ఇబ్బందులకు లోనవుతారని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: The question is:

"That the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2019 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 6, Clause1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

"The motion was adopted and Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for passing the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2019, be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2019, be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: There is an announcement to make.

ANNOUNCEMENT

I am to announce to the House that I have received the following Message from the Legislative Council:

"In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sittings held on 12th & 13th December, 2019 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration and state that the Andhra Pradesh Legislative Council has passed the Bills on 16.12.2019 without any amendments:

1) The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 2019 (L.A. Bill No. 41 of 2019)

2) The Andhra Pradesh Excise (Amendment) Bill, 2019. (L.A. Bill No. 42 of 2019)

3) The Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2019. (L.A. Bill No. 43 of 2019)

4) The Andhra Pradesh Disha Bill – Andhra Pradesh Special Courts for Specified Offences against Women and Children Bill, 2019. (L.A. Bill No. 46 of 2019)

సా.7.10

5) The Andhra Pradesh Disha Bill – Criminal Law (Andhra Pradesh Amendment) Bill, 2019. (L.A. Bill No. 47 of 2019)

6) The Andhra Pradesh Tourism, Culture and Heritage Board (Amendment) Bill, 2019. (L.A. Bill No. 48 of 2019)

ఇంత వరకు మనం చేసిన బిల్స్ అన్నీ కౌన్సిల్లో ఆమోదం పొందాయి.

13. THE ANDHRA PRADESH UNIVERSITIES ACTS (SECOND AMENDMENT) BILL, 2019

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for the introduction of the Andhra Pradesh Universities Acts (Second Amendment) Bill, 2019.

DR. AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Universities Acts (Second Amendment) Bill, 2019."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Universities Acts (Second Amendment) Bill, 2019."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for taking into consideration of the Andhra Pradesh Universities Acts (Second Amendment) Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Universities Acts (Second Amendment) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): This is a small amendment to the Universities Act. ఈ చట్టంలో ఉన్న అంశాల ప్రకారం యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్లను ఎన్నుకునే ప్రక్రియలో భాగంగా, యూనివర్సిటీ రూల్స్ ప్రకారం ఒక సెర్చ్ కమిటీ

ఉంటుంది, ఆ సెర్చ్ కమిటీ ముగ్గురు సభ్యులను సిఫార్స్ చేసి ప్రభుత్వానికి పంపిస్తుంది. Since Governor is Chancellor for the Universities and the final selection has to be done by the Chancellor himself i.e. Hon'ble Governor. So, before 2011 ఈ మూడు పేర్లలో ఒక పేరును గవర్నమెంటు సిఫార్స్ చేస్తూ it is to be sent to Hon'ble Governor and Governor has to accept that. 2011 తర్వాత మూడు పేర్లను we used to send to the Hon'ble Governor and then ఇన్-డైరెక్ట్‌గా అప్పుడు ఉన్న ప్రభుత్వాలు వాళ్లకు నచ్చిన పేర్లతో యాక్సెప్టెన్స్ తీసుకొచ్చేవాళ్లు, Now we want to do it in a very transparent manner. Since the whole Constitutional philosophy says that Governor shall act as per the advice of the Government. కాబట్టి ఈ అమెండ్‌మెంట్ ద్వారా సెర్చ్ కమిటీ మూడు పేర్లను తీసుకుని ప్రభుత్వానికి సిఫార్స్ చేసి పంపించిన తర్వాత ప్రభుత్వం ఆ మూడు పేర్లను we will send it with a recommendation to the Hon'ble Governor being the Chancellor of the Universities. Based on the recommendation of the Government, the final selection would be done by the Governor and the Vice Chancellor would be appointed. This is only a small change we are making to this Universities Act. So, I kindly request all the Hon'ble members to accept this amendment. ఈ అమెండ్‌మెంటును బలపరచాల్సిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులందర్నీ కోరుతున్నాను.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Universities Acts (Second Amendment) Bill, 2019 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 9, Clause1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

"The motion was adopted and Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for passing the Andhra Pradesh Universities Acts (Second Amendment) Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Universities Acts (Second Amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Universities Acts (Second Amendment) Bill, 2019 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

14. THE JAWAHARLAL NEHRU ARCHITECTURE AND FINE ARTS UNIVERSITY (AMENDMENT) BILL, 2019

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for leave to introduce the Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Bill, 2019."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Bill, 2019."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for taking into consideration the Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

డా.ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH): అధ్యక్షా జవహర్‌లాల్ నెహ్రూ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ రాష్ట్ర పునర్విభజన చట్టంలోని 10వ షెడ్యూల్‌లో ఉంది. అందరికీ తెలుసు 10వ షెడ్యూల్‌లో ఉన్న విద్యాశాఖకు సంబంధించి సుమారు 18 సంస్థలకు ఇంకా బైఫర్‌కేషన్ ప్రాసెస్ పూర్తి కాలేదు. ఈ యూనివర్సిటీకి బైఫర్‌కేషన్ ప్రాసెస్ పూర్తి కాకపోవడం వలన మన రాష్ట్రంలోని విద్యార్థులు కొన్ని ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం. ముఖ్యంగా యూనివర్సిటీ లేని కారణంగా ప్రైవేటు కళాశాలలు జెఎన్‌టియు ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్ హైదరాబద్‌కు అఫిలియేట్ అయిన పరిస్థితి. ఇప్పుడు రీ-ఆర్గనైజేషన్ తర్వాత ప్రైవేటు కళాశాలలకు జెఎన్‌టియు ఫైన్ ఆర్ట్స్ అండ్

ఆర్కిటెక్చర్ హైదరాబాద్ refused to give recognition for that. So, as a result there is only one university in divided Andhra Pradesh i.e. Acharya Nagarjuna University which is offering Bachelor of Arts Courses. ఇది చాలా అభివృద్ధి చెందుతున్న కోర్సు దీని వల్ల చాలా ఉద్యోగావకాశాలు కూడా వస్తున్నాయి. దీనికి సంబంధించిన రెండు కళాశాలలు కూడా ఉన్నాయి. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ అర్కిటెక్చర్, Town Planning, Interior Design, Digital Technologies and Building Technology Department ద్వారా ఒక కాలేజీ ఉంది. మరొక కాలేజీ ఏమంటే కాలేజీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ which is offering courses in Photography, Visual Communication, Painting, Applied Arts, Sculpture and Animation Departments. ఇంత sophisticated ఇంత అడ్వాన్స్‌డ్ కోర్సులతో యూనివర్సిటీని రన్ చేస్తుంటే, ఈ రీ-ఆర్గనైజేషన్ వలన నూతనంగా ఈ బైఫర్‌కేషన్ ప్రాసెస్ పూర్తి కాకపోవడం వలన ఈ యూనివర్సిటీని ఎస్టాబ్లిష్ చేయలేకపోయాము. Subsequent గా గత ప్రభుత్వాల్లో అల్టర్నేటివ్ కూడా ఏమీ ఆలోచించలేదు. Now, our Government under the dynamic leadership of Chief Minister Jaganmohan Reddy garu has decided to establish Dr.YSR Architecture and Fine Arts University in Kadapa District. దీనికి సంబంధించిన అనేక అంశాలు ఉండొచ్చు. అవి తర్వాత 10వ షెడ్యూల్‌లో రెండు రాష్ట్రాల మధ్య తేలాల్సిన అంశాలు. But, not to put the students in inconvenience ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం వలన, School of Planning and Architecture, College of Fine Arts ఇవి కూడా కోర్సులను ప్రారంభించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇండిపెండెంట్‌గా మనం సిలబస్ కరికులం, సిబ్బంది ఇట్లా ప్రతిదీ we can start off and we can run this institution. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారు హైయర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ విషయంలో కూడా ఉన్నత ప్రమాణాలను పాటించాలని ముఖ్యంగా స్కిల్ డెవలప్‌మెంటు మీద ప్రత్యేకమైన శ్రద్ధను పెట్టారు. కాబట్టి ఇలాంటి యూనివర్సిటీలను ఎస్టాబ్లిష్ చేయడం వలన ఖచ్చితంగా ఎంప్లాయిమెంటు పెరుగుతుందని ప్రభుత్వం ఆశిస్తుంది. కాబట్టి ఈ బిల్లును బలపర్చాల్సిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులందర్నీ కోరుతున్నాను.

సా. 7.20

శ్రీ కరణం ధర్మశ్రీ(SRI KARANAM DHARMASRI): అధ్యక్షా, విభజన చట్టం అమలు విషయంలో నిజంగానే గత పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఎందుకు ఇటువంటి ఆలోచన రాలేదో అర్థం కావడం లేదు గానీ అంతరించిపోతున్న ప్రాచీన కళలను అలాగే శిల్ప శాస్త్రం, వాస్తు శాస్త్రాలు మరల ప్రాచుర్యం పొందే విధంగా ఆధునిక సాంకేతిక విధానాలను జోడించి ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయాలని, భావి తరాలకు సాహిత్య కళా సంపద, వాస్తు శిల్ప శాస్త్రాలను అందించాలనే భావనతో బ్రహ్మాండమైన ఆలోచనతో మన ప్రభుత్వం ఈరోజు వై.ఎస్.ఆర్. శిల్పకళ అలాగే వాస్తు విద్యా సంస్థను కడప జిల్లాలో ఏర్పాటుచేయడం ఎంతో ఆనందదాయకం. శిల్పకళ, వాస్తు కళ మన హిందూ సంప్రదాయబద్ధ జీవనశైలికి, మన దేవాలయాల నిర్మాణ కార్యక్రమాలకు, గృహ సముదాయాల

కట్టడాలకు సంబంధించిన అంశాలు. ఎందుకంటే దీనిపై ప్రపంచ దేశాలు కూడా మన వారసత్వ కళల పట్ల, వాస్తు పట్ల మన బ్రహ్మాండమైనటువంటి కళా నైపుణ్యత పట్ల ఎంతో ఆకర్షితులై ఉన్నటువంటి తరుణంలో మన కళలను, మన వాస్తును, మన శిల్పి శాస్త్రాలను కూడా మనం పోషించుకోవడంలో గత ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేసిందో అర్థం కానటువంటి అంశంగా మిగిలిపోయింది. కానీ ఈరోజున ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటంటే శిల్ప కళల విషయంలో నిజంగానే కొంత కొరత ఏర్పడింది. ఆ విధంగా కొరత ఏర్పడిన దాంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి ఎన్ని అనుకున్నా సరే, కళలకు మన రాష్ట్రం పుట్టినిల్లు. అలాగే సంగీత సాహిత్యాలకు మెట్టినిల్లు మన రాష్ట్రం. అలాంటిది కళల గురించి, సంగీతం గురించి, సాహిత్యం గురించి సంభాషించుకుంటుంటే మనకందరికన్నా ముందుగా శ్రీ కృష్ణదేవరాయలు గారు బాగా గుర్తుకు వస్తారు. ఎందుకంటే ఆయన పుట్టింది, పెరిగింది రాయలసీమ బిడ్డగా, అలాగే అక్కడ ఉన్నటువంటి ఆ గడ్డపై అవతరించినటువంటి వ్యక్తిగా కళలను పోషించాలని, శిల్ప శాస్త్రాలను మళ్లీ ప్రాచుర్యంలోకి తీసుకురావాలని, మన రాష్ట్రానికి కీర్తి, స్ఫూర్తి రావాలనే ఉద్దేశంతో మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక అద్భుతమైనటువంటి సత్సంకల్పంతో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయడం చాలా ఆనందదాయకమైన విషయం. ఎందుకంటే ఈరోజున మనం ఒక మాట అనుకున్నాం. ఎందుకంటే నేను గతంలో రాజశేఖరరెడ్డి గారి హయాంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అన్నమయ్య పాత్రను పోషించాను. ఆ పాత్రను నేను వేస్తున్నప్పుడు ఈ నైపుణ్యత ఎలా వచ్చింది, ఎక్కడా అంటే, కడపలో అని, అలాగే శ్రీకృష్ణదేవరాయలు రాయలసీమ అని, అలాగే వేమన గారు రాయలసీమ అని, అలాగే వీరబ్రహ్మేంద్ర స్వామి రాయలసీమ అని ఎన్నెన్ని ఇలాగే అనుకున్నా అక్కడ రాయి మీటితే చాలు శిల్పం, అలాగే అక్కడ ఉన్నటువంటి వాస్తు వంటివన్నీ కూడా కొట్టొచ్చినట్టుగా కనిపిస్తాయి కాబట్టి అక్కడ రావాలి, అక్కడ కావాలి అనే ఉద్దేశంతో ఈరోజున అక్కడ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసేందుకు అవసరమైన ఈ బిల్లును అందరు కూడా సమర్థించాలి, అలాగే అందరూ హర్షించాలి. ఇలాంటి మాటలు ఎన్ని చెప్పుకున్నా , ఎవరు మంచి మాటలు చెప్పినా సరే అవతలి వాళ్లు వాటిని ద్వేషిస్తారు, ఎంత ద్వేషించినా మనం హర్షించాలి కాబట్టి ఈరోజు సభ ముందుకు వచ్చిన బ్రహ్మాండమైన బిల్లును సమర్థించవల్సిన ఆవశ్యకత అందరిపైన ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పంతో ఈరోజు మన గౌరవ విద్యా శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టినటువంటి బిల్లును పూర్తిగా నేను సమర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः ధర్మశ్రీ గారూ, ఈ బిల్లు పాస్ అయిపోయిన తరువాత దీన్ని పుట్టింటికి పంపించమంటావా, మెట్టినింటికి పంపించమంటావా..... ఓ.కె. Now, the question is:

"That the Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Bill, 2019 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 8, Clause1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

"The motion was adopted and Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for passing the Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Bill, 2019, be passed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Bill, 2019 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

15. THE CLUSTER UNIVERSITY (KURNOOL) BILL, 2019

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for leave to introduce the Cluster University (Kurnool) Bill, 2019.

DR. AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Cluster University (Kurnool) Bill, 2019."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Cluster University (Kurnool) Bill, 2019."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for taking into consideration the Cluster University (Kurnool) Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Cluster University (Kurnool) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

DR.AUDIMULAPU SURESH: Speaker Sir, This Bill is about 3 autonomous colleges which have a very high grade. They are Silver Jubilee Government College (Autonomous), Kurnool with a grade of 3.3, KVR Government College for Women (Autonomous), Kurnool with a grade of 3.01 and Government Degree College for Men with a grade of 2.50. ఈ మూడు కాలేజీలను కలిపి కర్నూలు నందు నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల radius లో ఉన్న high grade colleges ఏమైనా ఉంటే వాటిని కలిపి ఒక Cluster University గా డెవలప్ చేసుకోవడానికి వెసులుబాటు ఉంటుందని చెప్పి Government of India RUSA (Rashtriya Uchchatar Shiksha Abhiyan) క్రింద ఒక ప్రతిపాదన చేసింది. దాని వల్ల మనకు 60:40 ratio లో గ్రాంట్స్ కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తాయి. సుమారు రూ.55.00 కోట్ల మేరకు మనకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అవకాశం ఉంది. 60:40 ratio క్రింద మనం 40 percent contribution రాష్ట్ర ప్రభుత్వం తరఫున వెచ్చించాల్సి ఉంటుంది. మిగితా 60 percent contribution కేంద్ర ప్రభుత్వం నుంచి రావడానికి అవకాశం ఉంటుంది. ఇలాంటి కాన్సెప్ట్‌తో అక్కడ availability ఉంది కాబట్టి కర్నూలు పట్టణం నందు ఈ మూడు కాలేజీలు వాళ్లు చెప్పినటువంటి నార్మ్స్‌కు fulfil అవుతున్నాయి కాబట్టి మూడు కాలేజీలను కలిపి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఒక Cluster University గా ప్రపోజ్ చేయడం జరిగింది. అందు నిమిత్తం ఒక చట్టాన్ని చేస్తున్నాం. దీని వల్ల convergence, synergization of complete human resources, infrastructure వాళ్లకు అవసరమైన Skill Development Centres వంటి వాటిని exchange చేసుకోవడానికి కూడా అవకాశాలు ఉంటాయని ఈ Cluster University ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది. మీ ద్వారా గౌరవ సభ్యులందరినీ ఈ బిల్లును బలపర్చవల్సిందిగా, Kurnool లో Cluster University ఏర్పాటు చేయడానికి మార్గం సుగమం చేయాలని చెప్పి కోరుకుంటున్నాను.

MR.SPEAKER: The Question is:

"That the Cluster University (Kurnool) Bill, 2019 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

(కర్నూలు నియోజకవర్గ గౌరవ సభ్యులు శ్రీ అబ్దుల్ హఫీజ్ ఖాన్ వారి స్థానంలో నిల్చొని మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

బిల్లు పాస్ అయ్యేకంటే ముందుగానే మీకు మాట్లాడేందుకు అవకాశం కావాలంటే చిట్టీ పంపించాలి. అయిపోయింది. We can't go back.....

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 58, Clause1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 to 58, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

"The motion was adopted and Clauses 2 to 58, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for passing the Cluster University (Kurnool) Bill, 2019

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Cluster University (Kurnool) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Cluster University (Kurnool) Bill, 2019 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

16. THE ANDHRA PRADESH EDUCATION ACT, 1982 (AMENDMENT) BILL, 2019.

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for leave to introduce the Andhra Pradesh Education Act, 1982 (Amendment) Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Education Act, 1982 (Amendment) Bill, 2019."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Education Act, 1982 (Amendment) Bill, 2019."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for taking into consideration the Andhra Pradesh Education Act, 1982 (Amendment) Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Education Act, 1982 (Amendment) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on salient features of the Bill.

సా.7.30

డా.ఆదిమూలపు సురేశ్(DR. AUDIMULAPU SURESH): అధ్యక్షా, గత రెండు, మూడు రోజులుగా ఈ సభలో చర్చించుకుంటున్నాము. రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ప్రారంభించడం, తరవాత ప్రతి సంవత్సరం ఒక్కొక్క తరగతి పెంచుకుంటూ 10వ తరగతి వరకు నాలుగు సంవత్సరాల కాల పరిధిలో 1 నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను ప్రవేశపెట్టే విషయాన్ని ఈ సభతోపాటుగా యావత్ దేశం కూడా చర్చించుకుంటున్న సందర్భం ఇది. ఈ చర్చలలో భాగంగా అనేక వాదనలు వినిపించాయి. ఎన్నో అవాకులు, చెవాకులు కూడా పేలడం జరిగింది. దీనికి కులం, రంగు కూడా పులమడం జరిగింది. తెలుగు భాషను కాపాడాలి, తెలుగు భాష వికాసానికి, తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడే విధంగా ఇంగ్లీషు మీడియం ప్రారంభిస్తున్న నేపథ్యంలో whether the Government is really geared up in terms of training the teachers, training the trainer, training the students or in terms of infrastructure సిద్ధంగా ఉందా, బోధనా ప్రణాళిక ఉందా వంటి అనేక ప్రశ్నలు అడగటం జరిగింది. ఇదే సభలో వీటన్నింటిపై సమాధానం చెప్పడం జరిగింది. ఇది ఒక చారిత్మాకమైన నిర్ణయం. దీనిపై ఎన్నో ఒత్తిడులు, అవాంతరాలను అధిగమించి ప్రభుత్వం ఇంగ్లీషు మీడియం విద్యను ప్రారంభిస్తుంది. గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ మేము కూడా ఇంగ్లీషు మీడియంలో విద్యను ప్రవేశపెట్టాలనుకున్నాం, అభ్యంతరాలు ఎదురయ్యాయి, వదిలేశాం అన్నారు. ఏదైనా పని చెయ్యాలనుకున్నప్పుడు, నిర్ణయం తీసుకున్నప్పుడు conviction ఉండాలి. చేసే పనిపై నమ్మకం ఉండాలి, మనం చేసే పని ప్రజలకు ఉపయోగపడుతుందా దీనిని ఎవరికోసం చేస్తున్నాము, విద్యాభివృద్ధి ద్వారా సమాజాభివృద్ధి ఎలా జరుగుతుందనే ఆలోచన ఉండాలి. అటువంటి నాయకుడు కావాలి, సోషల్ సైంటిస్ట్ కావాలి ఈరోజు ఇటువంటివి ఏమి కావాలి, ఏమి వద్దు అన్నది, ధనిక, పేద, గ్రామాలు, పట్టణాలు వంటి వ్యత్యాసాలు ఉన్నప్పుడు ఏవిధంగా దీనిని ముందుకు తీసుకుపోవాలనే ఆలోచన చేసిన నాయకుడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని గర్వంగా చెప్పుకోవచ్చు. A social reformer, a humanist to the core, బడుగు, బలహీన, మైనారిటీ అట్టడుగు వర్గాల వారికి ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. గణాంకాలతోపాటు వివరించడం జరిగింది. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల సంఖ్య ఎన్ని, ఏ విధంగా విద్యార్థుల సంఖ్య పెరిగింది వంటి వివరాలన్ని చెప్పడం జరిగింది. అంతే కాదు ఇంగ్లీషు మీడియం స్కూల్స్ కావాలని, నక్సెస్ స్కూల్స్ అనే కాన్సెప్ట్ ద్వారా రాష్ట్రంలో ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌ను ప్రవేశపెటిన ఘనత దివంగత నేత రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుందన్న సంగతి ఈ సభద్వారా అందరికీ గుర్తు చేస్తున్నాను. ఇంగ్లీషు మీడియం విద్య ముందుగా నక్సెస్ స్కూల్స్ ద్వారా ప్రవేశపెట్టబడింది.

తరవాత 2011లో స్టేట్ సిలబస్‌కు తీసుకు రావడం జరిగింది. ఆరోజు రాజశేఖరరెడ్డి గారు నాటిన బీజం ఈరోజు వారి తనయుడుగా, వారసుడుగా మన ముఖ్యమంత్రి గారు ఒకడుగు ముందుకు వేసి రైట్ టు ఎడ్యుకేషన్ కాదు రైట్ టు ఇంగ్లీషు ఎడ్యుకేషన్ అంటూ వారు విశాఖపట్నంలో చెప్పిన మాట ఈ రాష్ట్రానికి దిశా నిర్ధేశం చేసింది. దేశమంతటా దీనిని గురించి చర్చ జరుగుతోంది. ఏవిధంగా దీనిని ముందుకు తీసుకుపోతారని చర్చించుకుంటున్నారు. ఇందుకు ప్రభుత్వం వద్ద ఒక ప్రణాళిక ఉంది. ఏవిధంగా సిలబస్ మార్పు చేయాలి, ఎవరి సలహాలు పొందాల్సి ఉంది, భవిష్యత్తులో ఏర్పడే అవాంతరాలపై ముఖ్యమంత్రి గారు ఒక్కొక్కటిగా పరిశీలిస్తున్నారు పారదర్శకంగా ముందుకు పోతున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో కచ్చితంగా విజయవంతం చేసి చూపిస్తాము. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించనున్న సందర్భముగా ఈ బిల్లును బలపరచాలని తమ ద్వారా సభలోని సభ్యులందరను కోరుకుంటున్నాము.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY) : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు, సభ్యులు, ఏపీ ఎడ్యుకేషన్ యాక్ట్ అమెండ్‌మెంట్ బిల్లుపై మాట్లాడుతారేమోనని ఎదురు చూశాము. కాని వారివైపు నుండి ఎటువంటి స్పందన రాని పరిస్థితుల్లో మేమే ముందడుగులు వేస్తున్నాము. అధ్యక్షా, రైట్ టు ఎడ్యుకేషన్‌ను రైట్ టు ఇంగ్లీషు ఎడ్యుకేషన్‌గా మార్చడం, ఈ బిల్లు ప్రవేశం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం. ఈ బిల్లు ప్రవేశంతో గవర్నమెంట్ స్కూల్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌గా మారబోతున్నాయి. మనరాష్ట్రంలో 45వేల స్కూల్స్ ఉన్నాయి. రాగల విద్యా సంవత్సరం నుండి 1 నుండి 6వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌గా మారబోతున్నాయి. తరువాత సంవత్సరం ఏడవ తరగతి, ఆ తరవాత సంవత్సరం ఎనిమిదవ తరగతి, ఆ తరవాత తొమ్మిది, ఆ తరవాత పదవ తరగతి నాలుగు సంవత్సరాల్లో మన పిల్లలందరూ పూర్తిగా ఇంగ్లీషు బోర్డ్ ఎగ్జామ్స్ రాసే పరిస్థితి ఈ బిల్లు ద్వారా రాబోతుంది. ఇది చారిత్రాత్మక బిల్లు అని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ఏపీ ఎడ్యుకేషన్ యాక్ట్‌లో మూడు అమెండ్‌మెంట్‌లు చేస్తున్నాము. అందులో మొట్టమొదటిది Section 7(3) (c) Converting all Government Schools into English Medium schools అన్నీ ప్రభుత్వ పాఠశాలలను ఆంగ్ల మాధ్యమ ప్రభుత పాఠశాలలుగా సవరణ, దిద్దుబాట్లు చేస్తున్నాము. Second Amendment అధ్యక్షా, Section-7 Sub section 4(b) (ii) (a) improving proficiency in English by introducing English as medium of instruction in Government schools. ఇక మీదట ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లోనూ English as medium of instruction గా follow అవుతాము. మూడవది Section 99 Sub Section (XVIII) Power of Government to make rules regarding instructions in English Medium in educational institutions అధ్యక్షా, Andhra Pradesh Education Act 1982 లో చేసే ఈ మూడు అమెండ్‌మెంట్స్ ద్వారా ప్రతి పేద విద్యార్థికి ఇంగ్లీషు మీడియం ఎడ్యుకేషన్ అందుబాటులోకి రాబోతుంది, ఇదొక చారిత్రాత్మక నిర్ణయం.

సా.7.40

దీనిమీద ఎన్నెన్నో సందర్భాల్లో అసెంబ్లీలో చర్చ కూడా జరిగింది. చర్చ జరిగిన నేపథ్యంలో దీనిని మళ్లీ ఎక్కువగా సాగదీయడం కన్నా, ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం అని తెలియజేస్తూ, ప్రతి పేదవాడికి ఇకమీదట ఇంగ్లీషు మీడియం తన సొత్తు అవుతుంది. "Right to Education కాదు Right to English Education" అన్న కల ఇవాల్టి నుంచి నెరవేరుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఈ బిల్లుకు సంపూర్ణంగా మద్దతు తెలపవలసిందిగా సభను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

MR.SPEAKER: The question is

"That the Andhra Pradesh Education Act, 1982(Amendment) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was Considered.

I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long title and they are before the House. The question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for passing the Andhra Pradesh Education Act, 1982 (Amendment) Bill, 2019.

డా. ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH): అధ్యక్షా, ఈ బిల్లును పాస్ చేసే ముందు, ఇందులో ఇంకో ప్రధానమైన అంశం. తెలుగు అనేది కంపల్సరీ సబ్జెక్టుగా ఇందులో పొందుపరచడం జరిగింది. తెలుగు భాషా వికాసానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

తెలుగు భాషను తప్పకుండా ప్రొటెక్ట్ చేసే విధంగా అన్ని తరగతుల్లో తెలుగు సబ్జెక్టును కంపల్సరి సబ్జెక్టుగా చేయడం జరిగిందని తెలియజేసుకుంటూ,

Sir, I beg to move:

"That the Andhra Pradesh Education Act, 1982 (Amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Education Act, 1982 (Amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

(గౌరవ సభాపతి హర్షాన్ని వ్యక్తపరిచారు)

(అధికార పార్టీ సభ్యులు జై జగన్, జైజై జగన్ అన్నారు)

MR.SPEAKER: The House is adjourned to meet again at 9.00 A.M. tomorrow.

(The House then adjourned at 7.42 p.m. to meet again at 9.00 A.M. on Tuesday, the 17th December, 2019.)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”